# A STUDY OF CHRISTIAN SAMKEERTHANAS IN TELUGU


By

Kumari B. J. SUDHA RATNANJALI, M.A., M.Phil.

Department of Telugu - University of Hyderabad.


**Thesis submitted for**

**THE DEGREE OF**

**DOCTOR OF PHILOSOPHY**


**UNIVERSITY OF HYDERABAD**

**HYDERABAD**

**May, 1990.**

# తెలుగులో క్రైస్తవ సంకీర్తనలు - పరిశీలన

పరిశోధన

కుమారి బి. జె. సుధా రత్నాంజలి, ఎమ్.ఎ., ఎమ్.ఫిల్.

పర్యవేక్షణ

ఆచార్య కె. కె. రంగనాథాచార్యులు, ఎమ్.ఎ., ఎమ్.ఎ., పిహెచ్.డి.

హైదరాబాదు విశ్వవిద్యాలయానికి
పిహెచ్.డి. పట్టం కోసం సమర్పించిన
సిద్ధాంత వ్యాసము.

తెలుగు శాఖ.

మే, 1990.

# DECLARATION

I declare that this Doctoral Thesis has been composed by me and has not previously formed the basis for the award of any Degree, Diploma/Associateship, Fellowship or any other title of any other University.

Hyderabad,

Date: 1.5.1990

B.J. S-IL Ratnj...

(B.J.SUDHA RATNANJALI)

Prof.K.K.Ranganathacharyulu,
M. A., M.A., Ph.D.
Head of the Department - Telugu,
University of Hyderabad,
HYDERABAD-5.

## CERTIFICATE

This is to certify that the thesis entitled **"A STUDY OF CHRISTIAN SAMKEERTHANAS IN TELUGU"** (తెలుగులో క్రైస్తవ సంకీర్తనలు - పరిశీలన) submitted by Kum. B.J.Sudha Ratnanjali, for the award of Doctor of Philosophy in Telugu, is a bonafide research work done by the candidate under my supervision and that the thesis has not previously formed the basis for any other Degree, Diploma or other similar title of this university or any other university.

HYDERABAD,
Date: 1. 5. 1990

K.K.Ranganathacharyulu
(K.K.RANGANATHACHARYULU)
RESEARCH GUIDE.

# అంజలి

నా పరిశోధనకు అనుమతించి తమ అమూల్య సలహాలనిచ్చి ప్రోత్సహించిన శాఖాధ్యక్షులు, మత్ పర్యవేక్షకులు, ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి —

తమ విలువయిన కాలంలో కొంత నాకై వెచ్చించి, లేఖలద్వార ఈ అంశాన్ని చర్చించి, కొన్ని విషయాలను సూచించిన మాన్యులు, పూజ్యులు శ్రీ.శ్రీ. జి. ఎస్. రెడ్డి గారికి —

క్రైస్తవ సాహిత్యంలో పరిశోధన చేయాలన్న నాలోని తపనను గ్రహించి, ఇంత చక్కని అంశాన్ని సూచించి, పర్యవేక్షణలో తనకున్న చిరకాల అనుభవ నైపుణ్యాలను జోడించి, నా యీ గ్రంథం ఈ ఆకృతిని సంతరించుకోవడానికి దోహదమొనర్చిన ఆచార్య జి. లలితగారికి

చర్చల ద్వార నాలో ఈ అంశం పట్ల మరింత ఉత్సాహం కలిగించి, ప్రోత్సహించిన పితృతుల్యులు ఆచార్య ఏ. బి. మాసిలామణి గారికి —

అడిగినదే తడవుగా ఈ అంశం పరించిన సంపూర్ణ అవగాహనను కలిగించి, తమ విలువయిన వ్యాసాలను ఆదరంతో ఇచ్చి మరెన్నో అమూల్య సలహాలతో సహకరించిన నిర్మల హృదయులు, నిరాడంబరులు శ్రీ బి. థియోడరు గారికి —

ఆంధ్ర క్రైస్తవ సాహితీ క్షేత్రంలో ఆద్యకృషీవలుడు ఆచార్య ఆర్. సుందరరావు గారికి —

పాశ్చాత్య సంగీతంలోని మెలకువలను వివరించి, తత్సంబంధిత ఆంగ్లగ్రంథాలను ఇచ్చి, నిర్మాణాత్మక సూచనలచే ప్రోత్సహించిన రెవ. బి.డి.పి. రావు గారికీ,

వయసులో చిన్నవారైనా పాండిత్యంలో పండిన తల అయిన భ్రాతృసమానుడు శ్రీ ఎండ్లూరి సుధాకర్ గారికీ,

ఈ నా పరిశోధనాగ్రంథానికి మూలాధారమయిన కర్ణాటక సంగీతంలోని వివిధ కీర్తనలను తమ మధురగళంతో గానం చేసి నాకు సహాయమొనరించిన పండితులు శ్రీ చర్ల గణపతి శాస్త్రి గారికీ, శ్రీ ఇ.వి. యల్. శాస్త్రి గారికీ, శ్రీమతి సిహెచ్. భానుమతి గారికీ,

ఆంధ్ర క్రిష్టియన్ థియోలజి కాలేజి ప్రిన్సిపాలు రెవ. ఎస్. జోసెఫ్ గారికీ, రిజిస్ట్రార్ రెవ. విక్టర్ పాల్ గారికీ,

నా పరిశోధనకు అవసరమయిన గ్రంథాలనిచ్చి తోడ్పడిన గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయం, రాజమండ్రి ; అడయార్ థియొసాఫికల్ లైబ్రరి, కన్నెమెరా లైబ్రరీ, సి. యల్. యస్. లైబ్రరి, హిందుస్థాన్ బైబిల్ ఇన్స్టిట్యూట్, మద్రాస్ గురుకుల్ - మద్రాసు ; సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ - వాల్తేరు, వారికీ.

నా పరిశోధనకు అనుమతించిన యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాదు తెలుగు అధ్యయన శాఖవారికీ,

నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు!

నాకు ఊహ తెలియని వయసులో, నా ముద్దుమాటలలోనే నాతో ఎమ్.ఏ. పిహెచ్.డి. చదువుతానని నేర్పించి చెప్పించిన మా మాతామహులు కీ.శే. ప్రొద్దుటూరి జేసుదాస్. జాన్ గారికి నమస్సుమాంజలులు!

ప్రారంభం నుంచి నా చదువుకు తగినంత ప్రోత్సాహాన్నిస్తూ, ఉన్నత శిఖరాలనధిరోహించాలని నిరంతరం వెన్నుతట్టి ముందుకు నడిపించిన మా అమ్మకు, నాన్నగారికి వినమ్రనమోవాకములు!

విషయసేకరణలోనూ, మరెన్నో విధాలుగా ఈ పరిశోధనలో నాకు తోడుగా నిలిచి సహాయపడిన నా తమ్ముళ్ళు, చెల్లెలికి నా ఆశీస్సులు....

# ఆముఖం

ఆదర్శ క్రైస్తవ కుటుంబంలో పుట్టిన నేను, నా తల్లిదండ్రులు ప్రేమానురాగాలతో పాటు భక్తిని రంగరించి పెంచడం వలన ఏనాటికయినా క్రైస్తవసాహిత్యానికి ఎంతో కొంతయినా సేవ చేయాలనే పట్టుదలతో ఉండేదాన్ని. అందుకే క్రైస్తవసాహిత్య పితామహుడని పిలువబడే 'పురుషోత్తమ చౌధరి జీవితము - రచనలు' అన్న అంశంపై సెప్టెంబరు 1986 లో మదరాసు విశ్వవిద్యాలయానికి లఘు సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించాను. అంతటితో నా తనివి తీరలేదు. అంతో ఇంతో కర్ణాటక గాత్ర సంగీతం అభ్యసించిన నేను, మా పెద్దమ్మగారయిన ఆచార్య జి. లలిత గారి సూచన, సహకారాలతో ఈ అంశాన్ని నా పరిశోధన లక్ష్యంగా ఎన్నుకోవడం జరిగింది.

తెలుగులో క్రైస్తవ సాహిత్య పరిశీలన ఇటీవలనే ఆరంభమయినది. తెలుగులో వాగ్గేయకారులకు వలె క్రైస్తవ సంకీర్తనా రచయితలకు ప్రత్యేక స్థానమున్నది. క్రైస్తవ సంకీర్తన కారులు, వారి జీవిత విశేషాలను గురించి రెవ. ఆర్. సుందర్రావు గారు 'తెలుగులో క్రైస్తవ సాహిత్యం' భక్తి సాహిత్యం - మొదటి సంపుటిని వెలువరించారు.

ఈ గ్రంథంలో వారు క్రైస్తవ సంకీర్తన కారుల చరిత్రను కూలంకషంగ వివరించారు. డా. సుబ్బర్లమూడి కృపాచారి గారి ' తెలుగు సాహిత్యానికి క్రైస్తవుల సేవ ' అన్న సిద్ధాంత వ్యాసం నాగార్జున విశ్వవిద్యాలయానికి సమర్పించబడినది. ఇందులో తెలుగులో క్రైస్తవ మత ఆరంభదశ, మిషనరీల సేవ, ముద్రణా వికాసం, సాహిత్య కృషి మున్నగు అంశాలు వివరించబడినవి. ఇవి కాక వ్రేళ్ళమీద లెక్కించదగిన మరికొన్ని క్రైస్తవసాహిత్య సంబంధి సిద్ధాంత, లఘుసిద్ధాంత వ్యాసాలు ఇటీవలి కాలంలో సమర్పించబడినవి. అయితే తెలుగులో క్రైస్తవ సంకీర్తనలు ఇన్ని తరాలనుండి సమగ్రంగ పరిశీలించబడడం ఇంతవరకు జరుగలేదు. తెలుగు సంకీర్తన వాఙ్మయ సదవగాహనకు, పరిపూర్ణతకు ఇది ఆవశ్యకమని ఈ అంశాన్ని పరిశోధనకు ఎన్నుకున్నాను.

క్రైస్తవులలో రోమన్ క్యాథలిక్కులు, ప్రొటెస్టాంటులు అన్నవి ప్రధాన తెగలు. ఇందులో రోమన్ క్యాథలిక్ మతం అతిప్రాచీనమయినది. వీరి ఆరాధనలో, యేసుక్రీస్తు తల్లి 'మరియ'కు ప్రథమ స్థానమిస్తారు. ప్రొటెస్టాంటులు యేసుక్రీస్తుకి ప్రముఖస్థానమిస్తారు. క్యాథలిక్కుల ఆచారవ్యవహారాలు ఆదిలో చాల కట్టుబాట్లలో ఉండేవి. అయితే రానురాను కొన్ని సడలింపులు జరిగాయి. ముఖ్యంగా వీరి

ఆరాధనలో 'బిషప్' (ఫాదర్) మాత్రమే అన్నివిధులు నిర్వహిస్తారు. ఆరాధకులంతా కేవలం ప్రేక్షకులు మాత్రమే. పవిత్రమయిన 'బైబిలు' గ్రంథం లాటిన్ భాషలో చదివి వినిపించడం బిషప్ విధి. క్రీ.శ. 15వ శతాబ్ది వరకు ఇలాగే కొనసాగింది. ఆ దశలో 'మార్టిన్ లూథర్' సంస్కరణ వలన క్యాథలిక్ సంప్రదాయంలో కొంతమార్పు వచ్చింది. పవిత్ర బైబిలు అందరూ చదువుకొనడానికి వీలుగా మార్టిన్ లూథర్ దానిని జర్మన్, ఇంగ్లీషు వంటి ఇతర భాషలలోనికి అనువదించాడు. అలాగే ఆరాధనలో అందరూ గళమెత్తి పాడడానికి వీలుగా పాటలు ప్రవేశపెట్టిందీ మార్టిన్ లూథరే! అతడు తెచ్చిన ఈ సంస్కరణ నచ్చని క్యాథలిక్కులు అతనిని వెలివేశారు. అతనిని సమర్థించి, అనుసరించిన వారంతా 'లూథర్' పేరుతో నాటినుండి లూథరన్ క్రైస్తవులని పిలువబడుతున్నారు. ప్రొటెస్టెంటు శాఖలో వీరు ప్రధానవర్గం.

మన భారతదేశంలోనూ క్యాథలిక్ చర్చిలలో ఆరాధనలన్నీ నిన్న మొన్నటి వరకు లాటిన్, గ్రీకు భాషలలోనే జరిగేవి. ఇటీవల 'పోప్ (Pope) అనుమతితో ఎవరిమాతృభాషలో వారు ఆరాధనలు జరుపుకొనడం ఆరంభమయినది. అందువలన తెలుగులో కీర్తనలు రచించి, పాడడం వారిలో ఆధునికంగా వచ్చిన మార్పు.

అప్పటికే లూథరన్ దేవాలయాలలో పాటలు పాడడం, వ్రాయడం నూరేళ్ళ చరిత్రని కలిగి ఉన్నది. ప్రస్తుత ఈ సిద్ధాంత వ్యాసం దాదాపు నూటయాభయి ఏళ్ళ లూథరన్ కీర్తన సాహిత్యం మీద జరిగిన పరిశోధన. ఇది 'ఆంధ్ర లూథరన్ సంఘారాధనలు-కీర్తనలు' అన్న ప్రామాణిక గ్రంధాన్ని ఆధారం చేసుకుని వ్రాయబడిన సిద్ధాంతవ్యాసం. దీనిని ఏడు ప్రకరణాలుగ విభజించడం జరిగింది.

మొదటి ప్రకరణంలో తెలుగులో ప్రాచీన సంకీర్తనా లక్షణాలు, సంప్రదాయాల చారిత్రక వివరణ, అవి క్రైస్తవ కీర్తనలలో ఎంతవరకు అనుసరించబడినవో వివరించబడినవి.

రెండవ ప్రకరణంలో తెలుగు క్రైస్తవ కీర్తనల చరిత్ర, పుట్టుపూర్వోత్తరాలు మొదటినుండి ఇప్పటివరకు ముద్రించబడిన తెలుగు క్రైస్తవ కీర్తనల పుస్తకాల చారిత్రక వివరణ, వివిధ సందర్భాలలో పాడుకోవడానికి రచించబడిన కీర్తనల వింగడింపు, ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో ఇతివృత్తం, ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పరిష్కరణ మున్నగు అంశాలు పొందుపరచబడినాయి.

మూడవ ప్రకరణంలో క్రైస్తవ సంకీర్తనలలో భావం, భాష, వస్తువు, వర్ణనలు, హైందవ సంకీర్తనలతో వాటికి గల సాదృశ్య

భేదాలు పరిశీలించబడినాయి. అంతేకాక భక్తి, భావుకత, దైవస్వరూప తత్త్వం, సంప్రదాయం మున్నగు ప్రధాన లక్షణాలను క్రైస్తవ హైందవ సంకీర్తనలలో తులనాత్మకంగా పరిశీలించడం జరిగింది.

నాలుగవ ప్రకరణంలో క్రైస్తవకీర్తనలు, రాగాలు-స్వరకల్పనలలో హైందవ సంకీర్తనలతో సాదృశ్యం వివరించబడినది.

అయిదవ ప్రకరణంలో తెలుగులో క్రైస్తవ సంకీర్తనలు పాశ్చాత్య సంగీతం వలన ఎలా ప్రభావితమయినాయో, యూదుల సంగీతం, హెబ్రూ సంకీర్తనలు, గ్రీకు లాటిన్ భాషలలోని కీర్తనలు, ఆంగ్ల సంకీర్తనల వివరణ, పాశ్చాత్య సంకీర్తనల వర్గీకరణ, అనువాద సంకీర్తనలు కొన్ని పొందుపరచబడినవి.

ఆరవ ప్రకరణంలో తెలుగు భక్తిసాహిత్యంలో క్రైస్తవ సంకీర్తనల స్థానం, ఆంధ్ర క్రైస్తవ సంకీర్తనలలోని అలంకారాలు, జంత్రీయంలు, శబ్దాలంకారాలు ప్రస్తావితాలు.

ఏడవ ప్రకరణంలో సిద్ధాంతప్రబంధ సారాంశం, సంతరించబడినది.

చివర నాలుగు అనుబంధాలు ఈయబడినవి. మొదటి దానిలో క్రైస్తవ కీర్తనలు ఛందస్సు, రెండులో ప్రముఖ పాశ్చాత్య క్రైస్తవ కీర్తనకారుల, అనువాద కీర్తనకారుల జీవితరేఖా చిత్రాలు, మూడులో వివిధ కీర్తనకారుల ఛాయాచిత్రాలు, నాలుగులో అపురూపమయిన తొలినాటి క్రైస్తవ కీర్తన పుస్తకాల ఛాయాచిత్రాలు ప్రదర్శితాలు.

ముగింపులో ఆధారగ్రంథ సూచి ఈయబడినది.

# అనుక్రమణిక


| | పుటలు |
|---|---|
| ఆమోదం | |
| అంజలి | i |
| ఆముఖం | iv |
| సంక్షిప్త పద సూచి | xi |
| పత్రికల సూచి | xii |
| 1. తెలుగులో సంకీర్తన లక్షణాలు-సంప్రదాయాలు | 1 - 36 |
| 2. తెలుగులో క్రైస్తవ సంకీర్తనలు - ఆరంభవికాసాలు | 37 - 83 |
| 3. క్రైస్తవ సంకీర్తనలలో భావం - భాష - వస్తువు | 84 - 162 |
| 4. క్రైస్తవ సంకీర్తనలలో రాగాలు-స్వరకల్పనలు | 163 - 197 |
| 5. క్రైస్తవ అనువాద సంకీర్తనలు-పాశ్చాత్యసంగీతప్రభావం | 198 - 266 |
| 6. భక్తి సాహిత్యంలో క్రైస్తవసంకీర్తనల స్థానం | 267 - 289 |
| 7. ముగింపు | 290 - 293 |
| అనుబంధం I | 294 - 299 |
| అనుబంధం II | 300 - 352 |
| అనుబంధం III | 353 - 360 |
| అనుబంధం IV | 361 - 375 |
| ఆధార గ్రంథ సూచి | 376 - 387 |

# సంక్షిప్త పదసూచి

| | |
|---|---|
| 1. ఆం.క్రై.కీ. | ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు |
| 2. ఆం.క్రై.కీ.క్లు.చ. | ఆంధ్ర క్రైస్తవ కీర్తనల క్లుప్త చరిత్ర |
| 3. ఆం.వా.చ. | ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర |
| 4. ఉ.కీ. | ఉజ్జీవ కీర్తనలు |
| 5. క్రై.కీ. | క్రైస్తవ కీర్తనలు |
| 6. తె.క్రై.సా. | తెలుగులో క్రైస్తవ సాహిత్యం |
| 7. తె.సా.క్రై.సే. | తెలుగు సాహిత్యానికి క్రైస్తవుల సేవ |
| 8. తె.ప.క | తెలుగులో పద కవిత |
| 9. త్యా.క.వి.ప. | త్యాగరాజు కవిత్వము విమర్శనాత్మక పరిశీలన |
| 10. త్యా.కీ. I | త్యాగరాజు కీర్తనలు విశేషవివరణ I |
| 11. త్యా.కీ. II | త్యాగరాజు కీర్తనలు విశేషవివరణ II |
| 12. ప.బై. | పరిశుద్ధ బైబిలు |
| 13. రా.కీ. | రామదాసు కీర్తనలు |

# పట్టికల సూచి


| | | పుటలు |
|---|---|---|
| 1. | డెబ్బయి రెండు మేళకర్త రాగాలలో ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు | 29-34 |
| 2. | హిందుస్తానీ రాగాలలో ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు | 35-36 |
| 3. | ఆంధ్ర క్రైస్తవ కీర్తనకారుల పుట్టుపూర్వోత్తరాలు | 69-77 |
| 4. | ఆంగ్ల కీర్తన అనువాదకుల పుట్టుపూర్వోత్తరాలు | 78-79 |
| 5. | ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలో అజ్ఞాత కారికుల పేర్లు వివరణ | 80-83 |
| 6. | ఏకరీతిగా పాడబడే హైందవ క్రైస్తవ సంకీర్తనలు | 180-181 |
| 7. | నిర్దేశించిన రాగసంచారంతో పాడబడుతున్న క్రైస్తవ కీర్తనలు | 182-185 |
| 8. | శుద్ధప్రయోగాలుండి కర్ణాటక సంగీతంలో దొరకని రాగాలున్న క్రైస్తవ కీర్తనలు | 186 |
| 9. | నిర్దేశించిన రాగం కాక భిన్నరాగంతో పాడబడుతున్న క్రైస్తవ కీర్తనలు | 187-190 |
| 10. | నిర్దేశించిన రాగంతో ఇంచుమించు సమాన పోలికలున్న క్రైస్తవ కీర్తనలు | 191 |
| 11. | ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలో ఉపయోగించబడిన రాగాలు - మూర్ఛనలు | 192-197 |
| 12. | ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలోని అనువాద కీర్తనలు - మూలభాష | 228-254 |

# తెలుగులో

# సంకీర్తన లక్షణాలు - సంప్రదాయాలు

భారతీయ సంస్కృతిలో సంగీతం సమ్మిళితమై ఉంది. భారతీయ జనజీవనంలో సంగీతం పొదరిల్లులా అల్లుకొని ఉంది. "తల్లిపాట లేనిది పిల్లవానికి నిద్ర రాదు. పిల్లగోవి లేనిది గొల్లవానికి ప్రొద్దుపోదు. కాని జీవితములోని ప్రతి కార్యముతోను సంగీతమును మనయంత దృఢముగా మేళవించినవారు ఏ దేశమందును, ఏ జాతియందును నేనెఱిగినంతవరకు లేరు. ఆసేతుహిమాచలము హిందువులందరును, సంగీతముతో శుభకర్మములు నడుపుదురు, సంగీతముతో భగవద్భజన చేయుదురు. ఇతరులకు నీతి వైరాగ్యాదులను సంగీతముతో నుపదేశింతురు. సంగీతముతో చదువుదురు, సంగీతముతో బిచ్చమెత్తుదురు" అంటారు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.[1] అనాదిగ దైనందిన కృత్యాల్లో, ఆ శ్రమ తెలియకుండ ఉండడానికి శ్రామికులు పాటలు పాడుకుంటూనే ఉన్నారు. ఎండవేడిమి తగ్గిన చల్లని సాయంసమయాల్లో, తెల్లని వెన్నెల్లో విశ్రమించేటప్పుడు తనచుట్టూ ఉన్న ప్రకృతికి పరవశించిన ఆదిమానవుడు గీతాలాపనలు చేశాడు. ఆవేశంతో వెలువడిన ఆ ఆలాపనలే సంగీతానికి, సాహిత్యానికి బీజారోపణాలు. సంగీతం ప్రతిమానవునికి నిసర్గసుందరమైన సహజభావన.

తొలినాళ్ళ మానవునిలో తొలిగా రేకెత్తినది కూనిరాగమే అనీ, ఆ తర్వాతే మాటపుట్టిందనీ పురాతత్త్వవిదుల సిద్ధాంతం. అందుచేత జన్మతః కూడ సంగీతానికే అగ్రస్థానం. "పాట అంటే నైసర్గిక సంగీత భరిత రచన. మానవుని వివిధ మానసిక పరిస్థితులలోంచి, శోకకోపామరాగాది

---

1. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి - ఆంధ్రగాయక జనసభ అధ్యక్షోపన్యాసం నుండి...

భావనల లోంచి అప్పుడప్పుడా మానవుడు ప్రకృతిలోని విభిన్న పరిస్థితుల్ని కోలాహల ప్రభంజనాది ధ్వనుల్నీ చూచి, ఘూడిసీ, మురిసీ వేసిన కేకలలోంచి వివిధ రాగాలు పుట్టాయి. ఆ మాటల్ని ఈ రాగాల్లో మేళవించుకొని, పాటల్ని అల్లుకొని, మానవుడు తనలోని కవన ప్రకంపనల్ని సార్థకం చేసికొన్నాడు. జానపదగీతాల బాణీలలోంచి, డప్పు, జాఘర, వేణువు మొదలగు వాటిలోంచీ ఒక నాగరికుడు శాస్త్రీయ మౌఖిక సంగీతాన్ని, మద్దెల వీణ సన్నాయిల లాంటి వాద్య సృష్టిని చేసుకున్నట్లే - మరొక నాగరికుడు వివిధ రాగ రసాన్వితంగా ఉన్న జానపద గేయ రచనల లోంచి క్రమ క్రమంగా వివిధ మాత్రా జాతి వృత్తాది ఛందస్సృజనని, వివిధ శబ్దార్థాలంకార పరికల్పనలనీ చేసుకుని పద్యాన్ని తయారు చేసుకున్నాడు. ఆంధ్రదేశంలో అలనాటి నన్నయ నుంచీ నేటి విప్లవ రచయిత వరకు అందరూ తమ మత ప్రచారానికై సంగీత సమేత సాహిత్యాన్ని సాధనంగా ఉపయోగించుకు తీరాలన్న కిటుకు తెలిసిన వాళ్ళే"[2]

కనుక ప్రపంచ సాహిత్యాల్లో మౌఖికమైన పదమే ప్రథమంగ ఆవిర్భవించింది. తెలుగుసాహిత్యం ఇందుకు అపవాదు కాదు. తెలుగులో పదసాహిత్యం ప్రచారంలోకి వచ్చిన తరువాతే లిఖితరూప పద్యసాహిత్యం పుట్టుకొచ్చింది. ముందువచ్చిన చెవులకన్న వెనుకవచ్చిన కొమ్ములు వాడి అన్నసామెత ఈ తెలుగు పదపద్యసాహిత్యాల పట్ల నిజమైంది. మౌఖికమైన సాహిత్యాన్ని జానపదమని, లిఖితసాహిత్యాన్ని శిష్టసాహిత్యమని పేర్కొనవచ్చు. జానపదసాహిత్యం వెనుకే శిష్టసాహిత్యం

---

2. లక్ష్మీనారాయణాచార్యులు, వాడపల్లి - సంగీతసాహిత్యాల సంబంధం - భారతి 1977-ఫిబ్ర.

ఉద్భవించినా దానికన్న ఇది ప్రబలంగా, ప్రాభవంగా స్థిరపడింది. జానపద సాహిత్యంలో అంతర్భాగమైన పదకవిత ఈ రెంటికన్న విశిష్టమైనది. శిష్ట జానపదసాహిత్యాలకు వారధి వంటిది పదకవిత. సంగీత సాహిత్యాలకు కూడ అదొకసేతువు. వాగ్గేయకారులు మన కందించిన మహాసంపద పదకవిత. జానపద సాహిత్యమే పదకవితకు పుట్టిల్లు. శిష్టసాహిత్యం మెట్టినిల్లు.

రాజాదరణకు నోచుకున్నది శిష్టసాహిత్యం. పామర ప్రజాదరణకు పాత్రమైనది, శిష్టేతరసాహిత్యం. శిష్టేతర కవితలో మూడు ముఖ్యమైన విభాగాల్ని స్పర్శింపవచ్చు.[3] మొదటిది కేవలం జానపదకవిత. దాని పుట్టుక అనాది. లిఖిత రూపంలో లేదు. ప్రజల నాల్కలపైననే నాట్యమాడుతూ ఉండేది. రెండవది పాల్కురికి సోమనాథునితో ప్రారంభమయిన ద్విపద కవిత. దీనికి జానపదుల వ్యాప్తిలో నున్న ఏలలు, జోలలు మొదలయిన పదరూపాలే ఆధారం. సోమన ద్విపదను పండితాదరణాస్థాయికి తెచ్చాడు. ఇక మూడవది తాళ్ళపాక అన్నమాచార్యునితో ఆరంభమయిన సంకీర్తన కవిత. ఇది తెలుగులోని పదకవిత. అనాదిగ సామాన్య ప్రజలలో ప్రచారంలో ఉన్న జానపదగేయ రీతుల్ని గ్రహించి అన్నమయ్య పదకవితల్ని అల్లి, శిష్టకవితకు సరిసమానంగ "సంకీర్తన లక్షణం" సంస్కృత భాషలో రచించి దీనికి విశిష్టతని, గౌరవ ప్రతిపత్తుల్ని ఆపాదించాడు.

పద కవితలు దేశికవితా విభూతిలో భాగం. దేశి అయిన తెలుగు కవిత చతుర్విధాలని, అందులో మధురకవితారీతికి

---

3. గంగప్ప, ఎస్ - తెలుగులో పదకవిత - 1983 ముద్రణ - పు. 2

చెందినదీ పదకవితని లాక్షణికోక్తి. "తెల్గు కవిత యాశు, మధుర, చిత్ర, విస్తరములని నాల్గుతెఱంగుల గలదు..... అందు మధురకవిత యనగా పాటలు మొదలైనవి".[4]

ఈ పదకవిత ఆవిర్భావ వికాసాలను బాలాంత్రపు రజనీకాంతరావు మహనీయంగ కీర్తించారు.

"మహిమన్ తాళ్ళపాక ధాత సృజియింపన్, క్షేత్రయ పోషింపగ
మహనీయ స్థితి మూలమై నిలుప, త్యాగబ్రహ్మ భావన్, మహా
మహాత్మై పావన, త్యాగ యోగులు భజింపన్, సొంపు వాటిల్లనీ
బహుళాంధ్ర పద గేయ సుందరతర ప్రాగల్భ్యమూహించెదన్".[5]

వసుచరిత్ర కారుని పద్యాన్ని[6] హృద్యంగ అనుకరించడమే కాక, ఆయా వాగ్గేయకారుల నేర్పును స్తుతిపరంగ వెలయించారు.

ఇదిలా పదం, సంకీర్తనం, గేయం అన్నవి పర్యాయపదాలుగ ఒకే అర్థంలో వ్యవహరింప బడేవి. "తాళ్ళపాకవారి కాలమున సంకీర్తనమునకే పదమనియు వ్యవహారము. దానికే గేయమనియు నేటి వ్యవహారము. 'కృతసంగట్టనే' - కీర్తించునది కీర్తనము. సమ్యక్ కీర్తనము (గేయత ఇతి గీతం) పాడబడునది గీతము లేదా గేయము. కాగా అవాఙ్మనస గోచరమగు దివ్యశక్తిని కీర్తించి పాడునది కీర్తనము. లేక సంకీర్తనము యినది. ఇట్లు గేయమనమగు కీర్తనమే భక్తుని హృదయమును పరవం యినది. ఇట్లు భక్తుని పాదసన్నిధికి గొంపోవునది. 'పదగతౌ' అని అమరము, అందువలన అట్లు కొనిపోవునదే పదమనియు రూఢికెక్కినది. ఇట్లు నాదు

4. లక్షణ దీపిక - మ్యానుస్క్రిప్టు - గవర్నమెంటు ఓరియంటల్ మ్యానుస్క్రిప్ట్సు లైబ్రరి. డి.నం. 1329
5. తె. ప. క. - పు. 1
6. వసుచరిత్ర - 1 ఆశ్వా. 10 ప.

కీర్తనము, పదము అనబరగిన రచన సంగీతసాహిత్యముల సమ్మేళనరూపము. ప్రాచీన లాక్షణికులిందలి సాహిత్యాంశమును 'వాక్' అనియు సంగీతాంశమును గేయమనియు వ్యవహరించిరి. వీనికే క్రమముగా మాతు, ధాతు సంజ్ఞలు కూడ కలవు."[7] పదంలోని వాక్కు మాతువు. గేయం ధాతువు. అట్టి వాక్కును గేయాన్ని రచించగలవాడు వాగ్గేయకారుడు.

సంకీర్తనాచార్యుడైన అన్నమాచార్యుడు సంస్కృతంలో రచించిన సంకీర్తన లక్షణాన్ని అతని మనుమడైన చినతిరుమలాచార్యుడు పద్యాత్మకంగా తెనిగించాడు. అందులో పదకవితా లక్షణం ఇలా ఉంది -

"భరతాదుల గ్రంథంబుల
విరచించిన లక్షణముల వేయటు భూమిం
ధరవర కీర్తన లక్ష్యము
లరు పదకవితాపితామహుండేర్పరచెన్

- అని చినతిరుమలాచార్యుడే చెప్పి ఇంకా పదసంప్రదాయాన్ని ప్రామాణికతను ఇలా వివరించాడు -

"రమణీయ సంగీత రత్నాకరప్రబం
ధాధ్యాయమున సూక్తమయ్యెఁ బదము
సముచిత సంగీత చంద్రికాదేశమైశ
మందు మిక్కిలిఁ దేటమయ్యెఁ బదము
అతుల తత్త్వంబాధమైనట్టి సంగీత
చూడామణికిఁ బల్కుచోటు పదము
ధన్య సంగీత సుధాకర గ్రంథంబు
నందు మిక్కిలిఁ జెలువొందుఁ బదము
తానె యున్నిటికి మూలమైన భరత
మందుఁ బంచ దశాధ్యాయమందు విమల
వృత్త చూర్ణ నిబంధక వివిధ నామ
భవ్య లక్షణములకు నాస్పదము పదము"

---

7. తె.ప.వ. పు. 17

— ఇందులో పదనిర్వచనం సైతం స్పష్టంగ ఉంది.

"పదమగు సుప్తిఙ్జ్ఞేవ్తము
పదమవయవ, మవయవి యును బదమనఁ బరగున్
దుది నీ తెఱంగు లన్నియుఁ
బదకవితామార్గ సార్వభౌముఁడు దెలిపెన్"

ఇందులో అవయవపదం చతుష్పాదం. వృత్త, ధాతు, అవయవాలతో పాటించబడుతుంది. ఈ పదాలు శృంగార వైరాగ్య పదాలని ద్వివిధం. ఈ శృంగారపదాలు గ్రామ్యోక్తులతో ఉండవచ్చును.

"పదములు శృంగార వధూ
మృదుమధుర మనోజ్ఞ వాక్య మిశ్రములైనన్
విదితార్థ గ్రామ్యోక్తులు
వదిలముగాఁ బొంక మెఱుఁగి పలుకఁగ జెల్లున్'

'పల్లద నారీ స్వేచ్ఛో
ల్లాస మనోజ్ఞ బంధురోక్తులు చవిపై
చెల్లును గ్రామ్యము లైనను
హల్లీసక ముఖ్య నాటకాధిక ఘటితిన్"

— అయితే వైరాగ్య పదాలు అలాగాక ఉదాత్తంగా ఉండటం అవసరం.

'వైరాగ్య వృద్ధికర గం
భీర పదశ్రేణి పొసగఁ బెనుపుచు నగ్రా
మ్యో రమ్య విష్ణుచరితో
దారములై యున్నఁ జాలు ధరణి న్వేలయున్"

(తె. ప. క. – పు. 9-11)

ఈ లక్షణం ఇంచుమించు భరతాదులు చెప్పిన లక్షణమే. సంకీర్తనలు వర్ణ్యవిషయాన్ని బట్టి శృంగారపదాలని, వైరాగ్యపదాలని ద్వివిధాలు. శృంగారపదాల్లో పాత్రోచిత భాష అవసరం. గ్రామ్య భాషను వాడినా దోషం కాదు. వైరాగ్యపదాలనే అధ్యాత్మ పదాలంటారు. "ఈ పదాలు సంస్కృత, ప్రాకృత దేశభాషల్లో చెప్పవచ్చు. వీటికి పద్యాల్లాగా యతిప్రాసలు వర్తిస్తాయని భరతాదుల మతం. ఈ పదాలు వృత్త, నిబంధ, అనిబంధాలని మూడువిధాలు. ఈ నిబంధపదంలో నాలుగు పాదాల చరణమొక్కటిగాని అంతకు మించిగాని ఉండవచ్చు. ఇలాంటి చరణాల అర్థాన్ని వదలక అన్నిటికీ ఏకవాక్యతతో గుదిగ్రుచ్చినట్లు మరలమరలా భాసిల్లునట్టి పల్లవి ఉంటుంది. ఇది పల్లవి, శిఖాపదమని ద్వివిధం. 'పద సమాన మాన పాదయుగ్మము కలది' - పల్లవి. అందులో సగం ఏకపాదం గలది శిఖాపదం. ఈ నిబంధపదంలో పల్లవి ఉంటే శిఖాపదముండదు. శిఖాపదముంటే పల్లవి ఉండదు. ఇలాంటి పల్లవి, శిఖాపదాలతో గూడిన నిబంధపదం చతుర్ధాతుక, త్రిధాతుక, ద్విధాతుక, ఏకధాతుకాలని చతుర్విధం.

కాని ఏకధాతు పదం అరుదుగా ప్రయుక్తమవుతుంది. వృత్తాలు నాలుగు పాదాలతోను, జాతులు రెండు పాదాలతోను ఉన్నట్లే సంకీర్తనలు కూడా చతుష్పాద, ద్విపాదాకృతితో ఉంటాయి. ఇట్టి కీర్తనలలో దరువు, వాక్యం, అర్ధచంద్రిక, ఏల, గొబ్బిళ్ళు, చందమామ పదాలు అనేవి రెండు పాదాలలో ఉంటాయి. ఇవి గాక అష్టపది, పదమాలిక, శరభ పాదపదం లాంటి పదవిశేషాలున్నాయి. ఇంక అనిబంధపదం అంటే అనిర్యుక్తపదం. ఇది తాళబంధచ్ఛందో విరహితమై చూర్ణాఖ్యతో ఉంటుంది. దీనిని తాళగంధి అని కూడ అంటారు. ఇది సూక్ష్మంగా అన్నమయ్య సంస్కృతంలో చెప్పిన సంకీర్తనలక్షణం. దీనికి లక్ష్యంగా వేలసంఖ్యలో అతడు రచించినాడు సంకీర్తనలు" (తె.ప.క. పు11-12)

సుబ్బరామ దీక్షితులు కీర్తన, పదం మొదలైన వాటిని నిర్వచించాడు " కీర్తనము, మాతువు దేవతాస్తుతిగాను, పల్లవి, అనుపల్లవి, చరణాలతోను మొదటి చరణపు కడపటి భాగము అనుపల్లవి యొక్క ధాతువును అనుసరించే తక్కిన రెండు చరణాలు మొదటి చరణ ధాతువును అనుసరించే ఉంటాయి. కొన్ని కీర్తనలలో అనుపల్లవి, చరణాల కడపటి భాగాలు మధ్యమ కాలపు ఆవర్తకములు కాగా, అనుపల్లవి చరణాంతములలో తిరిగి పల్లవి ఎత్తుకొనుటతో మాతువులో భావం పూర్తి అవుతుంది. పల్లవి ఒక ఖండమయితే అనుపల్లవి రెండు ఖండాలు చరణాలు నాలుగు ఖండాలు. పల్లవి రెండు ఖండాలయితే తక్కినవి రెట్టింపుగాను ఉంటాయి. .... .... పదము యొక్క మాతువు శృంగార రస నాయికా నాయక లక్షణ వ్యవహారాదులతో పల్లవి వెంట అనుపల్లవి చరణమాతువులు విళంబకాలముగా పాడదగినది. అనుపల్లవిలోను మూడవ చరణములోను నాయక ముద్రలు అనగా నాయక నామాంకితము ఉండవలెను. అనుపల్లవిలో నాయక ముద్ర ఇచ్చినను. మొదటి చరణ ధాతువు ప్రకారమే రెండవ మూడవ చరణములు కూడ అనుసరించి ఉండాలి. కీర్తన శృంగారాత్మకమై పదం మారింది. ... ... దరువు పదము వలెనే శృంగార రసాత్మకము" ( తె.ప.క. - పు. 12)

జావళి :- ఇది దరువు లక్షణమును, గ్రామ్య గానమును అనుసరించి ఉంటుంది. సరళమైన వ్యావహారిక భాషలో సాగే శృంగారాత్మకమైన తేలికపాట. ధాతువు మధ్యమ కాలంలో చిందులు తొక్కుతూ ఉంటుంది.

కీర్తనల క్రమపరిణామాన్ని రజనీకాంతరావు ఇలా వివరించారు. "జయదేవుని అష్టపదులలో మొదటి ఉద్గ్రాహమనే ఖండము అనుపల్లవిగాను తరువాత ధ్రువమనే ఖండము పల్లవిగాను, తరువాత రచనలలో పరిణమించాయి.

ఉద్గ్రాహంలో రెండు పంక్తులు, ధ్రువంలో రెండు పంక్తులు ఉంటాయి. చరణాలు పంక్తుల చొప్పున ఎనిమిది ఉంటాయి. అందుకే వాటికి అష్టపదులని పేరు వచ్చింది.... .... నారాయణతీర్థుల నాటికి ఆయన తరంగాలలో పల్లవి (ధ్రువం) ముందుకు వచ్చి ఒక పంక్తిగాను, తరువాత రెండు పంక్తుల ఉద్గ్రాహం అనుపల్లవిగాను మారి తాళ్ళపాక వారి నాటివలె ఒక్కొక్కటి నాలుగేసి పంక్తులుగల మూడు చరణాలతో ముగియవచ్చింది.... .... చరణాలు కొన్నిటిలో మూడు మాత్రమే గాక 4, 8, 9, 10 కూడా ఉంటూ వచ్చాయి. క్షేత్రయ్య నాడు, తరువాత త్యాగయ్యాదుల నాడు కూడ పల్లవి, అనుపల్లవి, 3 చరణాలు ఉండే సంప్రదాయం వచ్చింది. క్షేత్రయ్య వరకూ వచ్చిన వారి కీర్తనలలో, పదాలలో చరణాలు మూడేసి ఉండటం కద్దు. త్యాగయ్య, దీక్షితులు మొదలైన అద్యతన వాగ్గేయకారుల రచనలలో కొన్నిటిలో ఒకే చరణం కనబడుతుంది. ... ... తొలిరోజులలో పదము, సంకీర్తనము పర్యాయపదాలుగా ఒకే అర్థంలో వ్యవహారముండేది. అవి శృంగార సంకీర్తనలనీ, అధ్యాత్మ సంకీర్తనలనీ రెండు విధాలయి రానురాను క్షేత్రయ్యనాటికి శృంగార సంకీర్తనలు పదాలనీ, త్యాగరాజు నాటికి అధ్యాత్మ సంకీర్తనలు కీర్తనలనీ వ్యవహారం రూఢమయింది. ...... కీర్తనలో ధాతువు, మాతువు సమపాళ్ళలో ఉంటాయి. క్షేత్రయ్య కాలం నుంచి ధాతువు అధికంగా ఉండి మాతువు తక్కువగా ఉండి విళంబంగా గమక, పలుకలతోను, విన్యాసంతోను గానంచేసే పదశైలి వ్యాపించింది. ఆ తరువాత త్యాగరాజాదుల కాలంలో విలంబపదశైలి మధ్యమకాల సంగతులతో కూడి ఇప్పటి కీర్తన శైలిగా పరిణమించింది.

కీర్తన ధాతువులో సంగతుల విస్తృతితో కూడిన ప్రస్తావము తోడయి త్యాగరాజు నాటి నుంచీ నెరవు కల్పనతో చిట్టస్వర కల్పనలతో మరింత పటిష్ఠమై కీర్తనకు కృతి అనే వ్యవహారం వచ్చింది" (తె.ప.క.-పు 12-13)

సంగీతసాహిత్యవేత్త అయిన రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ పదాన్ని ఇలా నిర్వచించారు - "కాని ఇప్పుడు శృంగారమయమై, ఎక్కువగా విలంబకాలమందు క్వచిత్తుగా మధ్యమకాలమందు నడచుచు పల్లవానుపల్లవములు మూడింటికి తక్కువకాని చరణములు కలిగి ప్రాచీన రక్తిరాగములలో చేయబడిన గేయరచనకు 'పదములని' పేరు. ...... సంగీతరచనా ప్రధానములు త్యాగయ్యగారి రచనలవంటి వానిని 'కృతు'లనుచున్నాము. భక్తిప్రధానములగు రామదాసు పాటలవంటివి 'కీర్తనములు' అనుచున్నాము. సంగీతసాహిత్యములు రెండును చౌకరకముల వైదేశీయ రాగములలో చిల్లర శృంగారపు మాటలు కూర్చిన పాటలను జావళ్ళు అనుచున్నాము. కృతులందు వలె సాహిత్యమును గాని, కీర్తనలందువలె సంగీతమును గాని దిగమ్రింగుటకు పదములలో అనుమతి లేదు. రెంటికిని సమాన ప్రాధాన్యమీయగల సంగీతశిల్పికి తప్ప ఇక్కన వాని కిందులో వప్పుడకదు" (తె.ప.క. - పు. 13-14) - ఈ నిర్వచనాలని పరిశీలిస్తే సంకీర్తన, కీర్తన, కృతి అన్నవాటిని సంగీతజ్ఞులు అర్థవంతంగా ప్రయోగిస్తారన్నది తెలుస్తుంది. పదం అన్నది యతిప్రాసల్ని కలిగివున్న పద్యం కన్నా భిన్నమైనది. పద్యం రాగాన్ని మాత్రమే అనుసరిస్తుంది. పదం రాగతాళాల్ని రెంటిని అనుసరిస్తుంది. పదమే సంకీర్తన, కీర్తన, కృతి అని మార్పులు చెందుతూ వచ్చిందని వాగ్గేయకారుల రచనల్ని పరిశీలిస్తే స్పష్టమవుతుంది.

తెలుగులో సంకీర్తన వాఙ్మయానికి కృష్ణమాచార్యులే శ్రీకారం చుట్టారు. కృష్ణమాచార్యుడు 12వ శతాబ్దివాడని, సింహాచలదేవాలయంలో "సింహగిరివచనాల్ని" సంకీర్తనం చేశాడని పరిశోధకుల అభిప్రాయం.

" ధర కృష్ణాచార్యాదిక, పరికల్పిత పదము తాళబంధచ్ఛందో
విరహితమై చూర్ణాఖ్యం, బరగు ననిర్యుక్తనామ భాసితమగుచున్"

-(తె.ప.క. - పు. 51)

వృత్తి, నిబంధ, చూర్ణాఖ్యలనే త్రివిధ పదాలలో కృష్ణమాచార్యునివి చూర్ణాఖ్యపదాలని తాళ్ళపాక చినతిరుమలాచార్యుడు తెలిపాడు. ఇవి వచన గంధులు. ఈ కృష్ణమాచార్య గేయాలు తాళగ్రంథాలే కాని తాళబద్ధాలు కావు. కనుక తెనుగులో మొదటి వాగ్గేయకారుడు కృష్ణమాచార్యుడు.

సంకీర్తనల సాహిత్యానికి 15వ శతాబ్దం వసంతకాలం. ఈ కాలంలో సహస్రసంఖ్యాకమైన సంకీర్తనలు రచింపబడ్డాయి. తెలుగులో సంకీర్తనల రచనకు ఆద్యుడు, అనవద్యుడు అన్నమాచార్యులు (1408-1503)[8]. అన్నమయ్య రచించిన 'సంకీర్తన లక్షణము' అన్న సంస్కృత గ్రంథమే తొలి తెలుగు సంకీర్తన లక్షణగ్రంథం. అన్నమాచార్య విరచిత సంకీర్తన లక్షణ గ్రంథానికి అతని కుమారుడైన పెదతిరుమలాచార్యుడు ఒక లఘువ్యాఖ్యను సంతరించాడు. వ్యాఖ్యాసహితమైన లక్షణగ్రంథం అలభ్యం. కాని అన్నమాచార్యుని పౌత్రుడు, పెదతిరుమలాచార్యుని పుత్రుడైన చినతిరుమలయ్య సంకీర్తన లక్షణాన్ని మూలవ్యాఖ్యాసహితంగా ఆంధ్రీకరించాడు. ఈ విషయాన్ని ఆయనే ఇలా తెలిపాడు –

"అలరుఁ దాళ్ళపాక యన్నయార్య సుతుఁడు
తిరుమలార్యుఁ డఖిల దేశికుండు
తత్పుత్రాగ్రజుండ ధరలోనఁ జిన తిమ్మ
యాహ్వయుండ దండ్రి యనుమతమున

పరమామ్నాయ సమానమై వెలయు మత్పైతామహగ్రంథమున్
వర చాటూక్తి మదీయ పుణ్యజనక వ్యాఖ్యాతము న్వేడ్క దా
చరణాంభోరుహముల్ మదిం దలఁచి సచ్ఛాస్త్రజ్ఞులింపొందఁగా
వరుసం జెప్పెదఁ బద్య రూపమునఁ దద్వాక్యానుసారంబుగన్

---

8. తె.ప.క. - పు. ౪౪

–"భరత శార్ఙ్గదేవాది లక్షణకర్తలు, సంగీత రత్నాకర, సంగీత చంద్రిక, సంగీత చూడామణి, సంగీత సుధాకరాది గ్రంథాల ప్రబంధాధ్యాయాలలో పదము అని నిర్వచించిన గేయరచనములకును, దేశభాషలకు నిర్దేశించిన ఏలాప్రబంధ విశేషములకును లక్షణం" అన్నమాచార్యుడు తన సంకీర్తన లక్షణ గ్రంథంలో సూచించాడు. ఈ పదములే వేంకటేశ్వర స్వామి కంకితములై, స్వామియే నాయకుడుగా గల లీలావిశేషాలను కీర్తించడం చేత అవి 'సంకీర్తనము'లయాయి"[7] అన్నమయ్యది విద్వత్కుటుంబం. 16వ శతాబ్దాంతం వరకు ఈ సంకీర్తనా ప్రాగల్భ్యం ప్రబలింది. అన్నమాచార్యులు 32,000 అధ్యాత్మ, శృంగార సంకీర్తనల్ని శ్రీవేంకటేశ్వరస్వామి పేర రచించాడు. అందువల్లే సంకీర్తనాచార్యుడన్న బిరుదు సార్థకమైనది. అంతకు పూర్వం బీజప్రాయమైన సంకీర్తనా రచన ఇతని కాలంలో పూచి ఫలించింది. జయదేవుని గీతగోవిందం, తమిళ ఆళ్వారుల 'పాశురాల' సంప్రదాయాలు, అన్నమయ్య సంకీర్తనల రచనకు సహకరించాయి.

అన్నమయ్య అనంతరం పేర్కొదగ్గ సంకీర్తనాకారుడు క్షేత్రయ్య (1590-1678) మువ్వగోపాలుని మీద వేలకొలది పదాలు రచించాడు. "తెలుగు పదకవితాకన్యకు పితామహుడు" అన్న రాళ్ళపల్లివారి ప్రశంసలకు పాత్రుడైనవాడు. క్షేత్రయ్య రచించినవి శృంగార పదాలు. క్షేత్రయ్యనాటి నుండే సంగీత సభల సంప్రదాయం కూడ వెలసింది. రాజులు, రసికులు సంగీతసభలను సమావేశపరిచేవారు. ఈ సంప్రదాయం త్యాగయ్యనాటికి ధృవపడింది. కనుక త్యాగయ్య కాలాన్ని సభాసంప్రదాయ యుగంగ పేర్కొనవచ్చునన్నారు.(ఆం.వా.చ. - పు.82) ఈ సంప్రదాయం త్యాగరాజాదుల తరువాత ఇంకా అభివృద్ధి పొందింది. త్యాగరాజాదుల కాలంలో కీర్తనల్లో ధాతుకల్పనకు ప్రాధాన్యం క్రమంగ హెచ్చింది.

---

7. ఆం.వా.చ. - పు. 36

అంటే పాటలోని సంగతులకల్పన ద్వారా సంగీతపు వరుస ఎక్కువ ప్రధానమై, మాటలు ఉపాంగంగా మారాయి.

అన్నమాచార్యుని అనంతరం పదానికి అభినయాన్ని అనుసంధించిన పదకవితా చక్రవర్తి క్షేత్రయ్య. 17.వ. శతాబ్దిలో నారాయణతీర్థులు, రామదాసు, క్షేత్రయ్య, వీరు ముగ్గురు సంగీతాన్ని మూడు విశిష్ట మార్గాల్లో తీర్చిదిద్దారు. నారాయణతీర్థులు యక్షగానాలకు సంగీతాన్ని జోడించి, ఆధ్యాత్మిక బోధనలు సంకీర్తనల్ని సాధనంగ వాడడం వలన అది భజనపద్ధతి ప్రాచుర్యానికి దారితీసింది. రామదాసు కీర్తనలు భక్తిరస పరమావధిని పొంది పామరజనం సహితం భక్తిమార్గాన సాధన చేయడానికి అనువైన భజనగోష్ఠుల వ్యాప్తికి కారణమైనాయి. క్షేత్రయ్య శృంగారాన్ని ప్రత్యక్షంగ గ్రహించి ఆధ్యాత్మబోధను పరోక్షంగ చూపాడు. క్షేత్రయ్య మార్గం నాట్యానికి, అభినయానికి ప్రాధాన్య మిచ్చింది. "క్షేత్రయ్య తన పదాల్లో సంగీతసాహిత్యాలకు సమప్రాధాన్యం ఇవ్వడమే కాక సంగీతం జోడించి తెలుగులో పదాభినయానికి ప్రాధాన్యం ఇచ్చినవాడు. ఇది ఆనాటి కూచిపూడి నృత్యకళాకారుల ప్రభావంతో పరిపుష్టి చెందింది. ఒక ప్రత్యేకతను సంతరించుకొంది." (తె.ప.క. పు.78) క్షేత్రయ్య తదితరులకన్న ధాతుకల్పనలో పురోగమించి, వాళ్ళకి మార్గదర్శి అయ్యాడు. 'నేటి కర్ణాటక సంగీతపు రాగముల కెన్నో స్పష్టరూపం తెచ్చినది క్షేత్రయ్య పదాలలోనే' (తె.ప.క.-పు.73). క్షేత్రయ్య వాడిన రాగాలు అపూర్వాలు. "తానే నాయిక, తన ప్రాణవల్లభుడు మువ్వగోపాలుడు. తదనుగుణంగా మధురభక్తి పదరచన చేశాడు. ... .... తన పదాల్లో సంగీత సాహిత్యాలను సమ్మేళనం చేసి, అభినయం జోడించి, ఉత్తమ వాగ్గేయకారుడుగా సమున్నత స్థానం ఆక్రమించుకున్నాడు. ... .... చేసింది పదరచనే అయినా, పదకవితా చక్రవర్తిగా, అత్యుత్తమ మధురభక్త్యుపాసకుడుగా తన వైశిష్ట్యాన్ని నిలబెట్టుకొన్న

మహామనీషి" (తె.ప.క. - పు.77)

క్షేత్రయ్య సమకాలికుడే కంచర్ల గోపన్న అనబడే రామదాసు (1620-1680) భద్రాచల రామునిపై అనేక కీర్తనలు భక్తి పారవశ్యంతో రచించి, తెనుగువారి మన్ననలకు పాత్రుడయ్యాడు. రామదాసుకు సంగీతాభినివేశం కన్న అనంతమైన భక్తి దీక్ష అధికం. ఆయన భజనకు కీర్తనల్ని ఉపకరణాంగ గ్రహించాడు. రజనీకాంత రావుగారు రామదాసు కీర్తనల గురించి, వాటిలో విద్వత్ప్రకర్షకు అవకాశం తక్కువై, వాటి సంగీతరచన సరళంగ, స్పష్టంగా లయతో కూడి భావ స్ఫురణ కలిగి, సామాన్యజనం గుంపులుగా కూడి పాడుకోటానికి సుకరంగా ఉంటాయని, ఒకవేళ శాస్త్రీయ విద్వాంసులకు వాటియెడల నిరాదరం కల్గడానికి అదే కారణమై ఉండవచ్చునని అంటారు. ఆయన కీర్తనల్లో దాక్షిణాత్య, ఉత్తరాది రాగాలు సాక్షాత్కరిస్తాయి. అతని కీర్తనలు సంస్కృతాంధ్ర భాషలు రెండింటిలోను లభిస్తాయి. రామదాసుకు భక్తిప్రధానం, కనుక పాండిత్య ప్రకర్షకు పాటుపడలేదు. "అతని సంగీత రచనలను బట్టి అతని ఆశయం పాండిత్యప్రకర్ష కాదనీ, సంగీతం అతని భక్తిసాధనకు ఉపకరణమాత్రమనే చెప్పాలి. అతని కీర్తనలందుకే సహజభక్తి భావావేశంలో, తన్మయత్వంలో అప్రయత్నంగా సంకీర్తన భావానుగుణంగా వచ్చిన సరళమైన రచనలు. అందుకే ఏసారి ఎన్ని గాయకులు చేరిపాడిన, గ్రామ్యమైన మేళంలో వినిపించే బృందగీతులవి. రక్తికి, భజనగోష్ఠులలో 'రామదాసు కీర్తనల తర్వాతనే మిగిలిన వారి కీర్తనలకు పేరు." (తె.ప.క. పు. 81)

ఆ తరువాత అధ్యాత్మ రామాయణ కీర్తనలు రచించిన మునిపల్లె సుబ్రహ్మణ్య కవి (1730-80) పేర్కొనదగ్గ సంకీర్తనకారుడు. అధ్యాత్మ రామాయణ కర్త. ఈయన అధ్యాత్మ రామాయణాన్ని సంకీర్తనలుగ సమకూర్చాడు. సంకీర్తనాత్మకంగా అన్నమయ్య ఆరంభించిన గేయం అధ్యాత్మ రామాయణంలో

కథనాత్మకమైంది. రామాయణ కథనంతటినీ ఆరుకాండలలో 104 కీర్తనల్లో సుబ్రహ్మణ్యకవి రచించాడు.

త్యాగయ్య (1767-1874): నాదోపాసనతో సంకీర్తనలకు పట్టాభిషేకం జరిగింది. త్యాగయ్య భక్తిప్రపూరితాలైన కృతుల్ని రచించాడు. వీనికి త్యాగబ్రహ్మోపనిషత్తు అనే ప్రసిద్ధి కలిగింది. "కృతిలోని భావానికి ప్రధాన సూత్రమైన వాక్యం పల్లవి, అనుపల్లవి, పల్లవి లోని సూత్రమునకు వ్యాఖ్యగా గాని, అనుబంధంగా గాని సాగుతుంది. చరణాలు ఆ వ్యాఖ్యకు విపులమైన భాష్యమనదగినట్లుగా ఉంటాయి. సులభముగా అర్థమయ్యే లలితమైన పదజాలమూ, ఉదాత్తమైన భావాలు, సదాశయాలూ, నిత్య జీవితములో సంభాషణలలో వాడుకొనే లోకోక్తులూ సామ్యములూ త్యాగరాజు కృతులను, సంగీతమును సామాన్యజనులకు కూడ ఆస్వాద యోగ్యములుగా చేసినవి. ఉపనిషత్తులలోని పరమ సత్యములను కూడ సులభశైలిలో తన కృతులలో చొప్పించినందువల్ల, త్యాగరాజు కృతులను తత్త్వవిదులయిన వారు 'త్యాగబ్రహ్మోపనిషత్తు' అని కొనియాడినారు" (తె.వి.స.-పు.329) క్షేత్రయ్య పదాలలో సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యం లభించింది. త్యాగయ్య కృతుల్లో సంగీతానికే అగ్రస్థానం. త్యాగయ్యననుసరించి శ్యామశాస్త్రులు, ముత్తుస్వామి దీక్షితులు మున్నగువారు వారి కీర్తనల్లో కృతుల్లో సంగీతసాహిత్యాల్లో సంగీతానికి అంటే ధాతువునకే అధిక ప్రాధాన్యమిచ్చారు. పదం క్రమపరిణతిలో సంకీర్తన, కీర్తన అయి కృతిగా మారింది త్యాగయ్య కాలంలోనే. త్యాగయ్య కాలంలోని సంగీత వైశిష్ట్యాన్ని గూర్చి రజనీకాంతరావుగారిలా అన్నారు - "ఒక్క దక్షిణ భారత సంగీత చరిత్రలోనే కాకుండా, ప్రపంచ సంగీత చరిత్రలో కూడ 1750 నుంచి 1847 వరకూ అత్యంత ప్రధానమైన యుగం, రెండు చరిత్రలలోను ఈ యుగాన్ని స్వతంత్ర ధాతు కల్పనా యుగమని పిలువవచ్చును. యూరప్ లో

ఆనాడు బీథోవెన్, మొజార్ట్, మెండల్ సోన్, షోపైన్, షూబెర్ట్, వేబర్ అనుగొప్ప సంగీత కర్తలందరూ వెలిశారు. వారందరూ సోనాటా సింఫొనీ ఇత్యాదిగా (ఆర్కెస్ట్రా) వాద్య మేళములపైనీ, ప్రత్యేక వాద్యములపైనీ ప్రయోగింపదగిన సంగీత రచనలను అపూర్వమైన ధాతుకల్పనా చాతుర్యముతో వెలువరించి యశోధనులైనారు. ఇదే యుగంలో తమ స్వతంత్ర ధాతు కల్పనాత్మకములయిన కీర్తనలతో దక్షిణా భారత సంగీతానికి అఖండ పరివ్యాప్తిని చేకూర్చిన అవతారమూర్తులయిన వాగ్గేయకారులు త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు. కర్ణాటక సంగీత చరిత్రకారులు వీరు ముగ్గురినీ సంగీత త్రిమూర్తులనీ, రత్నత్రయమనీ పిలుస్తారు" (ఆం.వా.చ.-పు.314). వీరు ముగ్గురు ధాతుకల్పనా దక్షులున్నూ! "త్యాగయ్య కీర్తనలలో ప్రత్యేకతలు, సంగీత సారళ్యంతో పాటు, సాహిత్యవైభవం కవితా ప్రాభవం, సంగీత భాగం అలా ఉంచి ఆ కీర్తనలు చదువుతూంటే గొప్ప సాహిత్యాన్ని, మధురమైన కవిత్వాన్ని ఆస్వాదిస్తూ ఉన్నట్లు వుంటుంది"[10]

అన్నమాచార్యునితో ఆరంభమైన సంకీర్తనం క్షేత్రయ్యతో శృంగార రూపు దిద్దుకొని, రామదాసు మునిపల్లె సుబ్రహ్మణ్యకవుల రచనల్లో కీర్తనగా రూపొంది, త్యాగబ్రహ్మతో కృతిగా ప్రకృతి దాల్చింది.

## ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు

సంకీర్తనలు భక్తి ప్రధానాలైన వన్నది సువిదితం. భగవంతుని సాన్నిధ్యాన్ని భక్తుని సామీప్యానికి తెచ్చేది కీర్తన. "మద్భక్తా యత్ర గాయన్తి తత్ర తిష్ఠామి నారద' యని భగవంతుడు వచించి, పాటలేని భజన తనకు తృప్తికరము కాదని చాటినాడు".[11] ఇదే భావాన్ని పరిశుద్ధ బైబిలులో

---

10. ఆవులసాంబశివరావు - త్యాగరాజు కీర్తనలు '6'వ భాగం పీఠిక. - పు. iv
11. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ - ఆంధ్ర గాయక జనసభ అధ్యక్షోపన్యాసము

కూడ చూడగలం – "స్తుతి యాగము అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు" (ప.బై.- దావీదు కీర్తనలు 50:23) సర్వశక్తిమంతుడగు దేవుని పలుకులను భక్తుడైన పౌలు ఒకచోట "ఒకనినొకడు కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి" (ప.బై.- ఎఫెసీ 5:19) – అని ప్రజలను హెచ్చరించి యున్నాడు. కావున పాటలేని భజన భగవంతునికి తృప్తికరం కాదని సారాంశం.

"ఉదయనక్షత్రములు ఏకముగా కూడి పాడినప్పుడు, దేవదూతలందరును, దేవుని కుమారులును ఆనందించి జయధ్వనులు చేసినప్పుడు దాని (భూమి) మూలరాతిని వేసినవాడెవడు?" (ప.బై. యోబు 38:7) అన్న బైబిలు వాక్యానుసారం నవగ్రహాల్లో ఒకటైన ఈ భూమికి పునాది దూతలగానంలో, స్వర్లోక సంగీత సునాదాల మధ్య వేయబడింది. సర్వసృష్టి సంగీతమయమే. పక్షుల కలకూజితాలు, సెలయేళ్ళ గలగలలు, జలపాతాల జలజలారవాలు, భీకర సముద్రఘోష, చెట్ల కొమ్మలసందున గాలి గుసగుసలు, ఇవన్నీ ప్రకృతి ఆలపించే సంగీతములు.

ఈ ప్రకృతి సౌందర్యంలో, సృష్టిగానంలో భగవంతుని దర్శించాడు మానవుడు. తాను కూడ భగవన్నామసంకీర్తనంతో తరించాలని సంకల్పించాడు. మానవుడు వాగ్రూపంగా వెల్లడించిన తొలి భావాలు దైవపరమైనవి. సమిష్టిగ ఆలయాల్లో భజనలు చేసినా, వ్యక్తిగతంగ దైవ సంకీర్తనం చేసినా, అవి భావావేశానికే సాధనాలు కాక అనుభవాలకు, దర్శనాలకు వాహికలయ్యాయి. ఇటువంటి భక్తిగీతాలు లేని మతమంటూ లేదు.[6] ఇక క్రైస్తవమతంలో పాటలు ప్రాణవాయుసమము. పాటల ప్రాంగణంలో పుట్టిన యీ భూమిని క్రైస్తవ భక్తిగీతాలు పునీతం చేస్తాయి. ఆరాధనల్లో పాటలు, ప్రార్థన కూటాల్లో

పాటలు, పెళ్ళిళ్ళలో పాటలు, మరణ సందర్భాల్లో పాటలు, నిజానికి క్రైస్తవ జీవితమే ఒక భక్తిగీతం. యేసుక్రీస్తునందు ప్రతిమానవ జీవితం ఒక దివ్య సంకీర్తనమై, తుదకు మానవప్రపంచమంతా స్వర్లోక దివ్యసంగీతానికి ప్రతిధ్వనిగా ఉండాలని దేవదేవుని సంకల్పం. అందుకనే యేసుక్రీస్తు ప్రభుని సువార్త ఎక్కడ కాలు మోపుతుందో అక్కడ సంగీత స్రవంతులు అప్రయత్నంగా, స్వాభావికంగా, జీవకళలతో ఉత్పన్నమౌతాయి"[12] అంటారు భక్తకవి చుండామోటి మాసిలామణి!

యూదామతమే క్రైస్తవ మతానికి మాతృక. యూదామత వృక్షంలోని రెండు శాఖలు క్రైస్తవ్యం, మహమ్మదీయ మతం. యూదామతం క్రీస్తుకు పూర్వం నుండి ఉన్న సనాతన మతం. అందులో దైవ సంకీర్తనమన్నది చాలా ప్రముఖమైనది. మంచికి చెడుకు దైవాన్ని స్మరించడం, స్తుతించడం యూదుల ఆచారం. ఈజిప్టు సమ్రాట్టుల కర్కశ బానిసత్వం నుండి తప్పించుకొని ఎర్రసముద్రాన్ని దాటినపుడు ప్రజలందరూ ఆడిపాడారు. యూదుల్లో ప్రజాదరణని చూరగొని ప్రసిద్ధికెక్కిన దావీదు మహారాజు తలదాచుకొన నీడలేక, సౌలురాజు చేత తరుమబడుతూ, ప్రాణాలు అరచేత పట్టుకొని ఉన్న సందర్భాలలో అనేక కీర్తనల్ని రచించి, వాటికి రాగతాళాలు సమకూర్చాడు.[13] అవి బైబిలులో పాతనిబంధన గ్రంథంలో 19వ గ్రంథంగ కూర్చబడ్డాయి. ఇందులో మొత్తం నూటయాభై కీర్తనలున్నాయి. వీటిలో అధికభాగం దావీదు విరచితాలు గనుక ఇవి దావీదుకీర్తనలన్న పేరుతో వ్యవహృతాలు. ఈ కీర్తనల్లో ఎక్కువ స్తుత్యాత్మకమైనవి కాగా మిగిలినవి ప్రార్థనలు, స్తోత్రగానాలు, విన్నపాలు, విజ్ఞాపనలు, విశ్వాసపూరితాలు, హెచ్చరికలతో కూడినవి. ఇవి హీబ్రూ భాషలో రచింపబడ్డాయి

---

12. మాసిలామణి - తె.క్రై.సా. పీఠిక. - పు. xxiii
13. ప.బై. - దా.కీ. - 57

"సెప్ట్యూజింట్ కాలమునకు (క్రీ.పూ. 283-247) పూర్వము హెబ్రీ భాషలో కీర్తన 'మజ్మోర్' అని పిలువబడినది. ఈ మాటకు సంగీతోపకరణములతో పాడదగిన గీతము అని అర్థము. తర్వాత కాలములో హెబ్రీ బైబిలు గ్రంథమందు "టెహిల్లిమ్" అని పేరు కల్గియున్నది. ఈ మాటకు స్తోత్రములు అని అర్థము"[14] ఈ దావీదు కీర్తనలు దాదాపు క్రీస్తుపూర్వం 586 లో రచింపబడి ఉండవచ్చునని విజ్ఞుల అభిప్రాయం. నిర్దిష్టంగ చెప్పడానికి ఆధారాలు వ్యర్థం. ఈ కీర్తనలు యూదుల నిత్య, నైమిత్తిక కార్యకలాపాల్లో ఇప్పటికీ వాడబడుతున్నాయి.

ఆదిక్రైస్తవ సంఘం యూదుమత ప్రవిష్టులైన యూదులచేత స్థాపింపబడింది. అందుచేత యూదుల ఆచారాలు, మతవిశ్వాసాల్లో కొన్ని క్రైస్తవ్యంలో కొనసాగడం సహజం. క్రైస్తవ్యం యూదామతం నుండి గ్రహించిన వాటిలో ముఖ్యమైనవి, హీబ్రూ బైబిలు. దానిని 'పాతనిబంధన'గ తమ వేదంలో సమకూర్చి, ఏకేశ్వరోపాసనని అవలంబించారు. మోషే నియమించిన పది యాజ్ఞలు, ఇశ్రాయేలీయుల ప్రవక్తల ప్రవచనాలు శిరోధార్యాలయ్యాయి. హీబ్రూ కీర్తనలో క్రైస్తవ సంకీర్తనలుగ రూపొందాయి.

శతాబ్దాలు గడిచే కొలది క్రైస్తవ్యం వృద్ధిక్షయాలకు, మార్పు చేర్పులకు లోనైనది. క్రైస్తవ్యం అన్నది ఉద్గ్రంథాల సమూహమో, ఉన్నతాలయాల కూటమో కాదుగాని అది ప్రజాసందోహం. యేసుప్రభుని వంటి మనస్సు కలిగిన ఆయన అనుయాయుల సమూహం. నిజానికి అందరూ భావించేలా అది ఒక్క మతం కాదు. అందులో అనేక శాఖలున్నాయి. అయినా విభిన్నతలో క్రీస్తుప్రేమచేత ఏకతను కలిగి ఉండటమే అందులోని విశిష్టత.

---

14. ఎమ్. రత్నారెడ్డి - 'కీర్తనల గ్రంథం' - పు. 6

రోమన్ క్యాథలిక్ విశ్వాసాల్ని, ఆచారాల్ని ధిక్కరించి ఆ మత నాయకులపై తిరుగుబాటు చేసి, ఆ సంఘంలో నుండి వెలికివచ్చిన 'మార్టిన్ లూథర్' (1483-1546) ప్రొటెస్టాంట్ క్రైస్తవసంఘాన్ని స్థాపించాడు. ఆయన స్థాపించిన సంఘానికి 'లూథరన్ సంఘం' అని పేరు. లూథర్ ప్రవేశపెట్టిన అనేకమార్పుల్లో ఆలయ ఆరాధనల్లో 'బృందగానం' ముఖ్యమైనది. అంతకుపూర్వం ఆరాధనలో పాలులేకుండ లాటిన్ భాషలో జరుపబడే తతంగాన్ని ప్రజలు మౌనంగ తిలకించే వారు. కాని లూథర్ సంఘారాధనల్లో సంఘస్తులందరు పాటలు పాడి, స్తుతించడాన్ని ప్రవేశపెట్టాడు. లూథర్, అతని మిత్రులు సంకీర్తనల్ని వ్రాసి, ఆ కీర్తనల్ని ఆరాధనల్లో ఉపయోగించసాగారు. అప్పటి నుండి సంఘారాధనలో సంకీర్తనమొక ముఖ్యభాగమైనది. అనతి కాలంలోనే లూథర్ స్థాపించిన సంఘం దేశవ్యాప్తం కావడానికి ఈ సంకీర్తనలే కారణం. "A mighty fortress is our God" ('మా కర్త గట్టి దుర్గము - ఆం.క్రై.కీ. సం.37) అన్న లూథర్ ప్రబోధగీతం 'ప్రొటెస్టాంటుల రణభేరి (The Battle Hymn Of Protestantism) అన్న ప్రఖ్యాతిని గాంచింది. "His (martin Luther) great hymn "A mighty Fortress is Our God" has been Called 'The Battle Hymn Of Protestantism'. To this day a stranger Coming into a Lutheran church from almost any other Christian communion is first startled and then thrilled and invigorated by the hearty Congregational singing, so much a part of the spirit of this great denomination" [15]

15. Charles Francis Potter - "The Faiths men Live By". p.159

ఈనాటికి లూథరన్ ఆరాధనల్లో పాల్గొనే నూతనాగంతకులు ఈ సంగీతంలో పులకించి పోతారనడం అతిశయోక్తి కాదు. కనుక లూథర్ కాలం నుండి పాశ్చాత్యదేశాల్లో సంకీర్తనం క్రైస్తవ ఆరాధనల్లో చోటుచేసుకున్నది. విదేశీ మిషనరీలే భారతదేశంలో క్రైస్తవ సంఘాల్ని స్థాపించారు. వారు తమతమ సంఘారాధనక్రమాల్ని యథాతథంగ భారతీయ క్రైస్తవ సంఘాల్లో ప్రవేశపెట్టారు. కనుక క్రైస్తవ సంకీర్తనలు ప్రతి భారతీయ భాషలోను కోకొల్లలుగ ఉద్భవిల్లాయి.

ఈ క్రైస్తవ సంకీర్తనలు లక్షణానుసారులేనా అన్నప్రశ్న పొడముతుంది. ఈ సందియ నివారణకు ఆంధ్రక్రైస్తవ సంకీర్తనల్ని పరిశీలించడం సముచితం.

పాశ్చాత్య సంగీతప్రపంచంలో సుప్రసిద్ధుడైన బెతోవన్ (1770-1827) కర్ణాటక సంగీతంలో అసంఖ్యాక కృతుల్ని రచించిన నాదబ్రహ్మమైన త్యాగరాజు (1767-1847) ఆంధ్రక్రైస్తవ కీర్తనలకు ఆద్యుడైన చౌధరి పురుషోత్తం (1803-1890) సమకాలికులు. ప్రాతమధురమైన ఆంధ్రక్రైస్తవకీర్తనల్ని సంతరించిన విలియం డాసన్, షార్కి, పులిపాక జగన్నాథం, జాసయ్య బర్డర్, గొల్లపల్లి నతానియేలు కవులు కూడ ఈ శతాబ్దం వారే.

త్యాగయ రామకీర్తనలలాగా వీరు రచించిన ఆంధ్రక్రైస్తవసంకీర్తనలు కూడ ఛందోబద్ధాలు. వీటిలో పురుషోత్తమకవి రచించిన కీర్తనలు నిత్యనూతనంగా, సత్యవైభవంగ, ఆంధ్ర క్రైస్తవ సంగీతజగత్తులో అభిరామంగా విరాజిల్లుతున్నాయి. "చౌధరి పురుషోత్తమకవి, త్యాగరాజు సమకాలికులు కాబట్టి, చౌధరి పురుషోత్తము కవి కీర్తనల్లో త్యాగరాయకృతుల ఛాయలు కానరావు. త్యాగరాజు పూర్వులైన రామదాసు మున్నగువారి కీర్తనల, తరంగాల ప్రభావం ఈయనకీర్తనల్లో కనిపిస్తుంది."[16]

16. బి. థియొడరు - ఛందస్సు - చౌధరి పురుషోత్తముకవి - రాయబారి - జూలై 1970

త్యాగరాజు పూర్వులైన రామదాసు మున్నగువారి కీర్తనల, తరంగాల ప్రభావం పురుషోత్తమ కవి కీర్తనలలో కనిపించడం నిజమే అయినా, త్యాగరాయకృతుల ఛాయలు ఈ కవి కీర్తనల్లో కానరావు అన్న థియోడరు గారి అభిప్రాయం సరిగాదు. భాషలో, భావంలో, రాగంలో త్యాగరాయ కీర్తనలతో సమాన పోలికలు గల కీర్తనలు కొన్ని పురుషోత్తమ కవి రచనలలోను చూడగలం. దీనికి సంబంధించిన వివరణ మూడవ ప్రకరణంలో ఇవ్వబడింది. ఏమైనప్పటికీ పురుషోత్తమ చౌధరిపై రామదాసు ప్రభావం పడినంత గాఢంగా సమకాలికుడైన త్యాగయ్య ప్రభావం పడలేదని పరిశీలన వలన తెలుస్తోంది.

కృతి సంగీత ధాతు ప్రధానమైనది కాబట్టి అందులో సాహిత్యం (మాతు) తక్కువ. కీర్తన భక్తిప్రధానమైనది కాన చరణసంఖ్య అధికం. కీర్తనలో సామాన్యంగ పల్లవి, చరణాలు ఒకే స్వరాన్ని కలిగి ఉంటాయి. కృతికి అలాకాదు. కీర్తనకు, కృతికి ఛందోవిషయంలో భేదం లేదు.

గణం:- కీర్తనకు, పద్యానికి వలె గణనియమం లేకున్నా, తాళంలోని అక్షరాల సంఖ్యతో పాదంలోని అక్షరాలు సరిపడాలి. అంతేకాని అక్షరసంఖ్య సమానంగ ఉండనక్కర లేదు.

ఉదా: "ఉన్నపాటున వచ్చు - చున్నాను నీపాద" - రాగం:- ముఖారి
తాళం:- మిశ్రచాపు

, స రి । మా పా ॥ ద సా । ని దీ ప మ ॥ మ ధ । ప ద దే ప ॥ మపా మగరిస
ఉ ఉ । న్నఆపఆ ॥ టు న ఆ । వ ఆచ్చు ఉ ॥ చు ఉ । న్న ఆఆను । నిఇఇ । పఆదఆ ॥

—ఇటు పాదమున మొత్తము 4 ఆవృత్తములు. ఆవృత్తము 7 అక్షరముల చొప్పున మొత్తము ౨8 అక్షరములు, పాదమున మొదటి భాగమున, రెండవ

భాగమున ఒక అక్షరపు జాగా వలదు. జాగా అనగా తాళము ప్రారంభమైన తరువాత కీర్తన ప్రారంభమగుట "[17]

పద్యానికున్నట్లే కీర్తనకు యతిప్రాసలుంటాయి. ఉత్పలమాలాది వృత్తాలలోను, ద్విపదల్లోను యతిప్రాసలు నియతంగ ఉంటాయి. యతికి బదులు ప్రాసయతి వేయరాదు. సీసము, ఆటవెలది, తేటగీతుల్లో యతికి బదులు ప్రాసయతిని వేయవచ్చు. కాని ప్రాసనియమం లేదు. కీర్తనల్లో ప్రాసనియమం, యతికి బదులు ప్రాసయతిని ఉపయోగించుకునే సౌలభ్యం ఉంది.

ప్రాస :- కీర్తనకు రెండు, మూడు, లేద నాలుగు పాదాలు గల చరణాలుంటాయి. చరణం లోని ప్రతి పాదానికి ప్రాస పాటింప బడుతుంది. అంటే పాద ద్వితీయాక్షరం హల్మైత్రి కలిగి ఉంటుంది.

ఉదా:- "త్రాహి మాం క్రీస్తునాథ దయ జూడ రావే నను
దేహి యనుచు నీ పాదములే దిక్కుగా జేరితినిపుడు
(ఆం.క్రై.కీ. - నెం.313)

- ఇందు 'హ' ప్రాసాక్షరం.

"ధరణి లోని ధనము లెల్ల ధరణి పాలై పోవును
గరిమ తోడ నీవు గైకొను నిరతముండెడి ధనమును"
(ఆం.క్రై.కీ. నెం.291)

- ఇందు 'ర' ప్రాసాక్షరం.

"యేసు నామామృతము కన్నను వేరే మందిక లేదుగా
దోసముల నెడబాపి పరమనివాస పదవికి జేర్చుగా"
(ఆం.క్రై.కీ. నెం.136)

- ఇందు 'స' ప్రాసాక్షరం.

---

17. బి. థియోడరు - ఛందస్సు-మాధురి పురుషోత్తమ కవి - రాయబారి, జూలై 1970

**యతి :-** కీర్తనలోని తాళాన్ని బట్టి చరణంలోని పాదం రెండుగ విభక్తం. పాదంలోని ద్వితీయ భాగంలో తాళం ప్రారంభమయ్యే మొదటి అక్షరం యతిస్థానం.

ఉదా:- "నిన్ను జేరి సాటిలేని - నిత్యానంద మంద చావు
చున్నప్పుడు నిందలు నా - చెన్ని జేరినా..... (ఆం.క్రై.కీ. 313-వ.)

"నను సృజించిన తెఱఁగెఱుంగఁగ - నాకు భయమాశ్చర్యమొదవును" (కీ.327)

"నిన్ను నేను విడువను దేవా - నీవు నను దీవించు వరకు" (ఆం.క్రై.కీ.302)

"శరణు జొచ్చితి యేసునాథుఁడ - శక్తిహీనతఁ గల్గినా" (ఆం.క్రై.కీ. 329)

**ప్రాసయతి :-** పాద ద్వితీయ భాగంలో ప్రథమాక్షరం యతితో వీలుగా లేకపోతే ప్రాసగా ఉన్న అక్షరాన్ని ఆ ద్వితీయ భాగ ద్వితీయాక్షర స్థానంలో యతిగా వేయవచ్చును. అదే ప్రాసయతి.

ఉదా:- "చున్నప్పుడు నిందలు నా చెన్ని జేరినా..." (ఆం.క్రై.కీ. 313)

"వన్నె గాత్రి యేలు పల్కెను మఱియు - మన్నునంటి డెంద మూల్కెను
(ఆం.క్రై.కీ. 106)

చరణమంతా యతికి బదులు ప్రాసయతిని వాడినవారున్నారు.

ఉదా:- "వినరె యో నరులారా - వీనుల కింపు మీఱ
మనల రక్షింప క్రీస్తు - మనుజావతారుఁడాయె
అనుదినమును దే - వుని తనయుని పద
వనజంబులు మన - మున నిడుకొనుచును"
(ఆం.క్రై.కీ. 104)

షేత్రాళ జింక్ కవి "రారె యేసుని జూతము" అన్న ఈ కీర్తన అద్యాంతం రసప్రాసతో నడిచింది.

రాగం: కాంభోజి ; తాళం: ఆది.

రారె యేసుని జూతము కోరిక దీర రారె యేసుని జూతము - రారె యేసుని జూతు రారాజై
మన జీవాధార కరుణామృత సారమై యున్నాడు॥

1. సారహీనమగు సంసారాబ్ధిలో చిక్కి భారమనుచు చింత నొందిన వారికి తారకమైన దేవ
కుమారుడు యేసుడూరార్చుచుండుటకు భూరి సహాయకారుడై చేయూతకు గారి
యిచ్చును క్షేమ తీరంబునకు చేర్చు దాని జూపుచు మీ భారమునే తొలగించును॥

2. ఘోరమైన పాప భారంబు మోయుచు దారి గానక తారుమారైన నరులను గూర్చి తా
చిల్లను నారక బాధ లేక తొలగించుచు నీరసులను భారంబు తా మోయుచు
నేరమధికమను జూచి నేరంబు బాపి శృంగారమైన మోక్ష ద్వారమై యున్నాడు॥

3. కారుణ్యుడును నిర్మల కారుడు దురితాప హారుడు సుద్ధాలంకారుండౌ యేసుని చేత
తీనా వింటిమో యరుల్ మెండగు ప్రారామమున జూతము సార వాక్య ధారలనే బడిపోదుము
దారుణంబగు శ్రమలు బారు బారుగా నున్న పోరి దాటి ప్రభుని చేరి సుఖింతము॥

4. శ్రీ రమ్యపురిని ప్రేమ నీరముగ మిందుచు నిత్యమారోగ్యమును బొంది సారు సారెకు ప్రభుని
నారాధముగ స్తోత్రము బారు బరదేవారాధనము చేతము నోరార నా పేరుకై
పుంకింతము ఊరస్థులై యున్న వారలందున రక్త ధారోదకముచే చేకూరునట్లుగ చేయు॥

(ఆం.క్రై.గీ. 300)

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల్లో ఛందోవైవిధ్యాన్ని ప్రదర్శించిన కీర్తనకారుల్లో 'చెట్టి భానుమూర్తి' దిట్ట. గణాల గుణాగుణాలు తెలుసుకొని మరీ ప్రయోగిస్తాడు. "ఏ కీర్తనకైనా లయాత్మకమైన ఛందస్సే అంతర్లీనంగా వుంటుంది. ఛందస్సు చట్రంలో బిగించిన పాట జవసత్త్వాలు పోడు తేస్తుంది. ఇదో ఈ చెట్టి గారి పాట

చూడండి -

ప॥ సమాను లెవరు ప్రభో - నీ - సమాను లెవరు ప్రభో
సమస్త మానవ శ్రమానుభవమున్ - సహించి
వహించి ప్రేమించ గలనీ ॥ సమాన॥

చ॥ సమాన తత్త్వము - సహోదరత్వము - సమంజసముగా ను
మాకు దెలుపనీ ॥ సమాన॥

౨. పరార్థమై భవ - శరీర మొసగిన - పరోపకారా
నరావతారా ॥ సమాన॥

ఈ కీర్తనలోని ప్రతిపాద ప్రారంభంలో 'జగణ' గణాన్ని ప్రయోగింపబడి, కీర్తనకు ఒక తూపును, ఒక ఊపును తెచ్చిపెట్టింది. ఈ పాటలోని మాటలు అభంగతరంగముల్లా లయాత్మకంగా ఎగిసిపడుతాయి. ఈ లక్షణమే ఇటు పండిత జనరంజకంగానూ, ఇటు పామర జన సంబరంగానూ ఈ గీతాన్ని గంభీరంగా పాడుకునేలా చేసింది. "ఆంధ్ర క్రైస్తవ పాటలలోకెల్లా పూర్ణ ఛందో బాంపేయమాల ఈ గీతిక"[18] - అంటారు ఎండ్లూరి సుధాకర్!

కీర్తనకు పల్లవి, అనుపల్లవి, చరణమన్న మూడంగాలుండాలన్నది లాక్షణిక నియమం. అన్నమయ్యా, ముగ్గురు వారి రచనల్లో ఈ నియమం నియతంగ పాటించబడింది. తెలుగు క్రైస్తవ సంకీర్తనల్లో పల్లవి, చరణాలు మాత్రముండడం ఒక ప్రత్యేకత. అయితే ఆధునిక గీతాలలో కొన్నింటి అనుపల్లవుల్ని ఐచ్ఛికంగ ఉపయోగించడం కనిపిస్తుంది.

ఉదా:- పల్లవి॥ సర్వము యేసే నాకు సర్వము యేసే
అనుపల్లవి॥ శాశ్వతమైన సుఖములేవీ ధరణిలో దుఃఖములే॥[19]

---

18. ఎండ్లూరి సుధాకర్ - క్రైస్తవ భక్తిగీతాల తీరుతెన్నులు - రాయబారి ఆగస్టు 1987 - పు. 13-14
19. ఉజ్జీవ కీర్తనలు - నెం. ౩౧౯ - ప్రచురణ ప్రభువాక్య సువార్తా సేవామండలి - రాజమండ్రి 1983

పల్లవి " రాజాధి రాజు దేవాది దేవుడు త్వరలో వచ్చుచుండెను॥

అనుపల్లవి॥ మన యేసురాజు వచ్చును పరిశుద్ధులను చేర్చ మనను
ఓ..హో మనమునటి వేగుదము "

(ఆ.కీ. - 121)

అనుపల్లవులు లేకపోయినా ఇంగ్లీషు కీర్తనల్లో లాగా 'కోరస్' (chorus) లు, కొన్ని కీర్తనల్లో కానవస్తున్నాయి.

ఉదా:- "దేవుడే నాకాశ్రయంబు దివ్యమైన దుర్గము మహా వినోదుండాపదల సహా
యుండైనన్ భయమును - అభయ మభయ మభయమెప్పుడానంద
మానంద మానంద మౌగ ॥దేవుడే॥

1. పర్వతములు కదలిననూ యుర్వి మారుపడినను సర్వమున ఘోషించుచు
నీ సంద్ర ముప్పొంగినన్ - అభయ మభయ మభయమెప్పుడానంద....॥

(ఆం.క్రై.కీ. 408)

2. "మంగళము క్రీస్తునకు మహిత శుభ వార్తునకు మంగళము త్రిత్వసమన్వితునకు
మంగళము దూత జన మకుట మగు ప్రభువునకు మంగళము వేదాంతమన్ననకును
జయమంగళము సదా శుభమంగళము॥

1. కానాను జనుదెంచి కళ్యాణమును మహిమగా నొనర్చను నీరు గాంచి ద్రాక్షా
పానముగ మార్చి నీ ప్రథమాద్భుత ప్రతిష్ఠ ఘనుతుండ తెల్పితివి మహితముగా
జయమంగళము సదా శుభమంగళము॥

(ఆం.క్రై.కీ. 551)

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో రాగాలు, తాళాలు లక్షణ శాస్త్రోక్తంగానే ఉన్నాయి. డెబ్బైరెండు మేళకర్త రాగాలను గ్రహించి, స్వరకల్పన చేశారు.*

* చూ. పట్టిక I, II

సినిమా లలిత సంగీత ప్రభావం కూడ క్రైస్తవకీర్తనల్లో కానవస్తున్నది. సినిమా సాహిత్యంలో కూడ కొన్ని క్రైస్తవ భక్తిగీతాలు సన్నివేశపరంగా, సందర్భ సహితంగానే చోటుచేసుకోవడం విశేషం.

ఉదా:- "కరుణించు మేరిమాత" — పింగళి రచన

"సాగరతీర సమీపాన తరగని కావ్యసుధామధురం" — రాజశ్రీ రచన

— ఇలా ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు లక్షణవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సంకీర్తనలు సలక్షణమై, సంప్రదాయ విధేయమైనవి. సంగీత సుక్షేత్రాన్ని సుసంపన్నం చేస్తున్నవి (చేయగలవి). క్రైస్తవ సంకీర్తనల రాశిలోనుండి ఆణిముత్యాలవంటి కీర్తనల్ని ఏరి గంపలకెత్తవచ్చు!

# 72 మేళకర్త రాగములలో కూర్చబడిన క్రైస్తవ కీర్తనలు

| | రాగం | కీ.క్ర. సంఖ్య | ఉదాహరణ | రచయిత |
|---|---|---|---|---|
| 1. | అఠాణా | 3 | "రావయ్యా యేసునాథా మా రక్షణా మార్గము, నీ సేవ"... కీ.నెం. 323. | — |
| 2. | అసావేరి | 7 | "పాప పశ్చాత్తాప మొందని వారికి పరమ భాగ్యమెడనబ్బునో"... కీ.నెం. 328. | వి. వెంకటు స్వామి. |
| 3. | ఆనందభైరవి | 43 | "దేవుని ప్రేమ యిదిగో జనులారా భావంబునం దెలియరో"... కీ.నెం. 149. | గొల్లపల్లి నతానియేలు |
| 4. | అహిరి | 3 | "యేసువంటి ప్రియబంధుడు నాకిక నిహపరములలో లేడన్న"... కీ.నెం. 174. | పురుషోత్తము చౌధరి |
| 5. | కమలామనోహరి | 1 | "కోలాహలముగ, గరిమలరగ, గుండె కొలంటు మండను రారా"... కీ.నెం. 227 | మిక్కిలి సమూయేలు |
| 6. | కల్యాణి | 9 | "నాకెంత ప్రోత్సాహానందంబుల్ గల్గుట కేకర్త ఘనమైన హేతువై"... కీ.నెం. 348 | ముంగమూరి దేవదాసు |
| 7. | కాంభోజి | 13 | "యేసు నీ నామామృతము మాకెంత రుచియయ్య దేవ మాడోసము"... కీ.నెం. 140 | యోసేపు దానియేలు |
| 8. | శుద్ధ కాంభోజి | 2 | "ఏడి నా విశ్రాంతి యీ లోకమందు నే దిక్కు గనుగొన్న లేదు"... కీ.నెం. 477 | పురుషోత్తము చౌధరి |
| 9. | కానడ | 1 | "నమో యేసునాథా, నాథా, నమో జీవనాథా సమూన విరహితసనాథ"... కీ.నెం. 88 | వి. జి. ఆనందము |

| | రాగం | కీ.క్రం. సంఖ్య | ఉదాహరణ | రచయిత |
|---|---|---|---|---|
| 10. | కాపి | ౨ | "శ్రీ వినోదదాయకంబు దేవుని వాక్యంబు, జీవమునకు నాస్పదంబు" కీ.సం. ౨౯౭ | గుణ్ణ బత్తుల సమూయేలు |
| 11. | కురంజి | 3 | "సిలువే నా శరణాయెనురా, నీ సిలువే నా శరణాయెనురా సిలువ" సం.౪౪౮ | చెట్టి భానుమూర్తి |
| 12. | కేదార | ౨ | "చేరి భుజియింపుడీ విందు యేసు సిద్ధపరచిన కృపావిందు"... సం. ౨౮౦ | వి. డి. జాన్ సుందరరావు. |
| 13. | కేదారగౌళ | 4 | "దేవా దివ్యానంత ప్రభావ మంంపాహి ఘన యెహోవా స్థావర జంగమ" - సం. 4 | పురుషోత్తము చౌధరి |
| 14. | ఖమాసు | 13 | "చూచుచున్నాము నీ వైపు మా ప్రియ జనక, చూచుచున్నాము నీవైపు" - సం. 11 | పులిపాక జగన్నాథం |
| 15. | ఖరహరప్రియ | 8 | "దేవుడిచ్చిన దివ్యవాక్యమిదేను మనకో యున్నలంరా, భావశుద్ధినికేయు" - సం.౨౩౨ | పురుషోత్తము చౌధరి |
| 16. | గాంధారి | 1 | "మనస! యేసు మరణ బాధ లెనసిపాడవే తన నెవరు గూడవేయం"... - సం.180 | మిక్కిలి సమూయేలు |
| 17. | జంఝూటి | ౨1 | "మనుమీ మనుమీ మనస, నీ వనుదినము యేసుని సరసఘన"... - సం. 39౬ | సి. జేమ్సు |
| 18. | తోడి | 6 | "నిన్ను నేను విడువను దేవా నీవు నను దీవించు వరకు నిన్ను నమ్మితి"... సం.381 | పులిపాక జగన్నాథం |

| | రాగం | కీ.క్రం. సంఖ్య | ఉదాహరణ | రచయిత |
|---|---|---|---|---|
| 19. | ధన్యాసి | ౨ | "ఎఱిగి యెఱిగి చెడిపోతివి మనసా, యిక నీ దిక్కెవ్వరు చెప్పుమా".. కీ.సం. 319 | పురుషోత్తమ చౌధరి |
| ౨0. | ధీరశంకరాభరణం | ౨ | "పాహి లోకప్రభో పాహి లోక ప్రభో పాహి యని వేడు మీరు పాహి లోకప్రభో" - సం. ౨9 | బన్యన్ జోసఫ్ |
| ౨1. | నవరోజు | 6 | "నీతి గల యెహోవా స్తుతి మీ యాత్మతో సల్పించుడి మీ యాత్మతో".. సం. ౮ | పసుపులేటి దావీదు |
| ౨౨. | నాటు | 3 | "స్వామి సింహాసనస్థుడు యుర్వీ పాదపీఠస్థుడు మామకీన దయామయుడు".. సం. ౨౨ | మిక్కిలి సమూయేలు |
| ౨3. | నాథనామక్రియ | 1౮ | "ఏ ముఖంబు తో-డ వత్తు యేసునాథ నీదు మ్రోల కావరించి దిన్నమరచి". సం. 3౨4 | జాన్సన్ కోటి దేవదాసము |
| ౨4. | నీలాంబరి | 1 | "యేసా సంగె గొప్ప యుబ్బును తన శిష్యులకును యేసా సంగె గొప్ప యుబ్బును". సం. ౨73 | పులిపాక జగన్నాథం |
| ౨5. | పంతువరాళి | 10 | "దాసుల ప్రార్థన దప్పక యొసగెడు యేసునాయకుడె మా వేల్పు".. సం. 373 | పురుషోత్తమ చౌధరి |
| ౨6. | పున్నాగ | 1 | "చాలును లోక భోగములు చాలును చాలును మీనములు బట్టుగాలప్పై".. సం. 481 | వేతాళ జాన్ |
| ౨7. | పున్నాగతోడి | 1 | "ఏ మంగళమ్యము ప్రియులారా క్రీస్తు మరణము నైమ్మ, జూడ రమ్మనారె".. సం. 184 | పురుషోత్తమ చౌధరి |

| | రాగం | కీ.గ్రం. సంఖ్య | ఉదాహరణ | రచయిత |
|---|---|---|---|---|
| 28. | బిలహరి | 24 | "నీవు తోడైయున్నంతలు యేసు నిత్యము నాకది మేలు నీవు ధరణిమందు". కీ.413 | పులిపాక జగన్నాథం |
| 29. | బేహాగ్ | 6 | "రారాజగు యేసుని నామం రమ్యంబగు దేవుని నామం, ఈశుండగు యేసుని". కీ.143 | సి. రవివర్మ |
| 30. | భాగేశ్వరి | 1 | "ఓ! దయానిలయా! ప్రభూ! మాకున్న స్థితి బలముగాక నీ దయాపూర్ణ". కీ.277 | మొలతాటి విద్యానందం |
| 31. | భూపాలం | 3 | "ముక్తిగనరే, ముక్తిగనరే మీ మనంబుల శక్తిగల రక్షకుని పలుకులు". కీ.418 | — |
| 32. | భైరవి | 6 | "హృదయమనెడు తలుపునొద్ద యేసునాథుండు నిలచి సదయుడు తట్టుచుండు". కీ.310 | పులిపాక జగన్నాథం |
| 33. | మధ్యమావతి | 8 | "రక్షకుండుదయించినాడట మన కొరకు పరమ రక్షకుండుదయించినాడట". కీ.112 | మోచర్ల రాఘవయ్య |
| 34 | మాయామాళవగౌళ | 1 | "దేవాత్మ జయొందిన దయాళూ పావనాత్మ మము బ్రోచితివో, నీవే గదా మమ్ము". కీ.93 | చెట్టి భానుమూర్తి |
| 35. | ముఖారి | 38 | "ఉన్నపాటున వచ్చుచున్నాను నీ పాద సన్నిధి కారక్షకా యున్న ప్రకారముగానే". కీ.315 | పురుషోత్తము చౌధరి |
| [illegible] | [illegible] | 7 | "నీవే యని నమ్మిక యేసు నాకు నీవే యని నమ్మిక నీవే మార్గంబు నీవే". కీ.145 | మంగమూరి దేవదాసు |

| రాగం | కీర్తన సంఖ్య | ఉదాహరణ | రచయిత |
|---|---|---|---|
| 37. యదుకులకాంభోజి | 18 | "ఓ దేవనేను నీ దాపున నుండెదన్ నీ దాపున నుండెదన్ నాదేవనను" కీ.సం.411 | మత్తాయి సమూయేలు |
| 38. యమునాకళ్యాణి | 8 | "క్రీస్తు లేచెను హల్లెలూయ క్రీస్తు నన్ను లేపును ఇద్దియె సునాద సత్యము" కీ.సం.219 | బి. సూర్యప్రకాశరావు |
| 39. రేగుప్తి | 8 | "కరుణాసాగర నీవె కావా మరణ వెూంరసిల్వమెట్టుకు మోసినావా కరుణా" కీ.సం.206 | గొల్లపల్లి వరదానియేలు |
| 40. శంకరాభరణం | 54 | "యేసుక్రీస్తు మతస్థుడనగా నెవడో మనుజా ఖనము లోపల వాసిప్రభు" సం.360 | మెడికాయల సాధువు |
| 41. శహన | 10 | "నీ చరణములే నమ్మితి నమ్మితి నమ్మితి నీ పాదములే పట్టితి పట్టితి" సం.393 | పురుషోత్తము చౌధరి |
| 42. నాకవరాళి | 1 | "ఎంతో వింత యెంతో చింత యేసు నాధు మరణ మంత పయమంతో" సం.191 | |
| 43. శ్రీరాగం | 7 | "యేసును చూచుటయెన్నటికో పరవాసుడ నసటు యెన్నటికో భూమిర" సం.491 | |
| 44. సారంగం | 2 | "దేవాది దేవాత్మజుం మమ్ము జీవింపు ప్రభురాజుం దేవాది దైవ మనుషా" - సం.623 | పురుషోత్తము చౌధరి |
| 45. [illegible] | 7 | సకలేంద్రియములందు [illegible] విడిచిపోవకుగా" సం.[illegible] | పురుషోత్తము చౌధరి |

| | రాగం | కీ.గ్రం సంఖ్య | ఉదాహరణ | రచయిత |
|---|---|---|---|---|
| 46. | సురటి | 7 | "కల్హరి గిరి జెరుమనసా పిల్వసరస" కీ.సం. 202 | పంతగాని వరదేశి |
| 47. | సౌరాష్ట్ర | 7 | "మనసా నరదము బొందుటకు కన్నను మరి యెుఖ్యముగలదన్న. కీ.సం. 489 | పురుషోత్తమ చౌదరి |
| 48. | హరికాంభోజి | 6 | పాపినయ్యనే, బాపినయ్య కాపాడవయ్యా పాపుభారముమండి'.. కీ.సం. 318 | బైతాళ శింక్ |
| 49. | హుసేని | 2 | నన్ను గన్నయ్య రావె నా యేసు నన్ను గన్నయ్య రావె నా ప్రభువా. కీ.సం. 377 | పురుషోత్తమ చౌదరి |

# హిందుస్తానీ రాగాలలో ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు

| | రాగం | కీ.గ్రం. సంఖ్య | ఉదాహరణ - కీర్తన నెంబరు | రచయిత |
|---|---|---|---|---|
| 1. | ఘంటు | 1 | "మహిమతో మన యేసు ఇహమునకు వేంచేయును సహోదరులారా" - 229 | గొల్లపల్లి సత్యానందము |
| 2. | గుల్ రోఖు | 1 | "వందనం బొనర్తుమో ప్రభో ప్రభో వందనం బొనర్తుమో ప్రభో ప్రభో వందనంబు" - 601 | మత్తయి సమూయేలు |
| 3. | గౌళీపంతు (మిశ్రరాగం) | 1 | "యెహోవాయే నా మహాదేవుడని బహుగ నెరిగితిని నా మందు సహా" - 464 | జుటికె దావీదు |
| 4. | తిలక్కామోద్ | 1 | "దైవప్రేమ మనలనెపుడు దివ్యముగ బంధించుగా దివిని భువిని జేస" - 604 | ఎ. ఛార్లెస్ కిస్సింగర్ |
| 5. | ఖీత్ | 1 | "ప్రభువా నిన్నారాధింపను జేరితిమి యుదయ శుభ కాంతి ప్రభవింపగా" - 46 | మొలతాటి విద్యానందం |
| 6. | బంగాళాఖురి | 1 | "పరమదేశమిదిగో నూతన యెరూషలేమిదిగో సొదర తిరమసపురమిదిగో" - 507 | మేడిశాయల సాధువు |
| 7. | బ్యాగు | 2 | "యేసుని సువర్తమెంత పావనమైనది యెవ్వరు వినియెదరో జగతిన్" - 302 | |
| 8. | భీంప్లాస్ | 2 | "ప్రభువా మమ్మును దీవించి పంపుము నీ కృపనందించి ఓ భవందనము" - 610 | మొలతాటి విద్యానందం |
| 9. | [illegible] | 4 | "సందియము వీడవే నా మనసా యానందమున నుండవే సందియము" - 390 | [illegible] |

| | రాగం | కీ.గ్రం. సంఖ్య | ఉదాహరణ - కీర్తన నెంబరు | రచయిత |
|---|---|---|---|---|
| 10. | మిశ్రమ | 3 | "ఇలపుష్పు తోనుటు కన్న నెంతో యిష్టుటయే ధన్యమృతులలేని భక్తి"-569 | మల్లెల దావీదు |
| 11. | యమున్ | 2 | "శ్రీ యెహోవా నీ తోసంగెదగ్రేయమెదువగ నాదు సంపదలియుయు"-443 | వేపపాటు సుబ్బనమ్మ |
| 12. | శ్యామ | 1 | "కలవరి మెట్టపై కలవర మెట్టిదా సిలువెటు లెక్కితి నా పలుశ్రమలెందీ"-201 | చెట్టి భానుమూర్తి |
| 13. | హిందుస్థాని | 1 | "దేశసేవ జేసి దేవదాసులై వర్ధిల్లుడిలలో మోసమార్గములను విడి రేయుని"-608 | మార్తాండ జ్ఞానప్రకాశం |
| 14. | హిందుస్థానీ కన్నడ | 1 | "నీ ధనము నీ ఘనము ప్రభు యేసుదే నీ దేహము భాగముకోరు యేసుదేవా"-278 | బొంతా సమూయేలు |
| 15. | హిందుస్థానీ కాపి | 3 | "ఆహా మహాత్మా హా సరణ్యా హా విమోచకా ద్రోహరహిత చంపెనిను నా దోషమేగదా"-196 | పంతగాని పరదేశి |
| 16. | హిందుస్థానీ తోడి | 8 | "ఆహా యెంతటి గ్రామముల బాంది తీవచ్చి దాహమందెదు నీకు సిల్వపై దేవా"-190 | కొత్తపల్లి జాన్ |
| 17. | హిందుస్థానీ భైరవి | 1 | "దేవుని గ్రంథము దిన దినము చదువుము పావన మార్గము జీవమార్గము"-283 | — |
| 18. | హిందుస్థానీ ముఖారి | 3 | "అనుకరించెద నేను దినములను బాలు యేసు ననువుగాను జ్ఞానమునందును"-543 | మల్లెల దావీదు |

# తెలుగులో

# క్రైస్తవ సంకీర్తనలు - ఆరంభ వికాసాలు

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలకు 200 సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఈ ఆంధ్ర క్రైస్తవ కీర్తనల చారిత్రక పుట్టుపూర్వోత్తరాల్ని తెలుసుకోవడం కష్టసాధ్యం. ప్రప్రథమంగ ఈ ప్రయత్నానికి పూనుకున్న డా. ఏ. జాల్సన్ "ఆయా కీర్తనలను రచించినవారు ఏయే సందర్భములలో, ఏ యుద్దేశములతో, ఏ యనుభవముతో వ్రాసిరో తనుగొని వ్రాయవలెనను ఉద్దేశముతో నేనీ కార్యమును బూనితిని, గాని నాకు తగినంత ప్రోత్సాహము దొరకలేదు. కీర్తనలు రచించి జీవించియున్నవారికిని, కీర్తిశేషులైనవారి బంధువులకును నేననేక ఉత్తరములు వ్రాసినను వారు జవాబివ్వని కారణమున, సుమారిరువది యేండ్ల క్రిందట నేను వ్రాయబూనుకొనిన యీ పుస్తకమింకను ప్రారంభదశలోనే యున్నది"[1] అని ఇందులోని క్లిష్టతను వివరించారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు కుప్పతిప్పలుగ ఉప్పతిల్లుతూ గ్రంథస్థమైనా, ఆ సంకలన గ్రంథాల వివరాలు గాని, సంకలన కర్తల విశేషాలు గాని అందుబాటులో లేవు. దీనికి కారణం మన జాతికి చారిత్రక దృష్టి లేకపోవడమే. ఆయా కాలాల్లో రచించిన కీర్తనలు పూలరేకుల్లా గాలికి చెదరిపోయాయి. వాటి నన్నింటిని యేర్చికూర్చి సమీక్షించే ప్రయత్నానికి డా. ఆరార్ సుందరరావు ప్రప్రథమంగ పూనుకున్నారు.[2]

మరిదే పెరల్లెల్లు క్రైస్తవ్యం అనేకశాఖల (Denominations) కూడలి. బుసమెల్ల బెంజమిను గారి "ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంఘ చరిత్ర" అన్న పుస్తకంలో పన్నెండు సంఘాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లు, అవి వరుసగా,

1. లండన్ మిషనెరీ సొసైటీ
2. ఎస్. పి. జి. మిషన్

---

1. డా. ఏ. జాల్సన్ - ఆంధ్ర క్రైస్తవ కీర్తనల క్లుప్తచరిత్ర - 1962 ప్రచురణ. - పు. 1
2. చూ. 'తెలుగులో క్రైస్తవ సాహిత్యం' - ఆరార్ సుందరరావు - 1976

3. అమెరికన్ బాప్టిస్ట్ సంఘం
4. చర్చి మిషనరీ సొసైటి (C.M.S.)
5. ఆంధ్ర లూథరన్ మిషన్
6. కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్
7. దక్షిణాసియా మెథడిస్ట్ మిషన్
8. వెస్లియన్ మిషన్
9. అమెరికన్ మెన్నొనైట్ బ్రదరన్ మిషన్
10. ఇండియా పెంతెకోస్తు దైవ సంఘం
11. ఇండియా మిషన్
12. రక్షణా సైన్యం (SALVATION ARMY)[3]

ఆయా శాఖలు తమ ఆరాధనలకు అనుగుణమైన కీర్తనల గ్రంథాలను సంకలనం చేసుకుని ఉపయోగిస్తున్నాయి. ఆ కారణంచేత కూడ ఈ గ్రంథాల వివరాలు లభించడం లేదు. అయినప్పటికీ అందరికి ప్రామాణికమైన ఆంధ్ర క్రైస్తవకీర్తనల గ్రంథం యొక్క పుట్టుపూర్వోత్తరాల్ని కొంతవరకు సంతరించవచ్చు. ఈ గ్రంథం వెలుగు చూడక ముందు ఆంగ్లభాష నుండి అనువాదమైన గీతాలనే క్రైస్తవులు పాడుకునేవారు. ఈ అనువాద కీర్తనల్ని గురించి నాల్గవ ప్రకరణంలో పరిశీలిస్తాం.

విలియం డాసన్, పురుషోత్తము చౌధరి - ఇరువురి సంపాదకత్వంలో 1846వ. సంవత్సరంలో ఒక కీర్తనపుస్తకం శ్రీరాంపురంలో ప్రచురింపబడింది. దీనికి 'డాసన్, పురుషోత్తము కీర్తనల' పుస్తకమని పేరు. ఈ పుస్తకం అలభ్యం కనుక ఇందులోని కీర్తనల సంఖ్య, తదితర వివరాలు తెలియవు.

---

3. బుసమెల్లి బెంజమిన్ - ఆంధ్రక్రైస్తవ సంఘచరిత్ర - 1976 - టి.టి. ఎల్. బి. ప్రచురణ.

దీని మూడవ ముద్రణ 1866.వ. సంవత్సరంలో జరిగింది. దీనిలో మొదటి పుస్తకంలోని కీర్తనల కన్న అధికం ఉన్నాయి. పురుషోత్తముని కీర్తనలు 78, డాసన్, ప్రతిపాటి జగన్నాథం గార్ల కీర్తనలు కొన్ని చేర్చబడ్డాయి. 1869లో మరల వీరిద్దరి సంపాదకత్వంలోనే మరో కీర్తనపుస్తకం ముద్రింపబడింది. దాని ముఖపత్రం ఆంగ్ల, ఆంధ్ర భాషల్లో ఇలా ఉన్నది –

JUBILEE SERIES

HYMNS

FOR

PUBLIC AND PRIVATE WORSHIP

IN

TELUGU METER

BY

THE REV. W. DAWSON

AND

CATECHIST CH. PURUSHOTTAM AND OTHERS

GIVE UNTO THE LORD THE GLORY DUE UNTO HIS NAME; WORSHIP THE LORD IN THE BEAUTY OF HOLINESS

PSALM XXIX - 22 VERSE

FIRST EDITION - 1,000 COPIES

REPRINTED FROM VIZAGAPATNAM THIRD EDITION

MADRAS

PRINTED FOR THE RELIGIOUS TRACT AND BOOK SOCIETY BY H. W. LAURIE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS, 18, CHURCH STREET, VEPERY.

1869

# కీర్తనలు

తెనుగు వరుసను రాగతాళములతో క్రైస్తవుల

యారాధనకై పాడుటకు

చెటకస్ట్లి చౌదరి పురుషోత్తము గారు

మొదలైన కొందరి సహాయమున

రెవరెండ్ ఉల్ల్యమ్ డాసన్ దొరగారి వల్ల

ప్రచురించ బడినవి.

"యెహోవా నామమునకు తగిన స్తోత్రము లతనికి చెల్లించండి; పరిశుద్ధత యొక్క అలంకారమందాయనను ఆరాధించండి"

— కీ. ౨౯. ౨.

---

చెన్నపట్టణము

చిన్న పుస్తకముల సభ వారికొరకు

క్రైస్తవ విజ్ఞాపన ముద్రాక్షరశాలలో అచ్చువేయబడ్డది.

౧౮౬౯ సం॥

ఈ ప్రతి మదరాసు అడయారులోని థియొసాఫికల్ సొసైటీ గ్రంథాలయంలో లభిస్తుంది. ఈ పుస్తకంలో మొత్తం నూటయాభైరెండు కీర్తనలున్నాయి. ప్రతి కీర్తనకు ఆంగ్లభాషలో శ్లోకలుండడం ఇందులోని విశేషం. రాగతాళాలు సూచించబడ్డాయి. 178 పుటల పుస్తకమిది.

ఉదా: సభారాధన - Before Jehovah's awful Throne

రాగము: కాంభోజి

తాళము: ఝంప

ఘనుడైన యెహోవా - గద్దెముందట మీరు - వినతులొప్పుడు
చేయుడీ ॥ ఓ జనులార - ఘనుడైన - వినయంబుగా - నిర్మలానంద
రసవిసరమున మనం బొప్పుచుండ ॥ ఓ జనులార - ఘనుడైన ॥

"సృష్టికర్త స్తుతి" అన్న శ్లోకంతో ఈ పైన ఉదహరించినది మొదటి పాట. "మంగళము బాడరే" అన్నది తుది పాట. ఈ నూటయాభైరెండు కీర్తనలు తెలుగు సరికీర్తనలే. ఆంగ్లానువాదాలు లేవు. ఆంగ్ల శ్లోకాల అకారాదిక్రమ విషయసూచిక కూడ ఉన్నది. ఇందులోని అంకెలు తెలుగువి. ముద్రణలో వలపలిగిలక (ఁ) ఉపయోగించబడింది.

అందులోని ఈ కీర్తనలు ఇప్పటి ఆంధ్రక్రైస్తవ కీర్తనల్లో లేవు. అవి ఆనాడు బహుళ ప్రచారంలో ఉండి ఉంటాయి.

"నాదేవుడై యుండే రాజువిన ఘనపతివో" - ఎరుకుల కాంభోజి రాగం - కీ.నెం.3

"నేను సంతతంబును యెహోవాను సన్నుతింపెదన్" - రేగుప్తి రాగం - కీ.నెం.4

"యెహోవాను నుతించుడీ - యో జనులార" - బిలహరి రాగం - కీ.నెం.5

"ఘనుడు చరాచరకర్త యీశ్వరుడు గణుతింపరె" - బంగాళగౌళి - కీ.నెం.6

"ఉత్తమమైనది యెహోవా సర్వోత్తమమైనది" - సావేరి రాగం - కీ.నెం.7

"పాహిలోక ప్రభో, పాహిలోక ప్రభో - పాహి సర్వార్య నిర్వాహి లోకప్రభో"

- ఆనందభైరవి రాగం - కీ.సం. 8 - ఝంపెతాళం

"హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ఆమేన్

హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా" - శంకరాభరణం - కీ.సం.9 - త్రిపుట తా.

"దేవుని స్వభావలక్షణములున్ను అవతార ప్రభావమున్ను" - అన్న శీర్షిక క్రింద ఈ కీర్తన ఉన్నది -

"ఓ మనుజులార - దేవుని వేడరే మోదములరా" - సురటి రాగం - కీ.సం.10 - త్రిపుట తా.

ఈ కీర్తన పుస్తకంలో కీర్తనకారుల పేర్లు, వివరాలు లేవు.

జాన్ డేవిడ్, ఆర్నెట్ లు ఇద్దరు 1879 లో 'తెలుగు క్రిష్టియన్ హిమ్స్ (TELUGU CHRISTIAN HYMNS) అన్న పేరుతో తెలుగులో కీర్తనల పుస్తకాన్ని అచ్చువేయించినట్లు, దాని ప్రతి ఒకటి ప్రస్తుతం అమెరికాలోని ఒక గ్రంథాలయంలో ఉన్నట్లు డా. ఆరార్ సుందరరావు గారు పేర్కొన్నారు.[4]

1880 వ. సంవత్సరం రామాయపట్నంలో ముద్రణాసౌకర్యమున్నపుడు ఒక చిన్న కీర్తనపుస్తకమొకటి అచ్చు అయినది.

డాక్టరు 'క్లౌ' "అందరికొరకైన వర్తమానము" అన్న ఒక చిన్న కీర్తనపుస్తకాన్ని అచ్చువేయించారు. దానిలో సుమారు ఇరవై కీర్తనలు మాత్రమే ఉన్నవట.[5] దీని కాలం తెలియదు.

1885 వ సంవత్సరం 'వాటర్బరి' చెన్నపట్టణంలో 80 కీర్తనలు గల కీర్తనలపుస్తకాన్ని అచ్చువేయించారు. దాని ఖరీదు ఒక్క అణా మాత్రమే.

---

4. ముఖాముఖి సంభాషణ - 18 జూన్, 1989 - మద్రాసు గురుకుల్.
5. డా. పి. ఇల్విన్ - ఆం.క్రై.కీ.క్ష్ల.వ. - పు.౩

ఈ పుస్తకం కొంతకాలం వాడుకలో ఉన్న తరువాత 1887వ సంవత్సరంలో శ్రీమతి డానీ, కొంతమంది స్వదేశ క్రైస్తవుల సహకారంతో మరొక కీర్తన పుస్తకాన్ని అచ్చు వేయించారు. అది "డానీ కీర్తన పుస్తకం"గ వ్యవహరింపబడుతుంది. ఇందు తెలుగు లోనికి అనువదింపబడిన కీర్తనలు చేర్చబడినాయి. ఆంగ్లానువాద కీర్తనలు తెలుగు కీర్తన గ్రంథంలోకి ప్రవేశించడం ఇదే ప్రథమం.

1888వ సంవత్సరంలో W.W. Stephen కేవలం పురుషోత్తం చౌధరి కీర్తనల్లో 80 కీర్తనల్ని ఎన్నుకొని ఒక పుస్తకంగ సంకలనం చేశారు.

మద్రాసు రెలిజియస్ ట్రాక్ట్ అండ్ బుక్ సొసైటీ (Madras Religious Tract And Book Society) వారు ఆంధ్ర క్రైస్తవ కీర్తనల సంకలన ప్రచురణలో ప్రముఖ పాత్ర వహించారు. 1889వ సంవత్సరంలో 'కీర్తనలు' 'LYRICS' అన్న పుస్తకాన్ని ప్రచురించారు. ఇందులో మొత్తం 84 కీర్తనలున్నాయి. కీర్తనకారుల పేర్లు పేర్కొనబడలేదు. విషయసూచికలో కీర్తనల్ని అకారాదిగ సూచించలేదు. విషయప్రధానమైన వింగడింపులో కీర్తనల సంఖ్యలు తెలుపబడ్డాయి.

ఉదా: "కీర్తనల యందలి సంగతుల వివరము"

దేవుని గూర్చినవి - ౧౮; ౨౨; ౨౮; ౩౫; ౩౬;

ప్రతి కీర్తనకు రాగం, తాళం సూచితం!

'Tract Society' వారికి ఈ సంకలనం సంతృప్తిని కలిగించినట్లు లేదు. 1888వ సంవత్సరాదిలో ఈ సంస్థాధికారియైన డా. ముర్డాక్ (Dr. Murdoch) వివిధ మిషనెరీ సొసైటీలకు చెందిన ప్రతినిధులను సమకూర్చి W.W. స్టీఫెన్ ఆధ్వర్యంలో ఒక సంపాదకవర్గాన్ని ఏర్పరచాడు. ఈ సంపాదకవర్గం డానీ కీర్తనల పుస్తకంగ ప్రచారంలో ఉన్నదాన్ని స్వీకరించి, సంస్కరించి, విస్తృతపరచి, "తెలుగు కీర్తనలు" అన్న పుస్తకాన్ని 1893 లో వెలికి తెచ్చింది. ఈ సంస్కరణలో

ఈ సంస్కరణలో స్టీఫెన్ కి పురుషోత్తము చౌధరి, పులిపాక జగన్నాథం చేదోడు, వాదోడుగ ఉండి నిర్వహించారు. ఈ సంకలనంలోని కీర్తన కారులనందరిని గుర్తించే ప్రయత్నం జరిగింది. అమెరికన్ బాప్టిస్టు మిషనుకు చెందిన డా. డౌనీ (Dr. DOWNIE) గోదావరి డెల్టా మిషనుకు చెందిన బీరు (BEER), అమెరికన్ లూథరన్ మిషనుకు చెందిన వర్ల్డు (WORLD) తమ శాఖల ఆరాధనల కీర్తనల గ్రంథాల్ని అందించి స్టీఫెన్ తో సహకరించారు. ఇందులోని కీర్తనల సంఖ్య తెలియలేదు. ఈ పుస్తకం అలభ్యం. తరి ట్రాక్ట్ సొసైటీ (Tract Society) వారు క్రిష్టియన్ లిటరేచర్ సొసైటీ వారు కలిసి ఈ పుస్తకాన్నే పునర్ముద్రించారు. 1930 వ సంవత్సరంలో ముద్రించిన ప్రతిలో స్టీఫెన్ మున్నుడి వలన పై విషయాలు తెలియవచ్చాయి.

1898 వ. సంవత్సరంలో సి. ఎఫ్. కట్లర్ ఒక కీర్తన పుస్తకాన్ని ముద్రించినట్లు సంగీత వాఙ్మయసూచిలో పేర్కొన్నారు.[6] అదే వాఙ్మయసూచిలో జె. రాజరత్నం 'క్రైస్తవ సుకీర్తనలు (1908), శ్రీపతి నరసింహారావు 'క్రైస్తవ భజన కీర్తనలు (1913), అద్దంకి దావీదు "కీర్తనలు" (1919), టి. జె. హాప్కర్ "కీర్తనలు" (1921) సంకలించినట్లున్నది. అద్దంకి దావీదు, టి. జె. హాప్కర్ కీర్తనకర్తలు కావడం విశేషం.

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల చరిత్రలో చెప్పుకోదగ్గ మలుపు 1921 వ. సంవత్సరంలో కనిపిస్తుంది. బీర్ (J. W. BEER) గోదావరి డెల్టామిషను సభారాధన ఉపయోగార్థం 'తెలుగు కీర్తనలు' అన్న పుస్తకాన్ని సంకలనం చేశారు. ఇది 242 తెలుగు రాగాల కీర్తనలు, 42 ఇంగ్లీషు రాగాల (అనువాద) కీర్తనలతో రెండు భాగాలుగ విభక్తం. కఠిన పదాలకు అర్థసూచికలో అర్థాలియ్యడం ఇందులోని ప్రత్యేకత.

---

6. సంగీత వాఙ్మయసూచి - శ్రీ గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయం - అముద్రితం

తప్పొప్పుల పట్టికను అనుసంధించారు. ప్రథమ భాగంలో సువార్త ప్రకటనలో ఉపయోగ పడే కీర్తనలు, ద్వితీయ భాగంలో సంఘారాధనలో ఉపయోగపడే కీర్తనలు సంతరించ బడినాయి.

పరిశోధనా పరమేశ్వరులనదగిన బి. థియోడరు గారు ఇటీవల జి.డి.ఎమ్. (G.D.M.) వారి తెలుగు కీర్తనల పుస్తకం 15వ ముద్రణ సందర్భంగా వ్రాసిన వ్యాసం (అముద్రితం) లో – "ఈ కీర్తనలు ప్రప్రథమంగా జీరదార గారితో సంకలనం చేయబడ్డాయి. కాని ఇవి కేవలం మన మిషనుకు మాత్రమే సంబంధించిన కీర్తనలు కావు. అన్ని శాఖలలోని క్రైస్తవులు సుమారు 150 ఏండ్లుగా పాడుతున్న కీర్తనలు. ఆంధ్ర క్రైస్తవులలోని అన్ని శాఖలనుండి భక్తులు రచించిన కీర్తనలు. అయితే కొన్ని పురాతన కీర్తనలు పూర్వీకులు రచించినవి కొన్ని ప్రాంతాలలోనే ప్రచారంలో ఉన్నాయి. ఇతర ప్రాంతాలలో ఆ కీర్తనలు ఉన్నట్లే తెలియదు. దీనికి కారణం, ఆయా శాఖలవారు ఎవరికి వారే వారి అవసరం కొద్దీ, వారి ఆర్థిక స్తోమత కొద్దీ ఈ కీర్తనలు ముద్రించుకొనేటప్పుడు కొన్నింటిని వదిలివేయడం జరిగింది. అక్కడ స్థానికంగా ఉన్న కవుల కీర్తనలు కొన్ని చేర్చడం కూడ జరిగింది" – అన్నారు.

బాప్టిస్టు మిషను వారు కూడ తమ ఆరాధనల్లో ఉపయోగించుకోవడానికి కీర్తన గ్రంథాల్ని అచ్చువేశారు. తెలుగు బాప్టిస్టు పబ్లికేషన్ సొసైటీ వారిచే, అమెరికన్, కెనెడియన్ బాప్టిస్టు మిషనుల చేత నియుక్తమైన కమిటీ వారి ద్వారా ఈ పుస్తకం ముద్రితం. 1927 లోను, 1937 లోను రెండు సంకలనాలు ప్రచురించబడినాయి.

క్రైస్తవ కీర్తనలు తెలుగులో 1830 ప్రాంతం నుండి ప్రచారంలో ఉన్నవి. అప్పటినుండి 1960 వరకు పుంఖానుపుంఖాలుగ కీర్తనలు వెలువడినాయి. ఇదిలా రచించబడిన కీర్తనలు పాండితీప్రకర్షతో భక్తిభావాలతో ప్రజల ఉల్లాల్ని కొల్లగొన్నాయి.

1960 వ సంవత్సరంలో 'మధురగీత సుధాధుని మోసిలామణి' గారి కీర్తనలు జనరంజకంగ వెల్లివిరిసాయి. ఆ తదనంతరం ఆంధ్ర క్రైస్తవ కీర్తనల చరిత్రలో క్షీణయుగంగ తోస్తుంది. ఈ ఆధునిక కాలంలో ప్రాచీనులవలె ప్రతిభావ్యుత్పత్తులతో కీర్తన రచన కొనసాగడం లేదు. భాష మీద అధికారం లేకపోవడం, పాటప్రక్రియ, రచనాసంవిధానం, అవగాహనకు రాకపోవడం నేటిపాటల విఫలతకు కారణాలని ఎండ్లూరి సుధాకర్ తమ 'క్రైస్తవ భక్తిగీతాలు - తీరుతెన్నులు' అన్న వ్యాసం (రాయబారి 1987 జూలై) లో అభిప్రాయపడినారు.

ఇంతటి అమృత నిష్యందమైన కీర్తనలు రచించిన తెలుగు కీర్తనకారులు శతాధికంగ ఉన్నారు. వారిలో క్రైస్తవ సంకీర్తనా పితామహుడు పురుషోత్తమ చౌధరి ఆద్యుడు. ఆయన తొలిగీతం 1833 వ సంవత్సరంలో వెలువడింది.

"మా యేసుక్రీస్తుని మరుగు గల్గెనురా
నా యాత్మ ఘన రక్షణగము నెక్కెను రా" (ఆం.క్రై.కీ. 490)

ఆయన చరమగీతి 1882లోనిది. "సకలేంద్రియములు లారా బాలం మింపుచి రారె. నిక నన్ను విడిచి పోవుటకు వేళయ్యెన్" (ఆం.క్రై.కీ. 485) – ఈ కీర్తన క్రైస్తవ సంకీర్తనల్లో మకుటాయమానమనదగినది. చౌధరి తదనంతరం పేర్కొనదగ్గ భక్తకవులు విలియం డాసన్ (1816-1875), పులిపాక జగన్నాథం (1826-1896) గొల్లపల్లి నతానియేలు (1839-1914), చెట్టూరి జాన్ (1840-1895), ముత్యాల దావీదు (1867-1926), ముంగమూరి దేవదాసు (1875-1960), ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పంతులు (1876-1942), చెట్టి భానుమూర్తి (1882-1973), మద్దెలదావీదు (1890-1961), పి.బి. మోసిలామణి (1914-90), ఎ.సి. కన్నింగర్ (1915- )

కీర్తనలను సంతరించిన స్త్రీలు కూడ కొందరున్నారు. వారు ఫిలిప్ బి. జ్ఞానరత్నమ్మ (1890-1960), వేశపోగు గుల్బినమ్మ (1905-71),

కొమ్ము కృప, కల్లి చంద్రమ్మ, పిల్లి విజయ బాబ్లెస్ (1926- ) మొదలైన వారు. వీరి కీర్తనలు ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథాలలో లభ్యాలు. వీరు జాతీయరత్నాలవంటి కీర్తనల్ని జాలువార్చారు. అంతే కాక కీర్తనలకు కావ్య గౌరవాన్ని కల్పించి విఖ్యాతికెక్కారు.

నీటిబుగ్గలాగ ఊటలా క్రైస్తవ కీర్తనల సంకలనాలు ఈనాటికీ అవతరిస్తూనే ఉన్నాయి. ప్రత్యేక సందర్భాలకనుగుణంగా, ప్రత్యేక సువార్తకూటముల నిమిత్తం కీర్తనల్ని సంతరిస్తూనే ఉన్నారు. ఈ వ్యవసాయం నిరంతరం కొనసాగుతునే ఉన్నది.

వివిధ సంకలనాల పరిశీలన వలన తెలియవచ్చిన విశేషాలు:

1. తెలుగు క్రైస్తవ కీర్తనల సంకలనాలకు ఇంగ్లీషు కీర్తనల పుస్తకాలే ఆధారాలు. విషయ వింగడింపు; విషయ సూచికల సమకూర్పు; రాగతాళాల నిర్దేశం; ప్రతి కీర్తనకు తెలుగులో, ఇంగ్లీషులో శీర్షికలుంచడం ఇత్యాది, ఇంగ్లీషు కీర్తనల గ్రంథాల అనుకరణమే.
2. పిల్లల కీర్తనలు (బన్యన్ జోసెఫ్ 1894); పెద్దల కోసమైన సువార్త గీతాలు (బుసమల్ల బెంజమిన్ 1902) సమయ సందర్భగీతాలు (జొన్నకంటి డేనియల్ -1915) ప్రబోధ గీతాలు (జెర్నాడ్ మెండీ 1890) సువార్త కీర్తనలు, యువజన గీతావళి; సువార్త అభినయ పాటలు (1928); స్త్రీల పాటలని ప్రత్యేకంగా ఆయా వయస్సులకు ఉద్దేశింపబడినవి ఉన్నవి.
3. కావ్యాలకు వలె కీర్తనల్ని కూడ ఆయా కాలాల్లో సంస్కరించి, సంశోధిత సంకీర్తనల్ని వెలువరించారు. ఈ బృహత్కార్యానికి సంపాదక వర్గాల నేర్పరచారు. ఆయా సంకలనాల్లో కీర్తనల సంఖ్యని పెంచడం, కుదించడమన్నది ఐచ్ఛికం. కీర్తనల వాడుకను బట్టి వాటిని ఉంచడం, తీసివేయడం జరిగింది. కొన్ని కీర్తనలు పరిమితి పరిధిలోనే ప్రచారంలో ఉండేవి. బహుళ ప్రచారంలో లేనివాటిని పరిత్యజించడం జరిగింది. కొత్తనీరు పాతనీటిని కొట్టివేసేలా కొత్త కీర్తనలు పాతవాటి స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి.

4. ఈ కీర్తనల సేకరణలో, సంస్కరణలో, సంకలనంలో విదేశీయులు ప్రముఖపాత్ర వహించడం విశేషం. విలియం డాసన్; క్లే; ఎ.ఎ. స్టీఫెన్; డా. డౌనీ; బీర్; వుల్ఫ్ లకు ఆంధ్రక్రైస్తవులు ఋణపడి ఉన్నారు. ఈ విదేశీయులు క్రైస్తవ కీర్తనలకు చేసిన సేవ చిరస్మరణీయం. వ్యక్తుల మస్తకాల్లో మరుగునపడి ఉన్న కీర్తనల్ని వెలికితీసి పుస్తకాల్లో భద్రపరిచారు.

5. 1846 వ. సంవత్సరం నుండి నేటివరకు కొన్ని వందల పాటలపుస్తకాలు ప్రచురించబడినాయి. కొందరు అనామక భక్తకవులు రచించిన కీర్తనలు సంకలనం చేసిన పాటలపుస్తకాలు అసూర్యంపశ్యలుగానే ఉన్నాయి. పురుషోత్తం చౌధరి పూర్వం నుండి ఇప్పటివరకు ఇంచుమించు 30,000 క్రైస్తవ భక్తిగీతాలు ఆంధ్రదేశం నలుమూలల వ్యాపించి యున్నట్లు విజ్ఞుల అంచనా.[7]

6. ఆధునిక సాధనాలైన గ్రామఫోను, టేప్ రికార్డర్లు, కేసెట్లులు, ఈ కీర్తనల రచనకు, వ్యాప్తికి తోడ్పడుతున్నాయి. సంగీత సంస్థలైన 'సువార్తవాణి'; 'ప్రేమవాణి'; 'విశ్వవాణి'; 'అమృతవాణి'; 'ఆకాశవాణి' క్రైస్తవ కీర్తనల పరివ్యాప్తికి దోహదం చేస్తున్నాయి.

## కీర్తనల పరిష్కరణ:

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల్ని అన్నిశాఖల్లోని క్రైస్తవులు సంఘ ఆరాధనల్లో, కుటుంబ ప్రార్థనల్లో, పాడుతూనే ఉంటారు. ఇవి ఆంధ్రక్రైస్తవ శాఖలన్నింటికి చెందిన భక్తులు రచించిన కీర్తనలు.

ముద్రణ సౌకర్యాలు అప్పుడప్పుడే వెలసిన కాలంలో ఈ కీర్తనల రచన ఆరంభమైనది. కనుక ముద్రణ సౌకర్యాలు లేని ప్రాంతాల్లో

---

7. ఎండ్లూరి సుధాకర్ - 'క్రైస్తవభక్తిగీతాలు తీరుతెన్నులు' - రాయబారి 1987 జూలై

వ్రాయసకాండ్రు వీటిని వ్రాసేవారు. అట్టి సందర్భాల్లో వ్రాయసగాండ్ర స్ఖాలిత్యాలు కొన్ని పుస్తకాల్లో ఉండేవి. ఈ కారణంగ వివిధ ప్రతుల్లో పాఠభేదాలు ఏర్పడినాయి. క్రైస్తవకీర్తనల పరిష్కర్తకు బైబిలుజ్ఞానంతో పాటు భాషాజ్ఞానం, ఛందఃపరిజ్ఞానం కూడ అవసరం. కీర్తనకారుని హృదయం తెలియడం కూడ అవసరమే.

పురుషోత్తమకవి రచించిన 'ఇదిగో, గొల్లెలకాపరి' అన్న కీర్తన కొన్ని ప్రతుల్లో 'ఇడుగో' అని ఉన్నది. ఈ పల్లవిలోని తదుత్తరపాదభాగాల్లో 'కడు, రడు, బడె, రిడి' అని 'డ'కార ప్రాస ఉన్నది. ఈ ప్రాసను బట్టి 'ఇడుగో' అన్నదే నిర్ధారక ప్రయోగమని నిర్ణయించాలి.

ఛందస్సులో పరిచయం లేని కవుల కీర్తనల్లో యతిప్రాస దోషాలు, వైరి సమాసాలు కనిపిస్తున్నాయి.

ఉదా:- పరమతండ్రి; పుణ్యవేళలు; రక్తబొట్లు
సంతోషపాటలు;

వీటిని ఇప్పుడు సవరిస్తే గణాలు యతిప్రాసలకు భంగం కలుగుతుంది.

కొన్ని కీర్తనల్లోని కొన్నిపదాలకు నిఘంటువుల్లో అర్థాలు కానరావడం లేదు. ఉదా: 'నివహము' అంటె 'భూమి' అన్న అర్థం లేదు. కాని ఆ కీర్తనలో ఆ అర్థంలోనే ఆ పదం ప్రయుక్తం.

"దేవా సహాయము నివ్వు" (ఆం.క్రై.కీ. 376) అన్న కీర్తనలో ఉత్క్రోష్టములు - ఉత్కృతములు - నికృష్టములు అన్న పదాలు అర్థవంతంగా తోచవు.

ఈ విషయాలన్నింటిని గమనించే సంకీర్తనల పరిష్కర్తలు పరిష్కరింప ప్రయత్నించారు.

**కీర్తనల వింగడింపు:** అసంఖ్యాకమైన ఆంధ్రక్రైస్తవకీర్తనల్ని విషయప్రాధాన్యతను బట్టి ఈ విధంగ వింగడించవచ్చు —


కీర్తనలు
నిత్య కీర్తనలు
నైమిత్తిక కీర్తనలు
ఉభయ సంధ్యా కీర్తనలు
ప్రస్తుతి కీర్తనలు
విజ్ఞాపన కీర్తనలు
ఉత్సవ కీర్తనలు
శుభసమయ కీర్తనలు
ఆదరణ కీర్తనలు
ఆలయప్రతిష్ఠ కీర్తనలు
సమర్పణా కీర్తనలు

ఈ విభజన స్థూలమైనది మాత్రమే. ఇందులో అంతర్విభాగాలు చాలా ఉన్నవి.

కీర్తనలు - అంతర్విభాగాలు:

1. సాష్వను భవ కీర్తనలు
2. స్తుతి కీర్తనలు
3. విజ్ఞాపన కీర్తనలు
4. ధ్యాన కీర్తనలు
5. భక్తి కీర్తనలు
6. పండుగలు (పుణ్యదినాల) కీర్తనలు
7. ఆదరణ కీర్తనలు
8. ఆనంద కీర్తనలు
9. ప్రబోధాత్మక కీర్తనలు
10. హెచ్చరిక కీర్తనలు
11. సువార్త కీర్తనలు
12. సిద్ధపాటు కీర్తనలు
13. సిలువధ్యాన కీర్తనలు
14. పరలోక వైభవ కీర్తనలు
15. రాకడ లేక, ఆగమన కీర్తనలు
16. ఉత్సవ కీర్తనలు
17. క్షమా కీర్తనలు
18. కానుక కీర్తనలు
19. ప్రభు సంస్కార కీర్తనలు
20. ఉజ్జీవ కీర్తనలు
21. నిరీక్షణ కీర్తనలు

22. భావ కీర్తనలు
23. సమర్పణా కీర్తనలు
24. వైయక్తిక కీర్తనలు
25. జానపద కీర్తనలు
26. ప్రభాత కీర్తనలు
27. భజన కీర్తనలు
28. రక్షణా కీర్తనలు
29. దినచర్య కీర్తనలు
30. కృతజ్ఞత కీర్తనలు
31. ఉల్లాస కీర్తనలు
32. ప్రకృతిస్తవ కీర్తనలు
33. బాలల కీర్తనలు
34. దైవప్రేమ కీర్తనలు
35. ప్రార్థన కీర్తనలు
36. ప్రతిష్ఠిత కీర్తనలు
37. సాయంకాల కీర్తనలు
38. దేశభక్తి కీర్తనలు

## నిత్యనైమిత్తిక కీర్తనలు :

దైనందిన చర్యలో పాడుకొనేవి నిత్యకీర్తనలు. క్రైస్తవులకు బైబిలు గ్రంథం తరువాత సమాదరణీయమైనది ఆంధ్రక్రైస్తవకీర్తనల గ్రంథమే। క్రైస్తవులకు దైనందిన చర్యలో ఉభయసంధ్యాసమయాల్లో బైబిలుపఠనం, కీర్తనల గానం రెండూ విధిగ ఆచరింప బడుతాయి. వారి కుటుంబారాధనల్లో ఇది తప్పనిసరి.

ప్రతి ఆదివారం సామూహికంగ కలిసి జరిపే ఆరాధనలో కీర్తనలు ప్రాధాన్యం వహిస్తాయి.

క్రైస్తవులు ప్రతిసందర్భాన్ని పురస్కరించుకొని కీర్తనలు పాడడం అనూచానంగ వస్తున్న ఆచారం. శుభాశుభ సందర్భాలు, క్రొత్తసంవత్సరం, ఈస్టరు, క్రిస్మస్, కోతపండుగ, మొదలైన పర్వదినాలలో, పెళ్ళిళ్ళు, నామకరణాలు, బాప్తిస్మం, గృహప్రవేశం, ఆలయప్రతిష్ఠ, సంవత్సరాద్యంతాలు, అంత్యక్రియలు, ఇంకా ఇటువంటి వాటి మొదలైన సందర్భాల్లో పాడేవి నైమిత్తిక కీర్తనలు.

## నిత్య కీర్తనలు:

1. ఉభయ సంధ్యాకీర్తనలు:- ఇంగ్లీషు కీర్తనల గ్రంథాల్లో "MORNING PRAISE AND EVEN SONGS" అన్నవి ప్రధానస్థానం వహిస్తాయి. వాటిని అనుసరిస్తూ తెలుగులోనూ భక్తకవులు భగవంతుని మనసారా స్మరించి, తరించారు. ప్రభాతవేళల్లో, ప్రొద్దుగుంకే సమయాల్లో సృష్టికర్తను స్మరించి, ప్రశాంతిని పొందుతారు. దావీదు మహారాజు కూడ "దేవా, నాదేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును".[8] వేకువనే భగవద్దర్శనం పాపహరం కాగలదు: "నా ప్రాణమా మేలుకొనుము, స్వరమండలమా సితారా, మేలుకొనుడి, నేను వేకువనే లేచెదను".[8]

పురుషోత్తమ చౌధరి కలంనుండి వెలువడిన ప్రాతఃస్తవం -

కాంభోజి రాగం, ఝంపె తాళం:

"తెల్లవారిన వేళ, తెలివొంది మన క్రీస్తు దివ్యనామము, బాడరె యిం-
ప్రియులార దివసరక్షణ చేసెరే అల్లరొందక మనము పిల్లలతో నిమనల
జల్లదనముగ రాత్రి యెల్ల గాచిన విభుని ॥తెల్ల॥

---

8. ప. బై. - దా. కీ. 63:1, 57:8

1. నిద్రపోయిన వేళ నిఖిలాపదల బాపి నిగలన్ని గడుపు విభునిన్. భద్రముగ
   వినతించి భయభక్తితో మనము మాద్రితొక్కులగేలు మొక్కి మ్రొక్కుదము॥
2. భానుఁడుదయంబయ్యె బక్షులు వికసిల్లి గానములు చేసె బక్షులత.
   మానసాబ్జములలర మనము కల్వరిమెట్టపై నెక్కి వినుతించెడి ప్రభు ...॥

(ఆం.క్రై.కీ.

ఈ కీర్తనలోని పదాలకూర్పు ప్రాతఃకాల గీతల పదనాంకురాన్ని తలపిస్తున్నవి. పై రెండవ చరణం సుందరసూర్యోదయ వర్ణచిత్రం.

2. పక్షులెల్లను కిలకిలంచును ప్రభుని మహిమలు బల్కఁ దొడఁగెను.
   రక్షకుని సకలోపకృతులను రమ్యముగ నుతియించి పాడఁగ ॥మేలు॥
3. నిదురబోయిన వేళ నొక్క నిమిషమైనను బాసియుండక.
   పదిలముగ రక్షించు దేవుని ప్రస్తుతింప మహాముదంబున ॥మేలు॥
4. మేటియౌ హృదయాబ్జములలో మీ కృతజ్ఞతా కుసుమంబులు.
   నేటుగా ధరియించుకొని యిటు నిర్మలాత్ముని పూజసేయఁగ ॥మేలు॥

పదగాంభీర్యం, భావపుష్టి కలగలిపి ఆహ్లాదకరమైన ఉదయాన్ని వర్ణించే ఈ చరణాలు 'మిక్కిలి సమూయేలు' కవి వ్రాసిన "మేలుకొనరే మీ మనంబుల మేలిమిగ మీ మొరఁదప్పక పాలుమాలక లేచి దేవుని పాదములు పూజింప గ్రక్కున" అన్న కీర్తనలోనివి. (ఆం.క్రై.కీ. 41)

**సాయం ప్రార్థనా కీర్తనలు :-** సాయం ప్రార్థనాగీతాల్లో చీకటిలో పొంచి ఉన్న ఆపదలను తప్పించి, సుఖనిద్రను ప్రసాదించుమని, ఆ రోజులో చేసిన పాపాలను మన్నించమని, ఒకవేళ ఆ రాత్రే మరణమాసన్నమయితే, నిశ్చింతగ కన్నుమూయగల శక్తిననుగ్రహించమన్న వేడుకోలు ఉంటుంది.

కాంభోజి రాగం, ఆదితాళం:

"ఈ సాయంకాలమున యేసు ప్రభో వేడెదము - నీ సదయాదరస మెల్ల నిత్యంబు మము గావు ॥ ఈ సాయం॥

1. చెడ్డ కలల్ రాకుండ నడ్డగించుమీ ప్రభో బిడ్డలము రాత్రిలో భీతి బాపుము తండ్రీ ॥ ఈ॥

2. దుష్టుండౌ శోధకుని ద్రొక్కుటకు బలమిమ్ము భ్రష్టత్వమున మేము బడకుండ గాపాడు ॥ ఈ॥ (ఆం.క్రై.గీ. ౯౩)

అనువాద కీర్తనల్లో ఉదయారాధనలో పాడుకోవడానికి అందరికీ ప్రీతిపాత్రమైన కీర్తన ఇది - "Beautiful Saviour" అన్న ఇంగ్లీషు పాటకి అనువాద మిది. అనువాదకర్త పి. ఘూల్ట్సె -

1. సుందర రక్షకా!
సృష్టి యొక్క నాథా
దేవమానవ పుత్రుడా
నిన్ను బ్రేమింతును
సదా సేవింతును
మదాత్మలో గిరీటమా

2. మైదాన మంతయు
పచ్చిక బయళ్లు
సొంపుగ బూయుచున్నవి
ఇనను యేసుతో
నాయన కాంతిలో
దుఃఖము లేని వారము

3. సూర్యుని కాంతియు
చంద్రుని కాంతియు
ఎంతో శ్రేష్ఠమై యున్నవి
అట్టివి యున్న
అన్నిటి కన్న
యేసుని కాంతి గొప్పది (ఆం.క్రై.గీ. ౯౮)

సాయంతనారాధనకు చక్కని కీర్తన ఈ క్రింది ప్రకారంగా ఉన్నది.

1. Abide with me fastfalls the eventide
The darkness deepens Lord, with me abide
when other helpers fails and Comforts flee
Help of the helpless O abide with me

5. Hold thou thy Cross before my Closing eyes
shine through the gloom, and point me to skies
Heavens morning breaks and earths vain shadows flee
In life, in death, O Lord, abide with me
- Amen

'హెన్రీ ఫ్రాన్సిస్ లైట్' వ్రాసిన ఈ ఇంగ్లీషు కీర్తనను [illegible] వల్ల మనోహరంగ ఆంధ్రీకరించాడు -

1. రాత్రి యయ్యె నన్నెడ బాయకు
ధాత్రిపై చీకటులు గ్రమ్మెను
సహాయమేమి లేని వారికి
సహాయుడా నన్బాసి పోకుమీ.

౨. రెప్ప నే జేరబావు వేళలన్
కావుమయ్య నీ దీప్తి చూపుచున్
చావు జీవంబు లందునైనను
నీవు తోడై నన్బాసి పోకుము
(ఆం.క్రై.కీ. ౫౭)

ప్రస్తుతి కీర్తనలు:- ప్రతిభావంతులైన ఈ భక్తకవులు భగవంతుని అమోఘంగ ప్రస్తుతించారు. కీర్తనల్లో అధిక భాగం స్తుత్యాత్మకమైనవి. స్తుతిధ్యానకీర్తనల్లో స్మరణం అంతర్గతంగ ఉన్నది.

ఆనందభైరవి రాగం, ఆది తాళం:

"దేవ సంస్తుతి చేయవే మనసా శ్రీమంతుడగు యెహోవా సంస్తుతి చేయవే మనసా. దేవసంస్తుతి చేయుమా నా జీవమా యెహోవా దేవుని పావన నామము నుతించుమా నా యంతరంగములోవసించు నో సమస్తమా॥

1. జీవమా, యెహోవా నీకు చేసిన మేళ్లన్ మరవకు నీవు చేసిన పాతకంబులు మన్నించి జబ్బులేవియున్ లేకుండ చేయును ఆ కారణముచే ॥దేవ॥

8. కొడుకులపై తండ్రి జాలిపడు విధముగా భక్తిపరుల యెడల జాలి పడును దేవుండు తన భక్తిపరుల యెడల జాలిపడును దేవుండు ఆ కారణ..॥"

(ఆం.క్రై.కీ. 12)

ముంగమూరి దేవదాసు రచించిన ఈ కీర్తన శుభసమయాల్లో క్రైస్తవులందరు మనసారా పాడి దేవుని ప్రస్తుతిస్తారు. హిందువులకు భగవన్నామస్మరణంలాగా క్రైస్తవులకు యేసుప్రభుని స్తుతి ప్రధాన ధ్యేయం. "దేవునికి స్తుతియాగము చేయుము" [9] అని దేవుడే తన్ను స్తుతించమని హెచ్చరిస్తున్నాడు. దావీదు రాజు "దినమునకు ఏడు మారులు నేను నిన్ను స్తుతించుచున్నాను" [9], "నా జీవిత కాలమంతయు నేను యెహోవాను స్తుతించెదను" [9] అని అంటాడు.

కృతజ్ఞత కీర్తనలు:- తను పొందవలసిన పాపశిక్షను తన స్థానంలో అనుభవించిన యేసుప్రభుని పట్ల కృతజ్ఞతా భావం ఉండడం సహజం, న్యాయం. ప్రేమస్వరూపియైన ప్రభువు పాపుల కొరకు పడరాని పాట్లు పడి, ఎంతో పరలోక భాగ్యాన్ని కలిగించాడు.

9. ప.బై. - దా.కీ. - 50:14; 119:164; 146:2

జంఝూటి రాగం, ఏక తాళం

"పరలోకమున నుండు దేవ నీ పాదముల కొనియాడు సేవ దురితంబులకు నేను
వెలిచి యున్నానని కరుణించి నీ సుతుని ధరకంపితివి గాదా లేరయగా
నీ ప్రేమ యింతని, దరమము గాదో పరమ జనక మరణపర్యంతంబు
నినునే మరువ, జాలను వరకృపానిధీ.

౨. ఎన్నరాని మహిమ నుండి యేసు నన్ను, బాలింప నేతెంచి యెన్న శక్యము
గాక యున్న పాపములన్ని చెన్నై భిన్నము చేసి నన్ను సన్మతి పరపనన్న
యేసు నా రక్షకుండు తన్ను తానర్పించి వెండియు నున్నతుండై
లేచి యిప్పుడు సన్నిధానం బాసగె నాకు." (ఆం.క్రై.కీ. ౨౯)

ఇది పురుషోత్తమ చౌధరి తన కృతజ్ఞతని ప్రభువునకు తెలుపుకొనే సందర్భంలో వ్రాసింది.

**విజ్ఞాపన కీర్తనలు:-** భగవంతునికి మన విన్నపాలు విన్నవించుకోవడం, ఇతరులని ఇబ్బందుల నుండి, ఈతి బాధలనుండి కాపాడమని వేడుకోవడమే విజ్ఞాపన. యేసుప్రభువు పునరుత్థానుడై, ఆరోహణుడై, పరమతండ్రి కుడివైపు కూర్చుండి, మన కొఱకు విజ్ఞాపన ప్రార్థనలు చేస్తున్నాడన్నది క్రైస్తవుల విశ్వాసం. కనుక విజ్ఞాపనలు వారి ప్రార్థనల్లో, కీర్తనల్లో అతిముఖ్యం.

నాదనామ క్రియ రాగం, ఆది తాళంలో విలియం డాసన్ కవి తన వినతిని ఇలా తెలియజేస్తున్నాడు -

"వేడెద నాదగు వినతిని సైకొనవే జగదీశ ప్రభో నేడు ప్రతి
క్షణ మెడబాయక నా తోడ నుండవె ప్రభో.

౨. అవిరతమతి నిలుచలిత గతి నీ స్తుతి నుతులొనరింతున్
భవ దంఘ్రులపై నాదగు భక్తిని ప్రబలింపవె యేసు."

(ఆం.క్రై.కీ. ౪౯)

**ఉత్సవ కీర్తనలు** :- క్రైస్తవులకు క్రీస్తు జన్మమైన క్రిస్మస్, ఆయన సిలువమరణం పొంది మృత్యుంజయుడైన ఈస్టర్, ఇవి మాత్రమే ముఖ్యమైన పండుగలు. ఈ పర్వదినాల్ని పురస్కరించుకొని ఉల్లాల్ని కొల్లగొనే అనేక కీర్తనలున్నాయి. ఇవి శాంతి కరుణా రస ప్లావితాలు. ఉత్సాహంతో పాడే ఉత్సవగీతాలు.

ఉదా:- మధ్యమావతి రాగం, ఆటతాళం

" రక్షకుండుదయించినాఁడట మనకొరకు ( పరమ రక్షకుండుదయించినాఁడట
రక్షకుండుదయించినాఁడు రారె గొల్లబోయలార తక్షణమున ( బోయి
మనవీక్షణ ఫలమొందుదము ॥

॥ దావీదు వంశమందు ధన్యుఁడు జన్మించినాఁడు దేవుఁడగు యెహోవా
మన దిక్కుఁ దేరి చూచినాఁడు ॥ (ఆం.క్రై.గీ. 112)

మోచర్ల రాఘవయ్యచే వ్రాయబడిన ఈ కీర్తన క్రైస్తవలోకంలోని ఆబాలగోపాలాన్ని ఆనందపరవశుల్ని చేసే సుప్రసిద్ధ క్రిస్మస్ కీర్తన.

**ఆనంద కీర్తనలు**:- క్రైస్తవులు భారతీయులే కనుక ఆయా భారతీయ ఆచార వ్యవహారాల్ని, సంప్రదాయాల్ని అనుసరిస్తారు. సాంఘిక జీవనంలో ప్రధానమైన వివాహాలు, నలుగులు, పుట్టిన రోజులు, మరణాలు ఇత్యాదుల్ని పురస్కరించుకొని అల్లిన కీర్తనలు కోకొల్లలు. ఆనందసమయాల్లో పాడుకొనేవి ఈ కీర్తనలు.

ఉదా:- శంకరాభరణ రాగం, ఆదితాళం

" దేవర నీ దీవెనలు ధారాళముగను వీరలపై బాగుగ వేగమె దిగనిమ్ము
పావన యేసుని ద్వారగను ॥

॥ దంపతులు దండిగ నీ ధాత్రిలో వెలయుచు సంపదలన్ సొంపుగ నింపుగ
పెంపగుచు సహింపున వీరు సుఖించుటకై

(ఆం.క్రై.గీ. ౩౦౪)

కోతపండుగ సందర్భంగా ఆనందంగా పాడుకునే ఈ కీర్తన శంకరాభరణ రాగం, ఆదితాళం.

" సర్వజగతికి సంరక్షకుడు స్వామి యెహోవయే గాద ధరలో స్థితిని
ధనధాన్యములను దాతి దానము తనకోయగ రాదా ॥

3॥ ఉభయ జగాల సర్వోన్నతుడాయనే శుభకరుడనకొప్పునుగాదె ప్రభుని
పేర మీ పరవెంత్రమమా ప్రథమ ఫలందులు యిటతేరె ॥

(ఆం॥ క్రై॥ గీ. 580)

**ఆదరణ కీర్తనలు:-** కీర్తనలు మనస్సుకు ఆదరణని కలిగిస్తాయి. పుట్టెడు దు:ఖంలో ఉన్నవారికి పెట్టని కోటలుగ నిలుస్తాయి. గాయపడ్డ హృదయాల గాయాన్ని మాన్పుతాయి. స్వచ్ఛమైన, సౌమ్యమైన, సరళమైన గీతాల్ని క్రైస్తవ కవులు వెలువార్చారు.

ఉదా:- ఆరాణా రాగం, అటతాళం:

" జీవము పోవగన్ దేవుని సన్నిధి జీవుడు చేరున్ ॥

1॥ పుష్పము రాలగన్ బాష్పము రాలన్ బుష్పము వాడిన బుష్కల
ఫలమగున్ ॥

2. నిధన మెందగ నిద్దుర పోవుటే ఈదనముండదు బాధ ముగింపెన్ ॥

(ఆం॥ క్రై॥ గీ. 493)

**అర్పణా కీర్తనలు:-** భగవంతునికి తనను తాను సమర్పించుకోవడమే భక్తికి పరాకాష్ఠ. ప్రభునిలో తాదాత్మ్యాన్ని చెంది, ఆయనలో లీనమైన భక్తకోటి నోటి నుండి భక్తిగీతాలు వెల్లువెత్తాయి. సంపూర్ణ సమర్పణా భావంతో వెలువడిన ఈ కీర్తన ఏ.సి. కన్నింగర్ రచన. శంకరాభరణ రాగం, ఆదితాళంతో పాడబడే ఈ కీర్తన భక్తుని హృదయాన్ని ఆవిష్కరిస్తుంది -

"సర్వచిత్తంబు నీదేనయ్యా స్వరూపమిచ్చు కుమ్మరివే సారెపై నున్న మంటినయ్యా
సరియైన పాత్రన్ జేయుమయ్యా సర్వేశ్వరా నే రిక్తుండను సర్వదా నిన్నే
సేవింతును.

2. ప్రభూ సిద్ధించు నీ చిత్తమే ప్రార్థించుచుంటి నీ సన్నిధి పరికింపు నన్ను
దివసంబున పరిశుద్ధమైన హిమముకన్న పరిశుద్ధున్ జేసి పాలిం
పుమా పాపంబు బోవ నను గడుగుమా.

ఈ కీర్తనలో భక్తుని ఆత్మనివేదన హృదయాన్ని కదిలిస్తుంది. (ఆం.క్రై.కీ. 451)

**పశ్చాత్తాప కీర్తనలు:-** క్రైస్తవ భక్తి సాహిత్యంలో వెలసిన పశ్చాత్తాప కీర్తనల్లో సిరిపురపు కృపానందంగారి 'అపరాధిని యేసయ్యా కృపజూపి బ్రోవు' మన్నది అపూర్వమైనది. ఇందులో క్రీస్తు సిలువశ్రమల్ని అంతర్యాన్ని ఎంతో దీనంగా చిత్రించారు—

"అపరాధిని యేసయ్యా కృపజూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయె నీ కృపలో నపరాధములను క్షమించు.

1. సిలువకు నినునే గొట్టితిని తులువలతో జేరితిని
కలుషంబులను మోపితిని దోషుండ నేను ప్రభువా.

2. ప్రక్కలో బల్లెపుపోటు గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని మక్కువ జూపితివయ్యో.

3. ముళ్ళతో కిరీటంబు నల్లి నీ శిరమున నిడితి
నావల్ల నేరమాయె చల్లని దయగల తండ్రీ.

7. శిక్షకు పాత్రుడనయ్యా రక్షణ దెచ్చితివయ్యా
అక్షయ భాగ్యము నియ్య మోక్షంబు జూపితివయ్యా."

(ఆం.క్రై.కీ. 332)

**ప్రబోధాత్మక కీర్తనలు:-** సువార్త ప్రచారంలో ప్రబోధాత్మక కీర్తనలు ప్రజల్ని ఉర్రూతలూగిస్తాయి.

ఉదా:- చాటింపుడి మనుష్య జాతి యేసు నామము
చాటింపుడి యవన్మేసు ప్రేమ సారము
జనాదులు విశేష రక్షా సునాదము
విను పర్యంతము
" చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
శ్రీ యేసు నామము "

3. సమీపమందు నుండు నేమో చావు కాలము
సదా నశించు పోవు వారికి సుభాగ్యము
విధంబు (చూప(గోరి యుంగలోడు నిత్యము
విన్పించు చుందము " (ఆం.క్రై.కీ. 470)

మల్లెల దావీదు విరచిత "సాక్ష్యమిచ్చెద" అన్న కీర్తన క్రైస్తవ సంఘాలకు అతి ప్రీతి పాత్రమైన సువార్తగీతం. "చెప్పదలచుకున్న భావాల్ని సూటిగ చెప్పడం మల్లెల దావీదు పాటల గుణం. ఈ గుణమే మల్లెల గారి గీతాల్ని పల్లెపట్టుల్లో ఇంకా పట్టుగొమ్మగా నిలిపింది" అంటారు ఎండ్లూరి సుధాకర్.[10]

---

10. ఎండ్లూరి సుధాకర్ - క్రైస్తవ భక్తిగీతాలు తీరుతెన్నులు - 1987 రాయబారి ఆగష్టు.

**క్రైస్తవకీర్తనల్లో వస్తువు** :- క్రైస్తవ కీర్తనలు యెహోవా, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మను ప్రధానవస్తువుగ గ్రహించి సంతరించ బడినవి.

పరిశుద్ధ బైబిలులోని పాతనిబంధన (The Old Testament)లో యెహోవాయే ఇశ్రాయేలీయుల్ని ఐగుప్తుదేశం నుండి దాస్యవిముక్తుల్ని చేసి, వాగ్దానదేశమైన 'కనాను'కు నడిపించాడు. యెహోవా సర్వశక్తుడు. కనుక ఈ పేరుతో కీర్తనలు రచించ బడినాయి.

ఉదా:- యమన్ రాగం, ఆదితాళం:

(i) " భీకరుండౌ మా యెహోవా పేర మెదుటం గూడరే యేసుపై సాష్టాంగపడి
సర్వేశ్వరుని గానియాడరే"

1. మట్టితోనే మమ్మునెల్ల మనవులుగ సృజించెను ఇట్టి శక్తుండౌ ప్రభున్నే
మెచ్చుగా మది నెంతుము"

4. మేటి సంగీతంబులుపై మింటనారద మొందను జాటరే వేవేల
నోళ్ళన్ సన్నుతుల్ ప్రభువందను. (ఆం.క్రై.కీ. 6)

(ii) శంకరాభరణరాగం, ఆదితాళం:

" యెహోవ నా మొఱ లాలించెను దన మహా దయను ననుగణించెను.
అహర్నిశల జనహీనుఁడగు నాదుహాయియనెడు ధ్వని గ్రహించి మనెను"

5. అగణ్యపాపియని త్రోయక నన్ను గుర్తించి తనసుతుని దాఁచక తెగించి మృతి
కొప్పగించి పాపపు నెగుల్ దెగుల్ సొగసుగా నణంచెను"

(ఆం.క్రై.కీ. 16)

క్రీస్తు జననం, క్రీస్తు పరిచర్య లోని అద్భుతాలు, సిలువ శ్రమలు, సిలువపై పలికిన ఏడుమాటలు, పునరుత్థానం, యేసుక్రీస్తు జననం ఆదిగ ఆరోహణం" వరకు గల ప్రతి సన్నివేశాన్ని కీర్తన రూపంలో మలిచారు.

క్రీస్తు జననానికి సంబంధించిన కీర్తన – హరికాంభోజి రాగం, త్రిపుటతాళం

" పుట్టె యేసుడు నేడు మనకు పుణ్యమార్గము జూపను పట్టియుయ్యెఁ
బరమ గురుఁడు ప్రాయశ్చిత్తుఁడు యేసుడు॥

1. ధరఁ బిశాచిని వేడినఁ దుర్జనులఁ బ్రోచుటకై యీ పరమునివాసి
పాపహరుఁడు వరభక్త జనపోషుఁడు॥

(ఆం.క్రై.కీ. 110)

క్రీస్తు పరిచర్య లోని అద్భుతాలు – చనిపోయిన లాజరు అను నతని మూడు రోజుల తర్వాత తిరిగి బ్రతికించెను (ప.బై. యోహాను 11:1-44). ఈ సంఘటనని పురస్కరించుకొని వ్రాయబడిన ఈ కీర్తన – శంకరాభరణ రాగం, ఆదితాళం,

" వినరె మనుజులార క్రీస్తుఁడిలనుఁ జేయు ఘనమైన పనుల
లోనఁ జిత్రమొక్క పని వచించెద॥

11. యేసుతోడ మార్తపలికె నీ సమాధి నునిచి నాల్గు వాసరంబులయ్యెఁ
గంపు పట్టి యుండదా॥

13. లాజరు సమాధి వెడలి రమ్ము రమ్మటంచు లోక పూజితుఁడు
మహారవంబుఁ బూని పల్కెను.

14. మరణమైన వాఁడు ప్రాణ భరితుఁడగుచు లేచి వచ్చె తరుణాన
అధిక హర్షులైరి పెరజనంబులో॥

(ఆం.క్రై.కీ. 150)

---

11. ప.బై. – లూకా ౨౪:౫౧

పుట్టు గ్రుడ్డి అయిన వానిని యేసు స్వస్థపరిచెను - (ప.బై. యోహాను 9:7) దీనిని కీర్తన రూపంలో పురుషోత్తమ చౌధరి నవరోజు రాగం, త్రిపుటతాళంలో కూర్చాడు-

“అందమైన క్రీస్తు కథ మీరాలింపరయ్యా॥

1. పొందుగ శిష్యులతో యేసు పోవుచుండు మార్గమందు వలెందుగ వీక్షించి
రొక్క పుట్టంధకుని అందు గొందఱు శిష్యులంత్యలో భావించి రెందుకో
ఈడు చీకటయ్యెను దీని విధమేమో డెందములను గల్గు సందియ
ములు బొడ విందమనుచు లోకవంద్యుని సంతతానందుని మనుజ
నందనుని నడిగిరప్పు ॥అంద॥

3. బురద వాని కన్నులందు కరములతో జవిరి యొక్క చెఱువులో ప్రక్షా
ళించుటకు సెలవిచ్చె ప్రభువు బిరబిర నయ్యంధుడరిగి యేసుని
పల్కు ధరముగ మదినమ్మి సరసిలో మునిగి సుందరమైన నేత్ర
ముల్ ధరియించి యానంద భరితుడై చనుదెంచు తఱి వాని
పొరుగింటి నరులబ్బురముగ జూచిరి మూర్ఖుడగు వాని ॥అంద॥

(ఆం.క్రై.కీ. 151)

క్రీస్తు సముద్ర తుఫానును నిమ్మళపరిచాడు (ప.బై. మత్తయి 8:23). ఈ సందర్భంగా ముఖారి రాగం, త్రిపుట తాళంలో కీర్తన కూర్చబడినది.

“ఏలాంటివాడో కాని యీ యేసుని నేమని వివరింతును గాలి వాన
యేసుని గద్దింపునకు చాల భయపడి నిలిచెను.

2. అల్లకల్లోలముగా సముద్రము అల్లలాడుచున్నప్పుడు చల్లగ దోనె వెనుక
తలగడపైని మెల్లగ నిదురపోయెన్॥

4. దిగ్గున ప్రభువు లేచి యాగాలిని గద్దించిన వెంటనే తగ్గి నిమ్మ
ళించెను సమస్తము సద్దు ఉడిగి పోయెను॥

(ఆం.క్రై.కీ. 156)

యేసుక్రీస్తు సిలువమీద చనిపోయి, పాతిపెట్టబడి, మూడవరోజున తిరిగి సజీవుడై లేచెను (ప.బై.లూకా 24:1-7). దీనినే క్రైస్తవులు 'ఈస్టరు' పండుగగా ఆచరిస్తారు. ఈ కీర్తనల సారాంశం దీనికి సంబంధించినదే.

"మరణామున్ జయించి లేచెను మన ప్రభువు నేడు మహిమ దేహ
మొనరఁ దాల్చెను ధర సమాధి బంధములను ధన్యముగను త్రెంచి
లేచి కొంతలన్ని తీర్చి జీవ వరము లియ్య వసుధపైని॥

7. అంత్యశత్రువైన మరణమును ప్రభువు గెల్చె సంతసించి సన్నుతింతము
వంతలేల భక్తులార వాస్తవముగ మనలనిటుల నంత్య దినమునందు
లేపు నమల దేహముల నొసంగు॥

(ఆం.క్రై.కీ. 213)

-ఇలా భిన్నకీర్తనల్లోనే కాక ఒక్క కీర్తనలోనే జీవితచరిత్రనంతా సర్వాంగ సుందరంగ పొందుపరిచారు-

ఆనందభైరవి రాగం, కురుఝంపె తాళం:

"దేవుని ప్రేమ యిదిగో జనులార భావంబునం దెలియరే కేవలము నమ్ము
కొనిన పరలోక జీవంబు మనకబ్బును॥

2. మానవుల రక్షింపను దేవుండు తన కుమరునిఁ బంపెను మన శరీరముఁ
దాల్చెను ఆ ప్రభువు మనపాపముకు దూరుడే॥

3. యేసుక్రీస్తను పేరున రక్షకుండు వెలసినాఁడిలలోపల దోసకారి
జనులతో నెంతో సుభాషలను బల్కినాఁడు॥

6. చావు నొందిన కొందఱికి యేసుండు చక్కఁగా బ్రతికించెను
సకల వ్యాధుల రోగులు ప్రభునంటి స్వస్థంబు నొందిరి॥

8. చేతుల కాళ్ళలోను రారాజు చేర మేకులు బొందెను పాతకులు
గొట్టినారే పరిశుద్ధ నీతి తాపెంచ్చలేకన్.

10. ఇన్ని బాధలు బెట్టుచుఁ దనుఁ జంపుచున్న పాపనరులను మన్నించు
మని తండ్రిని యేసుండు సన్నుతితో వేఁడెను.

11. రక్షకుఁడు శ్రమఁ బొందఁగా దేశంబు తక్షణము చీఁకటయ్యెన్
రక్షకుఁడు మృతి నొందఁగ తెరచినిఁగి రాతి కొండలు పగిలెను.

12. రాతి సమాధిలోను రక్షకుని నీతిగల దేహంబును పాతి పెట్టిరి
భక్తులు నమ్మిన నాథులందఱుఁ జూడఁగా.

13. పదునొకండు మారులు వారలకుఁ బ్రత్యక్షుఁడాయె నేసు పర
లోకమునకేగెను తన వార్తఁ బ్రకటించుమని పల్కెను.

14. నమ్మి బాప్తిస్మమొందు నరులకు రక్షణా మరి కల్గును నమ్మ
నొల్లక పోయెడు నరులకు నరకంబు సిద్ధమనెను.

(ఆం.క్రై.కీ. 149)

వస్తువైవిధ్యం లేకున్నా యేసుక్రీస్తు జీవితాన్ని పలుకోణాలనుండి పరిశీలించి, సంకీర్తనం చేసిన తెలుగు వాగ్గేయకారుల కృషి ప్రశంసనీయం. బిందువుగ ఆరంభమైన ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు కాలక్రమంలో సింధువుగ మారి, అమృత రస నిష్యందులుగ అలరిస్తున్నాయి.

ఆంధ్ర క్రైస్తవ కీర్తన కారుల పుట్టుపూర్వోత్తరాలు

| వరుససంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు |
|---|---|---|---|---|
| 1. | పురుషోత్తమ చౌధరి | 1803-1890 | 7౨ | ౫8 |
| ౨. | జాన్ హే | 181౨-1891 | 3 | |
| 3. | విల్యం డాసన్ | 1816-187౫ | 14 | |
| 4. | పులిపాక జగన్నాథం | 18౨6-1896 | ౨9 | |
| ౫. | జోసయ్యా బర్డర్ | 1830-1881 | 1 | |
| 6. | జాన్ ఫ్రాన్సిస్ స్పెన్సర్ | 1833-19౨3 | 1 | |
| 7. | దావీదు చౌధరి | 1838-187౫ | 1 | |
| 8. | గొల్లపల్లి సతానియేలు | 1839-1914 | 14 | |
| 9. | బేతాళ జాన్ | 1840-189౫ | 17 | |
| 10. | భవనాసి సామ్యేల్ | 1848-19౨8 | 1 | |
| 11. | చదలవాడ ఫ్రాన్సిస్ | 1849- | 4 (G.D.M.H) | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు |
|---|---|---|---|---|
| 12. | మేడికాయల సాధువు | 18౫౨ - 19౨6 | 6 (+3 G.D.M.) | |
| 13. | జక్కం పాల్ | 18౫౫ - 19౨0 | | అముద్రిత కీర్తనలు అనేకం |
| 14. | తిరుక్కోవళ్ళూరి లూకానందం | 18౫6 - 1906 | | "లూకానందగారి తావళి" లభ్యం. |
| 15. | చదలవాడ తామస్ | 18౫6 - 1906 | ౨ (+7 G.D.M.) | |
| 16. | ఎస్. జేమ్సు | 18౫7 - 19౨8 | ౨ | |
| 17. | మురారి దావీదు | 18౫7 - 19౨6 | ౫ | 49 కీర్తనలు |
| 18. | తిరుక్కోవళ్ళూరి అహరోన్‌దాస్ | 18౫9 - | | కీర్తనలు అలభ్యాలు |
| 19. | ఎస్. బి. సైమన్ | 1860 - 19౨6 | ౨ | |
| ౨0. | యెషయం వీర మార్టిన్ | 1860 - 1896 | ౫ | |
| ౨1. | మంధవ భక్తుల డేవిడ్ | 1863 - 1918 | 1 | |
| ౨౨. | సమూయేలు పాక్స్‌నాథం | 186౫ - 1936 | 4 | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు |
|---|---|---|---|---|
| ౨3. | మంఖిళ్ళ యేషయం | 186౫ - 1936 | 1 | |
| ౨4. | చిక్కాల పౌలస్ | 186౫ - 191౨ | 1 | |
| ౨౫. | మండపాక కేశవరాయశర్మ | 1867 - 19౫౫ | 1 | |
| ౨6. | ముముడూరి సైమన్ | 1869 - 1946 | 1 | |
| ౨7. | ముంగమూరి దేవదాసు | 187౫ - 1960 | 9 | అసంఖ్యాక కీర్తనలు ఇతరత్రా |
| ౨8. | జాన్ చౌధరి | 187౫ - 19౫1 | 3 | |
| ౨9. | రామిరెడ్డి యంకోబు కవి | 187౫ - 19౫౫ | | అలభ్య కీర్తనలు |
| 30. | అల్లూరి పెద వీరాస్వామి | 187౫ - 194౫ | 4 | |
| 31. | ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్ | 1876 - 194౨ | 1౨ | |
| 32. | చదలవాడ జుషియా | 1876 - 19౫1 | * 4 (+16 G.D.M.) | |
| 33. | వీర్పు మెంషే | 1876 - 19౫7 | 1 | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రితకీర్తనలసంఖ్య | అముద్రితాలు, ఇతరాలు |
|---|---|---|---|---|
| 34. | కడియం గాబ్రియేలు | 1876 - 1937 | 4 | |
| 3౫. | ఎస్. డి. ఏబెల్ | 1877 - 194౫ | ౨ | 17 అముద్రితకీర్తనలు |
| 36. | పంతగాని పరదేశి | 1878 - 196౨ | 10 | |
| 37. | చెట్టి భానుమూర్తి | 188౨ - 1973 | 17 | "క్రైస్తవసంకీర్తనావృతం" ల 80 కీర్తనలు. |
| 38. | మోర్తా ప్రకాశం | 188౨ - 1939 | ౨ | |
| 39. | ఓరోస్యం దొరసామి | 1884 - 1939 | ౨ | |
| 40. | బూల యోహాను | 1886 - 1973 | * 1 (+౫ G.D.M.) | |
| 41. | మత్తయి సమూయేలు | 1888 - 194౫ | ౫ | అనువాదకి. ఉపాఖ్యానం. |
| 4౨. | కంచిపూడి రాజరత్నం | 1888 - 1946 | 1 | |
| 43. | చదలవాడ జోనా | 1889 - 19౫3 | * 1 (+౨ G.D.M.) | |
| 44. | గుంటుం జాన్ తాతయ్య | 1889 - 1963 | 4 | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనలు | అముద్రితాలు, ఇతరాలు |
|---|---|---|---|---|
| 45. | సరెళ్ళ సమూయేలు సుబ్బయ్య | 1889 - 1944 | 5 | |
| 46. | ఓగిరాల గబ్రియేలు | 1890 - 1958 | 2 | |
| 47. | మార్తాండ జ్ఞాన ప్రకాశం | 1890 - 1962 | 3 | |
| 48. | మద్దెల జోషీయ రామాంజులు | 1890 - | 4 | |
| 49. | మల్లెల దావీదు | 1890 - 1961 | 20 | 10 అలభ్యాలు |
| 50. | బెల్లిడి మోషే | 1890 - 1959 | | ప్రభుగీతాలు, పద్యాలు |
| 51. | ఫిలిప్. బి. జ్ఞానరత్నమ్మ | 1890 - 1960 | | ఇతరత్ర 7 కీర్తనలు |
| 52. | నేలటూరి లూథర్ | 1892 - | 1 | |
| 53. | జొన్నకూటి దేవదాసం | 1894 - 1933 | 1 | |
| 54. | బన్యన్ జోసఫ్ | 1894 - | 7 | |
| 55. | ఊలూరి ప్రకాశం | 1894 - | 4 | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు, ఇతరాలు |
|---|---|---|---|---|
| ౫౬. | దాసరి మోజెస్ | 1895 - 1978 | 6 | |
| ౫౭. | హనుమగుత్తి దేవదానం | 1896 - 1954 | | కొన్ని అలభ్యాలు |
| ౫౮. | కొత్తపల్లి జాన్ | 1896 - | 1 | |
| ౫౯. | ఈతకోట ప్రకాశం | 1897 - | 1 | |
| ౬౦. | యేసుదాసు జీవరత్నం | 1898 - | 1 | |
| ౬౧. | బి. యు. దేవరాజు | 1898 - | 1 | |
| ౬౨. | వి. డి. జాన్ సుందర్రావు | 1898 - 1967 | 3 | |
| ౬౩. | గునుపూడి సలొమోను | 1898 - 1960 | | 1 |
| ౬౪. | ఎద్దు దానియేలు | 1899 - | 1 | |
| ౬౫. | ఆర్. దేవదాసు | 1900 - | 1 | స్వయప్రమరణ కీర్తనలు |
| ౬౬. | సిరిపురపు కృపానందం | 1901 - | 2 | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు_ఇతరాలు |
|---|---|---|---|---|
| 67. | బుసమెల్లి బెంజమిన్ | 1902- | 1 | 91 కీర్తనలు ఇతరత్రా.. |
| 68. | ఎస్.సి. దానియేలు | 1902- | 1 | అలక్ష్య కీర్తనలు |
| 69. | పి.డి. శుభామణి | 1902- 1971 | 4 | |
| 70. | ఎమ్.ఎల్. మోజెస్ | 1903- | 1 | |
| 71. | వేగపోగు సల్బానమ్మ | 1905- 1971 | 2 | 1 అముద్రితం |
| 72. | బండారు సుజ్ఞానమ్మ | 1905- 1961 | 2 | |
| 73. | మొలతాటి విద్యానందం | 1906- | 5 | |
| 74. | గేరా ప్రేమయ్య | 1907 - | 1 | కొన్ని కీర్తనలు ఇతరత్రా |
| 75. | పుల్లేటికుర్తి. రవివర్మ | 1907- | 4 | |
| 76. | రాపూరి రత్నం | 1910- | 1 | |
| 77. | బూంతా సామేల్ | 1911- | 3 | |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు, ఇతరాలు |
|---|---|---|---|---|
| 78. | మల్లెల సాలొమోను శాస్త్రి | 1911 | 1 | 2 అముద్రితం |
| 79. | దళవాయి (ఫ్రాన్సిస్ జోషువా | 1912. | | 'సుగీతసుధ' స్వీయ ప్రచురణ. |
| 80. | ఎస్. జె. మెంజెస్ | 1913. | 1 | |
| 81. | జొన్నకూటి దేవదానం | 1915 | 1 | |
| 82. | జి. పెద సమూయేలు | 1915 | 1 | |
| 83. | ఏ. బి. మంసిలం మణి | 1915 | 3 | 'సుమార్చన' స్వీయ ప్రచురణ. |
| 84. | జొన్నకూటి డానియేల్ | 1915 | 1 | 'సమయసందర్భగీతాలు' |
| 85. | ఏ. చార్లెస్ కిస్సింగర్ | 1915. | 7 | |
| 86. | ఇ. జి. ఆనందం | 1917. | 3 | 12 అలభ్యాలు |
| 87. | కె. అగ్రహం | 1919. | 1 | |
| 88. | పి. సొలమన్ రాజు | 1921 | | 33 ఇతరత్ర ప్రచురణలు |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కాలం | ముద్రిత కీర్తనల సంఖ్య | అముద్రితాలు, ఇతరాలు |
|---|---|---|---|---|
| 89. | ఊలింకి కార్నేలియస్ | 1922 | 3 | |
| 90. | ఎస్. టి. జ్ఞానానంద కవి | 1922 | 1 | |
| 91. | ఇ. డి. నిత్యానందం | 1922 | 2 | |
| 92. | పిల్లి విజయ బార్లెస్ | 1926 | 5 | |
| 93. | పి. ఏ. జె. ప్రసాదరావు | 1927 | | 8 కీర్తనలు ఇతరత్రా కలవు. |
| 94. | మేకా జాన్ సుబ్బారావు | 1928 | | 7 కీర్తనలు ప్రచారంలోఉన్నవి. |
| 95. | తొల్లపు భాస్కర రావు | 1930 | | స్వీయకీ. 12; అనువాదకీ. 45 |
| 96. | డి. వి. దానియేలు | 1930 | 1 | రేడియోప్రసారకీర్తనలు |
| 97. | కె. విల్సన్ | 1934 | 1 | |
| 98. | పిడుగు లూథర్ | 1935 | | కీర్తనలు పత్రికలలప్రచురితం |
| 99. | చిన్నం ప్రసాదరావు | 1936 | | గేయంలు,పాటలు ఇతరత్రా |

## ఆంగ్ల కీర్తన అనువాదకుల పుట్టుపూర్వోత్తరాలు

| వరుస సంఖ్య | అనువాద కర్త | కాలం | కీర్తనల సంఖ్య |
|---|---|---|---|
| 1. | జాన్ హే | 1812 - 91 | 2 |
| 2. | డబ్ల్యు. రివెలింగ్ | 1813 - 64 | 2 |
| 3. | జాన్ ఎడ్మండ్ షార్కు | 1817 - 67 | 1 |
| 4. | స్మ్యుయెల్ | 1853 - 1916 | 2 |
| 5. | సి. జేమ్సు | 1857 - 1928 | 1 |
| 6. | షాడే గిగ్లస్ | 1857 - 1938 | 1 |
| 7. | జేకబ్ ఛేంబర్లేన్ | 1860 - 1921 | 20 |
| 8. | బర్నార్డ్ లూకాస్ | 1860 - 1921 | 15 |
| 9. | ఎస్. బి. సైమన్ | 1860 - 1920 | 1 |

| వరుస సంఖ్య | అనువాద కర్త | కాలం | కీర్తనల సంఖ్య |
|---|---|---|---|
| 10. | జాన్ ఉవెల్లీ | 1867 - 1965 | 7 |
| 11. | అల్లూరి పెద వీరాస్వామి | 1875 - 1945 | 1 |
| 12. | అల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్ | 1876 - 1942 | 12 |
| 13. | ఒంగోలు దావీదు | 1876 - 1939 | 4 |
| 14. | హెచ్. హెన్రి డేవిస్ | 1889 - | 5 |
| 15. | ఎమ్. జె. రామంజులు | 1890 - | 2 |
| 16. | ఏ. నేస్మిత్ | 1895 - | 1 |
| 17. | పి. సి. బెన్ని | 1908 - | 1 |
| 18. | ఏ. బి. మసిలామణి | 1915 - | 2 |

## ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలోని అజ్ఞాత కాలికుల పేర్లు వివరణ :

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కీర్తనల సంఖ్య |
|---|---|---|
| 1. | అంద్రెయ్య, గాళ్లపల్లి | 1 |
| 2. | అనంతం, కె | 1 |
| 3. | అంద్రూ ఫెలిక్సు | 1 |
| 4. | ఆనందం, ఎమ్. | 1 |
| 5. | ఎవిలిన్ క్రిస్టు | ౨ |
| 6. | కృప, కామ్ము | 1 |
| 7. | కోటయ్య, బి. | 1 |
| 8. | గిల్మోర్, జి.హెచ్. | 1 |
| 9. | గురవయ్య, టి | 1 |
| 10. | జాన్ బౌరింగ్ | 1 |
| 11. | జెకర్యా, ఏ. | ౨ |
| 12. | జేకబ్, పాలపర్తి | 1 |
| 13. | డేవిడ్, లైటన్ | ౨ |
| 14. | దావీదు, ఖుటికె | ౨ |
| 15. | దానియేలు, తుంపిలి | 1 |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కీర్తనల సంఖ్య |
|---|---|---|
| 16. | దావీదు, పసుపులేటి | 2 |
| 17. | దావీదు, యర్రజాశెట్టి | 1 |
| 18. | దావీదు, రావూరి | 3 |
| 19. | దేవసహాయం, మిక్కిలి | 2 |
| 20. | నారాయణస్వామి, తయవర్తి | 1 |
| 21. | నియాండెర్, జె. | 1 |
| 22. | ప్రసంగి, పట్టాభి | 1 |
| 23. | ఫిలిప్, బెంజమిన్ | 1 |
| 24 | ఫ్రెడరిక్, మిక్కిలి | 1 |
| 25. | బుర్రా రెడ్డి | 1 |
| 26. | బెంజమిన్, తుంపిలి | 3 |
| 27. | మునిస్వామి, జీ | 1 |
| 28. | యేసుదాసు నరసయ్య | 2 |
| 29. | యోనా, తుంపిలి | 2 |
| 30. | యోనా, ఫ్రాంక్ | 1 |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కీర్తనల సంఖ్య |
|---|---|---|
| 31. | యోసేపు, దానియేలు | 1 |
| 32. | రంగయ్య, తుంపిలి | 1 |
| 33. | రంగయ్య, రాపూరి | ౫ |
| 34. | రఫాయేలు, పి. ఎం. | 1 |
| 35. | రామయ్య, గెల్లి | 1 |
| 36. | రాఘవయ్య, మొసర్ల | ౨ |
| 37. | లక్ష్మయ్య, రాపూరి | 4 |
| 38. | లక్ష్మీనరసయ్య, రాపూరి | 1 |
| 39. | శైమన్, బూదాల | ౨ |
| 40. | విలియం జెల్రి | ౨ |
| 41. | విలియం హంటర్ | 1 |
| 42. | వెంకటుస్వామి | 1 |

| వరుస సంఖ్య | కీర్తన కర్త | కీర్తనల సంఖ్య |
|---|---|---|
| 43. | వెంకటరత్నం, సుబ్బా | 1 |
| 44. | షేతు, ఎస్.ఎస్ | 1 |
| 4౫. | సమూయేలు, విక్కలి | ౨౦ |
| 46. | సామ్యేల్, జి.పి. | 1 |
| 47. | సామ్యేల్, సన్నిబత్తుల | 1 |
| 48. | స్టీఫెన్, తిరుక్కోవళ్ళూరి | ౨ |
| 49. | సూర్యప్రకాశరావు, బి. | 1 |
| ౫౦. | హెలెన లక్ష్మి, గేరా | 1 |

అజ్ఞాతకాల అనువాదకులు:

| | | |
|---|---|---|
| ౫1. | హార్క్సె | 4 |
| ౫౨. | పాడ్ ఫీల్డ్, జె.ఇ. | 1 |
| ౫3. | పాల్, ఇ. | 1 |
| ౫4. | షూల్జ్, పి. | ౨ |
| ౫౫. | వార్డ్లా జాన్ స్మిత్ | 3 |

# క్రైస్తవ సంకీర్తనలలో

## భావం - భాష - వస్తువు

క్రైస్తవ సంకీర్తనల ఆవిర్భావానికి ముందే హైందవసంకీర్తనలు తెలుగులో వేరూని బహుళప్రచారాన్ని పొందినవి. జ్ఞాన, భక్తి, యోగ మార్గాలలో భక్తి మార్గంలో సంకీర్తనలకు ప్రాధాన్యం అధికం. అదినుండి మతానికి, సంగీతానికి, మనిషికి - మనసుకి, భక్తుడికి - భగవంతునికి మధ్య ఒక అనూహ్యబంధాన్ని ఈ కీర్తనలు ఏర్పరచినవి.

క్రైస్తవ సంకీర్తనలకు, హైందవసంకీర్తనలు, ఇంగ్లీషులోని "HYMNS", "LYRICS" అన్నవి ఆధారాలు. రాగంలో, స్వరకల్పనలో హైందవసంకీర్తనల్ని చాలవరకు క్రైస్తవకీర్తనలు అనుకరించి, అనుసరించినవి. లక్షణంలో హైందవ, క్రైస్తవ సంకీర్తనలు ఒక్కపోలికలోనే ఉన్నవి. కాని కీర్తనల్లోని వస్తువు, సాహిత్యం మాత్రం భిన్నం. క్రైస్తవకీర్తనలు సంఘారాధనల్లో సామూహిక గానమునకుద్దేశింపబడినవి. అందువలన సంగీతజ్ఞానం లేనివారు ఎక్కువగా ఈ కీర్తనలను గానం చేయడంవలన, సంగీత సాంకేతికాలు లేకపోవడంచేత, చాలవరకు రాగాలు భ్రష్టమైనవి. మూలరాగాలు రూపుమాయకుండ వీటిని కొందరు సంగీతవిద్వాంసులు పునరుద్ధరించారు.

క్రైస్తవ్యం తెలుగునాట కాలూనిననాటికి అన్నమాచార్యసంకీర్తనలు, శ్యామశాస్త్రి కృతులు, ముద్దుదీక్షితుల వారి గేయాలు, తీర్థులవారి తరంగాలు, త్యాగయ్య రామదాసుల కీర్తనలు, క్షేత్రయ్య జయదేవుల పదాలు, తత్త్వగీతాలు, దరువులు, ఏలలు, తుమ్మెదపదాలు తెలుగుసాహిత్యంలో ముమ్మరంగ ప్రచారంలో ఉన్నాయి. క్రైస్తవకీర్తనకారులు ఆదిలో హైందవులే గనుక వారు ఈ సంగీతసంస్కృతి ప్రభావానికి లోనుగావడం సహజమే. వారు ఆ ఒరవడినే క్రైస్తవకీర్తనల్ని సంతరించారు. ప్రతి నూతన ప్రక్రియపై పాతసంవిధాన ప్రభావం ఉంటుంది. కనుక భావంలో, భాషలో, కూర్పులో ఈ సంకీర్తనల మధ్య పెక్కు సామ్యాలు స్పష్టంగ కనిపిస్తాయి.

భక్తి కోణం నుంచి చూచినప్పుడు ఏ మతమైనా భగవంతుని సాన్నిధ్యాన్ని చేరడం కోసం అభివ్యక్తం చేసే భావాలు, పద్ధతులు ఒకే విధంగా ఉంటాయని ఈ పరిశీలన వలన తెలుసుకోవచ్చును.

I భావసామ్యం:

ఈ క్రింది కీర్తనల్ని పరిశీలిస్తే హైందవ, క్రైస్తవ సంకీర్తనల భావసామ్యాన్ని గుర్తించవచ్చు.

బాహ్యాచారాలు వ్యర్థం, హృదయశుద్ధి ప్రధానం. ఈ భావం ఈ కీర్తనల్లో కనిపిస్తుంది.

భద్రాచల రామదాసు కీర్తన – ధన్యాసి రాగంలోని

"తారకమంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని ఓరన్నా"

చర. 2. ముచ్చటగా తా పుణ్యనదులలో
మునుగుట పని ఏమిటికన్నా
వచ్చెడి పరువపు దినములలో
సుడి వడుటలు మానక యున్న.

6. నిర్మల అంతర్లక్ష్య భావమున
నిత్యానందముతో నున్న
కర్మంబులు విడి మోక్షపద్ధతిని
కన్నులనే జూచుచు నున్న. (రా.కీ. పుట

త్యాగయ్య కీర్తన – ఆభోగి రాగం, ఆది తాళం

"మనసు నిల్ప శక్తిలేకపోతే మధురఘంట విరుల పూజలేటికి.
ఘనదుర్మదుడై తా మునిగితే కావేరి మందాకిని ఎటు బ్రోచును.
...... కామక్రోధుడు తపంబానర్చితే కాచి రక్షించునే
త్యాగరాజనుత" (త్యా.కీ. II - పు.63)

ఈ భావంతో క్రైస్తవకీర్తనలు చాలగలవు.

కేదారగౌళ రాగం, త్రిపుట తాళం -

"నిజముగా బుణ్యాత్ముఁడొకఁడే నేలపై లేడు వృజినములచేఁ జెడిన
మదిని బవిత్ర పుణ్యం బెటుల బొందును॥

1. దురితలతలకు మూలకందము దుస్స్వభావము దానిగూడిన నరులకిల
బరిశుద్ధవిధులెన్నటికిఁ గన రావు నేరవుగా సద్ధర్మములను దెరగునను
గావింపనేర్తురు ధరణిలోపల ముసిఁడి చెట్టున చెరకురసముండని
విధంబున ॥

2. మనసు క్రియలన్నిటికి మూలం బనుచు శాస్త్రము పల్కుమటియు మనసు
శుచిగాకున్న నగునే తనకు ఫలశుద్ధి అనిశము హృదయము దుష్టవ
నలరి మిథ్యాసక్తినుండఁగ ఘనతగల సత్కార్యములనిల మనుజుఁ
డెట్లొనరింపఁ జాలును॥ (క్రై.కీ. 78)

2. దైవమార్గాన్ని విడిచి దారితప్పిన మానవుడు, తన పొరపాటును తనుగాని,
క్షమించు పరమతండ్రి పాదసన్నిధిని చేరి పశ్చాత్తాపపడు విధమీ కీర్తనలలో
వెల్లడి అవుతున్నది.

రామదాసు కీర్తన :- అసావేరి రాగం, ఆది తాళం

ప॥ నా తప్పులన్ని క్షమియించుమీ జగన్నాథా నీవాడ రక్షింపుమీ॥

అ॥ప॥ పాతకుడని ఎంచక పోషించు దాతవనుచు నీ పదములె నమ్మితి॥

చ॥ ఈ యెడ నా నేరములెంచక వింతవైతే ద్వేషములెంచకు మ్రొక్కెద -
చేయరాని పనులెన్నో చేసితి కాయతోగ తెక్కువ కాదుగదా॥

2. కడుపున బుట్టిన తనయుడు ఎంతో దుడుకుతనము చేసినగాని
తొడుకా రమ్మని పిలుచును మాతిలో పడుత్రోయునా తండ్రిఎవరైనా॥
(రా.కీ.పు. 23)

త్యాగయ్య కీర్తన - కల్యాణి రాగం, చాపు తాళం -

"రామ రామ రామ నాపై నీ దయ రాక యుండవచ్చునా ఓ రామ ॥

1. తనయుని ఏ జాతి యైన, బ్రోవని తల్లియు భువిని గలదా ఓ రామ ॥

4. సుతుని మంటకు తల్లిదండ్రులు యసూయపడుట కలదా! ఓ రామ ॥

(త్యా.కీ. II - పు. 144)

క్రైస్తవ కీర్తన - ముఖారి రాగం, చాపు తాళం.

ఓ నా ప్రియతండ్రి యేమని పిలుతు నో కూర్మితండ్రీ

కానరాని నీ గొప్ప కనికర మెదనిండగా నీవిచ్చిన యాస్తి గలిపితినే మంట ॥

1. వారకాంతలతో దిని తాగి దుర్వార భ్రాంతులతో దూరదేశము బోయి వేళ

నా దుర్మనసు కోరినట్లుగ నడిచి కొల్ల బెట్టితి నంత ॥

6. ఆకాశమునకు విరోధముగ నే నీ సముఖమునకు నేకముగ బాప మెంతో

చేసితి ద్రోహిని నీ కుమారుడనని నే బిల్వ బడ దగను ॥

- ఈ కీర్తనలో తప్పిపోయిన కుమారుని (ప.బై. లూకా 15:11) పశ్చాత్తాపము వివరించ బడినది.

3. దేవుని తనవాడుగ కల మనుష్యులకు ఏమి కొదువ ఉండదన్న భావాన్ని ఈ కీర్తనల్లో పొందుపరచారు. క్రైస్తవ సంప్రదాయంలో ఈ భావానికి తగిన పదం 'సొవ్వథ్యర్'.

రామదాసు కీర్తన - సౌరాష్ట్ర రాగం, ఆదితాళం

"తక్కువేమి మనకు రాముడు ఒక్కడుండువరకు

10. దుష్టకంసుని ద్రుంచినట్టి శ్రీ కృష్ణుడు మనపై కృపతో నుండగ ॥

13. రామదాసు నిల రక్షించెదనని ప్రేమతో పలికిన ప్రభువిటునుండగ ॥

(రా.కీ.పు. 95)

త్యాగయ్య కీర్తన - కమాస్ రాగం, దేశాది తాళం,

"సీతాపతే నా మనసున సిద్ధాంతమని యున్నానురా..

చ. ప్రేమ జూచి నా పై పెద్దమనసు జేసి నీ మహిమలెల్లనిండారఁ జూపి

ఈ మహిని భయమేటికన్న మాట రామచంద్ర త్యాగరాజ వినుత..

(త్యా.కీ. II పు. 237)

క్రైస్తవ కీర్తన - సావేరి రాగం, త్రిపుట తాళం

నాకేమి కొదువ నాథుడుండ నిఁక శ్రీకరుండగు దేవుడే నా

శ్రేష్ఠపాలకుఁడు నా యేక రక్షకుఁడు గనుక ..

.. దురితంబులుండు ధరణి నాకు నిజము నిరవు కాదిక నెప్పటికి నా

పరమదేవుని మందిరమె నా యిల్లు గనుక ..

తప్పిపోయిన నన్ దాలిం జెట్టి నన్ను తెప్పరిల్లఁ జేసి నాకు దెల్పు

నలపటను నా తప్పు మన్నించున్ గనుక ..

(ఆం.క్రై.కీ. 14)

4. భగవంతుని చిత్తాన్ని నెరవేర్చడమే భక్తుని కర్తవ్యం. అది పరమ భాగ్యం. పరమానందం. ఈ భావం ఈ కీర్తనల్లో గోచరమవుతుంది-

రామదాసు కీర్తన - హుస్సేని రాగం, త్రిపుట తాళం

" రామచంద్రా నన్ను రక్షింపవదేమొ నే నెరుగ

రామ చంద్రా నన్ను రక్షింపవదేమొ నే నెరుగ..

చ. నీ చిత్తము నా భాగ్యము నిన్నే నెరనమ్మితి

ఏచక నా మొరవిని నను రక్షింపవే ..

(రా.కీ. పు. 112)

రామదాసుదే మరోకీర్తనలో "ఆదిదేవ మీ చిత్తము భాగ్యము ఆదరింపవయ్యా నీ దాసు
లకు నే దాసుడ దయయుంచి ఏలుమయ్యా" (పు. 424) అంటాడు.

త్యాగయ్య కీర్తన - ధన్యాసి రాగం, చాపుతాళం

"నీ చిత్తము నిర్మలము నిశ్చలమని నిన్నే నమ్మినాను
అటు నా చిత్తము వంచన చంచలమని నన్ను విడనాడకుమీ"
(త్యా.కీ.II. పు.1.)

విజయవసంతరాగంలో "నీ చిత్తము నా భాగ్యమయ్య నిరుపాధిక నీ వాడనయ్యా" (త్యా.II పు.4)

క్రైస్తవ కీర్తన - శంకరాభరణ రాగం, ఆదితాళం

"సర్వ చిత్తంబు నీదేనయ్యా స్వరూపమియ్యు కుమ్మరివే నారైనన్నమంటిన
య్యా సరిపైన పాత్రన్ జేయుమయ్యా సర్వేశ్వరా నే అక్కరనున్న సర్వదా
నిన్నే సేవింతును.

3. నీ చిత్తమే సిద్ధించు ప్రభూ నిన్నే ప్రార్థింతు నా రక్షకా నీ చేతి గాయముల
చేతను నిత్యంబు కృంగి అలసియుండ నిజమైన సర్వసమర్థుడవే నీ
చేత బట్టి నన్ రక్షింపుము." (ఆం.క్రై.గీ. 451)

5. "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము" అన్నది బైబిలులోని నియమం.
పాత నిబంధన (Old Testament) లోని పదియాజ్ఞల్లో "నీ పొరుగు వాని యిల్లు ఆశింప
కూడదు. నీ పొరుగు వాని భార్యనైనను, అతని దాసునైనను, అతని దాసినైనను, అతని
యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగు వానిదగు దేనినైనను ఆశింపకూడదు"
(ప.బై. నిర్గమకాండము 20:17) మన భారతీయ సంప్రదాయంలో ఇదే భావాన్ని
'సర్వే జనాః సుఖినో భవంతు' అన్న వాక్యంలో ఇమిడ్చారు పెద్దలు. ఈ ఆదర్శాన్ని కలిగి
ఉండాలని ప్రబోధించే కీర్తన ఇది-

రామదాసు కీర్తన : మధ్యమావతి రాగం - ఝంపె తాళం

" పాహి రామప్రభో పాహి రామప్రభో - పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో

97 చ॥ పరధనంబును పరస్త్రీల నపేక్షించు
నరకబ్బునే మోక్షమరయ రామప్రభో ॥ (రా.కీ.పు. 207)

" పరుల హింస సేయుచున్న పరమధర్మమంతే కాలు
పరులను రక్షింపుమని పల్కనేటికో మనసా (రా.కీ.పు. 78)

త్యాగయ్య కీర్తన : మారరంజని రాగం - ఆదితాళం

" మనసా శ్రీ రాముని దయలేక, మాయమైన చింతవేమే ॥

. . . . . . . . . . . . .

చ॥ పరదారల పరధనముల కాసపడి వెడి తిరిగితివో లేక
పర జీవాత్ముల హింసించితివో, వరత్యాగరాజనుతుని మరచితివో
( II త్యా.కీ. పు. 61)

క్రైస్తవ కీర్తన : శుద్ధకాంభోజి రాగం - ఝంపె తాళం

" వినుడి దేవుని యాజ్ఞలను ప్రేమమునను సాదర మోషే కిచ్చియున్న
వివరమును - మును ఫరో దాసత్వమున నిశ్రాయేలీయులను దైవ జను
లుండగను వారి మిగుల కనికరంబున విమోచనఁ జేసి కానాను
ఘన దేశమున కంపుచును నిచ్చినాడు ॥

4 " పొరుగువారల సొత్తు వరియింపవలవదు పరమార్థమైనట్టి పది
యాజ్ఞలివియె వరదేవ విఖ్యాతంపు టురు శాసనంబులుగ నరజాతి
యనుదినా చరణీయ... ॥

---

1. క్రైస్తవ కీర్తనలు - 1927 ప్రచురణ - నెం. 72

6. ఈ జీవితం బుద్బుదప్రాయమనీ, ఈ దేహం అశాశ్వతమన్న పరమసత్యాన్ని ఈ కీర్తనలు ప్రకటిస్తున్నాయి.

రామదాసు కీర్తన : కల్యాణి రాగం - ఆదితాళం

"రామ రామ యని నోట రవ్వంతసేపైన నామము తప్పక.....

చ. దేహమశాశ్వతమని తెలియక దుర్బుద్ధిచేత సాహసమున....

(రా.కీ.పు.409)

త్యాగయ్య కీర్తన : బేగడ రాగం - ఆదితాళం

"భక్తుని చారిత్రము వినవే మనసా సీతారామ..

..... భవవిభవము నిజమని యెంచగరాదు....

(II త్యా.కీ.పు. 84)

క్రైస్తవ కీర్తన : ఎరుకుల కాంభోజి - ఆదితాళం

"మాయలోని మాయసర్వము మాయలోక మాయరా కాయము హే

కాయమునా దాయమెల్ల మాయరా..

1. మంటిలో సర్వంబుపుట్టి మంటగలసి పోవురా యొంటిగా వచ్చెడి యాత్మ యొంటిగానే పోవురా.

2. పుట్టుముందు నాకడురా మృతి బొందుముందు నాకడురా పెట్టి కో వ్యాపార మచ్చె మృత్యువునకు భూస్థలికి రా..

3. ఎంత సంపద్భోగమని కాసంతటినే విడురా సంతగొల్లుదేరునట్లు సర్వముడిగి పోవురా..

(క్రై.కీ.నెం. 318)

7. శమదమాదులున్నపుడే ముక్తిని సాధించగలం. ముఖ్యంగా మనస్సును అదుపులో ఉంచుకోవాలి. అప్పుడే ఆత్మబలంతో బాహ్యేంద్రియాల్ని స్వాధీనంలో ఉంచగలం. ఈ భావంతో ఉన్న కీర్తనలివి - ఈ భావం బైబిలులో "పట్టణము పట్టుకొను వానికంటె తన మనస్సును స్వాధీనపరచుకొను వాడు శ్రేష్ఠుడు" (సామె. 16:32)

త్యాగయ్య కీర్తన: శంకరాభరణ రాగం - రూపకతాళం

"మనసు స్వాధీనమైన యా ఘనునికి మరి మంత్రతంత్రములేల?"
(త్యా.కీ.II. పు.76)

"మనసు నిల్ప శక్తి లేకపోతే మధుర ఘంటవిరుల పూజలేటికి?"
(త్యా.కీ.II. పు.63)

క్రైస్తవ కీర్తన: కేదారగౌళ రాగం - త్రిపుట తాళం

"నిజముగా పరిశుద్ధుడొకడై నేలపై లేడు ప్రాణినములనే శోధనమందు
పవిత్రమూలం బెటుల బాడమును.

1. <u>దురితలతలకు మూలకందము దుస్స్వభావము</u>"....

2. <u>మనసు క్రియలన్నిటికి మూలం బను</u>చు శాస్త్రము పల్కు మరియు
మనసు శుచిగాకున్న నసునే తనకు క్రియాశుద్ధి అనిశము
హృదయము దురిచ్ఛల వలన మిథ్యాసక్తి నుండగ ఘనతగల
సత్కార్యముల నిల మనుజుడెట్లొనరింపఁగాలును.

3. నిరతమును <u>బాహ్యశౌచము గరగుచున్న మనంబు</u>లోపల
పరమ ధర్మము భక్తి ఎటువలెఁ బాదుకొని యుండున్....
(ఆం.క్రై.కీ.నెం. 292)

8. ఇతరుల్లో తప్పులు వెదకడం, ఇతరుల్ని దోషులుగ నిరూపించడం అందరు చేసే పని. 'తప్పు లెంచువారు తమతప్పు లెరుగరు' అని నానుడి. ఇదే భావాన్ని బైబిలులో "తన కంటిలోని దూలాన్ని ముందు తొలగించుకుంటె ఇతరుల కంటిలోని నలుసు స్పష్టంగ కనిపిస్తుంది అని హెచ్చరిస్తుంది. అంటె తనలోని లోపాన్ని ముందు సరిచేసుకొని, ఇతరుల్ని దోషులుగ ఎంచవచ్చునని భావం - (ప.బై. లూకా 6:41-43) ఇదే భావాన్ని ఈ కీర్తనలో చూడవచ్చు.

త్యాగయ్య కీర్తన : నాటకురంజి రాగం - ఆదితాళం

"మనసు విషయనట విటుల కొసంగితే"...

ఉదా. తన తలపు తెలిపెట్టి ఒకరింటికి - తాఁ గుక్కల తోలుకొనిగాదా."

(త్యా.కీ.II - పు.66

క్రైస్తవ కీర్తన : 'వాల్టర్ సెయిమియ' 'ఇంటగెల్చి రచ్చగెల్వరా' అన్న కీర్తనలో ఈ భావాన్ని చూడగలం.

(i) "ఇంటగెల్చి రచ్చగెల్వరా మన సువార్తలోని సూత్ర మిదియేరా
కంటిలోని నలుసు - నీ మనసున కదిలెను ముందు
బరువులేని పలుకు లేల?"
3. మాటలతును చేతలతును మనసు కలిపి మసలుకుంటే
సుఖాంతమౌను నీ సువార్తలన్ని[2]

(ii) సావేరి రాగం - అటతాళం

"ఇతరుల తప్పెంచ వెగిరి పడుదు వంటె మతిని నిను నీవు జూడుము
ప్రతిసమయమందు నీ కృత కార్యములను జూచితి వేని నీ తప్పు
లతిశయముగ తోచు.
2. ఒకరి దోషము బైట వచ్చినపుడు నిందకు సైపకుండ నీకు ప్రకటంబు
లేక లోపల దాగి యున్న నీ సకల లఘువులు జూడ మొకము
వంచుట గల్గు"
(క్రై.కీ.సం.90)

(iii) "ఇడుముల పెట్టకు.... ఒకరి తప్పులెన్నేవు నీ వంటి వారలను కావు..."
(క్రై.కీ.సం.314)

---

2. తె.క్రై.సా. - పు. 212

9. మానవుడు భగవంతుని లక్ష్యం చేయకపోయినా కృపానిధి, కరుణావాత్సల్యపూరితుడైన ఆయన మాత్రం మనల్ని కంటికి రెప్పలా కాపాడుతూనే ఉన్నాడు. ఈ భావం ఈ కీర్తనల్లో గోచరిస్తుంది.

రామదాసు కీర్తన : మధ్యమావతి రాగం - ఝంపె తాళం

"పాహి రామప్రభో పాహి రామప్రభో....

4. ఎప్పుడును <u>కంటికి రెప్పవలె</u> కాచిన స్వామిగా కావుమంటున్నారము..."

(రా.కీ. పు. 202)

క్రైస్తవ కీర్తన : "గాఢాంధకారములో నే నడిచిన వేళలలో

<u>కంటిపాప వలె నన్ను కనుకక కాపాడును</u>....

(ఉజ్జీవకీర్తనలు - 98)

10. బైబిలులో "మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టె అడిగిన యెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగిన యెడల పామునిచ్చునా" (ప.బై. మత్తయి 7:11). ఇదే భావాన్ని రామదాసు, త్యాగయ్యలు కీర్తనలలో పాడినారు.

రామదాసు కీర్తన : అసావేరి రాగం - ఆదితాళం

"నా తప్పులన్ని క్షమియించుమీ"....

2. <u>కడుపున బుట్టిన తనయుడు ఎంతో దుడుకు తనము చేసిన గాని</u>

<u>కొడుకా రమ్మని పిలుచును మంటిలో పడద్రోయునా తండ్రి ఎవరైనా</u>"

(రా.కీ. పు. 23)

త్యాగయ్య కీర్తన : కల్యాణి రాగం - చాపు తాళం

"రామ రామ రామ నీ దయ...

1. "<u>తనయుని ఏ జాతియైన బ్రోవని తల్లియు భువిని గలదా ఓ రామ</u>"

4. "<u>సుతుని మాటకు తల్లిదండ్రులసూయ పడుట కలదా! ఓ రామ</u>"

(త్యా.కీ. II - పు. 144)

క్రైస్తవ కీర్తన: సౌరాష్ట్ర రాగం - ఆదితాళం

"విశ్వాసముతో వేడెడి వారికి విశ్వమంతయు తెల్పుడును......

1. <u>బిడ్డలు తండ్రుల వేడంగ నన్నము, బెడ్డ లిచ్చు వెఱ్ఱులు గలరె</u>....

(ఆం.క్రై.కీ.నెం.388)

II. ఇంద్రియాలను సంబోధిస్తూ రామదాసు కీర్తన వ్రాయగా, అదే పంథాలో క్రైస్తవ కీర్తన వ్రాయబడడం గమనార్హం.

రామదాసు కీర్తన: బేగడ రాగం - త్రిపుట తాళం

" సకలేంద్రియములార సమయము గాదు సద్దు సేయక యూరకుండరే మీరు
ప్రకటముగ మాయింటను కానికే పతిపూజ యను పండుగాయెను మీరు

(రా.కీ.పు. ౨౯౧)

క్రైస్తవ కీర్తన: సావేరి రాగం - అటతాళం

" సకలేంద్రియములారా చాలు మింపని దొరెనిఁక నన్ను విడిచి పోవుటకు
వేళయ్యెన్ చకితమృగ శాబకము పోలిక నకట మీరేఁ జిక్కితిని మింక
పాలింపుడు యేసు నా రక్షకుఁడు వున్నాను నన్ను గావను ..

(ఆం.క్రై.కీ.నెం. 485)

– ఈ కీర్తన పురుషోత్తమ చౌధరి తుదిగీతం. 1882వ సం.లో అవసాన దశలో తన కనిష్ఠపుత్రికను పిలిచి ఆసువుగా చెప్పి వ్రాయించిన కీర్తన యిది[3].

"వయః పటుత్వము లుడిగి పోయాక, జవసత్త్వముల చేవ తగ్గిపోయాక, కర్మేంద్రియాలు తమ నెలవులు తప్పిపోయాక కాటికి కాళ్ళు చాపుకొని, మృత్యువాకిటిలో మూల్గే మనిషి ఇలాంటి ఘడియల్లో బిక్క చచ్చిపోతాడు. కాని చౌధరిగారు మేరునగ ధీరుడిలా నిలబడి మృత్యువునకు స్వాగతం పలుకుతూ, సర్వేంద్రియాలకూ వీడ్కోలిస్తూ చివరి క్షణాల్లో వ్రాసిన ఈ గీతం క్రైస్తవ సంకీర్తనా

---

3. 'పురుషోత్తమ చౌధరి జీవితము-రచనలు' - అముద్రిత లఘుసిద్ధాంత వ్యాసం - బి.జె. సుధా రత్నాంజలి - 1986 - పు.12

చంత్రతే ఓ అద్భుతం. ఈ విధముగా తాళిగీతం పల్లవిని, మాళిగీతంతో సార్థకం చేసుకున్నారు ఈ భక్తకవి శిరోమణి [4] — అన్నారు ఎండ్లూరి సుధాకర్!

12. బైబిలులో "మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతు లగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.....ఏలాగనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సను జోడు తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియు గాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి. దానితో మీరు దుష్టుని అగ్నిబాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణ యను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి" (ప.బై. ఎఫెసీ 6:11,14-17) ఈ భావాన్ని ఈ కీర్తనల్లో చూడగలం.

రామదాసు కీర్తన : ఆనంద భైరవి - ఆది తాళం

"తరలి పోదాము చాలం దయ యుంచండి.....

2. <u>సోహం బనియెడి కత్తి చేకొని అట్టె మోహరాగములనెల్ల మొదటనే ద్రుంచి</u>

రా.కీ.పు. 122

త్యాగయ్య కీర్తన : హంసనాద రాగం - దేశాది తాళం.

"బంటు రీతి కొలువీయవయ్య రామ.....

<u>రోమాంచమనే వరకంచుకము</u> రామభక్తుడనే ముద్రబిళ్ళయు

<u>రామనామమనే వీరఖడ్గమిచ్చి</u> రాజిల్లునట్లు త్యాగరాజునికి.

(త్యా.కీ.II.పు 41)

క్రైస్తవ కీర్తన : బిలహరి రాగం - త్రిపుట తాళం

"యేసు నా సిలువనెత్తి యిప్పుడు నేనీ సుమార్గము(న) బట్టితి.....

4. <u>విశ్వాస కవచంబును</u> మేనినిడి విజ్ఞాపనము చేయుచు.....

(ఆం.క్రై.కీ.నెం. 446

---

4 సుధాకర్, ఎండ్లూరి - క్రైస్తవ భక్తిగీతాలు తీరుతెన్నులు - పు.17 - నిబంధన - సెప్టెం.89

(ii) సౌరాష్ట్రరాగం - అటతాళం

“ మనసానందము బొందుట కన్నను మరి యే భాగ్యము గలదన్నా....

1. దిటముగ, ప్రార్థన యను ఖడ్గముఁ గని తిరుగు పిశాచముల వెలయన్న

(ఆం.క్రై.గీ.సం. 489)

## II భాషా సామ్యం :

భాషాపరంగ క్రైస్తవ కీర్తనలలో కర్ణాటక సంకీర్తన సంప్రదాయాలతో సామ్యం కనిపిస్తుంది. కొన్ని పదాలు, పదబంధాలు రెంటియందు సమానంగా ఉండి భక్తుల ఏకత్వాన్ని చాటుతున్నాయి.

1. "పాప కర్మ" : 'పాప కర్మము', పదపంకజములు, 'నళినదళనయనములు' ఇత్యాది పదబంధాలు క్రైస్తవ వేదంలో లేవు. అయినా క్రైస్తవ కీర్తనకారులు తమకు వాడుకైన ప్రజల వ్యవహారంలో ఉన్న వీటిని తమ కీర్తనలలో పొందుపరిచారు.

రామదాసు కీర్తన : కల్యాణి రాగం - త్రిపుట తాళం

“ ఆదరణ లేని రామ మంత్ర పఠన మహిమ ఏమని చెప్పెను....

...... పరమ పావన సతి నడవికి పంపిన పాపకర్మునకేల దయయున్నో

(రా.కీ.పు. 402)

త్యాగయ్య కీర్తన : వరాళి రాగం - ఆదితాళం

“ నారేమి శ్రీరామ నిన్నాడ సారెసారెకును పాపకర్మములు సల్పుమనుడు...

(త్యా.కీ. II. సం. 265)

క్రైస్తవ కీర్తన : ముఖారి రాగం - త్రిపుటతాళం

“ పాప కూపము నందు పడి మునిగి యున్నాడు పాటింపవది యెందుకు

పాప జన్మము పాపకర్మము పాపపూరితమైన హృదయము.....

(ఆం.క్రై.కీ.సం. 308)

2. "పట్టి విడువరాదు" : భగవంతుని ఆశీర్వాదం పొందే వరకు ఆయనను విడువకూడని పట్టుదల ఈ కీర్తనలు సమానంగా సూచిస్తుంది.

రామదాసు కీర్తన: వరాళి రాగం - త్రిపుట తాళం

"అడుగు దాటి కదలనియ్యను నాకభయ మియ్యక నిన్నువిడువను."...

(రా.కీ.పు.356)

త్యాగయ్య కీర్తన: మంజరి రాగం - ఆది తాళం

"పట్టి విడువరాదు నా చెయిపట్టి విడువరాదు
పుట్టిన నాడే నిజభక్తిని మెడగట్టి గుట్టు చెదరక చెయి...

(త్యా.కీ.II-పు.32)

క్రైస్తవ కీర్తన: తోడి రాగం - రూపక తాళం

"నిన్ను నేను విడువను దేవా నీవు నను దీవించు వరకు
నిన్ను నమ్మిన వారలనెల్ల నీవు చక్కగ దీవించెదవు...

(ఆం.క్రై.కీ.నెం.381)

3. కామ క్రోధ లోభ మోహాది అరిషడ్వర్గం: భగవంతుని సమీపించడానికి ముందు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాది అరిషడ్వర్గాన్ని జయించాలి. ఈ పదాలతో ఉన్న కీర్తనలు ఈ సత్యాన్ని సమానంగా ప్రబోధిస్తున్నాయి.

రామదాసు కీర్తన: చక్రవాక రాగం - త్రిపుట తాళం

(i) "భళి వైరాగ్యం బెంతో బాగై యున్నది చంచలమైన....
"అరిషడ్వర్గములు నన్నంటుకున్నది శ్రీహరి నామస్మరణ జిహ్వకు....

(రా.కీ.పు.88)

(ii) రామయోగి మందు కొనరే ఓ జనులారా
.... కామ క్రోధ లోభ మోహ ఘనమైన రోగాలకు మందు

(రా.కీ.పు.222)

పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ కీర్తన : సహన రాగం

"రామ యింక నన్ను బ్రోవరాదా దయలేదా...

ఆరుశత్రులను బట్టి హతము జేసి పుణ్యాత్ముల

ఘోరపాపములను పోగొట్టి నే జేసినట్టి..."[5]

క్రైస్తవ కీర్తన: బిలహరి రాగం - త్రిపుట తాళం

"యేసువిభుని, దలచి మదిలో ద్వేషము లణగింపరే.....

కామక్రోధ లోభ మెంతో నామ గుణములు మానరే....."

(క్రై. కీ. నెం. 320)

4. "పాదసంసేవనం" : భగవంతుని సేవించడంలో పాదసంసేవనం ఒకటి. భగవంతుని చరణాలనే శరణమని ఆశ్రయించడం. ఈ భక్తిమార్గాన్ని అందరూ మనసారా సంస్తుతించారు.

రామదాసు కీర్తన: కాపీ రాగం - ఆదితాళం

"చరణములే నమ్మితి నీ దివ్య చరణములే నమ్మితి"

(రా. కీ. పు. 178)

త్యాగయ్య కీర్తన - బ్యాగడ రాగం - ఆదితాళం

"నీ పదపంకజములను నే వెలనమ్మినాను..." (త్యా. కీ. II. పు. 6)

పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ కీర్తన - భైరవి రాగం - ఆదితాళం

"నీ పాదములే గతియని నమ్మితి..."[6]

రామనాథపురం శ్రీనివాస అయ్యంగార్ - నవరస కన్నడ రాగం - ఆదితాళం

"నీ పాదములే గతి యని నిరతము నే నమ్మినానుర"[6]

---

5. సుబ్బారావు, ఏకా - శాస్త్రసంగీత విద్యాదర్పణము -

6. సంగీత కళాప్రదర్శిని - 3వ భాగం - పు. 393

క్రైస్తవ కీర్తన: శహన రాగం - ఝంపె తాళం

(i) "నీ చరణములే నమ్మితి... నీ పాదములే పట్టితి..." (ఆం.క్రై.గీ.సం.393)

(ii) జంఝూటి రాగం - అట తాళం లో "మనుమీ మనుమీ మానసా.....

.. ఇంక వడి యేసు కడ కేగి పాదపంకజముల యొద్ద దాగి
(ఆం.క్రై.గీ.సం.390)

(iii) గౌళిపంతు రాగం - ఆదితాళంలో "యెహోవాయే నా మహాదేవుడని.....

ఘనదినము బలుడనని మదినింగనుగాని బ్రదుకుటయే నావంతు నను
పదాబ్జ పట్టెను, ధైర్యము బలమును కృప నిచ్చుటే నీవంతు
(ఆం.క్రై.గీ.సం.464)

(iv) శుద్ధ కాంభోజి రాగం - ఝంపె తాళంలో "వినుకదే ప్రాణంబు విజ్ఞానికిలను.....

... సద్గురుడైన యేసు చరణాబ్జములసేవ సారమిది యొక్కటే.....
(ఆం.క్రై.గీ.సం.478)

6. మంగళం: హైందవ సంకీర్తనల్లో దైవానికి హారతులు, నీరాజనాలిచ్చి మంగళాన్ని పాడడం సంప్రదాయం. అటువంటి మంగళసునాదులు క్రైస్తవ కీర్తనల్లోను ఉన్నాయి.

"జయమంగళం నిత్య శుభ మంగళం
కరుణా రసాబ్ధాయ కామారి వినుతాయ
తరుణారుణాతి సుందర పదాయ....."[7]

క్రైస్తవ కీర్తన: బిలహరి రాగం - త్రిపుట తాళం

"మంగళము పాడరే క్రీస్తునకు జయ మంగళము పాడరే యొ ప్రియులారా
మంగళము పాడరే మంగళము పాడి దుస్సంగతిని వీడి ప్రభు
సంఘులను గూడి మది పొంగుచు జెలంగుచును." (ఆం.క్రై.గీ.సం.72)

---

7. సమంతకమణి, ఎస్ - త్యాగరాజు కవిత్వము విమర్శనాత్మక పరిశీలనము - పు.218

మారువ రాగం - అటతాళం

(ii) "మంగళంబని పాడరే క్రీస్తుకు జయ మంగళంబని పాడరే యేసుకు జయ
మంగళంబని పాడరే మంగళంబని పాడి సజ్జనాంగపూజితుడై కృపా
తరంగిలోక సమూహ పాప విభంగుడని యుత్సాహంగ జయ జయ"
(ఆం.క్రై.కీ.సం.75)

(iii) ముఖారి రాగం - కురుఝంపె తాళం

"మంగళము క్రీస్తునకు మహితశుభవార్తునకు మంగళము త్రిత్వసమా
శ్రితునకు మంగళము ముండ్లజన మకుటమును ప్రభువునకు
మంగళము వేదాంత మాన్యునకును జయమంగళం సదాశుభమంగళం"
(ఆం.క్రై.కీ.సం.557)

7. భగవత్సంబోధనలు: భగవంతుని సుగుణాల్ని సంబోధిస్తూ ఆయనని ప్రసన్నుని చేసికొనడం సంకీర్తనలలో ఒక లక్షణం. ఈ సంప్రదాయాన్ని క్రైస్తవ కవులూ పాటించారు.

త్యాగయ్య కీర్తనలలో ఈ సంబోధనలతో కూడినవి విరివిగా ఉన్నాయి. ఉదా॥

"నా జీవనాధార! నా నోముఫలమా! రాజీవలోచనా!
రాజరాజశిరోమణి! నా చూపు ప్రకాశమా! నా నాసికాపరిమళమా!
నా జపవర్ణరూపమా! నాదు పూజా సుమమా![8]

క్రైస్తవ కీర్తన - శంకరాభరణ రాగం - అట తాళం

"సర్వలోక సంపూజ్యా నమోనమో - సర్వజ్ఞానసంపూర్ణా నమోనమో
సర్వ సత్యా సారాంశా నమోనమో - దేవా గావా!
2. జీవ భక్త మందారా... దోషశక్తిసంహారా... దేవ యేసావతార.
(ఆం.క్రై.కీ.సం.87)

---

8. త్యా.క.వి.ప. - పు.64

8. 'పాహి': ఆర్తరక్షా పరాయణుడు భగవంతుడు. 'పాహి' అని యన్న శరణు వేడువారిని, ఆశ్రయించిన వారిని కాదనని వాడు. ఈ పదంతో కూడిన కీర్తనలు -

రామదాసు కీర్తన: మధ్యమావతి రాగం - ఝంపె తాళం

(i) "పాహి రామప్రభో పాహి రామప్రభో
పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో" (రా.కీ.పు.198)

(ii) యదుకుల కాంభోజి రాగం - ఆదితాళం

"పాహిమాం శ్రీరామ యంటే పలుక వైతివి....." (రా.కీ.పు.265)

త్యాగయ్య కీర్తన: కాఫిరాగము - ఆదితాళం

(i) పాహి పరమదయాళో హరే! మాం (త్యా.కీ.II.పు.262)

(ii) కాంభోజి రాగం - ఝంపతాళం "మహిత ప్రవృద్ధ శ్రీమతి.....

పాహి వదన జిత సుధాకరే శ్రీకరే
పాహి సుగుణ రత్నాకరే (త్యా.కీ.II.పు.76)

క్రైస్తవ కీర్తన: ధీరశంకరాభరణం - ఆదితాళం

"పాహి లోక ప్రభో పాహి లోక ప్రభో పాహి యని వేడుదుము పాహిలోక..
(ఉం.క్రై.కీ.నెం.29)

9. 'సహవాసం': ఒక వ్యక్తి నడవడిని అతని స్నేహితులను బట్టి చెప్పవచ్చునంటారు. సత్సాంగత్యం సద్వర్తనకు దారితీస్తుంది. సజ్జన సహవాసాన్ని సంకీర్తనలు ప్రబోధిస్తాయి.

త్యాగయ్య కీర్తన: గౌళిపంతు రాగం - ఆదితాళం

"మోసపోకు వినవే, సత్సహవాసము విడువకువే
(త్యా.కీ.II.పు.99)

క్రైస్తవ కీర్తనలు: శంకరాభరణ రాగం - అటతాళం

(i) "యేసు నామం ఎత్తి పాడుదము క్రీస్తు దాసులతో, బాధ్య, గూడుదము
(ఆం.క్రై.కీ.నెం.433)

(ii) బెహాగ్ రాగం - రూపకతాళం

"యేసు భక్తవరులతో నివాసముందము యేసుదాసులౌదము
(ఆం.క్రై.కీ.నెం.434)

10. "నయనం": భగవంతుని అంగాంగవర్ణన క్రైస్తవ కీర్తనల్లో కనిపించదు. కాని ఆయన నయన వర్ణన మాత్రమున్నది. ఈ పదాన్ని వాడిన కీర్తనలు

రామదాసు కీర్తన: ధన్యాసి రాగం - ఆదితాళం

"రామా దయజూడవే భద్రాచల ధామా నను బ్రోవవే సీతా"
...... రాజీవదళ లోచనా భక్తపరాధీన భవమోచన
రాజ రాజ కుల రాజ రాజార్చిత రాజిత వైభవ రాజిలలామ"
(రా.కీ.పు.12)

త్యాగయ్య కీర్తన: కమలామనోహరి రాగం - ఆదితాళం

(i) నీ ముద్దు మోము జూపవే నామీద నెనరుంచి నళినదళనయన
(త్యా.కీ.II-పు.10)

(ii) సారంగ రాగం - ఝంపెతాళం "నీ వాడనే గాన నిఖిలలోక నిదాన....
...దేవాదిదేవ భూదేవవరపక్ష రాజీవాక్ష సాధుజన
(త్యా.కీ.II-పు.12)

(iii) బ్యాగడ రాగం - చాపు తాళం
"నీవేరా కులధనము సంతతము నీవేరా...
... తరణి శశాంక లోచన జానకీశ (త్యా.కీ.II-పు.14)

వీరిరువురి కీర్తనల్లో భగవంతుని నయనవర్ణనకి సంబంధించిన కీర్తనలు కొల్లలు.

క్రైస్తవ కీర్తన : "ఊహలు కందని లోకంలో ఉన్నత సింహాసనమందు
ఉంటివిగా నిరంతరము ఉన్నతుడా సర్వోన్నతుడా.
3. నీ శిరము ధవళముగా పాదములు ప్రకాశముగా
నేత్రములు జ్వాలలుగా కంఠధ్వని జలపాతముగా....
(ఉ.కీ.సం.172)

ఈ రకమైన వర్ణనకు బైబిలులోని వాక్యం ఆధారం... "ఆయన తలయు తలవెండ్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. ఆయన నేత్రములు అగ్నిజ్వాలలవలె ఉండెను (ప.బై. ప్రకటన 1:14)

11. కరుణానిధి : భగవంతుడు కరుణానిధి. ఆయన్ని ఆశ్రయిస్తే అందరి పాపాలు పటాపంచలవుతాయి. ఈ పదబంధంతో నున్న కీర్తనలు -

త్యాగయ్య కీర్తన : మధ్యమావతి రాగం - ఆదితాళం
"ముచ్చట బ్రహ్మాదులకు దొరకునా ముదితలార చూతాము రారే"
...నాగభూషణుడు కరుణానిధియై వేగమ సకలసుజన రక్షణమున....
(త్యా.కీ.II పు.86)

క్రైస్తవకీర్తన : యదుకులకాంభోజి రాగం - ఆదితాళం
"వినరే యో నరులారా వీనుల కింపుమీర మనల రక్షింప క్రీస్తు.....
.... ఘనతమ లనాప వచ్చి మరణమై తిరిగి లేచి నిరత మోక్షానంద
సుందర మందిరమున కరుదుగ జనె చిరచిరమనమందరము
కరుణాకరనిధి చరణమె శరణని పాదము.

12. దైవనివాసం : స్వర్గం, మోక్షం, వైకుంఠం అన్న పదాలు హైందవ వ్యవహారంలో వినిపిస్తాయి. అయితే 'పరదైసు', 'పరలోకం', 'పరమపురి' అన్నపదాలు క్రైస్తవ వ్యవహార రూపాలు. ఈ దైవనివాసాన్ని కీర్తనకారులు రమ్యంగా వర్ణించారు.

రామదాసు కీర్తన: ఆనంద భైరవి రాగం - త్రిపుట తాళం

" కలియుగ వైకుంఠము భద్రాచల నిలయము సేవింతము సేవింతము."

అను. అలివేణులార మీ రానందముగ వేగ విలసితమైనట్టి వేడుక చూడరె.

1. కాంచన సౌధములు మాణిక్యములు మించిన దూలములు
వజ్రములు చెక్కించిన స్తంభములు పగడములవి ప్రభమియును ద్వారములు
అంచయానలార యెంచ తెరుగదె మంచి పచ్చలు కూర్చిన వాకిళ్ళు

2. బంగారు గోపురములు దేవళముల వెలుగు మాణిక్యములు
తాళ మృదంగాది నాదములు భాగవతుల సత్కీర్తనలు
రంగైన కల్యాణ మంటపములు శృంగార మేమని తెలియ విన్నవింతు.

3. తీరైన పురవీధులు సొగసైన కోనేరులు సోపానములు
సకల ఫల తరువులు పవనములు నదులు ఋషి గంధర్వ నివాసములు
సరసిజాక్షి వినవే గోదావరి స్నానము సంపత్కరమై యొప్పినది.
(రా.కీ. పు. 125)

త్యాగయ్య కీర్తన : ముఖారి రాగం - ఆదితాళం

మురిపెము గలిగె గదా రామ సన్నుతి నుత కలువరద శ్రీరామ.

1. ఈడులేని మలయమారుతముచే కూడిన కావేరి తటమందు
మేడల మిద్దెలతో శృంగారము మించు సదనములతో
వేడుక భూసురులగ్నిహోత్రులై వేదఘోషములచే నుతియింప
ఖండ శివుడు కోరు యోగ్యమైన సుందరమగు పురమున దొరకెనను.

2. సకల సుగంధ రాజ సుమములు సఫలితములను కోకిల నాదమ్ములు
శుకముఖ సనకాదుల నుతమైన సురతరువులు కలిగి
నికటమందు వాణి కొలువ సురపతి నీలమణి నిభ శరీర నేడు
ప్రకటమైన నవరత్న ఖచిత హాటక మంటపవాసము గలిగెననుచు.
(త్యా.కీ. II - పు 87)

క్రైస్తవకీర్తనలు: పరలోకవర్ణనతో క్రైస్తవకీర్తనలు చాలా ఉన్నవి. ఈ వర్ణనకి బైబిలు గ్రంథమే ఆధారం.

మారువ రాగం - త్రిపుట తాళం

" పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ యని వినబడు పురమదిగో పదపద రే ప్రియులారా
పరమేశ్వరుని చేత పరిపాలనము గల్గి చిరమై భాసురమై సుస్థిరమై సుందరమైన॥

1. రవితోను కుముద బాంధవుతోను మరి దీపమ్మది తోను దాని కవసర మింత లేదు
అవిరతమగు క్రీస్తుడందుండు ప్రభతో సంస్తవమై వైభవమై యుజ్జ్వలమై వెల్గుచునుండు॥

2. గాఢమైన మంచి యెరుపైన దగదగ మైన మొదలే లేనట్టి పూర్ణవాసులందు
మృదు జీవోదకములక్షీణ నిరంతర మిచ్చు సదురుగ నెదురుగ గూర్చుండియుండిరి॥

3. ప్రభు సింహాసనము లోపలి నుండి ప్రవహించిగు శుభమైన నదియుండి సుఖమిచ్చు నదితట
ను భయ తీరములందునుండు వృక్షములు సార ఫలదేవద్రుమములై రక్షాఫలములిచ్చు॥

4. జననంబు మరణంబు సంసారదుఃఖ బంధములను భరించుట గల్ల దాపురమునందు
మునుపటి కొలంకాపరను పొందు తనవారి కన్నీళ్ళనియుడుచు మనదేవుడుండు॥

5. వెలకందరాని నిత్యులమైన ఘనజీవ విలసత్కిరీటముల్ల లవష్ఠంమున బిలిచినట్టి
దేవభూని పెండ్లి విందునకేగు కులబంధువులకు నిత్యులనిచ్చు దేవుండు॥

(ఆం.క్రై.కీ.సం. 504)

-ఈ రకమైన మోక్షవర్ణనతో, ఈ పద బంధాలతోనే దాదాపు పదిహన్నెండు కీర్తనలు ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో ఉన్నాయి.[9]

13. వైరాగ్యం: భవ బంధ విముక్తి పొందితేనే గాని భగవంతుని సాన్నిధ్యాన్ని చేరలేము. ఈ లోకంలో తామరాకుపై నీటి బొట్టులా మసలుకోవాలని కీర్తన కారులు ఉపదేశించారు.

---

9. ఆంధ్రక్రైస్తవకీర్తనలు - 502; 503; 504; 505; 506; 507; 509; 510; 511; 512

రామదాసు కీర్తన: చక్రవాక రాగం - త్రిపుట తాళం

"భళి వైరాగ్యం బెంతో బాగైయున్నది చంచలమైన నామనసు నిశ్చలమైయున్నది...

(రా.కీ.పు. 88)

త్యాగయ్య కీర్తన: దేశితోడి రాగం - ఆదితాళం

"రూకలు పదివేలున్న జేరెడు నూకలు గతిగాని ఓ మనసా

అ.ప. కోకలు వెయ్యున్న కట్టుకొనుట కొకటే గాని ఓ మనసా

చ. ఊరేలిన తాపండుట మూడుమూర తావుగాని

నూరు భక్ష్యములబ్బిన నోటి కంత గాని

ఏరు నిండి పారిన పాత్రకు తగు నీరు వచ్చుగాని

సారతరుని హరిని త్యాగరాజు సన్నుతుని మరవకే మనసా

(త్యా.కీ.II.పు.151)

క్రైస్తవ కీర్తన: ఈ వైరాగ్యం ఈ కీర్తనల్లో ఎక్కువ గోచరిస్తుంది.

(i) "విసుకదే ప్రాణంబు విశ్వాని కిలను వాసను <u>వైరాగ్యంబు</u> పుట్టదే తలను....

(ఆం.క్రై.కీ.నం.478)

(ii) "బాలుడనేక భాగములు కాలును కాలును మీనమును బట్టు గాలమైయున్న...

(ఆం.క్రై.కీ.నం.481)

(iii) "ఎన్ని దినములు బ్రతుకనేమి సౌఖ్యంబు ఎన్ని విధముల కూడ సధిక కష్టంబు

కన్ను మూసిన నాడు మన్ను పాలౌదుము మున్ను జగత్తునందున్న సర్వము గాల్లో"..

(ఆం.క్రై.కీ.నం.482)

(iv)..."వచ్చితిమి జగతికి వట్టి హస్తముల, తెచ్చిన దేదియు లేదు గదా"

.... ఎట్లు వచ్చితిమి యీలోకమునకు అట్లు వెళ్ళవలయును మింటికి...

(ఆం.క్రై.కీ.నం.483)

14. సంసారం: సంసారం సాగరంతోను, ఘోరాటవితోను పోల్చడం కవిసమయం. ఈ భవసాగరాన్ని ఈది తరించడానికి భగవంతుని శరణమవసరం.

రామదాసు కీర్తన - ఆనందభైరవి రాగం - ఆదితాళం

(i) "రాముని వారము మాకేమి విచారము"

... ఘోరాంధకారము సంసారము విస్తారము....

(రా.కీ.పు.119)

(ii) మోహన రాగం - త్రిపుటతాళం

"మనసా నీవు మరువకుమీ ప్రణిధానము రామ....

... సారంపు గురుభక్తి మీరకుమీ సంసార ఘోరాటవిలో దూరకుమీ...

(రా.కీ.పు.433)

త్యాగయ్య కీర్తన - రీతిగౌళ రాగం - ఆదితాళం

(i) "నీ దయగల్గుటె భాగ్యము నిజముగ నేల దొరకదో.

అవివేకులైన దార తనయుల ననుదినమును గలసి

భవసాగరమును నీదలేక భయమున జెయ్యలసి...

(త్యా.కీ.II పు.16)

(ii) తోడి రాగం - చాపు తాళం

పొద్దు పొద్దుకు శ్రీరాముని పూని భజించవే మనసా

ముద్దుగ తోచే భవసాగరమున మునిగి తేలుచు కొన్నాళ్ళు...

(త్యా.కీ.II పు.38)

క్రైస్తవకీర్తన - కాంభోజి రాగం - అటతాళం

"రారె యేసుని భక్తులు కొలువ దొర రారె యేసుని భక్తులు....

సారహీనమగు సంసారాబ్ధిలో చిక్కి భారమున మునిగి దరిచేరని వారికి

తారకమైన దేవకుమారుడు. యేసు దూరార్చుచుండుటకు భూరి

సహాయకారుడై చేయూతనొసగి యున్నను ప్రేమశీలంబునకు చెర్చు

దాని చూపుము మీ విచారముల్ దొలగించు. (ఆం.క్రై.కీ.సం.300)

(ii) "ఘోరారణ్యము భువి విచారసంకలితము భూరి భయయరము దాటలేక
నీవు దప్ప వేరె సాధన మెవటుగానము కోరి మునుసందరిని నీ దరి
చేరుతాను మార్గమును జూపు" (ఆం.క్రై.కీ.నెం.482)

15. "మరుగు": ఈ పదాన్ని క్రియగ తీసుకుంటె కనిపించకపోవడమన్న అర్థం వస్తుంది. కాని "మరుగు" అన్న నామవాచక మొకటున్నది. దానికి "శరణు" (సం.సూ.ని.) అన్న అర్థమున్నది. ఈ శరణన్న అర్థంలోనే కీర్తనకారులు ఈ పదాన్ని వాడారు.

రామదాసు కీర్త - ముఖారి రాగం - త్రిపుట తాళం

(i) "అయ్యయ్యో నీవంటి అన్యాయ దైవము నెయ్యెడ గానయ్య శ్రీరామయ్య.
2. శరణన్న జనముల బిరబిర బ్రోచెటి బిరుదుగ గలిగిన యట్టి దొరవని నేనీ
మరుగు జొచ్చినందు కరమర చేయుట పరువే కరుణించు బరువే హరిహరి
(రా.కీ.పు.155)

(ii) యమునా కల్యాణి రాగం - ఆదితాళం "గరుడ గమన రారా నను నీ కరుణా
నేలుకోరా- పరమపురుష యేవెరవు లేక నీ మరుగు జొచ్చితిని అరమర...
(రా.కీ.పు.430)

క్రైస్తవ కీర్తన :- ముఖారి రాగం - త్రిపుట తాళం

"మా యేసు క్రీస్తుని మరుగు గల్గెనురా నాయున్నత ఘనరక్షా సగమునెక్కెనురా
(ఆం.క్రై.కీ.నెం.490)

- ఈ కీర్తన కర్త పురుషోత్తమ చౌధరి క్రీ.శ. 1833 వ సం.లో అక్టోబరు 6వ తేదిన క్రీస్తును తన నిజరక్షకుడని బహాటంగ అంగీకరించి, తొలిసారిగ క్రీస్తుతోడి ప్రత్యక్షానుభవాన్ని పొంది, "మా యేసుక్రీస్తుని మరుగు గల్గెనురా" అని గొంతెత్తి శ్రావ్యంగా ఆలపించి, సభాసదుల్ని రంజింపజేశాడు. ఇది తెలుగులో వెలసిన మొదటి క్రైస్తవ భక్తిగీతం. ఇంత వరకు అజ్ఞానస్థితిలో నున్న తనకు క్రీస్తుప్రభుని శరణు దొరికిందట. ఆ ఆనందంలో ఆయన

అత్యు ఘనమైన "రక్షణ" అనే కొండ నెక్కినదట![10]

16. "లాలిపాటలు": హైందవ సంకీర్తనల్లో దేవుని మేలుకొలపడం, స్నానం చేయించడం, లాలి పాడడం, ఉయ్యాల ఊపడం, భోజన పానాదులు, కల్యాణం వరకు ఉన్న దశవిధ గానం చేసే సంకీర్తనలు చాల ఉన్నాయి. కాని క్రైస్తవ కీర్తనల్లో ఇటువంటి దైవకైంకర్యం కానరాదు. ఒక్క కీర్తన మాత్రం బాల యేసునికి లాలిపాడినట్లు వ్రాయబడింది.

త్యాగయ్యకీర్తన - ఇతని కీర్తనల్లో దాదాపు ఏడు లాలిపాటలున్నాయి.

కేదారగౌళ రాగం - ఝంపె తాళం

"లాలి లాలయ్య లాలి

అ.ప. లాలి సుగుణాలి వనమాలి సుహృదయున
లాలి మృదుతర హంస తూలికాశయన (త్యా.కీ.I-పు.213)

క్రైస్తవ కీర్తన - మధ్యమావతి రాగం - అటతాళం

"లాలి లాలి లాలి లాలమ్మ లాలి - లాలియని పాడరే బాలయేసునకు
(ఆం.క్రై.కీ.నెం.122)

17. "మేలుకొలుపు": త్యాగరాయ కీర్తన దేవుని మేలుకొలిపితే, క్రైస్తవ కీర్తన మానవమనస్సుని తట్టి మేలుకొలుపుతుంది.

త్యాగయ్యకీర్తన :- బౌళి రాగం - ఝంపె తాళం

"మేలుకోవయ్య మమ్మేలుకో శ్రీరామ మేలైన సీతాసమేత నా భాగ్యమా
(త్యా.కీ.I-పు.220)

---

10. సుధారత్నాంజలి, బి.వై. - పురుషోత్తమ చౌదరి జీవితము-రచనలు - ఉమ్మడితల లఘుసిద్ధాంతం పు.64

క్రైస్తవ కీర్తన - బిలహరి రాగం - త్రిపుట తాళం

"మేలుకొనరే మీ మనంబుల మేలిమిగ మీ మేర దప్పక పాలు
మలకలోని దేవుని పాదములు పూజింప గ్రక్కున."

1. దిక్కులెల్లను తేజరిల్లెను దినకరుండుదయింపవచ్చెను మొక్కులకు
ప్రతిఫలము నిచ్చెడు మూలకర్తకు, గొలువు సేయుగ.

2. పక్షులెల్లను కిలకిలంచును ప్రభుని మహిమలు బల్కదొడగెను
రక్షకుని సకలోపకృతులను రమ్యముగ నుతియించి పాడగ.

3. నిదుర బోయిన వేళ మిమ్మొక నిమిషమైనను బాసియుండక
పదిలముగ రక్షించు దేవుని ప్రస్తుతింప మహా ముదంబున.

4. మేటియా హృదయాబ్జములలో మీ కృతజ్ఞతా భూషణంబులు
సేటుగా ధరియించుకొని యిటు నిర్మలాత్ముని పూజసేయగ.

5. తెల్లవారగ, దెలియరే యిది తెలివి గల మానవ సమాజము
యుల్లసిల్లను నీతి భాస్కరుడుదయమయ్యెను హృదయములకై.

(ఆం.క్రై.కీ.సం. 41)

18. "మనసా": భగవంతుని నిరంతరం స్మరించవే మనసా అని కీర్తనకారులు హెచ్చరిస్తున్నారు.

రామదాసు కీర్తన - ఖమాస్ రాగం - ఆది తాళం

"రామరామ శ్రీరామ రామ, రామయన రాదా మనసా
కామిత ఫలదుండగు శ్రీ సీతా కాంతుని గనరాదా మనసా

1.చర. రాముడు కొలువై యుండెడు వేళ హజారు చెప్పరాదా మనసా
రాముని నామమేమర కెప్పుడు వేమరు తలపగ రాదా మనసా!

(రా.కీ.పు. 218)

ఇదే భావంతో, పదాలతో క్రైస్తవ కీర్తన చూడవచ్చు -

శంకరాభరణ రాగం - ఆదితాళం

"యేసుని ప్రేమను నేవారకను ఎప్పుడు తలచవె
ఓ మనసా వాసిగ నాతని వరనామంబును వదలక పొగడవె
ఓ మనసా... "

(ఆం.క్రై.కీ. నెం. 173)

19. "అపరాధి": భగవంతుని యెదుట భక్తుడు తనకు తానే అపరాధిగని తలవంచుతాడు. ఇదే భావంతో, పదాలతో కూడిన కీర్తనలు -

రామదాసు కీర్తన - అసావేరి రాగంలో "రామ నామమునిని చేకొనుమా దైవలలామ
పరాకు చేయకుమా.... కపట మానుషుని మదిని యెన్న
కిపుడు రక్షింపు సమ్మతిని అపరాధములకు నేనాలయమైతిని
కృప చూడుము నన్ను నెపము లెన్నక... (రా.కీ.పు. 26)

క్రైస్తవకీర్తన - "అపరాధిని యేసయ్యా కృప జూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయే నీ కృపలో నపరాధములను క్షమియించుమా"

1. సిలువకు నిను నే గొట్టితిని తులువలతో చేరితిని
కలుషంబులను మోపితిని దోషుండ నేను ప్రభువా"

2. ప్రక్కలో బల్లెపుపోటు గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని మక్కువ చూపితివయ్యా"

3. ముళ్లతో కిరీటంబు నల్లి నీ శిరమున నిడితి
నావల్ల నేరమాయె నల్లని దయగల తండ్రి"

4. గిన్నెను పాత్రుడనయ్యా రక్షణ తెచ్చితివయ్యా
అక్షయ భాగ్యమునియ్య మెండుగ చూపితివయ్యా"

(ఆం.క్రై.కీ. నెం. 332)

ఈవిధంగా యేసుప్రభువు పొందిన బాధలు, కష్టాలకన్నింటికీ తానే కారకుడననే పశ్చాత్తాపంతో వ్రాసిన కీర్తన యిది.

౨౦. "ధనం" : అశాశ్వతమైన ధనాన్ని గురించి కీర్తనకారులు తమ నిరసనను వ్యక్తం చేసారు.

త్యాగయ్య- కల్యాణి రాగంలో "నిధి చాల సుఖమా రాముని సన్నిధి చాల
సుఖమా నిజముగ బల్కు మనసా"...
(త్యా.కీ. I - పు 408)

...."సమయము తెలిసి పుణ్యము లార్జించని
ధనికుడుండి యేమి పోయేమి"... (త్యా.కీ. II - పు 208)

- అని ధనికుని వ్యర్థజీవితాన్ని నిరసించాడు.

క్రైస్తవ కీర్తనల్లో కూడ ఈ ధోరణి స్పష్టం.

నాట రాగంలో "ధరణి లోని ధనములెల్ల ధరణి మట్టై పోవును
గంపతోడ నీవు గైకొను నిరతముండెడి ధనమును"...
(ఆం.క్రై.కీ.నెం. 291)

౨౧. "జీవనం" : ఈ పదం అన్ని కీర్తనలలోను సమానార్థంలో వాడబడింది.

రామదాసు కీర్తన - ఆనంద భైరవి రాగం - త్రిపుట తాళం

"రామనామమే జీవనము అన్యమేమిరా పాపనాశనము
రామనామ సుధామధురము దాని ఏమరక భుజియించుమింక"
(రా.కీ.పు. 144)

త్యాగయ్య కీర్తన - ఖమాస్ రాగంలో "సుజన జీవన సుగుణ భూషణ రామ"...
(త్యా.కీ. II - పు 234)

అవి ప్రాయంగా క్రైస్తవ కీర్తనలోనూ ఇదే పదం దృగ్గోచరమవుతుంది.

ఆనంద భైరవి రాగం - అట తాళం

"యేసునామమే పావనము మాకు యేసు గద నిత్య జీవనము
దాసజన హృద్వికాసమై యెల్ల దోసములకు వినాశకరమైన"...
(ఆం.క్రై.కీ.నెం. 138)

౭౨. "కథాసుధారసం": ఈ పదబంధంతో ఉన్న కీర్తనలు

రామదాసు కీర్తన: ఆనంద భైరవి రాగం. త్రిపుట తాళం

"రామనామమే జీవనము అన్యమేమిరా పావనము
రామనామసుధా మధురము అది ఏమరక భజియించు మనసా.
(రా.కీ. పు. 144)

త్యాగయ్య కీర్తన - మధ్యమావతి రాగంలో

"రామకథా సుధారస పానమొక రాజ్యము చేసునే" (త్యా.కీ.II పు. 128)

అని భక్తితో రామనామమాధుర్యాన్ని ఆలపించారు. ఇదే పదబంధం

క్రైస్తవ కీర్తన - బిలహరి రాగం - త్రిపుట తాళం

"యేసునాథ కథాసుధారసమిదిగో పానము చేయరే
దోసకారి జనంబులారా దురంత భవములు బాయరే" (ఆం.క్రై.కీ.నెం. 299)

౭౩. "నామరుచి": భగవంతుని నామం భక్తునికి ఎంతో రుచిగా ఉంటుంది. అందుకే

రామదాసు - పూర్వీకల్యాణి రాగంలో "ఓ రామ నీ నామమేమి రుచిరా
శ్రీ రామ నీ నామమేమి రుచిరా"...
(రా.కీ.పు.

క్రైస్తవ కీర్తన - "యేసు నీ నామామృతము మాకెంత రుచి యయ్యా దేవ మా
దోసములను హరించి మోక్షనివాసులుగ చేయుటకు
భాసుర ప్రకాశమైన" (ఆం.క్రై.కీ.నెం. 140)

ఈ రెండు కీర్తనలలోను భక్తునికి భగవంతుడి నామాన్ని ఉచ్చరించడంలో

రుచి ఎంత గొప్పదో తెలుస్తోంది.

24. "పరదేశి" : మానవులందరూ పరదేశులే. పుట్టిన ప్రతివాడు గిట్టకమానడు కనుకనే కీర్తనకారులు ఈ పదాన్ని కీర్తనలలో వాడి అశాశ్వతమైన తనువు కళ్ళయెదుట సాక్షాత్కరింపజేశారు.

త్యాగయ్య కీర్తన - నాగస్వరావళి రాగం - దేశాది తాళం

"శ్రీపతే నీ పద చింతనే జీవనము
నే <u>పరదేశి</u> నాగాసి జంపవే నమ్మిన దయచేసి....
(త్యా.కీ.II.పు.194)

క్రైస్తవ కీర్తన - ముఖారి రాగం - ఆదితాళం

(i) "<u>పరదేశులమైన</u> ప్రియులారా మన పురమిది గాదెప్పుడు నిశ్చయముగ...
(ఆం.క్రై.కీ.నెం.483)

(ii) "<u>పరదేశీ</u> పుణ్యక్షేత్ర యాత్ర పోవుచుంటివా"...
(ఆం.క్రై.కీ.నెం.487)

25. "భగవంతుడే బంధువు": భక్తునికి భగవంతుడే సర్వస్వం. బంధువర్గమంతా ఆయనలోనే లీనమై ఉంటుంది.

రామదాసు కీర్తన - ఆనందభైరవి రాగం - త్రిశ్రపుట తాళం

(i) "కోదండరామ కోదండరామ కోదండరామ కోట్యర్కధామ..

6. <u>తల్లియు నీవే తండ్రియు నీవే తాతయు నీవే దైవము నీవే</u>
(రా.కీ.పు.63)

(ii) మధ్యమావతి రాగం - ఝంపె తాళం

"పాహి రామప్రభో పాహి రామప్రభో
పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో
11.చ. <u>తల్లి నీవె మా తండ్రి నీవె మా</u>
<u>ధాతవు నీవె మా భ్రాత రామప్రభో</u> (రా.కీ.పు.199)

త్యాగయ్య కీర్తన - సింహవాహిని రాగం - దేశాది తాళం

(i) "నెనరుంచరా నాపైని నాల నీ దాసుడను గాదా శ్రీరామ"

.... <u>తల్లి దండ్రి గురు దైవము నీవని తలచుగాను</u> నిను నమ్మియున్నానే

దల్లడిల్లు నుండ దరిఁ జూడు దేవ త్యాగరాజనుత పాలసుగుణశీల"

(త్యా.కీ.II.పు.౨౦)

(ii) శంకరాభరణరాగం - రూపకతాళం

" రామ నిను వినా నను రక్షింప వారలగాన "

<u>తల్లిదండ్రి యన్నదమ్ములు దైవము నీవని</u>

యుల్లమునను యెన్నిటు నిను చల్లగ బొగడ జూచెద"

(త్యా.కీ.II.పు.137)

(iii) లలిత రాగం - రూపక తాళం

" సీతమ్మ మా యమ్మ శ్రీరాముడు మా తండ్రి "

అ.ప. వాతాత్మజ సౌమిత్రి వైనతేయ రిపుమర్దన

ధాత భరతాదులు సోదరులు మాకు ఓ మనసా

- అని తల్లితండ్రి సమస్తం భగవంతునిలోనే దర్శించాడు కీర్తనకారుడు.

క్రైస్తవ కీర్తన - నవరోజు రాగం - ఆదితాళం

" <u>యెహోవా మా తండ్రిగాదా యేసుడు మా యన్నగాదా</u>

మహిమ గల శుద్ధాత్మ యిట్టి వరుస దెలిపెం గద మంతోడ"

1. మోక్ష నగరు మా పుట్టిల్లు ముఖ్యదూతల్ మా స్నేహితులు

సాక్షాత్కారమై యున్నప్పుడు లక్ష్యపెట్టు విమా బంధులకు "

2. అబ్రహాము దావీదు మొదలైనట్టి వర భక్తాగ్రేసరులే

శుభ్రముగ <u>మా ముత్తాతలైనన్</u> హర్షమిక మాకేమి కొదువ "

4. తనువు బలిపెట్టెను <u>మా యన్న</u> తప్పులు బోగొట్టెను <u>మా తండ్రి</u>

మనసులో సాక్ష్యమిచ్చున్న మనసు బలపెట్టుచున్నను మాకేమి "

(ఆం.క్రై.కీ.నెం.435)

(ii) అసావేరి రాగం - త్రిపుట తాళం

"ఏమయ్య నా సామి యేసు దయానిధి యేమి తోచదు నామది ఏమి
తోచక నే బవళ్ళను రెళ్ళు సంక్షోభితిన్నై బాములను బడలుల నున్నా
బట్టు కాని రక్షింపు , కావవ."

చ. తలిదండ్రివి నీవె తారకుడవు నీవె దాక్షిణ్యుడవు నీవె అల్లాడుచు బడుచున్న
నాపై , జెల్లించుము దయారసంబును ఇల్లి నామది తాపమంతటు చల్ల
పడియుదువె సత్వరముగా."
(క్రై.కీ. నెం. 292)

— ఇలా పదాలు - పదబంధాల కూర్పులో ఇరువర్గాల రచయితలకు సామ్యం కనిపిస్తుంది. భగవంతుని నిర్భయంగ సమీపించవచ్చునని, మన పాపాల్ని గ్రహించి, మన పాతకాల్ని, అపరాధాల్ని ఒప్పుకొని విడిచిపెట్టినట్లయితే భగవంతుడు మన కత్యంత సన్నిహితుడవుతాడని ఈ కీర్తనలు ఉద్ఘోషిస్తున్నాయి.

ఉదంతాల వర్ణనలో సామ్యం:

రామదాసు, త్యాగయ్య భారత, రామాయణాల లోని ఉదంతాల్ని కీర్తనలలో సమకూర్చారు. క్రైస్తవ కీర్తనలలో కూడ క్రీస్తు జీవిత సంఘటనలు సంతరించ బడినాయి.

రామదాసు కీర్తన - ఆనంద భైరవి రాగం - ఆదితాళం

"పలుకే బంగారమాయెనా కోదండపాణి"

..... ఇరువుగ ఇసుకలోన పారటిన యుడుత భక్తిని
కరుణించి బ్రోచితివని నెరనమ్మితిని తండ్రీ"

3. రాతి నాతిగ జేసి భూతలమందున ప్ర
ఖ్యాతి చెందితివని ప్రీతితో నమ్మితి తండ్రీ"

(రా.కీ.పు. 147)

iii, హుస్సేని రాగం - త్రిపుట తాళం

"రామచంద్రా నన్ను రక్షింపవదేమొ నేనెరుగ....

3. తీర్పుతో గుహుని వలెను వోడ నడుపనేర
నేర్పుతో నా వాలి వలె నిన్నెరుగ నేర ..

8. పొంగ జాంబవంతుని వలె కోరి భజింపనేర
వైరి విభీషణుని వలె శరణనగ నేర .. (రా.కీ.పు.112)

వివిధ సంఘటనలతోనున్న కీర్తనలు రామదాసు పెక్కు రచించాడు.

త్యాగయ్య కీర్తన - దర్బారు రాగం - ఆది తాళం

"రామ లోభమేలనను రక్షింపవట్టు నీకింత శ్రీ ..

1. శరణననుతొన్న కాకాసురుని రావణునిసో
దరుని బ్రోవ లేదా సరసన కరుణి గాచిన శ్రీ ..

2. గతిలేని వేళ ద్రౌపది వేగమె కృష్ణాయన
అతిప్రేమతో వేంవేసిన మతి నేడెందుపోయెనో ..

3. డేగకై మేనొసంగు రాఘవాన్వయమున
బాగ జన్మించి శ్రీకర త్యాగరాజునింటే . (త్యా.కీ.పు.132)

క్రైస్తవ కీర్తన :- నవరోజు రాగం - త్రిపుట తాళం

"అందమైన క్రీస్తు కథ మీరాలింపరయ్య ..

1. పొందుగ శిష్యులతో యేసుపోవు నుండు మార్గమందు వచ్చుండగ
వీక్షించి రొక్క పుట్టంధకుని అందుగాంచు శిష్యులంత్రుల్లో భావించి
ఎందుకితడు చీకటుయ్యెను దీని విధమేమొ యెందములను గల్గు
సందియములు వీడ విందమును లోక వంద్యుని సంతసానయ్యుని
మనుజనందనుని వేడికి రక్షుడు. (ఆం.క్రై.కీ.నెం.161)

(ii) నాథనామక్రియ రాగం - ఏక తాళం

"మరువనేల మనసా క్రీస్తుని వేడవే నా మనసా యిరుగున, బడియెదు
వేళలో, క్రీస్తుని చరణము చేరువ జేరిన సుఖమది."

2. పాపపు స్త్రీ వచ్చి పరిమళ తైలము తా దెచ్చి పాపమెడలునని తలచి
వను కౌని యేసున క్రీస్తుని నెలమి భజించెను."

3. గ్రుడ్డివాడు నిలిచి మార్గము బట్ట యేసుని బిలిచి పెద్దవాడనని
చెయి విడువకుమన దొడ్డ క్రీస్తు కందోయి నొసంగెను."

4. గాసి బడుచు రోగి యగు వెలి యొగ వేతువచ్చి వాసిగ యేసుని
వస్త్రమంటి సుఖవాసి యయ్యె ప్రభు యేసుని కృపచే."

5. లాజరుండు మృతుండై పడువేళ సమాధికి వచ్చి లాజరు యని
బిగ్గరగాను బిలువంగ రాతిల బ్రతికెను ప్రాణాన్వితుడై."

(ఆం.క్రై.గీ.సం.401)

ఈ పాటలో యేసుక్రీస్తు ప్రత్యక్షత, క్రీస్తు తుఫానును నిమ్మళపరచటం, వ్యాధి బాధితులను స్వస్థపరచటం మొదలగు ఎన్నో సంఘటనలతో కూడిన కీర్తనలు ఉన్నాయి.[11]

భావం, భాష, నడకలో సామ్యం:

ఇంతవరకు పరిశీలించిన కీర్తనల్లో కేవలం భాషలోనూ, భావంలోనూ క్రైస్తవ కీర్తనలకి హైందవ సంకీర్తనలతో సామ్యం చూపించబడింది. కాని భావం, భాష, నడక, రాగంతో సహితం సమానంగ రెండింటిలో పోలి వ్రాయబడిన

---

11. ఆం.క్రై.గీ.సం. - 150; 152; 156; 157...

కీర్తనలుండడం విశేషం.

రామదాసు కీర్తన - యదుకుల కాంభోజి రాగం - ఆదితాళం

"పాహిమాం శ్రీరామయంటే పలుకవైతివి నీ
స్పృహ మిట్టిదని నే చెప్పనా హాహాహాహా హాహా"

1. ఇబ్బంది నొంది యంకరిబొబ్బలు పెట్టి సంతలోనే
గొబ్బున గాచితివట ఉబ్బుసేయక యింతే
నిబ్బరమ తగునే నీకు కబ్బమిచ్చి వేడుకొన్న
తబ్బిబ్బు చేసెదవు రామ అబ్బబ్బబ్బబ్బబ్బబ్బా"

2. సన్నుతించిన వారినెల్ల మున్ను దయతో బ్రోచితివని
పన్నగశాయి విని నే విన్నవించితిని రామ
విన్నపము వినక యింతే కన్నడ చేసెదవు రామ
యెన్నటికి నమ్మరాదు రన్నన్నన్నన్నన్నన్నా"

3. చయ్యన భద్రాద్రి నిలయస్వామివని నమ్మినేను
వెయ్యారు విధముల రామ వినుతి సేయ సాగితిని
యియ్యెడను రామదాసుని కుయ్యాలించి బ్రోవకున్న నీ
యొయ్యార మేమనవచ్చు నయ్యయ్యయ్యయ్యయ్యయ్యో"

( రా.కీ.పృ. ౨౬౯ )

- ఇదే రాగం, తాళం, నడకతో క్రైస్తవ కీర్తనని పురుషోత్తము చౌధరి రచించాడు-

"త్రాహిమాం క్రీస్తునాథ దయజూడ రావే నేను దేహియనుచు
నీ పాదములే దిక్కుగాం జేరితి నిపుడు"

1. గవ్వ చేయరాని పెద్ద కర్మేంద్రియంబు లిమ్ముడమై రవ్వపాలై నేనెంతో
నొవ్వఁ బొందితిఁ ద్రవ్వ దవ్వ గొలఁది పెరుగు దరగదు నా పాపరాశి
యివ్విధమునఁ జెడిపోతినినే నేమి సేతు నాహాహాహా ॥

2. నీ యందు భయ భక్తులు లేని నిర్లజ్జ చిత్తముఁ బూని చేయరాని
దుష్కర్మములు చేసినాఁడను దయ్యాలరాజు చేతిలోఁ జేయివేసి
వాని పనులఁ జేయసాగి నే నిట్లాగి చెడిపోయితి నే నయ్యయ్యయ్యో ॥

3. నిబ్బర మొక్కింతయు నైన నిజము రవ్వంతైన లేక దబ్బర లాడుటయు
ముత్తాత నైతిని అబ్బురమైన ఘోర పాపాంధకార కూపమందు
దబ్బున పడిపోతినయ్యో దారి చెడి నే నబ్బబ్బబ్బా ॥

(ఉం.నై.కీ.పు. 313)

రామదాసు కీర్తన - తోడి రాగం - ఆది తాళం

"నీ చరణములే నమ్మితి నీ దివ్య చరణములే నమ్మితి ॥

1. వారధి గట్టిన వర భద్రాచల - వరదా వరదా వరదా నీ దివ్య ॥

2. ఆదిశేష నన్నరమర చేయకు - మయ్యా అయ్యా అయ్యా నీ దివ్య ॥

3. వనమున రాతిని వనితగ జేసిన - చరణం చరణం చరణం నీ దివ్య ॥

4. పాదారవిందమే యాధారమని నేను - పట్టితి పట్టితి పట్టితి నీ దివ్య ॥

5. వెయ్యారు విధముల కుయ్యాలించిన - అయ్యా అయ్యా అయ్యా నీ దివ్య ॥

6. బాగుగ నన్నేలు భద్రాచల రామ - దాసుడ దాసుడ దాసుడ నీ దివ్య ॥

(రా.కీ.పు. 178)

క్రైస్తవ కీర్తన - శహన రాగం - తురుజంపె తాళం

నీ చరణములే నమ్మితి నమ్మితి నమ్మితి
నీ పాదములే పట్టితి పట్టితి పట్టితి ॥

1. దిక్కిక నీవె చక్కగ రావే మిక్కిలి మ్రొక్కుదు మ్రొక్కుదు
మ్రొక్కుదు నీ ॥

2. ఐహిక సుఖము నరసితి నిత్యము ఆహా ద్రోహిని
ద్రోహిని ద్రోహిని నీ ॥

3. న్యాయము గాని నా క్రియలన్ని రోయుము ద్రోయకు
ద్రోయకు ద్రోయకు ।

4. భావము మర్చి నా వెతఁ దీర్చి దేవరఁ బ్రోవవే బ్రోవవే
బ్రోవవే ॥

5. చంచలబుద్ధి వంచన యెడ్డి ఉంచక త్రుంచవే త్రుంచవే
త్రుంచవే ।

6. చుట్టుకొని యున్న శోధనలన్ని పట్టువిడఁ గొట్టవే కొట్టవే
కొట్టవే ।

7. నాచు పిశాచి నరకులు గాని కాముకొ దాఁచవే దాఁచవే
దాఁచవే ॥

8. యేసుని తోడ నెవ్వరు సాటి దోసము బాపును
బాపును బాపును. (ఆం.క్రై.కీ. నెం. 393)

## క్రైస్తవ కీర్తనలలో ప్రత్యేకంగా గుర్తించదగిన సమాసాలు:

సమాసాల కూర్పుతో భాషామాధుర్యాన్ని క్రైస్తవ కీర్తనకారులు తమ కీర్తనలతో పొందుపరిచారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో ఈ సమాసాలు ప్రత్యేకంగా గుర్తించదగినవి-

1. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం: ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పుస్తకంలోని కీర్తనలలో ఈ సమాసంతో ఉన్న పదాలు సుమారు నూట ఎనభై ఏడు. అందులో కొన్ని ప్రత్యేకంగా గుర్తించదగినవి -

i. 'పుణ్యవస్త్రము' - "... యేసు క్రీస్తుని పుణ్యవస్త్రము నేమరక పైని దాల్చరే..." (కీ.308) ఇక్కడ యేసుక్రీస్తుని పుణ్యవస్త్రమంటే, యేసుక్రీస్తు మనస్తత్వమును కలిగి ఉండడమేనన్న అర్థంతో ప్రయోగించబడింది.

2. 'పరిశుద్ధాలంకారము' - "... పరిశుద్ధాలంకారముతో నా పరమాత్మ...." (కీ.30.2) ఈ పదానికి మూలం బైబిలు వాక్యం. "... తగుమాత్రపు వస్త్రములచేతనేగాని జడలతోనైనను బంగారముతోనైనను ముత్యములతోనైనను... అలంకరించుకొనక.... సత్క్రియల చేత తమ్ము తాము అలంకరించుకొనవలెను" (I తిమోతి 2:9,10)

3. 'దీర్ఘశాంతము' - "... అత్యధిక ప్రేమస్వరూపి యైన దీర్ఘశాంత...." (కీ.30.12) ఈ మాటకి మూలం బైబిలులో ఉన్నది. "యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు దీర్ఘశాంతుడు..." (దావీదు కీర్తనలు 103:8)

4. 'శాంత జలములు' - "... ఎంతకు సొలగక దెప్పుడు శాంతజలములు..." (కీ.30.14) సుప్రసిద్ధమైన 23వ దావీదు కీర్తనలో "యెహోవా... శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు" అన్నది రెండవ వచనం. అనగా ఏ విధమైన ఆందోళనలు లేని మార్గాన నడిపించడమని భావం.

౫. 'పవిత్ర రక్తము' - "...నీ పవిత్ర రక్తమే నా ప్రాపుగా నొసంగితివి." (కీ.సం.౨౩) చిన్నపాపము లేని క్రీస్తు రక్తము అతి పవిత్రమైనది. మనుష్యులందరి పాపాల కొరకు క్రీస్తు సిలువలో తన ప్రాణాన్ని అర్పించాడు. "క్రీస్తు పవిత్ర రక్తము మనలను ప్రతిపాపం నుండి విముక్తులను చేయును" అని బైబిలు వాక్యం.

6. 'నూతన కీర్తన' - "...ఈ పండుగ గూర్చి నూతన కీర్తనను..." (కీ.సం. 113:4) ఈ మాట బైబిలులో విరివిగ వాడబడింది. "...పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు" (ప్రకటన 14:3) ఈ అర్థంలోనే ఈ పదం వాడబడినది.

7. 'నిత్య జీవము' - "...నిత్య రక్షణ నిత్య జీవము నిజముగా మాకిచ్చును" (కీ.సం.136) క్రీస్తు బోధలలో ఈ మాట ఎక్కువ ప్రయోగించబడింది. ఈ మాటకి 'మోక్షం' అనే అర్థం చెప్పవచ్చును. "...నిత్య జీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయుదునని..." (మార్కు 10:17)

8. 'చేదు చిరక' - "...దాహముగొనగ చేదు చిరక ద్రావనిడిరి..." (కీ.సం.191:4) 'చిరక' అన్న మాటకి అర్థం, పక్వం కాని పచ్చి ద్రాక్షలు నుండి తీసిన రసం అని. ఇది భరించనంత చేదుగా ఉంటుంది. గాయపడిన వానికి ఏ బాధ తెలియకుండ ఆ రోజులలో దీనిని ఒక ఔషధంగా ఉపయోగించెడివారట! క్రీస్తును సిలువ వేసినపుడు, మండు టెండ ఒకవైపు, శరీర శ్రమ మరొకవైపు. అప్పుడు "...నేను దప్పిగొనుచున్నాననెను. చిరకతో నిండియున్న యొక పాత్ర అక్కడ పెట్టియుండెను గనుక వారు ఒక స్పాంజీ చిరకతో నింపి... ఆయన నోటికి అందిచ్చిరి" (యోహాను 19:28)

9. 'క్రూర మరణం' - "...దారుణముగ నొందిన క్రూరమరణమును దలచి.." (కీ.సం.౨౯౪) క్రీస్తును సిలువ శిక్షకు గురిచేసి, క్రూరమరణానికి అప్పగించారని, ఈ మాట వ్యవహారంలో ఉంది.

10. 'నిత్యకిరీటము' – "..విమల నిత్యకిరీటము లొసంగ(.." (కీ.సం.233) దీనికి కూడా బైబిలు వాక్యం మూలం. "నేను నీకు జీవకిరీటమిచ్చెదను" (ప్రకటన 2:11) మరణానంతరం, చేసిన మంచిపనులకు దేవుడు ఇచ్చే బహుమానం ఈ కిరీటం. ఇది శాశ్వతమైనది కాబట్టి నిత్యకిరీటం అన్న వ్యవహారం.

11. 'దీనమనసు' – "..దీనమనసును గలిగి దేవుని దివ్యసేవను జేతుము.." (కీ.సం. 518) "దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి" (1 పేతురు 5:6) అంటే తగ్గింపు స్వభావం అని అర్థం.

12. 'చిరపురము' – "..వరదుండగు రక్షకుని దయచే చిరపురము నిక్కముగ జేరుచు.." (కీ.సం.494) ఈ మాటకి శాశ్వతమయిన పట్టణం అని అర్థం. క్రైస్తవ నమ్మకంలో ఈ జన్మ తరువాత ఆత్మ దేవుని దగ్గర శాశ్వతంగా ఉంటుందని. దేవుడు నివసించే పట్టణమే 'చిరపురం'.

ఆ. రూపక సమాసం : ఈ సమాసంతో దాదాపు నూట ఏభయి పదాలు ఈ కీర్తనలలో చోటుచేసుకున్నాయి. అందులో ప్రత్యేకంగా గుర్తించదగిన కొన్ని –

1. 'జీవకిరీటము' – "..నీ శిరసుమీద జీవకిరీటముగ వేయును.." (కీ.సం.12) ఇది నిత్యకిరీటం వంటిదే. "నేను నీకు జీవకిరీటమిచ్చెదను" (ప్రకటన 2:11). జీవమనెడు కిరీటం!

2. 'చావుగోయి' – "చావు గోతి నుండి నిన్ను లేవనెత్తి దయనుగ్రహమ" (కీ.సం.12) క్రైస్తవ సంప్రదాయంలో మరణించిన వారిని గోయి తీసి మన్నుపోసి పూడ్చి పెట్టడం ఆచారం. "సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు" (దావీదు కీర్తనలు 103:4) అంటే మరణాపాయం నుండి దేవుడు నిన్ను తప్పిస్తాడు అని భావం.

3. 'నీతి, రక్షణా వస్త్రములు' – "నీతిరక్షణ వస్త్రములను భూతిగ ధరింపజేసి" (కీ.సం.23) ఈ మాటకి బైబిలు వాక్యం మూలం. (ప.బై. యెషయా 61:10)

4. 'దయాసింధువు' – "ప్రేమ దయాసింధునకు క్షేమామృతపూర్ణునకు" (కీ.సం.74) భగవంతుడు దయాసముద్రుడు. ఈ విశేషణం ఆయనకు తగినదే!

5. 'రక్షణాశృంగము' – "యేసుడే మనకు రక్షణాశృంగమై మారినిల్చెను" (కీ.సం.77) రక్షణ అనెడి పర్వతము. ఈ విశేషణం యేసుక్రీస్తుకు వాడబడినది. పాపుల పాలిట, వారిని రక్షించడానికి వచ్చిన క్రీస్తు కొండతో పోల్చబడుతున్నాడు.

6. 'జీవమార్గము' – "వేద జీవమార్గం చూపె నమోనమో" (కీ.సం.87) బైబిలులో "పునరుత్థానమును, జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును" (ప.బై. యోహాను 11:25) అని యేసు చెప్పెను. 'నేనే మార్గమును, సత్యమును, జీవమును' అని కూడా బైబిలులో ఉంది. కాబట్టి యేసు జీవమయినప్పుడు, ఆయనను వెంబడించే మార్గం జీవమార్గం. ఈ అర్థంలోనే ఈ సమాసం వాడబడినది.

7. 'హృదయాసనము' - "శ్రీయేసునాథుని హృదయాసనమునఁజేర్చి" (కీ.30.114)

ఇది భక్తుని పరమరమణీయ భావం. భగవంతుని తన హృదయమనెడి ఆసనంపై కూర్చుండమని ఆహ్వానిస్తున్నాడు. భగవంతుని అతిథిగాను, తన హృదయాన్ని ఆసనంగాను పోల్చడం మూర్తీభవించిన భక్తి పారవశ్యం.

8. 'కీర్తి కిరీటము' - "కీర్తికిరీటము ధరియింపజేయుడి క్రీస్తురారాజునకు" (30.146)

క్రీస్తు చేసిన అద్భుతకార్యాలను, నామ మహాత్మ్యము కీర్తిస్తూ, కొలువండి, ఆ కీర్తిని కిరీటంగా క్రీస్తుకు ధరింపజేయుమని ఈ కీర్తనలో కవి ప్రార్థిస్తున్నాడు. కీర్తి అనెడి కిరీటం ప్రభువుకు పెట్టమనడం క్రొత్త భావం.

9. 'కలుష కాననము' } - "పాపపుతమము గప్పియుండు గలుష కాననసమితిలో" (కీ.30.168)
'కలుష ఎడారి' }

"కలుష ఎడారిలో కలువలు పూయుట సిలువ విజయముగదా" (కీ.30.307)

కలుషములు కాననంతో పోల్చబడినవి. పాపపుతమస్సు ఆ కాననంలో నిండినది. అలాగే కలుషాలు ఎడారి అయితే క్రీస్తు సిలువ మీద పాపులకొరకు మరణించి తిరిగి లేవడం సిలువ విజయం. అది కలువతో పోల్చబడినది. ఎడారిలో నీటికి కటకట. కలువ నిరంతరం నీటిలో ఉండే పుష్పం. ఈ రెంటిని సిలువతో సమన్వయించడం భక్తుని గొప్పదనం.

10. 'మోక్షసదనము' - "మోక్షసదనమున కేను బోదు సంతోషించుడి" (కీ.30.[illegible])

మోక్షం రకరకాలుగా పోల్చబడినది. ఇక్కడ కవి మోక్షాన్ని భవనంతో పోలుస్తున్నాడు. మనుషులంతా పరదేశులే. ఇక్కడ మరణించిన వారి స్వస్థానానికి వెళ్ళవలసిన వారే!

11. 'మేఘసింహాసనము' - "జనరంగను, దన మేఘసింహాసనముపై గూర్చుండి" (233) "ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు" (ప్రకటన 1:7) ఈ వాక్యంలోని భావమే పై సమాసం. మేఘమనెడి సింహాసనాన్ని అధిరోహించి క్రీస్తు త్వరలో రానయి ఉన్నాడు అని బైబిలు వాక్యం.

12. 'హృదయ మందిరం' - "మా హృదయమందిరముల వసియింపుమా" (246) "... మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించు చున్నాడనియు మీరెరుగరా?... దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు" (ప.బై. I కొరింథీ 3:16) ఈ వాక్యం ఆధారం గానే ఈ సమాసం వాడినాడు కవి. హృదయమనెడి మందిరములో నివసించ మని భగవంతుని ఆహ్వానిస్తున్నాడు.

13. 'విశ్వాసలత' - "సడలిపోవుచున్న మా విశ్వాసలతను బలసమృద్ధి నద్దుమని" (కీ.సం. 249) ఇది భక్తుని రమణీయ భావన. విశ్వాసాన్ని సుకుమారమయిన లతతో కవి పోలుస్తున్నాడు. నిరంతరం శ్రద్ధతో నీరుపోసి పెంచవలసింది తీగ. ఏమాత్రం అశ్రద్ధ చేసిన వెనువెంటనే వాడిపోతుంది. భగవంతునియందు భక్తుడి విశ్వాసం తీగవంటిది. ఏమయినా కష్టాలు ప్రాప్తిస్తే ఆ లత వాడిపోయి అపనమ్మకం ఏర్పడుతుంది. కాబట్టి అది వాడిపోనీయక స్థిరముగా ఉంచుమని కవి అభ్యర్థిస్తున్నాడు.

14. 'వాక్యానలము' - 'నీ వాక్యానలమున్ శ్రీ దేవా పంపుము' (కీ.సం. 264)

15. 'ఆత్మాంతఃపురము' - 'ఆత్మాంతఃపురములో అంతర్యాగదిలోన ఆరాధింతు నీ నామము'. (కీ.సం. 278). ఇది కూడ హృదయమందిరం వంటి సమాసం. ఆత్మను అంతఃపురంతో పోల్చడం కవి ప్రత్యేకత. ఇదే కీర్తనలో అంతర్యాగదిలోనూ కవి పోల్చుతున్నాడు. 'ఆత్మతోను, సత్యముతోను ప్రభువును ఆరాధించాలి' అన్నది బైబిలు. ఈ భావాన్నే ఈ సమాసంలో కవి ఇముడ్చాడు.

16. 'శాంతి సుధ' - '...కలువలలో నీ శాంతిసుధా సెలయేరులుగ ప్రవహించె' (307) శాంతి అనేడి సుధ ప్రవహించడం క్రొత్త భావన.

17. 'ప్రార్థన ఖడ్గము' - '...తెగువను ప్రార్థన ఖడ్గము బట్టి పగతుని గెల్చి' (317) ఈ సమాసానికి బైబిలు వాక్యం మూలం- "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి." (ప.బై. హెబ్రీ 4:12) ఇదే భావం 'ప్రార్థన'కి కూడ అన్వయించాలి. ప్రార్థన ద్వార సాధించలేనిది ఏమీ ఉండదని క్రైస్తవుల విశ్వాసం.

18. 'గాత్రవీణ' - '...గాత్రవీణను మీటి దేవుని స్తోత్రగీతము పాడి'. (కీ.సం.349) ఇది మధుర భావన. గాత్రాన్ని వీణతో పోల్చి, మధురంగా దానినుండి బయల్వెడలే పాటతో దేవుని స్తుతించమని కవి వ్రాస్తున్నాడు. ఇక్కడ 'గాత్రం' అన్న మాటకి 'గళం' అని అర్థం.

19. 'భక్తి పలవి' - '...కలువలలో భక్తిపలవులు చిగిరించి'. (కీ.సం.349) భక్తిని చిగురాకుతో పోల్చడం రమణీయంగా ఉన్నది. చిగురు వేయడం అభివృద్ధికి సూచన. భక్తి రోజురోజుకు పెంపొందడం భగవంతునికి ప్రీతికరం!

3. షష్ఠీ తత్పురుష సమాసం: ఈ సమాసంతో దాదాపు నూటయిరవయి సమాసాలు ఆంధ్రక్రైస్తవ కీర్తనలలో కనిపిస్తున్నాయి. ఇందులో ప్రత్యేకంగా స్ఫురించదగిన కొన్ని సమాస పదాలు-

1. 'నీతిరాజు' - '.. శిరసువంచి ననుగారవించిన నీతిరాజితడే' (కీ.నెం.9) ఈ విశేషణం యేసుక్రీస్తుకు వాడబడినది. ఆయన నీతికి రాజు.

2. 'మరణచ్ఛాయ':- 'లోకమందు మరణచ్ఛాయగల దేశనివాసులమీద..' (నెం.14) "..చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండువారికి వెలుగిచ్చుటకై... ఆయన మనకు అరుణోదయ దర్శనమనుగ్రహించెను" (ప.బై.లూకా 1:79) ఈ వాక్యాధారం గానే ఈ సమాసం వాడబడినది. మరణం ఛాయవంటిది. దాని నీడ పడిన మానవుడు మరణిస్తాడు. అయితే క్రీస్తునందున్నవారు మరణించినా నిత్యజీవం కలిగినవారని బైబిలులో మరొకచోట ఉన్నది. అనగా మోక్షప్రాప్తి అని అర్థం.

3. 'పాదపు దీపము'- 'నాథుని వాక్యము.... పాదపుదీపము భక్తులకవనము' (కీ.63) బైబిలులో "నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది" (ప.బై.కీర్తనలు 119:105) ఈ వాక్యసారాంశాన్నే కవి ఈ కీర్తనలో పొందుపరిచాడు. దేవుని వాక్యం పాదాలకు దీపం వంటిదని. ఆ వెలుగులో నడిస్తే ఎటువంటి అపాయం కలుగదని అర్థం.

4. 'దురిత భారము' - '..నిన్ను విడిచి ఘోర దురితపు భారమందు నేరి..' (కీ.26) పాపముల యొక్క భారం మీద పడడంతో నీకు దూరమయ్యాను అన్న భావనతో కవి వ్రాస్తున్నాడు. పాపాలను ఎన్నోరకాలుగా కీర్తనలలో ఉపమించాడు.

5. 'జీవితక్షుధ' - .."జీవాన్నము నిచ్చి జీవిత క్షుధ దీర్చుము." (కీ.సం. 278) జీవితం యొక్క క్షుధ తీరాలంటే జీవాహారం తినాలి. ఆ ఆహారాన్ని దయ చేయుమని కవి ప్రార్థిస్తున్నాడు. 'జీవాహారము నేనే, నా యొద్దకు వచ్చు వాడు ఏ మాత్రమును ఆకలిగొనడు'.. (ప.బై. యోహాను 6:35) అన్న ఈ వాక్యం జీవితక్షుధ అన్న సమాసానికి మూలం.

6. 'మరణపు బంధం' - 'పాపమరణపు బంధకములను దెంపి మము విడిపిం చుమ.." (కీ.సం. 423) ఇది కూడ మరణచ్ఛాయ వంటి సమాసం. ఇక్కడ మరణం యొక్క బంధం నుండి విడిపించుమని కవి అర్థిస్తున్నాడు. పాపం, మరణం ఇవి రెండూ బంధకాలే. దేవునికి దూరం చేసే బంధకాలు. వాటి నుండి విముక్తిని కవి కోరుతున్నాడు.

7. 'లోకపు టాశ' - 'ఎన్ని శ్రమలు వచ్చిన లోకపు టాశలన్ని భిన్నము గాం దిన'... (కీ.సం. 446) ఈ సమాసానికి మూలం బైబిలు వాక్యం.."ఈ లోకము నైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి.... లోకములో ఉన్నదంతయు .... అనగా శరీరాశయు, నేత్రాశయు.... లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నది"...(ప.బై. I యోహాను 2:15,16). ఈ లోకంలోని ఆశలన్నీ ఆకర్షించి, తరువాత నాశనం కలిగిస్తాయి.

8. 'మృత్యువు ముల్లు' - .."మృత్యువు ముల్లు ఖండించి, సుఖమంత్య నాటించి తన యొద్ద.." (కీ.సం. 480) మృత్యువు యొక్క ముల్లు గుచ్చుకొంటే బాధా కరం. ఈ మృత్యువు ముల్లువంటిదని బైబిలు చెపుతోంది.." ఓ మరణమా,

నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము" (ప.బై. I కొరింథీ 15:55) ఇది విశేష సమాసం.

9. 'ముక్తి పథం'; 'ముక్తి మార్గం':- .."స్నేహమార్గం, ముక్తిమార్గం, జీవమార్గం".. (534) .."ముక్తి పథంబున ముద్దుగ నడువంగ' (555). ముక్తికి పోవు పథం యేసు క్రీస్తు." నేనే మార్గం"... అని వాక్యం. ఈ భావంతోనే ఈ సమాసాలు వాడ బడినాయి.

4. ద్వంద్వ సమాసం: ఈ సమాసంతో దాదాపు ముప్ఫయినాలుగు పదాలు ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో కనిపిస్తున్నాయి. అందులో కొన్ని -

1. 'కృపాక్షేమములు' - 'బ్రదుకంతయున్ కృపాక్షేమములు నా వదలకుండగ వచ్చు...' (కీ.నెం. 14). కృపయు క్షేమమును - ఈ పదాలు బైబిలులో విరివిగా వాడబడినాయి. "నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును." (ప.బై. కీర్తనలు 23:6) ఈ కీర్తన ఆధారంగానే ఈ సమాసం వాడబడినది.

2. 'బలశౌర్యములు' - 'బలశౌర్యముల యెహోవ బలశూరుడౌ యెహోవ' (24) ఈ సమాసం దేవునికి విశేషణంగా వాడబడినది. '..మహిమగల ఈ రాజు ఎవడు? బలశౌర్యములు గల యెహోవా. యుద్ధశూరుడైన యెహోవా'.. (ప.బై. దా.కీర్తనలు 24:8) రాజుకు బలం, శౌర్యం సహజగుణాలు. ఈ లక్షణాన్ని పరమదేవునికి వినియోగించి కవి వ్రాస్తున్నాడు.

3. 'బలమహిమలు' - '.. ప్రభుని కొనియాడి బలమహిమలను చెల్లింతము నిరతము'.. (కీ.సం. 234). ఇక్కడ కూడ ఈ విశేషణాన్ని ప్రభువుకు కవి ఆపాదిస్తున్నాడు. బలాన్ని, మహిమని ఆయన నామానికి చెల్లిస్తాను అంటున్నాడు. క్రైస్తవ వ్యవహారంలో ఈ పదం విరివిగా వాడబడుతుంది.

౭. సప్తమీ తత్పురుష సమాసం : ఈ సమాసంతో దాదాపు ఇరవయి రెండు పదాలు ఆంధ్రక్రైస్తవ కీర్తనలలో కనబడుతున్నాయి-

1. 'మది పాపము'. 'హృదయము లోపము మదిపాపము మన్నింపు సతతము శ్రమ పెట్టు'.. (కీ.సం.3) హృదయం మోసకరమైనదని, సమస్త పాపాలు అందులో నుండే పుడతాయని బైబిలు బోధిస్తుంది. ఈ భావంతోనే మదిలోని పాపం గురించి కవి ఈ కీర్తన వ్రాస్తున్నాడు.

2. 'హృదయాంధకారము' - '.. హృదయాంధకారమణగన్ ప్రభునందు దెలివి గలుగన్'.. (కీ.సం. 43) పై సమాసంలోని భావమే ఇక్కడ కూడ అన్వయించవచ్చును. హృదయం పాపం అనెడి చీకటితో నిండియుంటుంది. భగవంతుడు అందులో నివాసం ఉంటే అంతా వెలుగుమయం!

3. 'పాపేచ్ఛ' - 'పాపేచ్ఛలో నుండి మరలి వాని శ్రీపాదములు బట్టుము'.. (కీ.సం. 290) పాపం నందలి ఇచ్ఛ పాపేచ్ఛ. పాపం పైకి ఆకర్షణీయంగా కనబడి నరులను భ్రాంతిలో పడవేస్తుంది. భగవంతుని భయం ఉన్నవాడు దానికి దూరంగా ఉంటాడు.

4. 'మంటిపురుగు' - "పెంటకుప్పమీద పడియున్న యీ నీచ మంటిపురుగులను లేవనెత్తి మింటిపై ఘనులతో..' (కీ.సం. 64) ఈ విశేషణాం కవి నరులనుద్దేశించి వాడినది. దీనికి కూడ బైబిలు వాక్యం ఆధారం. అయితే ఇక్కడ 'మంటిఘటము' అని వాడబడినది. (ప.బై.II కొరింథీ 4:7) నిరూపమతో కవి ఈ సమాసాన్ని ఉపయోగించాడు.

5. 'లోకయాత్ర' - 'లోకయాత్ర చేయునప్పుడు చీకాకుపడిన మాయ జీవి మార్గదర్శివై'.. (కీ.సం. 249) మానవ జీవితం ఈ లోకంలో యాత్రచేయడం వంటిదే. ఈ లోకయాత్రలో అలా సాగిపోవలసినదే. మానవులంతా యాత్రికులు. ఈ భావంతోనే ఈ సమాసం వాడబడినది.

6. 'లోకభోగం' - 'ఆశింప బోకు లోకభోగములు మోసమై యుండు'.. (330) లోకంలోని భోగాలు మోసం. దాన్ని ఆశిస్తే నాశనం తప్పదు. ఈ సందేశం ఈ సమాసం ద్వారా కవి ఇస్తున్నాడు.

7. 'లోకాటంకము' - ..' శంకలను వెడలఁ గొట్టవే లోకాటంకములనెత్తి మొట్టవే' ..(కీ.సం. 379) లోకంలోని ఆటంకాలు మానవులకు నిరాశను కలిగిస్తాయి. అయితే ప్రభువును ఆశ్రయించి, ఈ ఆటంకాల నెత్తి మొట్టమని కవి ఉపదేశిస్తున్నాడు.

8. 'భావ మాలిన్యం' - '..ఘనమైన కృపచేత భావమాలిన్యంబుఁ బాపి యిపుడు'.. (కీ.సం. 502). ఇది షష్ఠిని సమాసపదం. భావములందలి

మాలిన్యం. దానిని పారద్రోలాలని కవి భావం.

9. 'నరకాగ్ని' - "భీకరమైన నరకాగ్ని బెట్టు బంధుర దేవ కోపాగ్ని" (480) నరకమందలి అగ్ని నరకాగ్ని. నరకంలో అగ్ని ఉంటుందని, ఆ అగ్ని ఎప్పటికీ ఆరదని చెప్తారు. బైబిలు కూడ ఇదే విషయాన్ని చెప్తోంది. "శపించబడిన వారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి." (ప.బై.మత్తయి 25:41) ఇక్కడ నిత్యాగ్ని నరకంలోనిదని అర్థం.

6. తృతీయా తత్పురుష సమాసం: ఈ సమాసంతో దాదాపు పదహారు పదాలు ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో కనిపిస్తున్నాయి-

1. 'ముండ్ల కిరీటము' - "సుందరుడా నీ శిరసు హేళనే, బొందె ముండ్ల కిరీట ముంచగ".. (కీ.సం.189). క్రీస్తును సిలువ వేయడానికి ముందు ముండ్లతో ఒక కిరీటం అల్లి ఆయన శిరసుపై నుంచారు. "ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి.." (ప.బై.మత్తయి 27:29). ఈ సమాసంతో కూడిన కీర్తనలు ఇంకా ఉన్నాయి.

2. 'కంటక కిరీటము' - "కంటక కిరీట మూదల నంటుగొట్టిరా తినది".. (194). పై సమాస పదం వంటిదే, ఇది కూడ!

3. 'హర్షపూర్ణులు' - "అందముగను లేచి రండి హర్షపూర్ణులగుచు మీరు" (273) హర్షము చేత నిండిన వారై రమ్మని ఆహ్వానిస్తూ కవి ఈ పదాన్ని వాడుతున్నాడు.

**7. పంచమీ తత్పురుష సమాసం :** ఈ సమాసంలో దాదాపు పన్నెండు పదాలు ఆంధ్రక్రైస్తవ కీర్తనలలో కనిపిస్తున్నాయి.

1. 'పాపశోధన' - 'పాపశోధనలనుండి ప్రభువా మమ్ము కాపాడి బ్రోవు' (48) పాపం వలని శోధన దేవునికి దూరం చేస్తుంది. బైబిలులో "మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము" (వ.నై. మత్తయి 6:13) ఇదే భావం కీర్తనలో ఉపయోగింపబడినది.

2. 'పాప పరితాపము' - 'శ్రమల సోర్చు నిమ్ము పాపపరితాపము దినంబుని వృద్ధిపరచి' (కీ.సం.439) పాపం వలన కలిగే పరితాపం మంచిది. పాపం చేయడం మానవ బలహీనత. అయితే దానిని గుర్తించి, పశ్చాత్తాపపడి, విడిచి పెట్టువాడు దేవునికి ఇష్టుడవుతాడు.

3. 'పాపశాపము' - 'నా పాపశాపమంత క్రీస్తు బాపెను బాపెను' (కీ.సం.550) పాపము వలన వచ్చేది శాపమేనని అందరికీ తెలిసిన విషయం. ఆ పాప శాపాన్ని పోగొట్టేవాడు యేసుక్రీస్తు అని కవి వ్రాస్తున్నారు.

**8. బహువ్రీహి సమాసం :** దాదాపు నలభయి దాక ఈ సమాసంలో ఉన్న పదాలు ఆంధ్రక్రైస్తవ కీర్తనలలో కనిపిస్తున్నాయి. ఈ సమాసంలో ఉన్న విశేషణాలన్నీ క్రీస్తుకు సంబంధించినవే. వివిధ నామాలతో ఆయా కీర్తనలలో ఈ సమాసపదాలు కనిపిస్తున్నాయి-

1. 'మహిమ తేజుడు' - ...బంధుమిత్రుడవు మందమతి కానందమొసగిన మహిమ తేజుడవు'.. (కీ.సం-9) మహిమయే తేజస్సుగా కలిగిన వాడు ఆ భగవంతుడు. ఈ పదం బైబిలులో విరివిగా వాడబడినది. దేవుడు మహిమా స్వరూపి.

2. 'నిర్మలాంతర్యుడు' - 'మీ కృతజ్ఞతా భూషణాంబులు నేటుగా ధరియించు కాని యటు నిర్మలాంతర్యుని, బూజ, సేయుగ'.. (కీ.సం. 41) భగవంతుడు నిర్మల హృదయుడు.

3. 'జీవనాథుడు' - 'జగము నేలెడు జీవనాథుడు జపములందెడు' (కీ.సం. 76) భగవంతుడు జీవానికి నాథుడు. సర్వసృష్టిని పరిపాలించేవాడు. ఈ అర్థంలోనే ఈ సమాసం వాడబడినది.

4. 'దీర్ఘశాంతుడు' - 'అతి దయాదీర్ఘశాంతుండే దైవసుతుడని యెఱిగితి శోధింపగాను'.. (కీ.సం. 164) ఈ సమాసపదానికి బైబిలువాక్యం మూలం. 'యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలవాడు' (ప.బై. దావీదుకీర్తనలు. 103:8) దీర్ఘమైన శాంతస్వభావం కలిగిన వాడు దేవుడని ఈ పదానికి అర్థం.

5. 'దురితదూరుడు' - 'శరణు నా ప్రభువా, దురితదూరుండ నీ దరి జేరితిరా' ...(కీ.సం. 198) దురితాలను దూరం చేసేవాడే దేవుడు. ఇదే ఈ సమాసము సంబోధనగా కవి ఉపయోగిస్తున్నాడు.

6. 'మృత్యుంజయుడు' - 'మృత్యుంజయుండిప్పుడు మన కార్యంలో దృశ్యం ఊను నిది సత్యమ్ము'. (కీ.సం.223). ఈ మాట యేసుక్రీస్తుకు సంబంధించినది. క్రీస్తు సిలువ మీద మరణించి, సమాధి చేయబడిన తరువాత, మూడవ రోజున తిరిగి లేచాడు. అందుకే మృత్యుంజయుడయినాడు. ∴ 'యేసును మీరు వెదకుచున్నారు. ఆయన లేచియున్నాడు'. (ప.బై. మార్కు 16:6)

9. ద్వితీయా తత్పురుష సమాసం: ఈ సమాసం అంత ఎక్కువగా ఈ కీర్తనలలో కనిపించడం లేదు. నా పరిశీలనలో కేవలం మూడు పదాలే గమనించడం జరిగింది-

1. 'దేవసంస్తుతి' - 'దేవసంస్తుతి చేయవే మనసా శ్రీమంతుడును'.. (12) దేవుని సంస్తుతించడం అతి ముఖ్యమైన విషయం. ఈ హెచ్చరిక బైబిలులో పదే పదే చేయబడినది.

10. చతుర్థీ తత్పురుష సమాసం: ఈ సమాసం కూడా బహు తక్కువగా కీర్తనలలో వాడబడినది. కేవలం రెండు పదాలు కనిపిస్తున్నాయి.

1. 'భవిష్యోక్తులు' - 'యేసు శిష్యులకు నెరుకజేసిన భవిష్యోక్తులు వినరో'.. (కీ.సం.176) భవిష్యత్తును గురించిన మాటలు. రాబోయే కాలంలో జరుగబోయే అనేక విషయాలను క్రీస్తు తెలిపినట్లు బైబిలులో ఉన్నది. ఆ భావంతోనే ఈ మాట వాడబడినది. (ప.బై. లూకా 21వ అధ్యాయం).

౨. 'నీతిబోధ' - 'నీతి బోధలు చేయువారికి బోధకుడైన'. (కీ.సం.574)
నీతిని గురించిన బోధ. దానిని విని ఆచరించిన మేలు కలుగుతుంది.
ఏ మతమయినా ఇదే బోధిస్తుంది.

11. నఞ్ తత్పురుష సమాసం: ఈ సమాసంలో దాదాపు ఇరవయి
పదాలు క్రైస్తవ కీర్తనలలో కనబడుతున్నాయి.

1. 'అక్షయుడు' - 'అక్షయుండితండనట జగతికి రక్షకుండాయెనట'. (197)
ఇది భగవంతునికి వేయబడిన విశేషణం. సర్వసృష్టిని కలిగించిన దేవుడు
నాశనాన్ని ఆపగల సమర్థుడు. నశించని వాడు కదా!

౨. 'అనీతి' - 'అనీతి వస్త్రమెడలించెను యేసునాథు రక్తమున ముంచెను'. (కీ.16)
నీతి కానిది అనీతి. పాపం అన్న అర్థంలో వాడబడినది. ఈ మాట
బైబిలులో తరుచు ఉపయోగింపబడినది.

12. ద్విగు సమాసం: ఈ సమాసంలో దాదాపు పది పదాలు ఆంధ్రక్రైస్తవ
కీర్తనలలో ఉన్నాయి.

1. 'వేయి నాళ్ళు' - 'నీదు యావరణములో నేనొక్కదినము గడుపు
టెంతో విలువగలుగు నాకు వేయినాళ్ళ బ్రతుకు కన్న'. (కీ.సం.19)
బైబిలులో 'నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యిదినముల
కంటె శ్రేష్ఠము' - (ప.బై.దా.కీర్తనలు 84:10); ఈ వాక్యం ఆధారంగానే ఈ

కీర్తన వ్రాయబడినది. 'వేయి' శబ్దం బైబిలులో చాలసార్లు ఉపయోగించబడినది. "..వీరు దేవునికిని క్రీస్తునకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యిసంవత్సరములు రాజ్యము చేయుదురు" (ప్రకటన 20:6).

ఇ. 'పంచగాయములు' - 'పంచగాయములను నెంచి యాత్మలోన నుంచి తలంపగను'.. (కీ.నెం. 183) ఇది ప్రత్యేకమయిన సమాసం. సిలువమీద క్రీస్తును శ్రమలపాలు చేసినప్పుడు ఆయన పొందిన గాయాలు ఐదు. రెండుచేతులలో, కాలిపై మూడు గాయాలు, శిరసుమీద ముండ్లకిరీటం వలన అయిన గాయం, ప్రక్కలో బల్లెపు పోటు. ఈ ఐదుగాయాలు క్రీస్తు పొందారు. అందుకే 'పంచగాయములు' అన్న ఈ సమాసపదం వాడబడినది.

## III వస్తుసామ్యం:

వస్తుస్వీకారంలోనూ ఈ కీర్తనల మధ్య సామ్యం కనిపిస్తుంది. అందులో అనుభవాన్ని ఆవిష్కారం చేసుకున్న కీర్తనలు ఎక్కువ. క్రైస్తవ కీర్తనలలో ఆవేశం అనుభవాన్ని పురస్కరించుకొని హృదయవేదన,ఆనందాలలో నుండి పుట్టినాయి.

గొల్లపల్లి నతానియేలు క్రైస్తవుడయినాడని తెలిసి, ఆగ్రహించిన కులపెద్దలు ఈ భక్తాగ్రేసరుని బాండలో బిగించి, ఎండలో శ్రమ పెడుతున్నపుడు గుండెలవిసేలా తనని శ్రమపెడుతున్న వారిని చూస్తూ...

"దేవుని ప్రేమ యిదిగో జనులారా భావంబునను దెలియరో కేవలము నమ్ము కొనిన పరలోక క్షేమంబు మనకబ్బును"... అని గొంతెత్తి ఆలపించాడు.

పురుషోత్తమ చౌధరిని ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పితామహుడిగ భావిస్తారు. ఆయనకు పూర్వం ఆంగ్లానువాదాలైన గీతాలు తప్ప స్వతంత్రమైన తెలుగు కీర్తనలు లేవు. చౌధరి ఆంధ్ర కీర్తనలకు అపూర్వమధురత్వాన్ని, అమరత్వాన్ని, ఆత్మానంద సంధాయకతను సంతరించాడు. ఈయన రచించిన దాదాపు నూటముప్పై కీర్తనలూ లోకం అనుభవప్రసారం మీద సత్ప్రభావం చేసినవి.

సతీ మరణానంతరం బాహ్య బలహీనతకు లోనై పొరపాటును చేసి, పశ్చాత్తాపంతో కుమిలిపోతూ ఈ క్రింది కీర్తనలు వ్రాశాడు-

(i) ధన్యాసి రాగం - ఆదితాళం

"ఎటులెటులో చెడిపోతివి మనసా యిక నీ దిక్కెవ్వరు చెప్పుము దురితం
విడి సన్మతం విడి యది యెరుగ సరకు గానకేమి యునో"

1. ఇది దేవుని దయ యిది క్రీస్తుని ప్రియమిది విమలాత్ముని గుణమనుచు
ఎదలో నను భవ మెఱిఁగి మరల దుర్మదమున దుష్కృతపదమున బడితివి.

2. సకలము జూచెడు దేవుని కంటికి, కంటుగ, జరిగెడి పని లేదిక
చెవి గుసగుసలెల్లను దిక్కుల ప్రకటము చేసెడు ప్రభు పూర్ణుడని.

3. ఎన్ని మార్లు సిలువను వేయుదు ప్రభు యేసుని పెట్టి బడి చేసెదవు
చిన్నది మార్గము తెలిసి యుండెడు నీ కన్నుల గంతలు గట్టితివయ్యో.

(ఆం.క్రై.కీ.సం. 317)

(ii) యదుకుల కాంభోజి రాగం - ఆదితాళం

"త్రాహి మాం క్రీస్తునాథ దయ జూడరావే నేను దేహియనుచు నీ
పాదములే దిక్కుగా చేరితి నిపుడు"

1. గన్న చేయరాని చెడ్డ కర్మేంద్రియాధీనుండనై రవ్వపాలైనే నెంతో నెవ్వ బొందితి
త్రవ్వుచున్న కొలది పెరుగు దరగదు నా పాపరాశి యివ్విధమున నెడ
బాతినినే నేనేమిసేతునో హో హో హో .. (కిం.త్రై.కీ. నెం. 313)

— ఈ విధంగా కవి పశ్చాత్తాపానలంతో దహింపబడుతూ కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే రెవ. హేసీ (Rev. Hussey) అయనకు సాంత్వన మాటలు చెప్పి "పశ్చాత్తాపానికి ఫలితం పాపక్షమ అని మీకు తెలియదా! అన్నప్పుడు సాధువు తనకు నిష్కృతి కలిగిందన్న విశ్వాసంతో ఉబ్బితబ్బిబ్బై ఆ ఆనందాతిరేకంతో ఈ కీర్తన పాడాడు.-

సావేరి రాగం - ఆదితాళం : " ఎందుకో చింతించెదవు నా డెందమా నీ కందమా యిందాక రక్షించినవాడింక నిన్ను విడువబోడు ..

1. తల్లి నీ వావఱించినట్టి దోషమెంతో యరసి ముందు చెల్లచెదరై పోవను
తఱిని చెయ్యూనీడ పట్టినాడు అల్లుకొనిన నీ దుర్గుణములిగ
త్రొక్కి వేసినాడు తల్లడిల్లజేయు నీ శత్రువుల దరిమి ద్రోచినాడు
వల్ల గాదన్నాడా నేడు వట్టి సందేహంబులు వీడు ..

2. తల యెత్తరాని చోటు గళలిచ్చి నిలిపినాడు పలుమరు నీ యక్కఱలు
తెలిసి యందిచ్చినాడు బలహీనముపుడు నీకు నిశ్చయమియ్యవచ్చెడు
వాడు పలువిధంబులగు బాధల బరి ద్రోలి వేసినాడు చెలిమిప్పుడు
లేదన్నాడా నీతో నింక సరియున్నాడా.

3. ఒక్క నీ తలవెంట్రుక యైన నుండిపడదని చెప్పెడు వాడు దిక్కునీకిక
నేనే యని తన దివ్య వాక్కుల దెలిపెడువాడు చిక్కులను బెట్టెడు
పగవారి చేత నిను చిక్కంపనివాడు ఇక్కట్టు పొట్టుల దాటింపుచు
నిదిగో యని చెయి యిచ్చెడువాడు మాక్కు లేదన్నాడా నేడు ఎత్తుడు
నిను వెలివేయబోడు ..

4. యేసు తన రక్తముతో నిన్ను కొనెను ముందే తానుకొన్నాడు దోసములు వెడలించు విమలాత్ముండు నీ సాక్షిగ నున్నాడు ఆగతా కీవు గాలినెడు తండ్రి యంతటం గాపై యున్నాడు నీ సురక్షణ చేయువారు నిను చుట్టి యున్నారెల్లప్పుడు శేషరహితానంద మల్లదె వేరువగుచున్నది మరియు.

(ఆం.క్రై.కీ.నెం. 391)

దేవుడు తన మొరనాలించి ప్రసన్నుడయ్యాడన్న సంతోషంతో కవి తెలుగు భక్తి సాహిత్యానికే మణిపూస నాగల కీర్తన వ్రాసాడు.

శంకరాభరణ రాగం - ఆదితాళం

" యెహోవా నా మొఱనాలించెను దన మహాదయను నను గాచెను ఉర్వి గల జీవహీనుడను నాదు హాయనెడు ధ్వని గ్రహించి మనిపెను.

1. పిశాచి గడిమి బడగొట్టెను దన వశాన నను నిలువ బెట్టెను ప్రశాంత మధుర సువిశేష వాక్యల నితాంతమున నా కొసగి పెదవి కిచ్చెను.

2. మదావళము బోలు నా మదిని దన ప్రదీప్త వాక్యాంకుశాహతిని యథేష్ట లన్నిటిని సడలించి పాపపు మొదలు తుదలు నరికి దరికి జేర్చెను.

3. అనీతి వస్త్ర మెడలించెను యేసునాథు రక్తమున ముంచెను వినూత్న యత్నమె దనంచి యెన్నడు గనని వినని ప్రేమ నాకు జూపెను.

4. విలాపములకు జెవినిచ్చెను ప్రేమ కలాపములకు సెలవిచ్చెను శిలానగముపైకి లాగినను సుధా కళావళుల మనసులన నిలిపెను.

5. అగణ్యపాపియని ద్రోయక నన్ను గూర్చి తన సుతుని దూరక తెగించి వృత్తి కొప్పుగించి పాపపు నెగులు దిగులు సొగసుగా నణచెను.

(ఆం.క్రై.కీ.నెం. 16)

2. విలియండాసన్: పురుషోత్తము చౌధరి తరువాత అంతటి ప్రతిభావంతుడు, ఆయన సమకాలీనుడు విలియం డాసన్ (William Dason). ఈయన పుట్టింది విశాఖపట్టణమే అయినా ఈయన విదేశీయుడు. తెలుగు భాషను, సంగీతాన్ని ఔపోసన పట్టిన సంకీర్తనా తపస్వి డాసన్. ఈయన ప్రతి కీర్తన సర్వాంగ సుందరంగ సంప్రదాయశోభితంగ ఉంటుంది. ఛందోవైవిధ్యంలో ఈయన అందెవేసిన చేయి. శబ్దాలంకారాలు నరనాల్లో ప్రతి పేయంగ వినిపిస్తాయి. ఇతను ఒకసారి తమ సంఘస్థుల వివాహానికి వెళ్ళాడు. వివాహ తంతుకు ముందు స్తుతిగీతం పాడాలి. అది క్రైస్తవ సంఘసంప్రదాయం. కాని అప్పటికి వివాహసందర్భంలో పాడతగిన కీర్తనలు లేవు. ఆ వివాహానంతరం గృహోన్ముఖుడైన డాసన్ హృదయం కలత చెందింది. స్తుతిగీతం లేని ఆ కార్యం అసమగ్రంగా, కొరతతో ఉన్నట్లు అనిపించింది. ఆ రాత్రికి రాత్రే కలం చేపట్టి వధూవరులు దేవాలయానికి వెంచేసిన పిదప దేవుని సన్నిధిని కోరుకొని స్తుతించడానికి వీలుగా సురటి రాగం త్రిపుట తాళంలో ఈ గీతాన్ని వ్రాసాడు.

"కోరుకొని యున్నాము యేసు ప్రభూ కోరుకొని యున్నాము
సార కళ్యాణ గుణామణి సన్నిధి నీ సన్నిధిని ॥

1. చారు వివాహోత్సవము ఘనముగ చేయగోరి దర్శనమిచ్చితివి
గనుక కూరిమితో నిదిగో యీ పెండ్లికి మాకు గౌరవ ముఖ్యముగా నిన్ను యేసు.
2. వరములు కోరించి పరస్పర ప్రేమాభరము మోసిన యీ దంపతులయందు వర
కరుణైక్యతకు ఘనదనుగ్రహ కిరీటము రచించి తద్బంధమును నీవే దీవింపు ॥
3. చనుబాల్పు వారు క్రైస్తవ జాగరూకతలను దమతమ వంశములను ఘనపించియు యొనసి
సంసార భారమును జులకన పర్చుకొను తదాత్మల మేళన నీవు దయచేయు ॥
4. ఘనవిశ్వాస ప్రార్థన కోరికలయందు దినదినాకలి ఆకరు దయచూపు మనోనర
కుటుంబంబు సరువు నొందింతంగ మనసార దత్తుంత కీర్తిగా [illegible] ॥

(ఆం.క్రై.కీ. నెం. 461)

— మా వివాహమహోత్సవానికి ముఖ్య అతిథిగ ప్రభువైన నిన్ను కోరుకొంటున్నాం. జీవితాంతంవరకు ఈ నవదంపతులు ప్రేమను రాగాలతో సంసారరథాన్ని సాగించ తోడ్పడమని భావం.

3. పులిపాక జగన్నాథం: క్రైస్తవ వాగ్గేయకారత్రయం అనబడినవారిలో ఒకరైన పులిపాక జగన్నాథం, తన కుమార్తె మరణించిన మరునాడు తన హృదయ వేదనకు ఊరటగా ఈ కీర్తనను వ్రాసాడు. ఇది శంకరాభరణరాగం, త్రిపుటతాళం -

" నా కాలగతులెల్ల నా చేతులను లేవు నాదు దేవ యెప్పుడు
నీకే వాటిమీద నిత్యాధికారంబు నిల్చియుండు.

1. తల్లి గర్భంబున దనరఁ సృజించితివి ధరణి నన్ను నీవు తల్లి
కన్నను మిగుల దయచేఁ గాచితివి తండ్రి నన్ను.

2. పాపకూపమునందుఁ బడియుండఁగా నన్నుఁ బరఁ గాచి
చేయి చాచి యేసుని ద్వార చక్కగాఁ దెచ్చితివి మేలు దేవ.

3. సుఖదుఃఖ కాలములు శోధింప బంధువులు శోధింపక
నాకు సుఖముఁ గల్గఁజేయు సొంపుగ వానిచే స్థూలశక్తి.

4. సకల కాలములఁ జక్కఁగ లోఁబడి సన్నుతింతు నన్ను
అకలంకునిగాఁ జేయుం మనుము వేఁడుము నందు నధిశక్తి.

(ఆం.క్రై.కీ.నం.13)

- ఈ కీర్తన నవవిధ భక్తులలో ఒకటైన 'దాస్యభక్తి' భక్తికి ప్రతీక. ఈయన క్రైస్తవుడయినందుకు బంధువులంతా వెలివేసి, హీనంగా చూసిన జీవితపు విషమఘడియల్లో -

" చూచుచున్నాము నీవైపు మా ప్రియ జనక చూచుచున్నాము నీవైపు
చూచుచు నీ ప్రేమ సొంపు సువార్తను జూచుచు గరములు చక్కగా నీవైపు.

1. మోమరులమై యుంటిమి మార్గము వీడి చెడుమందరము పోతిమి ప్రేమనే
నప్పుడు ప్రియ తనయు నంపించి క్షేమమార్గముకు ప్రేమను జూపితివి.

2. నిను నమ్ము పాపులకు వారెవరైన నీ శరణు జొచ్చువారలకు ఇచ్చెదవు
క్షేమము నీ జగతిలోనగును, గను పరమునందును ఘనమైన నీ కృప"

3. నీ భయము మా మొదలను నిలుపుము నీదు ప్రాభవమొనరంగను నీ
భయముతో మేము వైభవమొందుము నీ భయములేకుండని భువినిగొన్నాళ్ళు"

4. దయ, జూపి మమునెప్పుడు మంచివి యిన్ని దయచేయు మెల్లప్పుడు
దయచేయరాని దయచేయుమని కోర దయ జూపి మన్నింపుము దయగలమహాత్మా"

(ఆం.క్రై.కీ.30.11)

(ii) తోడి రాగం - రూపక తాళం

"నిన్ను నేను విడువను దేవ నీవు నను దీవించు వరకు
నిన్ను నమ్మిన వారలనెల్ల నీవు చక్కగ దీవించెదవు."

1. నేను శత్రువునై యుండంగ నీవు నాపై నెనరు జూపి దానమిచ్చితివి
నాకొరకు దారుడో నీ ప్రియపుత్రుని"

2. త్రోవ తప్పి తిరుగుచుండ దుడుకునైన నన్ను గాంచి ప్రాణ, గోరి
మదిని నీవు త్రోవను బెట్టితివి నన్ను.

3. నాటనుండి నేటి వరకు నాకు గల్గిన శోధనములలో నేటు గా
నను గాచిన వాడవు నీవు గావా ఓ నా తండ్రీ ".....

(ఆం.క్రై.కీ.నెం.381)

- ఈ కీర్తనలు ఆనాటి కవి భక్తివిశ్వాసాన్ని, ధైర్యాన్ని చాటడమే కాకుండా ఈనాటికీ అనేకులకు ఊరటను, ఉత్సాహాన్ని కలిగించేవిగ ఉన్నాయి.

4. జేకబ్ జాన్ (1840-1898): ఆజాను బాహువు. స్ఫురద్రూపి. లుథరన్ సంఘ పాదిరి. పల్లెటూరిసేవ చేసి. ఒకరోజు సూర్యోదయసమయంలో దిరుబు యిటు విశ్రాంతిగా కూర్చుని బైబిలు చదువుకుంటున్న ఇతనిని 'పంతులూ' అన్న సంబోధన ఉలిక్కిపడేలా చేసింది. ఎదురుగ ఒక పండితుడు. అతను జాన్‌ని

"నీ వేదో కీర్తనలు కట్టి పాడతావని విన్నాను. ఏదీ, రకార ప్రాసతో ఒక కీర్తన వినిపించు"మని సవాలు చేసాడు. ఇంక కవి తడుముకోకుండా కాంభోజి రాగం ఆదితాళంతో ఈ కీర్తనని ఆశువుగా గానం చేసాడు.

"రారె యేసుని జూతము కోరిక దీర రారె యేసుని జూతము రారె
యేసుని జూడ రారాజై మన శిరోధార కరుణామృత సారమై యున్నాడు"

1. సార హీనమగు సంసారాబ్ధిలోఁ జిక్కి భారమగుచును నీరసించిన వారికి తారకమైన దేవకుమారుడు యేసు దూరాలోచ్యమందుటను భూరి సహాయకారుడై నిలువగా తన గారి యున్నను క్షేమ తీరంబునకు జేర్చు దారిఁ జూపును మిము విరా రమునఁ దొలఁగింపు.

2. ఘోరమైన పాప భారంబు మోయుచు దారిఁ గానక తారుమారులైన నరుల గూర్మితోఁ బిల్చును నరక బాధలందు దొలగింపను నీరసులకు భారంబు తొలగించును నేరి మధికము జూపి నేరంబు బాపి స్వర్గార్హమైన మోక్ష ద్వారమై యున్నాడు.

3. కారుణ్యమున నిర్వికారుఁడు దుష్టాపహారుండు శుద్ధాలంకారుండౌ యేసుని నేరీతిగా వింటిమో యంతితి మోక్షారామమునఁ జూతము సారవాక్య ధోరణిన్ బడి పోదము దారుణంబగు శ్రమలు దూరదూరముగా నున్న పోరి దాటి ప్రభునిఁ జేరి సుఖింతము.

4. ఆ రమ్యపురిని సంచరింపను నిత్యమహోత్సవముకు జేరి సారెసారెకు ప్రభుని సారావముగ స్తోత్రము చారుతర దేవారాధనముఁ జేతము సేయ నా పేరునే పూనింతము దూరస్థులై యున్న వారలందున రక్తధారోదకమున జేకూరునట్లుగఁ జేయు. (ఆం.క్రై.కీ.నెం. 300)

- సవాలు చేసిన వ్యక్తి ఎలా ప్రతిస్పందించాడో తెలియదు కాని, మరొకసమయంలో భార్యకు మతిస్థిమితం లేనపుడు తనకు ఆదరంగా, ప్రభువు తనను విడువడు

అన్న ప్రగాఢవిశ్వాసంతో ఈ కీర్తనను వ్రాసాడు.

ముఖారి రాగం - కురుజంపె తాళం

"బెదరకుము నేనే యున్నానని పలికెనరు వాక్కిచ్చిన యేసుని
యడుగు జాడలు వెంబడించి నడచుకొనరాదా ఓహో యిడుములధికము
గలిగిన ప్రభుని కడకు చేరరాదా.

1. శిష్యుడ నిను బాధపరచెడి ముష్కరులం దులపాసి తప్పున గట్టైనయట్టిందు
శిక్షకు నొప్పి యుండరాదా నీ తప్పులన్ విడి ప్రభువునందు మెచ్చుబొందరాదా.

2. ఘనము ధనము సౌఖ్యంబు బలము వ్యసనము శోధనమున్న యెంబు మనసుదృఢము నేసి
ప్రభుని మహిమపరచ లేదా నీ మనసు దృఢం బటుల చేసి మహిమపరచరాదా......

(ఆం.క్రై.కీ.నెం. 404)

దేవుని అవ్యాజప్రేమను కవి ఈ కీర్తన రచనద్వారా తెలియజేస్తున్నాడు.

ముఖారి రాగం - త్రిపుట తాళం

"యేసూ నన్ను ప్రేమించినావు పాపినైన నన్ను ప్రేమించినావు.

1. నన్ను ప్రేమింప మానవ రూపమెత్తి దానముగా జీవము సిల్వపై నిచ్చి
కన్న తలిదండ్రుల యన్నదమ్ముల ప్రేమ కన్న మించిన ప్రేమతో.

2. తల్లి గర్భమున నే ధరియింపబడినపుడే పతితుండనై యుంటిని నా
వల్ల చేయబడెడు నెల్ల కార్యము లెల్ల దోషంబులై యుండగ.

3. నావంటి నరుడొకడు నన్ను ప్రేమించిన నావలన ఫలము గోరు గదా
నీవంటి పుణ్యునికి నావంటి పాపితో కేవలంబేమి లేక.

(ఆం.క్రై.కీ.నెం. 171)

దేవుని ప్రేమకు కారణాలుండవు. ఆయన ప్రేమస్వరూపి!

వివాహసమయంలో పాడుకోవడానికి అప్పట్లో పాటలు లేవు.

జాన్ కవి తన కుమార్తె వివాహాన్ని తానే స్వయంగ జరిపిస్తూ, ఆ సందర్భంగా దివ్యమైన

రెండు పెండ్లిపాటలను వ్రాసి, తానే గానం చేసి, కవి వాటిని అల్లుడికి కట్నంగా చదివించాడట. ఆనాటినుండి ఈ కీర్తనలని క్రైస్తవులు పెండ్లిళ్లలో పాడుతుంటారు.

ముఖారి రాగం - కురుఝంపె తాళం

"మంగళము క్రీస్తునకు మహితశుభవార్తునకు మంగళము త్రిత్వసమున్నతునకు
మంగళము దంతఖన మకుటమగు ప్రభువునకు మంగళము పేరెంత
మాన్యునకును జయమంగళము సదా శుభమంగళము..

3. ప్రేమను బంధమున, జెనగి యీ దంపతులు ప్రేమరు నీమహిమ పెదకి భువిని
కామందులను గెల్చి కైవల్యపురమునకు క్షేమముగ కృపనిచ్చి చేరనిమ్ము..

6. కర్తయైన క్రీస్తు తరుణాయు దేవుని పరమపుణ్యప్రేమ ప్రబలమగను సురు
చిరంబగు పరిశుద్ధాత్మునైక్యత కలుగుగాక దంపతుల కనిశము..

(ఆం.క్రై.కీ.నం.౫౮౧)

పల్నాటిలో దావేపల్లికి గ్రామదేవత చౌడాలమ్మ. ఆ దేవతకు జంతుబలులు ఇస్తున్న రోజు జాన్ కవి ఆ కోవెల దగ్గరకు వెళ్ళి విగ్రహారాధనని ఖండిస్తూ ప్రసంగించాడు. "ఈ దేవత నిజమైతే నాకు ప్రాణహాని కలిగిస్తుంది. అలా నేను ప్రాణాలు పోగొట్టుకోకపోతే, ఆ విగ్రహంతోపాటు ఆ యమ్మ మొక్కుల కుండ నాకు దక్కుతాయని పందెం కట్టాడు. ఉభయపక్షాలు ఈ సవాలు స్వీకరించాయి. ఎంతకాలమైనా కవికి ఏ ఆపద కలుగలేదు. అప్పుడు కవి ప్రజలనుద్దేశించి "అనంతసృష్టి పరిరక్షించే బ్రహ్మాండమూర్తిని ఓ చిన్న విగ్రహంలో మీరు దర్శించగలరా? మీరే దేవుడినైనా పూజించండి, ఏ మతాన్నైనా అనుసరించండి. కాని విగ్రహారాధన మాత్రం వద్దు" అని చెప్తూ అప్పటికప్పుడు "ఏల బొమ్మల్ని కొలువనేమి లాభము ...... సృష్టికర్తను వీడి సృష్టి నారాధించి ఇష్టదైవంబులనుచు ఇలను గొల్చుటగొప్ప నష్టంబనుచు తెలిసినను మానరది చోద్యము"[12] అన్న కీర్తన గానం చేసాడు.

---

12. తె.క్రై.సా. - పు. ౮౯

5. గొల్లపల్లి సత్యానియేలు: ఈ కవి తన అవసాన దశలో బంధువర్గాన్ని, సంతానాన్ని పేరపిలుచుకొని, 'మళ్ళీ మనమీ లోకంలో కలిసి ఉండలేము. కనుక అందరం కలిసి కడసారి దేవుణ్ణి స్తుతిద్దాం' అని కోరాడు. ఆ సందర్భంలో వ్రాసిన కీర్తన -

శంకరాభరణ రాగం - ఆదితాళం

"స్తోత్రము సేయరో సోదరులార మనయాత్మలతో, దండ్రిసే
ధాత్రిని మన పరమాత్మని వాక్కులు స్తోత్రములో గలసి॥

1. ఇప్పుడు ప్రేమలకిదియే కడవరి వచ్చియున్నదేమో
అప్పుడు మనమందరము గలిసికొని యుండుటయుగా॥

5. మరల నిలను గూడుదుమో లేదో మనమందరము
త్వరలో మన పరలోకపు దండ్రి తోడ నుందుమేమో॥ (ఆం.క్రై.కీ.నెం.603)

భక్తుడు చాలకాలంగ వాంఛిస్తున్న పరలోకం చేరబోతున్నప్పుడు కలిగే పరమానందం ఇందులో పొందుపరచబడింది.

6. చదలవాడ జకర్యా: క్రైస్తవ భక్తులు మరణానికి వెరవరు. పైగా మరణాన్ని ఆనందంగ ఆహ్వానిస్తారు. ఈ కవిశేఖరుడు తన మరణసమయంలో, మరణానంతరం తాను యేసుస్వామి సన్నిధిలో పొందబోయే సారూప్య సాయుజ్యాల్ని కాంక్షిస్తూ రచించిన ఈకీర్తన ఈయన హృదయాన్ని విస్పష్టంగ వివరిస్తుంది -

"ఇంతకాలము నన్నెంతో ప్రేమించిన యేసు ప్రభుని చూతునహా

1. సంతత మొందున సామీప్యమున నుండి సంతసించుచుందును
సాలోక్యము నందునా॥

2. సారూప్యమును బొంది సాయుజ్యమునుండి సారెసారెకు ప్రభుని
సన్నుతి జేతును[13]....

---

13. తె.క్రై.సా. - పు. 178

౭. **తూలూరి కొర్నేలియస్:** తునికాని మిషను పాఠశాలలో పర్యవేక్షకుడు, పాదిరి అయిన ఇతను క్రమశిక్షణా కారణంగ ఒక ఉపాధ్యాయుని ఉద్యోగం నుండి తొలగించవలసి వచ్చింది. పదవీచ్యుతుడయిన ఆ వ్యక్తి కొర్నేలియస్‌పై పగసాధించదలచి అర్ధరాత్రిలో కొర్నేలియస్ కవిని బయటకు పిలిచి తుపాకి పేల్చాడు. అది గురితప్పి ఇతని కంటికి తగిలింది. ప్రాణాలు దక్కినా, కన్ను మాత్రం పోయింది. అయినా అతని మనసులో ఆ వ్యక్తిపై ఎటువంటి ద్వేషం, కక్ష లేదు. క్రీస్తు ప్రేమను గుర్తుచేసికొంటూ, ఈ అనుభవాన్ని పురస్కరించుకొని వ్రాసిన కీర్తన — "యదుకుల కాంభోజి రాగం - రూపక తాళం

"మరణమునకు విజయమేది మరణమోడి పోయెను
మరణమొంది యేసుప్రభువు మరల బ్రతికి లేచెను.

౬. భక్తులు విశ్వాసమునకు ఫలము పొంద బోదురు
ముక్తి కిరీటము ధరించి క్రీస్తుతో జీవింతురు.

౭. కరుణలేని మరణమునకు వెరవకుండ ముందుగ
మరణ విజయుడైన ప్రభుని చరణములు నుతింపుడి.

(ఆం.క్రై.కీ.నెం. ౪౯౫)

మరణాన్ని జయించిన క్రీస్తు విజయాన్ని ఈ కీర్తనలో గానం చేసాడు కవి!

౮. **మేడికాయల సాధువు:** తూర్పుగోదావరి జిల్లా దుమ్ముగూడెంలో పాదిరిగ పనిచేసేవాడు. ఈయన ధరించిన లంగోటి అందరూ వింతగ చూసి, ఈయన ఎవరో వివరాలు తెలుసుకోవడానికి ఉబలాటపడేవారు. ఆ గ్రామానికి క్రొత్తగా వచ్చిన ఆగంతకుడొకడు ఈయన వస్త్రధారణను చూస్తూ "ఎవరండీ మీరు" అని ప్రశ్నించాడు. దానికి సాధువు వెంటనే జవాబు చెప్పలేదు. ఆ ప్రశ్న ఆయనలో 'నిజంగా నేనెవరిని?' అన్న ఆలోచనని రేకెత్తించింది. ఆ వ్యక్తి ప్రశ్నకు జవాబు మరునాడు చెప్తానని చెప్పి, ఇంటికి వచ్చి దీర్ఘాలోచనలో

పడ్డాడు. నేను మానవుడినే. క్రైస్తవ మతావలంబిని. క్రీస్తు కృపాగుణాల్ని కలిగిన వాడిని. ఈ ఆలోచనా సరళే అతనిని కీర్తన రచనకు పురికొల్పింది.-

శంకరాభరణ రాగం - త్రిపుట తాళం

"యేసు క్రీస్తు మనుష్యుడనగా వెలసి మనుజ పాపముల వల వాసిగా
ప్రభు యేసు దాసులే పరమునందు నివాసులగుదురు.

1. యేసు క్రీస్తును నమ్మి యీయన దాసుడై వర్తనము సాంతదె
భాసురంబుగ క్రైస్తవుండని ప్రకటంబుగ బరగుచుండెదను.
2. ఎల్ల సమయము లందు ధాత్రిని యేసు నడతల ననుసరణము
నుల్లమున రక్షణని దెల్పిన యోగ్యుడను క్రైస్తవుడను సుమ్మి.
3. క్షయము లేనిది శుద్ధమైనది వ్యయము లేనిది నిత్యమైనది
దయను యేసుడొసంగు భాగ్యము తప్పకుండా క్రైస్తవులకును."

(ఆం.క్రై.గీ. నెం. 360)

ఈ కవి క్రీ.శ. 1852-1926 సంవత్సరాలకి చెందిన వ్యక్తి.

ఇలా మరెందరో క్రైస్తవకవులు తమ జీవితానుభవాల్ని పురస్కరించి కీర్తనలు రచించారు.

రామదాసు, త్యాగయ్య కీర్తనలని పరిశీలించినప్పుడు కూడా ఇటువంటి అనుభవప్రేరక రచనలు కనిపిస్తాయి. ఉదాః

భద్రగిరి యందు వెలసిన సీతారాములకు ఉత్సవాలు జరుపుతూ రామదాసు ఒకనాడు బ్రాహ్మణసమారాధన చేస్తున్నాడట. అతని కుమారుడు చిన్నపిల్లవాడు. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు గంజిగుంటలో పడి ప్రాణాల్ని విడిచాడు. ఈ విషయం తెలిసిన రామదాసు, సమారాధనను నిర్విఘ్నంగా కొనసాగించమని చెప్పి, తాను బాలుని మృతదేహాన్ని స్వామి సన్నిధికి గొనిపోయి, ఈ కీర్తనని పాడుతూ విలపించాడట -

ఆనంద భైరవి - త్రిపుట తాళం

"కోదండరామ కోదండరామ కోదండరామ కోట్యర్క ధామ

1. నీ దండ నాకు నీవెందు బోకు - వాదేల నీకు వద్దు పరాకు..

8. ఏ బుద్ధి వీడు ఎరుగని వాడు - పాపుడు వీడు బడలియున్నాడు..

9. పాపుని తెప్ప ప్రభులను గప్ప - ఆపద బాపు అటు ప్రేమ జూపు..

10. సన్నుత చిన్నవాడితడన్న - మమ్ములగన్న మా యయ్య యన్న..

15. పుట్టింప నీవె పోషింప నీవె - ఫలమియ్య నీవె భాగ్యము నీవె..

(రా.గీ. పు. 32)

— అక్కడ సమారాధన ముగిసేటప్పటికి ఇక్కడ బాలుడు కన్నుతెరచి పునరుజ్జీవితుడయినాడట.

త్యాగరాజు ఒకమారు శ్రీరంగం దర్శించి 'శ్రీరంగపంచ రత్నము'లని ప్రసిద్ధిగన్న కృతులయిదింటిని పాడాడు. అవి చైత్రమాసోత్సవ దినాలు. పురవీధుల్లో ఊరేగుతున్న శ్రీరంగనాథుని జనసమ్మర్దం వల్ల సమీపించలేక త్యాగయ్య ఒదిగి నిలబడినాడు. ఊరేగింపు ఆగిపోయింది. ఎంత ప్రయత్నించినా స్వామి కదలలేదు. అప్పుడక్కడున్న ఒక భక్తునికి ఆవేశం వచ్చి 'నా దర్శనానికి పరమభక్తుడొకడు వేచియున్నాడ'ని స్వామి పలికించాడు. అక్కడున్న ప్రముఖులు త్యాగరాజస్వామిని గుర్తించి ప్రార్థించి, దేవుని సమీపానికి తోడ్కొనిపోయి దర్శనం చేయించిన తరువాత ఊరేగింపు ముందుకు సాగింది. ఈ అనుభవాన్ని పురస్కరించుకొని వ్రాసినది కీర్తన - దేవగాంధారి రాగం - దేశాది తాళం

"వినరాద నా మనవి"

1. కనకాంగ కావేటి రంగ శ్రీకాంత - కాంతలెల్ల కామించి పిలిచితే..

2. తేజినెక్కి బాగ తెరువున రాగ - రాజసుతులు మెచ్చి కన్నుల పిలిచితే..

3. భాగధేయ వైభోగ రంగ శ్రీ - త్యాగరాజనుత తరుణులు పిలిచితే..

(త్యా.కీ. II - పు. 173)

## క్రైస్తవ కీర్తనలు - వస్తు వైవిధ్యం :

'కీర్తన' అన్న పదానికి 'పొగడుట' అని అర్థం. భగవంతుని స్తుతిస్తూ కవులు రచించిన గేయాలే కీర్తనలు. క్రైస్తవ్యానికి కేంద్రం యేసు క్రీస్తు. ఆయన దైవకుమారుడు. ఆయన భవబంధాలతో బంధింపబడలేదు. సంసారపు ఉరులలో చిక్కుబడలేదు. కేవలం పతిత మానవ రక్షణార్థం జీవించి, మృత్యుంజయుడైన పావనమూర్తి. క్రీస్తు శైశవదశనుంచి సిలువ, పునరుత్థాన చరిత్ర అంతా క్రైస్తవ సాహిత్యానికి ప్రాణాధారం. శ్రీయేసుదేవుని సుశ్లోక దివ్యస్తవమే ఈ కీర్తనల ఇతివృత్తం. "అనంత తేజోమూర్తియైన క్రీస్తునామం కీర్తనల రూపంగా ఆంధ్రుల ఆధ్యాత్మిక హృదయాల్లో ఒక మహోత్సవాల ఉత్సవ తరంగమై లేచింది. జీవద్భాషయైన తెలుగు భాషలోకి ఒక వినూత్న విశ్వాస పవనం వీచింది. భాషలో క్రొంగొత్త విశేషణాలు, ఆధ్యాత్మిక పదబంధాలు మరికొన్ని మందారాలు ప్రవేశించాయి. ఈ శుభపరిణామ ఫలితమే తెలుగు వసుధపై క్రీస్తునామసుధ రసప్లావితమైంది" - అన్నారు ఎండ్లూరి సుధాకర్.[14]

క్రైస్తవ సిద్ధాంతంలో, విశ్వాసంలో కొన్ని మౌలికమైన భేదాలుండటం వల్ల ఈ కీర్తనలో అవి ప్రతిఫలిస్తుంటాయి.

క్రైస్తవులు భగవంతుని పరమతండ్రిగ తప్ప మరో విధంగ భావించలేరు. కనుక ఆయన్ని తండ్రిగ తప్ప మరొక విధంగ సంబోధించలేరు. అందుచేత క్రైస్తవ సంకీర్తనల్లో శృంగార భావం వ్యర్థం. క్రీస్తు అతి పరిశుద్ధుడు. పాపి ఆయన్ని చేరి పొరమాడలేడన్న భావమే ప్రధానంగ కనిపిస్తుంది.

---

14. సుధాకర్ ఎండ్లూరి - క్రైస్తవ భక్తిగీతాలు తీరుతెన్నులు నిబంధన - సెప్టెం. 89

భగవంతుని అంగాంగ వర్ణనలు ఈ కీర్తనల్లో మచ్చుకు కూడ కానరావు.

రామదాసు కీర్తన : కల్యాణి రాగం

“నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి”

2. ప్రక్కన చేరుక చెక్కిలి నొక్కుచు
చక్కగ మరుకేళి చొక్కియుండెడి వేళ..

3. ఏకాంతరంగుడు శ్రీకాంత నినుగూడి
ఏకాంతమున నేకశయ్య నున్న వేళ. (రా.కీ.పు. 406)

త్యాగయ్య కీర్తన : ఆరభి రాగం - చాపు తాళం

(i) ....“కలకలమను ముఖకళలను గని కలువల రాజు భువికి రాడాయె
చెలగు నీ లావణ్యమును గని యలనాడె వలరాజు గానక పోయె.
నిలువరమగు నీ గంభీరమును గని జలరాశి జడవేషుడాయె
బలమైన ధైర్యమును గని కనకాచలుండు తాసిలరూపుడాయె శ్రీకర
కనులను గని సిగ్గుపడి గండుమీనులు వనధివాసము సేయనాయె
జనని నీ చెలువున్న కాంతి సోకి శివుడనుపమ వాసుడాయె
మినుకు సొమ్ముల నేల కాంతుల మెఱపులు గని నిమిషము నిలువదాయె
కనకాంగి నీ స్వరము విని వాణి మగని శిష్యాను దాసుండాయె”
(త్యా.కీ.II - పు.240)

(ii) సారంగ రాగంలోని “కరుణా జూడవయ్య”... లో

“చారడేసి కనులచే వెలుంగు ఛాయనా
చ్చారుల తోను మరి సద్భక్తులతో యొళ్ళ
వారలతో నీవు వర నైవేద్యమును
నారగించు వేళల హరి త్యాగరాజు నిజ”
(త్యా.కీ.I - పు.363)

ఇటువంటి బాహ్యాంగవర్ణనలు, మధురశృంగార రేఖలు క్రైస్తవకీర్తనలలో లేవు. భగవంతుని గుణగణాల వర్ణన తప్ప!

క్షేత్ర దైవ ప్రశంసాత్మకాలు కూడ లేవు. క్రైస్తవులకు పుణ్యక్షేత్రాలు లేవు. వారి ఏకదైవం సర్వాంతర్యామి. హృదయాంతరంగుడు. ఒక క్షేత్రంలో వెలసినవాడు కాడు.

పునర్జన్మను క్రైస్తవులు విశ్వసించరు. భగవంతుడు అనుగ్రహించే ఒక జీవితాన్నే, దేవుని ఇష్టానుసారంగ, సక్రమంగ జీవించాలి. ఈ జీవితం ఆధారంగానే పాపపుణ్యాల తీర్పు ఉంటుంది. ఈ జన్మప్రస్తావన రామదాసు, త్యాగయ్య కీర్తనలలో చూడవచ్చు-

రామదాసు కీర్తన: (i) "ఎన్నెన్ని జన్మము లెత్తవలయునో

ఏలాగు తాళుదు ఓ రామ" (రా.కీ.పు. 374)

(ii) "ఎక్కడి కర్మములడ్డుపడెనో ఏమిసేయుదునో శ్రీరామ:

2. పృథివిలోన పూర్వ జన్మల పుణ్యఫలమింతేగా శ్రీరామ

విధులు కఱపవలయు విషయవాంఛలు తలమున శ్రీరామ"

(రా.కీ.పు. 281)

త్యాగయ్య కీర్తన: (i) "తొలి నే జేసిన పూజాఫలము తెలిసెను నా పాలిదైవము"

(త్యా.కీ.I-పు.423)

(ii) "తొలి జన్మమున సేయు దుడుకు తెలిసెను రామ"

(త్యా.కీ.I-పు.424)

(iii) "తొలినేను చేసిన పూజా ఫలమింతేనో" (త్యా.కీ.I-పు.425)

భగవంతుని అస్తిత్వాన్ని గురించిగాని, ఆయన పాపి మొర ఆలకిస్తాడా అన్న సందేహాలు క్రైస్తవ కీర్తనలలో కాగడా వేసి వెతికినా కానరావు. ఈ వస్తువుతో రామదాసు కీర్తనలు -

రామదాసు కీర్తన : అసావేరి రాగం - త్రిపుట తాళం

(i) "ఉన్నాడో లేడో భద్రాద్రి యందు
ఉన్నాడో లేడో యాపన్న రక్షకుడు
ఎన్నాళ్ళు వేడిన కన్నుల కగపడడు" (రా.కీ.పు.20)

(ii) వరాళి రాగం: "ఏడనున్నాడో నా పాలి రాముడేడనున్నాడో...
ఏడనున్నాడో గురి జాడ తెలియరాదు
నాడు గజేంద్రుని కేడు బాపిన తండ్రి"
(రా.కీ.పు.363)

క్రైస్తవులకు, దేవుడు హృదయపూర్వకంగా చేసే ప్రార్థనను, విజ్ఞాపనను, విన్నపాలను వినడన్న సందేహమే ఉండదు. బైబిలులో "ప్రార్థన ఆలకించువాడా! సర్వశరీరులు నీయొద్దకు వచ్చెదరు" (కీర్తనలు 65:2) "ఆయన నీ మొఱ్ఱను విని నిశ్చయముగా నిన్ను కరుణించును" (యెషయా 30:18) "ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్నవాటినెల్లను పొందియున్నామని నమ్ముడి" (మార్కు 11:24). ఇటువంటి వాగ్దానాలు బైబిలులో ఎక్కువగా కనిపిస్తాయి.

నిందాస్తుతి పరాలయిన కీర్తనలు గాని, ఎత్తిపొడుపు గీతాలు గాని క్రైస్తవ కీర్తనలలో లేవు. ఈ రకమైన కీర్తనలు రామదాసు, త్యాగయ్యల రచనలలో కానవస్తాయి.

రామదాసు కీర్తన: కల్యాణి రాగం - త్రిపుట తాళం

(i) "ఎదురెరుగ లేని రామమంత్ర పఠన మహిమ ఏమని చేసెను రామ
అదె నీకు నా మీద మదమెప్పు దయయున్నదె తెలిసి మంటుండా
(శ్రీరామ..

1. **పరమద్రోహివి** నిన్ను పతితపావనుడని ప్రహ్లాదుడెటువలె తలచెనో
పరమపావన సతి నడవికో పంపిన **పాపకర్ముని కెటు దయ**దప్పునో రామ.
2. ఆది పరబ్రహ్మవనుచు నిన్ను పరమేష్ఠి యెటులితి ప్రస్తుతి చేసెనో
పద్మపరపతులనక **స్త్రీల భంగపరచిన** వాని వరలక్ష్మి యెటుమెచ్చెనో రామ..
3. ఎన్నగ శబరి యెంగిలి భక్షించిన **తిన్నని నడత లేనివాడవు**
**నిన్ను నమ్మరాదు నిన్ను దైవమనరాదు** నిజము నామాట రామ.
(రా.కీ.పు.402)

(ii) "రామ నీ చేతేమి గాదుగా..... **శరంబుపముల శక్తి తప్పెనా?**
**నీ శౌర్యము జలధిలో జొచ్చెనా?**
(రా.కీ.పు.151)

**హైం**దవకీర్తనలలో వివిధ పుష్పాలను గూర్చిన ప్రస్తావన
తరచు కనిపిస్తుంది.

రామదాసు కీర్తన: "రామరామ శ్రీరామ.... **కేతకి కుసుమ**ములు గొలుసు.."
(రా.కీ.పు.218)

"..**పొన్నల పొగడల పుష్పాద** రెక్కలతో.." (రా.కీ.పు.366)

త్యాగయ్య కీర్తన: "..**జాజిమల్లె మందారసరోజములను** మనసార"
(త్యా.కీ.I.పు.412)

"**సరసీరుహ పున్నాగ చంపక పాటలకురవక**
**కరవీర మల్లికా సుగంధ రాజసుమములే**" (త్యా.కీ.I.పు.417)

(iii) "మరువక పాంఖంత సరోజ కురవక వకుళసుగంధ రాజవర..."
(త్యా.కీ. I - పు. 419)

"సరసిజ మల్లె తులసి విరువాజి పాంఖంతపు విరులచే పూజింతుని..."
(త్యా.కీ. I - పు 22)

క్రైస్తవ కీర్తనలలో కేవలం మూడు పాటలలోనే ఈ పూలప్రస్తావన ఉంది.
ఉదా. "తోడిందఁ పాదు మట్టు కాని యుండు నిమ్ము నే, గోర నివటు గులాబి
కుసుమ శయనంబు..." (ఆం.క్రై.కీ.సం. 477)

ఇది వైరాగ్యంతో వ్రాసిన కీర్తన. ఈ లోకంలోని భోగాలు గులాబీ పూల వంటివి. ఆశపడితే దాని మట్టునున్న ముళ్ళు గుచ్చుకొనినట్లు బాధ మిగులుతుంది. అంతకంటె పరమదేవునితో పొత్తు ఆనందకరం అన్న భావంతో వ్రాసాడు కవి. ఈ పూల ప్రస్తావన ఎక్కువగా లేకపోవడానికి కారణం ఉంది. హిందువులకు భగవంతుని పూజించుటలో పూలు ప్రధాన పాత్ర వహిస్తాయి. కాని క్రైస్తవులకు పుష్పవిధానం లేకపోవడంతో వారి భక్తిలో పూలప్రస్తావన దాదాపు శూన్యం.

యేసుప్రభువు పాపుల మిత్రుడు. ఆయన నీతిమంతులను కాక అనీతిమంతుల్ని, పాపుల్ని పిలవడానికే వచ్చాడు. దుష్టుల్ని శిక్షించడం కాదుగాని రక్షించడమే ఆయన ప్రధాన కర్తవ్యం.[15] కనుక దుష్టశిక్షణా శిష్టరక్షణా అన్న భావాలకు కీర్తనలలో చోటు లేదు. ఈ మాటలతో ఉన్న రామదాసు కీర్తన -

15. ప.బై. మత్తయి 9:12

మధ్యమావతి రాగంలో

"పాహి రామప్రభో పాహి రామప్రభో పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో

78. రక్షించి సజ్జనుల వీక్షించి దుర్జనుల రాక్షసుల శిక్షించినావు రామప్రభో

79. రక్షకుడవై జగద్రక్షణము చేయగా రాక్షసుల శిక్షించినావు రామప్రభో"

(రా.గీ.పు. ౨౦౫)

దుర్మార్గులని సన్మార్గవర్తనులు చెయ్యాలని, దైవకృపను పొందుతున్న ప్రబోధం క్రైస్తవ కీర్తనలలో ఉంది. ఈ జీవితంలో పాపం చేస్తే భగవంతుని తీర్పులో శిక్ష తప్పదు. క్రీస్తు రెండవ రాకడను గురించి, అంత్యతీర్పును గురించి, భక్తులు కీర్తించారు. క్రైస్తవులకు మృత్యువు ఒక ద్వారం వంటిది. అది ఈ జీవితం నుండి నిత్యజీవానికి దాటుకుని వెళ్ళే మార్గం మాత్రమే. మరణానికి సంబంధించిన హైందవ కీర్తనలు అంతగా కానరావు. క్రైస్తవ కీర్తనలలో అవి ప్రముఖ పాత్రను వహిస్తాయి. తమ ఆత్మీయులు మరణించినపుడు ఈ కీర్తనలను అందరూ పాడతారు. వీటి ద్వారా ఓదార్పుని, సాంత్వనని పొందుతారు.

చిన్నపిల్లల కొరకు ఉద్దేశింపబడిన కీర్తనలు ప్రత్యేకించి హైందవ సంకీర్తనలలో కనబడవు. కాని క్రైస్తవులు ఆదివారాలు బాలబాలికలకు ప్రత్యేకంగా "సబ్బాతు* బడి" (Sunday school) నిర్వహిస్తారు. అక్కడ చిన్నపిల్లలకు బైబిలు సంబంధి పాటలను, కథలను నేర్పుతారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పుస్తకంలో చిన్నపిల్లల పాటలు కూడా ఉన్నాయి.[16]

---

* 'సబ్బాతు' అన్న మాటకి 'విశ్రాంతి దినం' అని అర్థం. దీనినే ఆదివారం అంటాం.

16. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు - నెం. ౬౩౯ నుండి ౬౪౮ వరకు.

మద్యపాననిషేధం, ఆరోగ్యసూత్రాల వంటి సంఘసంక్షేమ కీర్తనలు,[17] జాతీయోద్యమ కీర్తనలు (నెం. 608, 609) ఆంధ్రక్రైస్తవ కీర్తనల గ్రంథంలో ఉన్నాయి.

క్రైస్తవ కీర్తనలు కర్ణాటక సంగీత బాణీలనీ, పాశ్చాత్య సంగీతపోకడలనీ రెంటినీ ఇముడ్చుకొని వ్రాయబడినాయి. భారతీయ భాషలన్నింటిలో ఈ అనువాద కీర్తనలు మూలరాగాలతో ఉండటం విశేషం. కాగా కర్ణాటక సంగీతం జాతీయసమైక్యతకు తోడ్పడినట్లే, ఈ పాశ్చాత్యసంగీతం క్రైస్తవ ఆరాధనలలో ఏకతను సమకూరుస్తుంది.

ఇలా క్రైస్తవ, హైందవ సంకీర్తనలని భాష, భావం, వస్తువు అన్ని కోణాలలోనుంచి పరిశీలించి చూస్తే ఎన్నో భేదసాదృశ్యాలు కనిపిస్తాయి. ముఖ్యంగా క్రైస్తవ కీర్తనల మీద రామదాసు కీర్తనల ఛాయలే ఎక్కువ కనిపించడం గమనార్హం!

క్రైస్తవ, హైందవ సంకీర్తనలలో భగవదనుభవానంద పరాలు, స్వకీయ దైన్య ఆర్తినివేదనాత్మకాలయిన కళాఖండాలు శ్రవణానంద పేయూలుగ విలసిల్లినాయి!

---

17. ఆం.క్రై.కీ. నెం. 598, 599

# క్రైస్తవ సంకీర్తనలలో

## రాగాలు - స్వరకల్పనలు

క్రైస్తవ సంకీర్తన కర్తలు కర్ణాటక శాస్త్ర సంగీత కోవిదులు కారు. వారిలో ఎవరూ సంగీతశాస్త్ర అధ్యయనాన్ని, సాధనని చేసిన ఆధారాలు కానరావు. వీరిది కేవలం శ్రుతపాండిత్యం మాత్రమేనని గమనించాలి. అట్టి స్వల్పజ్ఞానంతోనే ఆంధ్రక్రైస్తవ కీర్తనలు ఆచంద్ర తారార్కం నిలిచేలా వాటికి కావ్యగౌరవాన్ని, సలక్షణమయిన సంగీతాన్ని సంతరించిన ఆ కళామూర్తులకు జోహారులర్పించవచ్చును.

కర్ణాటక సంగీతం వైయ్యక్తిక గానానికి తగి ఉంటుంది. సమిష్టిగానానికంత అనుకూలంగ ఉండదు. కాని కొన్నిచోట్ల త్యాగరాజు ఆరాధనోత్సవాలలో సామూహిక గానం కూడ చేస్తున్నారు. క్రైస్తవ ఆరాధనలలో సామూహిక గానానికే ప్రాధాన్యం. కనుక క్రైస్తవ కీర్తనలలో వ్యక్తిగతంగా పాడుకొనదగిన కళలు, గమకాలు ఉండవు. ఆంధ్రక్రైస్తవ కీర్తనలని సంగీత రచనని అనుసరించి స్థూలంగ అయిదు విధాలుగ విభజించవచ్చు.

1. పల్లవి, అనుపల్లవి, చరణం ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలు కలిగి, చరణంలోని రెండవ భాగం అనుపల్లవి స్వరాల వరుసను కల్గి ఉండడం.
2. పల్లవి, చరణం ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలు కలిగి ఉండడం.
3. పల్లవి, అనుపల్లవి ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలు కలిగి, అనుపల్లవి స్వరాల వరుసనే చరణాలుండడం.
4. పల్లవి, అనుపల్లవి ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలను కలిగి, పల్లవి, అనుపల్లవుల రెండింటి స్వరాలు కలిసి, చరణస్వరాలుగ ఏర్పడడం.
5. పల్లవి స్వరాలనే చరణం కూడ కలిగి ఉండడం.

ఒక్కొక్క విభాగం ఉదాహరణాపూర్వకంగా వివరించబడింది.

1. పల్లవి, అనుపల్లవి, చరణం ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలు కలిగి, చరణం లోని రెండవ భాగం అనుపల్లవి స్వరాల వరుసను కలిగి ఉండడం.

ఉదా: కాంభోజి రాగం - "యేసుని నామామృతము మాకెంత రుచి"..

పల్లవి:- పదసా-పాపప - మగగరి - రిరిరీ, సరిదప-మగరి-సా;-;; ॥
యే.సు.- నీనా. - మా.మృ.-తమమా, కెంతో...-రుచియ.య్యా... ॥

అనుపల్లవి: మాగా-పాదా-దాసా ససరీ, రిసా-రిసా-దసనిద-పాదా ॥
దే వ మా. దా స ములను హా ఉం . చి వెం .... డ్ర
దా ద రి - సాసా నీని దాపా పానీ దాపా మాగా పదా సా ॥
వా సు . లుగ కై యుటకు భాసురప్ర కాశ మై . న ॥

చరణము:
దా దా-దదదద- దానీ దాపా పాదా మాగా పదసనిపదసా
వే ఢు కలరగ గూడి నిను కాని యుండువా... రి. కి

మా గా-పా దా- దా సా- సా రీ రీ గా - రీసా, దస నిద-పాదా
దే వ-యెంతో-కీడు-చేసిన . .పాడు పై... రుల

దా ద రి-సాసా- నీనీ-దాపా, పానీ-దాపా, మాగా-పదసా
గా ఢు.-గాఢ-సంగ-పారి, దాఢ-సము చేసి తీ.వి. ॥

(ii) సౌరాష్ట్రరాగం - 'మనసానందము బొందుట కన్నను'

పల్లవి:

;+ పదసా; సనిదా - నీ*దపా, ; పదా పమా, గారిగా మా ॥
;+ మనసా; నం... - ద . ము, ; బొం. దుట, క . న్నను.
;+ గమా పదా* - పామాగారి, ; గమాగరి, సా;;-సరి ॥
;+ మరి యే . - భా . గ్యము, ; గల ద . న్న;;-... ॥

;+ పమూదదా - సాసారిసా । ; సరిగరి । సనిదా - నిసా ॥

; + రసమం. - సముదిక । ; సఖిలసు । ఖం . . . - ఖులు

; + నిసారిసా - సనిదా - నిదపా । ; పదాపమా ।

; + దినమొక - గ . డి - యొ . క । ; తీ . రై .

గమగరి - సరిగమ ॥ పమ+ ॥

యుం . . . - డు . . . ॥ సు. ॥

చరణము :

;+ పపాపపా - మా ; మామా । ; గమాగరి । సనిదా - సాసా ॥

;+ దిటముగ (బా ; ఘన । ; యసుఖ । డ్గ . ము . గని

; + సమాగమా - గమరి - గరిసా । ; సరిగగా । మా ; ; ; ॥

; + తిరుగుపి - గా . . - వ . ము । ; వెరవ . । న్నీ ; ; ; ॥

; + పమూదదా - సాసారిసా । ; సరిగరి । సనిదా - నిసా ॥

; + పటుదీ. ప్తులు గల । ; ప్రభుగా. । స్తో . . - త్తలు ॥

; + నిసారిసా - సనిదా - నిదపా ; పదాపమా । గమగరి - సంగమ

; + బహుసంగ . . యు పం . . । ; కమునిం. । కిం . . . - ను . . .

పమ+

ను . + ॥

2. పల్లవి, చరణం ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలు కలిగి ఉండడం.

ఉదా:- సహానరాగంలోని 'నీ చరణములే నమ్మితి'

పల్లవి:

; + ని స - రి రీ ॥ రి రీ - గమ పా ॥ పదా - పామ ॥ మపా - మగా

; + నీ . - . . చర ణ ములే న . మ్మితి న . మ్మితి

గమా - రిసా ॥ , సా - గా , రి ॥ పనీ - ని ధదా ॥ నిసా - రి రీ ॥

న . మ్మితి . నీ . పా . . దము - లే . . . ॥ ప . ట్టితి ॥

గ మా - పారీ ॥ గ మా - రిసా ॥

ప . ట్టితి ॥ ప . ట్టితి ॥

చరణము:

, + పమ - దాపా ॥ దనీ - సాంసాం ॥ , నిసం - రీంసాం ॥ పనీ - దాపా ॥

, + ది . - క్కెవ ॥ నీ . - వే . ॥ . చ . - క్కగ ॥ రా . . . వే ॥

, రీ - రి రీ ॥ గమా - పామా ॥ పదా - పారీ ॥ గమా - రీసా ॥

, మి - క్కిలి ప్రేమ . క్కుడు ప్రేమ . క్కుడు ॥ ప్రేమ . క్కుడు ॥

3. పల్లవి, అనుపల్లవి ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలు కలిగి, అనుపల్లవి స్వరాల వరుసలోనే చరణాలూ ఉండడం -

ఉదా: శ్రీ రాగంలోని 'ఇలలోను దేవా మా మనవుల'...

పల్లవి:

;+ సరి - గరిసని ॥ ధని - సాసా ॥ రిరి - పమగగ ॥ రి + సరి - గరిసని

;+ శ్రీ . లిం . మ . దే . వా సా మన వుల . . . + నా . లిం మ .

ధని - సా ; ॥ , , , - , , , , ॥

దే . వా . ; ॥ . . . . . . . ॥

అనుపల్లవి: , + పమ - పనినిప ॥ పనీ - సాంసాం

, + యం . లిం . మ . ॥ నా . దేవ

, + నిస - రిగరి ॥ సనీ - సాంసాం

, + యు . న్నిసమ ॥ యం . బుల

, + నీ - సాంసని ॥ నిపమ - గమపని

, + బా - లగవ ॥ బర . మ . మ .

నిసని - నిపమరి ॥ పమరి - గగరిస

ఖ . . - క్క . ని . ॥ నొ . . - ద . య .

ని + ॥

. + ॥

చరణం: , + పమ - పనినిప ॥ పనీ - సాంసాం

, + సకల . స . త్య . భా స్వ

, + నిస - రిగరి ॥ సనీ - సాంసాం

, + సం . - రుద . వో . యందు

, + నిని - సాంసని ॥ నిపమ - గమపని

, + వికలంబు . గా . . కుండు .

నిసని - నిపమరి ॥ పమరి - రిగరిస

వెల . యు . నె . ల్ల . . ప్పు . డు .

ని + ॥

. + ॥

4. పల్లవి, అనుపల్లవి ఒకే రాగంలోని వేర్వేరు స్వరాలను కలిసి, పల్లవి, అనుపల్లవి రెండింటి స్వరాలు కలిసి చరణస్వరాలుగ ఏర్పడడం.

ఉదా:- ముఖారి రాగంలోని 'ఉన్నపాటున వచ్చుచున్నాను'

పల్లవి:

, + గరి | మా | పా || నిధ దా | సాం | సాం || , + సరి | గరి | సాం || ని , |

, + ఉ. | న్న | పా || టు . న వ చ్చు || , + చు . న్నా . ను ని , |

దా | పా || , + పద | పమ | గా || రీ , | రిమ | పద || పా , | , , | , , ||

పా | ద || , + స . న్ని . ధి కే , ర . క్ష . కా , | , , | , , ||

, , , | , , | , , ||

. . . . . . . ||

అనుపల్లవి:

పద ప | మగ రిస || రిమప | నిద పమ || పనిద | సా | సస ||

ఘ . న్న గ . క్ష్యము గా . ని పా . పము ల . న్ని మొ ఫుగ

రి గరి సని | నిద || సాస | నిద | పమ || పదప | మగ | రిస .

వొ . పు పై . బడి యున్న విడె నడ లే . క తా . త్రిలు

రి మ ప | ని | దప || మపమ | మగ | రిస || రి + ||

చు . న్న వా డను న . న్ను దయ గను . + ||

చరణం:

, + గరి | మా | పా || నిధ దా | సా సా || , + సరి | గరి సా || ని , |

, + కా . రు ణ్య ని . ధి వై సు , + నా . ర . క్ష || కా ,

దా | పా || , + పద | ప | మగా | రిరీ | రిమ | పద | పా , | , , | , , ||

నీ గ || , + శ్రీ . ర . ర క్తము చింద . ఉ . . | . . | . . ||

, , , | , , | , , ||

. . . . . . . ||

ప దీ ప , మ గ , రి స , రి మ ప , ని దీ , ప మ ॥ ప ని ద , సా , ప స ॥
భూ . రి ద య తో . న . న్ను నా . ద రి చే . ర ర మ్మని

రి గ రి , స ని , ని ద ॥ సా స , ని దీ , ప మ ॥ ప దీ ప , మ గ , రి స ॥
పి లు చు ట యు ని . ప్యా ర జా పు నీ . ప్రే . మ యిది మరి

రి మ ప , నీ , దీ ప ॥ ప మ ప , మ గ , రి స ॥ రి + ॥
వే . రె వే తువు లే . దు నా . యెడ ॥ . + ॥

౯. పల్లవి స్వరాలనే చరణం కూడ కలిగి ఉండడం

ఉదా: బేహాగ్ రాగంలోని 'ఇదిగో సాకే భాస్కరుడు'

పల్లవి:

సా గా మా ॥ పా మా పా ॥ మా మా గా , గా , గా ॥
ఇ ది గో ॥ సా . కే భా . స్క రుం డు

రీ రీ రీ ॥ గా మా గా ॥ రీ రీ రీ , సా , సా ॥
ఉ ద య ॥ మం . దె స తని నీ తి

గా మా పా ॥ దా నీ దా ॥ పా మా పా , గా మా గా
హృ ద య క మ ల ము న ను నిల చి

గా మా పా ॥ నీ , నీ ॥ నీ సా సా ॥ నీ దా పా ,
మ డి త మెం గ జాం . బు ల జా పె

పా దా నీ ॥ దా పా మా ॥ గా మా గా రీ రీ సా ॥
స ద మ ॥ ల క్ష్మి . సం . బు . నొసగె ॥

చరణం:

సా గా మం ॥ పా మం* పా ॥ మం* మం గా , గా గా గా ॥

ఏ వ ని జ్ఞా . న మ హి మ వి భ వ

రి ని రి ॥ గా మం గా ॥ రి ని రి ॥ సా , సా ॥

మె వ ని ॥ నీ . తి ॥ బ ల ప్ర ॥ హా , స ॥

గా మం పా ॥ దా నీ* దా ॥ పా మం పా ॥ గా మం గా ॥

మె వ ని మ ను ష రూ . ప మ . యె .

గా మం పా ॥ నీ ; నీ ॥ నీ సా సా ॥ నీ దా పా ॥

స వ ని ॥ నీ ; తి ॥ స . త్య ॥ వ . ర్తి

పా దా నీ* ॥ దా పా మం* ॥ గా మం గా ॥ రి ని సా ॥

ర వి ని మిం ను . తే . జ మూ . ర్తి ॥

ఇక రాగాలననుసరించి క్రైస్తవ కీర్తనలని అయిదు వర్గాలుగ విభజించవచ్చును. అవి.

1. రాగంలో ఏమాత్రం తేడా లేకుండ సమాన స్వరాలు కలిగి, కర్ణాటక సంగీతంలోని కీర్తనలతో సామ్యం ఉన్న క్రైస్తవ కీర్తనలు.
2. రాగ సంకరంతో ఉన్న కీర్తనలు.
3. శుద్ధ ప్రయోగాలుండీ కర్ణాటక సంగీతంలో దొరకని క్రైస్తవ కీర్తన రాగాలు.
4. నిర్దేశించిన రాగంతో కాక భిన్నరాగంతో పాడబడుతున్న క్రైస్తవ కీర్తనలు.
5. కర్ణాటక సంగీతంలోని కీర్తనలతో ఇంచుమించు సమాన పోలికలు ఉన్న క్రైస్తవ కీర్తనలు.

ఈ ఉయిదింటిలో మొదటి విభాగం ఉదాహరణ పూర్వకంగా వివరించబడగా, మిగిలిన నాలుగు విభాగాలు సవివరంగా పట్టిక రూపంలో ఇవ్వబడినాయి.

1. హైందవ, క్రైస్తవ సంకీర్తనలలో ఒకే రాగంతో పాడబడే కీర్తనలు :

I త్యాగయ్య కీర్తన: యదుకుల కాంభోజి రాగం - ఝంపెతాళం

"హెచ్చరికగా రార హే రామచంద్ర
హెచ్చరికగా రారా హే సుగుణసాంద్ర"...

(త్యా.కీ.I పు.200)

ఈ ఉత్సవ సంప్రదాయ కీర్తన బాణీలోనే క్రైస్తవ కీర్తనలు రెండు సుప్రచారాలు!

(i) యదుకుల కాంభోజి రాగం

"ఓ దేవ నేను నీ దాపున నుండెదన్ నీ దాపున నుండెదన్
నా దేవ నను లేపు నది సిల్వ శ్రమ లైనన్ నీ దాపుననుండు
నీ సేవకుని పాట"

1. బాలు సూరి లంగు నేడు భానుడు క్రుంకి మేటి చీకటి గ్రమ్మినన్
నేటి విశ్రాంతికి జోలు బండలైనన్ మంటి మంటికి, గలల
సూటిగా నినుం దలతు"

2. ఆకాశ మండల మార్గంబు నెప్పుడు నాకొప్పు నుండింపుము
నీ కుర్మినే నాకు నెకూరు నంతయు లోకేశ్వరా దూతలెవరి
నను బిలువ "

(ఆం.క్రై.గీ.నం.411)

11. యదుకుల కాంభోజి - త్రిపుట తాళం (ఉం.క్రై.గీ.నం. 440)

ప॥ తనువు నా దిదిగో గైకొనుమీ యేసు ప్రభువా నీ పనికి బ్రతిష్ఠింపుమీ
దినములు క్షణములు దీసికొని యవి నీదు వినతిన్ బ్రవహింపఁ
జేయుము శక్తి నీయుమా॥

1. ఘనమైన నీ ప్రేమ కారణంబున నిన్నే పని చేయఁ జేతులివిగో
యనయంబు నీ విషయమై సాగుఁగాఁ జురుకుదనముతోఁ
బరుగెత్త వినయ పాదము లివిగో ॥

ఈ కీర్తన స్వరసహితంగా -

, + సరి । గా । గస ॥ రిగా । గా । గరి ॥ , + రిమ - పా । దప ॥ పమగ । గరి (రి

, + తను వు నా. దిది గో గై. , + కొను మీ యే. ప్రభు. వా. నీ.

, + సని । ధధ । సా ॥ రీ, । రిమ । పాదస ॥ దపమ । గరి । గస ॥

, + పని । కి . బ్ర ॥ తి, ష్ఠిం . ను.. మీ... । ... । ... ॥

అనుపల్లవి:

, + మగ । పాదా । సనిప । దా । సా ॥ , + పద । సా । సని ॥ నిసీ । దా । పా ॥

, + దిన ములు క్షణా . ము లు ॥ , + దీ. సి కొని యవి నీదు

, + మమ । మా । పప ॥ మపా । మప । దా ॥ పదస । పా । పమ ॥ దపమ

, + విన తిన్ బ్రవ హిం. ప . జే యుమ. శ క్తి . నీ . .

మగ । గరి । స + ॥

యు.. । మా. । . + ॥

చరణం:

, + సరి । గా । గస ॥ రిగా । గా । గరి ॥ , + రిమ । పా । దప ॥ పమగ । గరి । రీ

, + ఘన మై న . నీ . ప్రే మ . ॥ , + కా . ర ణం బున . నీ . కై

, + సనీ । పధ । సా ॥ రీ , । రిమ । పాదస ॥ దపమ । గరి । గస ॥

, + పని । చే . య నై , తు . తి . . వి . . గో . . . ॥

, + మగ । పా । దా ॥ సనీప । దద । సా ॥ , + పద । సా । సని । నిసా । దద । పా

, + యన యం బు నీ . . వి ష యు , + మై . సా గ . సుగా జురుకు [?]

, + మమ । మా । పప ॥ మపా । మప । దా ॥ పదస । పా । పమ ॥ దపమ । మగగరి

, + దస । మ । లో ॥ బరు గె . క్రొ విసయ పాదము లివి . గో . . . ।

సా + '

. + ॥

II భద్రాచల రామదాసు కాంభోజి రాగంలో వ్రాసిన -

"ఇక్ష్వాకు కుల తిలక యికనైన పలుకవె రామచంద్రా నన్ను
రక్షింప కున్నను రక్షకు లెవరింక రామచంద్రా"

చ. చుట్టు ప్రాకారములు సొంపుగ చెయిస్తి రామచంద్రా
ఆ ప్రాకారమునకు పట్టె పదివేల వరహాలు రామచంద్రా"
(రా.కీ.పు. 247)

ఇదే బాణీలో, రాగంలో క్రైస్తవ కీర్తన స్వరయుక్తంగా ఈయబడినది-

---

1. రాగవరుసలతో కొన్ని ఆం.క్రై.కీ. -పు. 86

కాంభోజి రాగం: "అన్ని కాలంబులనున్న యెహోవా నిన్నెన్నతరంబ యెంకన్నతండ్రి
వన్నెకెక్కిన మోక్షవాసాళి సన్నుతులున్నతమై యుండ మున్నె నీకు."

1. నిన్ను బ్రకటనసేయ నిఖిల లోకములను బన్నుగ జేసిన బలుడవీవె
యున్న లోకంబుల నెడుగక కరుణాసంపన్నతతో నేలు ప్రభుడవీవె
అన్ని జీవులసెలిగి యాహారమిచ్చును మున్న సర్వజ్ఞుండవు నీవె
యెన్న శక్యముగాక యున్న లక్షణముల సన్నుతింపుటకునే ఖలుడా.

పల్లవి: (ఉం.క్రై.గీ.నెం. 1.)

, + దా-సాసా " నీ, - దాదా " , పా- దా పద " నీ, - దా పా "
, + అ - న్నికా లం, - బుల , ను న్నయె. హో, వా ని
, పా-దాదా " పదా-దమగా " , పద - సనిపా " దసా-సదసా "
, న్నె న్నత రం . బ . . , యెం. . . . కన్న తం.డ్రి"

అనుపల్లవి:

, + దా- సారి " గసా-గారి " , సా- రి, గసా " సనీ-దాపా "
, + వ న్నెకె క్కిన మోక్ష , వా సా, . ళి స. న్నుతు
, పద -దరిసా " సనీ దాపా " , పద -మగా " , పదా సదసా
, లు. న్న. త మై. యుండ " , ము. న్నెనీ , కు . . . "

చరణం:

, + దా-సా ససస " నినీ-దాదా " , పప -దా పద " ని నీ-దాపా "
, + ని - న్నుబ్రక టన సేయ , నిఖి ల లో. క ము లను
, పా- దాదా " పదా- దమగా " , పద- సనిపా " దసా-సదసా
, బ - న్నుగ జే. సి . న , బ. లు . డ వీ. వె . .

, దా - సాసా ॥ నీ, - దాదా ॥ , పప - దాపద ॥ నిని - దాపా ॥

, యు న్న లో కం, బు ల , ను డు గ క . క రు ణా సం

ప పా - దాదా ॥ ప దా - ద మ గా ॥ , పద - స ని పా ॥ దసా . సదసా

ప న్న త తో నే . లు . . , ప్ర. భు. రం వి. వె . . ॥

, దా - సాసా ॥ నిని - దదదా ॥ , పా - దా ప ద ॥ నీ , - దాపా ॥

, అ న్ని శో వుల నె రి గి , యు హా ర . మి, న్పు ను.

, పా దాదా ॥ ప దా - దమగా ॥ , పద - సని పా - దసా - సదసా

, ను న్న స ర్వా . జ్ఞుండ . , వృ. నీ . . వె . . . .

, దా - సారి ॥ గ గా , గా రి ॥ , సా - రిగ సా ॥ సనీ - దాపా ॥ , పద - దరిసా

, యె న్నగ న్నమ గా క , యు - న్న, ల ॥ క్షణా - ముల ॥ , స - న్నుతిం

సనీ - దాపా ॥ , పద - మగా ॥ దదా - సదసా ॥[2]

చు ట ను . , నే . జా లు దు . నా . . ॥

కాంభోజి రాగంలోని " రామాభిరామ గుణధామ రామకథాసుధామధురి

సామాన్యమా రాముని కనతి దూరమే తేరు డిగివచ్చి

సౌమిత్రి రవిసుతులు జయశ్రీనయులు స్వామి"

ఇవ్వి అధ్యాత్మ రామాయణ కీర్తన రాగమాలికలు కూడ ఈ 'అన్నికాలంబుల' కీర్తనలా ఉన్నాయి.

---

2. రాగవరుసలతో కొన్ని సం.కై.కీ. - పు. [illegible]

III ఘనం శీనయ్య జావళి - కురంజి రాగం

"శివ దీక్షా పరురాలనురా - శీలవెంతయైన నే విడువజాలనురా॥

1. శివ శివ గురు సాక్షి మీరనురా
శ్రీ వైష్ణవుడంటే చేరనురా, నే॥

2. వడిగ వచ్చి మరము జారవకురా
శివార్చన వేళ తలుపు తెరవకురా
నా మడుగు కాని చీర చెరగు తీయకురా
మాటిమాటికి నోరు మూయకురా॥

సుప్రసిద్ధమైన ఈ జావళి శృంగార భక్తి ప్రపూరితమయింది. ఇదే రాగంలో క్రైస్తవ కీర్తనను చెట్టి భానుమూర్తి కవి రచించాడు. ఈ కీర్తన క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమయినది. క్రీస్తును సిలువ వేసే సందర్భాన్ని పురస్కరించుకొని వ్రాయబడిన ఈ కీర్తన భక్తుడికి ఎంతో ఊరటని కలిగించేదిగా ఉంటుంది.

కురంజి రాగం - ఆదితాళం

"సిలువే నా శరణాయెనురా - నా సిలువే నా శరణాయెనురా
సిలువ యందే ముక్తి బలముం జూచితిరా॥

1. సిలువను వ్రాలి యేసు పలికిన పలుకులందు విలువలేని
ప్రేమామృతము గ్రోలితిరా॥

2. సిలువను జూచు కొలది శిలసమానమైన మనసు
నలిగి కరిగి నీరగుచున్నదిరా॥ (ఆం.క్రై.కీ.సం. 198)

పల్లవి :

1. ;+ సరిసా ; - సరిగమగరి - సరి । నీ - సని సారిస । గమగరి సా - గరి ॥

;+ సిలువే ; నా . . . . . . . . శరణా . . యే . సు . రా జా . ॥

2. సని + సరిసా ; సరిగమపా - గరి । సని - సని సారిస

. . + సిలువే ; నా . . . . . . . . . శరణా . .

గమగరిసా - గరి ॥ సని + సనీ సగరిగా ; గాగా

యే . సు . రా జా . . . + సిలువయుండె ; ముక్తి

; , రిగా మపా । గమపా - గమగరి

, , బలము జూ చి . తి రా . జా .

3. సని + సరిసా ; - సరిగమపా - గరి । సని సనిసారిస । గమగరిసా ;

. . + సిలువే ; నా . . . . . . . . . శరణా . . యే . సు . రా ;

చరణం :

1. ;+ మపా మగా - మాపా దాపా । ; మగా మపా । గమపా - గమగరి

;+ సిలువను వ్రాలియేసు ; పలికిన పలు . కు . లం .

సని + సనీ సగరిగా ; గాగా । ; రిగా మపా గమపా గమగరి ॥ సని +

డు . + విలువలే . ని ; ప్రేమం ; వ్యుతమంగ్రాలి . తి రా . జా . ॥ . . +

IV బిలహరి రాగంలోని స్వరజతి "రారవేణు గోపాబాల రాజిత సద్గుణ జయశీల - సారసాక్ష నెర వేమి మరు బాధకోర్వలేరా", సుప్రసిద్ధమయినది. ఈ స్వరజతి స్వరాలతోనే మల్లెలదావీదు కవి వ్రాసిన కీర్తన క్రైస్తవులు అత్యంతప్రీతితో పాడుకుంటారు.

ఓ ప్రభుండా నిన్ నుతింతుమన్నావము వినయముతోడ
మాప్రభుండ వంటు నిన్ను మనక వేమొప్పుకొందు॥

3. పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ సేనల దేవా
ధరపరలోకంబులు నీ వరమహిమముతో నొప్పునటంచు॥

౪. మా మహా జనకా నిను మన్నుడౌ పుత్రున్ బహుప్రేమగల
మా పరిశుద్ధాత్మను ప్రీతితో సంఘము భువి నొప్పుకొనున్॥

౫. నీవే క్రీస్తురాజవు నిత్యకుమారుడవు నీవిలలో మనవులను
గావగ బూనినయపుడు పావన కన్యా గర్భంబున బుట్టుడు
బహుదీనంబునకే యొప్పు శ్రమ సాధించి పక్షనులకు దివి దెరచితివే॥

సా, రి గా పా దా సా నీ దా పా ద ప మ గ రిస రిసనిదసా,
ఓ. ప్ర భుం డా నిన్ ను తిం తు ను న్నా. ము. విన యము తో. డ.

సా రి గా పా మ, గ పా దా రీ, స నీ దా పా, మ గా రి
మా ప్రభుం డ వం. టు ని న్ను మం. న క వే మొ ప్పు కొందు

ప ప ప రి రీ, , గ ప మ గ గా, , గ ప మ గ రిస రిగరి ససా, ,
ప రి శు ద్ధ · · ప రి శుద్ధ · · · పరిశు ద్ధ సే. న. ల దే. వా.

సా, రి గా గగ గా, , , రిగ పా, పప పా పా, , , దపసా, ససససస
మా. మ హా జన కా. . . . నిను మం. న్నుడౌ పుత్రున్. . . బహుప్రే. మగలమా

ఇవి కొన్ని ఉదాహరణాలు మాత్రమే. హైందవ, క్రైస్తవ కీర్తనలలో ఇలా సమాన రాగాలు కలిగి సామ్యం కలిగిన మరిన్నిటి వివరణ పట్టికా రూపంగా ఈయబడినది.

## VI ఏకరీతిగా పాడబడుతున్న హైందవ క్రైస్తవ సంకీర్తనలు

| వరుస సంఖ్య | కర్ణాటక సంగీత కీర్తన, రచయిత | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.గీ. నెంబరు | రచయిత | రాగం |
|---|---|---|---|---|
| 1. | "ఎంతని నే వర్ణింతును శబరీ" - త్యాగయ్య | "ఆత్మ నడుపు సత్యము లేనికి" - 239 | తుం. కోర్నేలియస్ | ముఖారి |
| 2. | "భవనుత నా హృదయమున" - త్యాగయ్య | "వద్దు మనస బుద్ధి కురుచ పెద్దలు" - 473 | పురుషోత్తము చౌధరి | మోహన |
| 3. | "ఇక్ష్వాకు కుల తిలక ఇకనైన" - రామదాసు | "నీ సమాధానము దాసునికెప్పుడు" - 128 | స. పార్శ్వనాథం | కాంభోజి |
| 4. | "క్షీరసాగర(శయన)విహార" - త్యాగయ్య | "శరణు నా యేసు ప్రభువా నీవెగా" - 322 | మిక్కిలి సమూయేలు | ఆనంద భైరవి |
| 5. | "హెచ్చరికగా రార హే రామచంద్ర" - త్యాగయ్య | "త్రాహి మాం క్రీస్తు నాథ దయ" - 313 | పురుషోత్తము చౌధరి | యదుకులకాంభోజి |
| 6. | "విన్నపాలు వినవలె వింత వింతలు" - అన్నమయ్య | "మేలుకొనరో మీ మనంబుల మేలుకొను" - 41 | మిక్కిలి సమూయేలు | బిలహరి |
| 7. | "నీవల్ల గుణదోషమేమి" - త్యాగయ్య | "శ్రీ వినోద దాయకంబు దేవుని" - 257 | కు. సమూయేలు | కాపి |
| 8. | "జగదోద్ధారణ" - పురందరదాసు | "చూడరే సిలువను వ్రేలెడు" - 193 | బంగేలు అబ్రాహాము | హిందుస్థానీ కాపి |
| 9. | "శ్రీ బాలగోపాల ముద్దురో" - నారాయణతీర్థులు | "నీవే యని నమ్మినాను యేసు నాకు" - 145 | మం. దేవదాసు | మోహన |
| 10. | "తారక మంత్రము కోరిన" - రామదాసు | "అల్లరి మనసును కల్లని" [1] | ఎం. బ్రాస్‌వార | ధన్యాసి |

| వరుస సంఖ్య | కర్ణాటక సంగీత కీర్తన , రచయిత | క్రైస్తవ కీర్తన , ఆం.క్రై.కీ. నెంబరు | రచయిత | రాగం |
|---|---|---|---|---|
| 11. | "స్వామి నన్ను రక్షింపవేమి" - రామదాసు | "జడియకుము నేనె యున్నానని": 404 | బేతాళ ఖాన్ | ముఖారి |
| 12. | "ననుబ్రోవమని చెప్పవే సీతమ్మ" - రామదాసు | "నాకెంత ప్రోత్సాహ సందంబులే": 348 | ముం. దేవదాసు | కల్యాణి |
| 13. | "జో అచ్యుతానంద జో జో ముకుందా" | "లాలి లాలి లాలి లాలమ్మ లాలి" - 122 | టి. స్టీఫెన్ | మధ్యమావతి |
| 14. | "ఘల్లు ఘల్లున కాళ్ళగజ్జెలు మ్రోగంగ" | "కండి కొని యున్నాము సంఘపుత్రులే": 18 | పులిపాక జగన్నాథం | సురటి |
| 15. | "కొనియండ దరవేసి నిన్ను శ్రీరామ" | "కొనియండ దరము నిన్ను కోమలహస్త": 108 | పంతగాని పరదేశి | కమాసు |
| 16. | "రామజోగి మందు కొనరే" - రామదాసు | "యేసు నామమెంతో మధురంబో": ② | ఎస్. సుబ్రహ్మణ్యం | |
| 17. | "రాముని కనుగానవే మనసా" | "దాసుల ప్రార్థన దప్పక వినుసెడు": 373 | పురుషోత్తము చౌధరి | నాగస్వరావళి |
| 18. | "శాంతము లేక సౌఖ్యము లేదు" | "కలువరి మెట్టపై కలవర మెట్టిదో": 201 | చెట్టి భానుమూర్తి | శ్యామ |

① 'భక్త సంగీతము' లోని II భాగం లోనిది - 1930 ముద్రణ - పు. 48, 49

② వివేకవతి లో ప్రచురించబడిన కీర్తన - జులై 1954 ప్రచురణ.

## VII నిర్దేశించిన రాగసంచారంలో పాడబడుతున్న క్రైస్తవకీర్తనలు

| వరుస సంఖ్య | కర్ణాటక సంగీతకీర్తన, రచయిత | క్రైస్తవకీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | రచయిత | రాగం |
|---|---|---|---|---|
| 1. | a. 'ఆరగింపవే పాలారగింపవే' - త్యాగయ్య<br>b. 'అంబ నాదు విన్నపము' - " | 'మంగళమే యేసునకు మనుజావతారునకు' 73 | పురుషోత్తమ చౌధరి | తోడి |
| 2. | a. 'రక్షింపుదారవని నమ్మితి' - త్యాగయ్య<br>b. 'ఎవరు దూషించిన నేమి' - రామదాసు | 'యేసునాథకథాసుధారసమిదిగో' - 299 | పురుషోత్తమ చౌధరి | బిలహరి |
| 3. | a. 'రామ దయజూడవే భద్రాచల' - రామదాసు<br>b. 'దేవీ మీనాక్షి ముదం దేహి' - ముత్తుస్వామి | 'పరిశుద్ధాత్మను గోరుము జీవము' - 243 | జేతాళబాన్ | కల్యాణి |
| 4. | a. 'రామునివారము మాకేమి' - రామదాసు<br>b. 'భారములన్నిటికి నీవే' - "<br>c. 'పలుకే బంగారమాయెను' - "<br>d. 'రామ నీచేనేమి కాదురా' - "<br>e. 'నీ మది చల్లగ' - త్యాగయ్య | 'యేసు నామమే పావనము' - 138<br>'ఘన భవదుప కృతులను మరచి' - 68 | పురుషోత్తమ చౌధరి<br>మిక్కిలి సముయేలు | ఆనంద భైరవి |

| వరుస సంఖ్య | కర్ణాటక సంగీత కీర్తన, రచయిత | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | రచయిత | రాగం |
|---|---|---|---|---|
| 5. | 'సీతాపతే నా మనసున' - త్యాగయ్య | 'చూచుచున్నాడు నీ వైపు మాప్రియ' - 11 | పురిపాటి జగన్నాథం | ఖమాస్ |
| 6. | 'సీతారామస్వామి నన్ను' - రామదాసు | 'ఆనందమున ముక్తి యేసునామ మందిరము' - 347 | పురుషోత్తము చౌధరి | సురటి |
| 7. | a. 'సరసన పాలింపు సరియెవరు' - త్యాగయ్య<br>b. 'రాముని మరువకవే ఓ మనసా' - " | 'దేవా దివ్యానంత ప్రభావా మాం పాహి' - 4 | " " | కేదారగౌళ |
| 8. | a. 'తులసీ జగజ్జననీ దురితా' - త్యాగయ్య<br>b. 'ప్రత్యక్షముగ నను నీవేళ' - రామదాసు | 'నా కేమి కొదువ నాథుండుండ' - 14 | ముంగమూరి దేవదాసు | సావేరి |
| 9. | a. 'ముచ్చటైన నాడ వేమిరా' - రామదాసు<br>b. 'ఏ దేశమందుండువారు' - " | 'దేవా నీ సువులను దెచ్చితివి నీవు' - 272 | పురిపాటి జగన్నాథం | నాథనామక్రియ |
| 10. | a. 'ఎందుకు పెద్దలవలె బుద్ధి ఇయ్యవు' - త్యాగయ్య<br>b. 'ఎదుట నిలిచితే నీదు సొమ్ము' - "<br>c. 'స్వర రాగ సుధారసం' - " | 'యెహోవ నా మొఱ ఆలించెను తన' - 16 | పురుషోత్తము చౌధరి | శంకరాభరణం |

| వరుస సంఖ్య | కర్ణాటక సంగీత కీర్తన, రచయిత | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | రచయిత | రాగం |
| --- | --- | --- | --- | --- |
| 11. | a. 'రామునిసమాన మెవరురా' - త్యాగయ్య<br>b. 'ప్రక్కల నిలబడి కొలిచెదరో' - "<br>c. 'చక్కని రాజమార్గము' - " | 'దేవుడిచ్చిన దివ్యవాక్యమిదే నమ్మవె' - [illegible] | పురుషోత్తము చౌధరి | ఖరహరప్రియ |
| 12. | a. 'శివ శివ శివయన రాదా' - త్యాగయ్య<br>b. 'బాధల నణచు తాన రాదు' - " | 'దాసుల ప్రార్థన దప్పక యొసగెదు' - 373 | పురుషోత్తము చౌధరి | పంతువరాళి |
| 13. | a. 'బ్రహ్మకడిగిన పాదము' - అన్నమయ్య<br>b. 'ఏమందునే ముద్దు బాలకృష్ణుని సుబ్బరాయ'<br>c. 'రాముని సకల సుగుణాభి రాముని' - అజ్ఞాత | 'ఉన్నపాటున వచ్చు చున్నాను నీపాద' - 315 | పురుషోత్తము చౌధరి | ముఖారి |
| 14. | a. 'సుజన జీవన రామసుగుణ' - త్యాగయ్య<br>b. 'సీతాపతే నా మనసున' - "<br>c. 'వందనము రఘునాయక' - రామదాసు | 'కొనియాడ దరమే నిన్ను కోమల హృదయ' - 108 | పంతగాని పరదేశి | కమాసు |

| వరుస సంఖ్య | కర్ణాటక సంగీత కీర్తన, రచయిత | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబర్ | రచయిత | రాగం |
|---|---|---|---|---|
| 15. | a. 'పంచదార మిశ్రిత పాలింతు' - త్యాగయ్య<br>b. 'కనుగొంటి శ్రీరాముని' - " | 'జీవితో దైయున్న ఖాలు యేసు' - 413 | పులిపాక జగన్నాథం | బిలహరి |
| 16. | a. 'నేనెందు వెదకుదురా' - త్యాగయ్య<br>b. 'ఇంతికి తే వాడు ఇగితే' - క్షేత్రయ్య | 'నన్ను గన్నయ్యా రావె నా యేసు' - 377 | పురుషోత్తము చౌధరి | బేహాగ్<br>హుసేని |
| 17. | 'రామాయిక నన్ను బ్రోవరాదా' - త్యాగయ్య | 'నీ చరణములే నమ్మితి నమ్మితి' - 393 | పురుషోత్తము చౌధరి | సహాన |
| 18. | 'రామ నీ సమాన మెవరు' - త్యాగయ్య | 'దినదినమునకు దిక్కని వేసితె' - 402 | గొల్లపల్లి నతానియేలు | ఖరహరప్రియ |
| 19. | 'పాహిమాం శ్రీ రామయంటె' - రామదాసు | 'త్రాహిమాం క్రీస్తునాథ దయ జూడ' - 313 | పురుషోత్తము చౌధరి | యదుకులకాంభోజి |

VIII శుద్ధప్రయోగాలుండి కర్ణాటకసంగీతంలో ఉరకని రాగాల క్రైస్తవకీర్తనలు

| వరుస సంఖ్య | క్రైస్తవ కీర్తన , ఆం.క్రై.కీ. నెంబరు | రాగం | రచయిత |
|---|---|---|---|
| 1. | 'గీతములు పాడుడీ యేసునకు సంగీతములుపాడుడీ' - 115 | భైరవి | మురారి దావీదు |
| 2. | 'హృదయమనెడి తలుపునొద్ద యేసునాథుండునిలచి' - 310 | భైరవి | పులిపాక జగన్నాథం |
| 3. | 'ఏ పాపమెఱుగని యో పావనమూర్తి పాపవిమోచకుండ' - 186 | నాదనామక్రియ | యర్నాటి శెట్టి దావీదు |
| 4. | 'ఎంతో వింత ఎంతో చింత యేసునాథు మరణమంత' - 191 | శోకవరాళి | — |
| 5. | 'యేసునీ నామంమృతము మాకెంత రుచియయ్యెదేవ' - 140 | కాంభోజి | యెూసేపు దానియేలు |
| 6. | 'యేసునన్ను ప్రేమించినావు పాపినైననన్ను ప్రేమించి' - 171 | ముఖారి | బేతాళ జాన్ |
| 7. | 'ఖడియకుమునే నేయున్నానని పడునెవరు వాక్రుచ్చిన' - 404 | ముఖారి | బేతాళ జాన్ |
| 8. | 'మనసానందము బొందుటకన్నను మరియే భాగ్యము' - 489 | సౌరాష్ట్ర | పురుషోత్తము చౌధరి |
| 9. | 'మనస యేసు మరణబాధ లెనసి పాడవేతున నెనరు' - 180 | గాంధారి | మిక్కిలి సమూయేలు |
| 10. | 'సర్వశక్తుని స్తోత్రగానము సల్పరే జగమెల్లనునిర్వహించును' - 8 | బిలహరి | మిక్కిలి సమూయేలు |
| 11. | 'మంగళము క్రీస్తునకు మహితశుభ వార్తునకు మంగళము' - 559 | ముఖారి | బేతాళ జాన్ |

## IX నిర్దేశించిన రాగంలో కాక భిన్నరాగంలో పాడబడుతున్న క్రైస్తవకీర్తనలు

| వరుస సంఖ్య | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | నిర్దేశించినరాగం | పాడబడుతున్నరాగం, మూర్ఛన |
|---|---|---|---|
| 1. | 'ఈలాంటిదా యేసుప్రేమ సన్నుతుల నాడక' - 168<br>తనదు జాలి చూపినదా" | ఆనంద భైరవి | 'బలహంస' - 28నెం. హరికాంభోజి రాగజన్యం<br>స రి మ ప ద స<br>స ని ద ప మ రి మ గ స |
| 2. | 'ఎఱిగి యెఱిగి చెడిపోతివి మనసా ఇక<br>నా కెవ్వరు చెప్పుమం దురితంబిది సత్యం<br>తంబిదియని యెరుక పరకుగాన కేమిరయ్యో<br>- 319 | ధన్యాసి | నారాయణ గౌళ రాగం<br>స రి మ ప ని ద ని స<br>స ని ద ప మ గ రి గ రి స |
| 3. | "ఏ మర్త్యున్నము ప్రియులంరా క్రీస్తు మరణము<br>ప్రేమ చూడరే మనసార ఆ మహాత్ముడు మరణ<br>మగు రీతిగను గొన్న సామాన్యమగు వొక్క జనుని<br>చందముగాదు..." - 184 | పున్నాగతోడి | వేళావళి రాగం - గౌరీమనోహరి జన్యం<br>స రి గ మ ప ద స<br>స ని ద ప మ గ రి స |
| 4. | "యేసువంటి ప్రియ బంధుడు నాకొకని హాపరములలో<br>లేడన్న భాసురముగ నిజ భక్తుల కదియను భవ<br>గోచర మెప్పుడగు నన్ను" - 174 | ఆహిరి | నారాయణగౌళ రాగం<br>స రి మ ప ని ద ని స<br>స ని ద ప మ గ రి గ రి స |

| వరుస సంఖ్య | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | నిర్దేశించిన రాగం | పాడుతున్న రాగం, మూర్ఛన |
| --- | --- | --- | --- |
| ౫. | 'నిన్ను నేను విడువను దేవా నీవు నను దీవించు వరకు నిన్ను నమ్మిన వారలనెల్ల నీవు చక్కగ దీవించెదవు' - 381 | తోడి | ఖరహరప్రియ - 22 వెం. మేళకర్త. ఇందులో ప్రతిమధ్యమం పలుకుతోంది. "దా ని సా ని ద ప ద ప ద ని ద ప మ గ నీ వు న ను దీ విం చు... వ ర కు." ఇది ఖరహరప్రియ మెట్టు. |
| ౬. | 'నీవు నా దేవుండవై యున్నావు యేసునాథ నీవిల బ్రోవవే నన్ను గావవే' - 71 | ముఖారి | ఆనంద భైరవి రాగం<br>స గ రి గ మ ప ద ని స<br>స ని ద ప మ గ రి స<br>" ఆనంద భైరవి స్వర జతి పాటలున్నాయి.<br>ఉదా: (i) 'రావే మే మనవ వినవు తగవ'<br>(ii) " హిమాచల తనయ బ్రోచుటకిదె మూని' |
| ౭. | 'నా కేమి కొదువ నాథుడుండ శ్రీకరుండు దేవుడే నా శ్రేష్ఠ పాలకుడు నా యేసు రక్షకుడు' -14 | సావేరి | శంకరాభరణం<br>ని స రి మ గ రి స - అన్ని స్వరాల్లో సంచారం ఉండడం ఈ పాటలో విశేషం. |
| ౮. | 'యేసు నా మన్ననలను వేరెవరికి లేదా దోసములనెడబాపి పరమునివాసపదవి నొసగా' - 136 | యమునాకల్యాణి | బిలహరి రాగం - స రి గ ప ద స<br>స ని ద ప మ గ రి స |

| వరుస సంఖ్య | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | నిర్దేశించిన రాగం | పాడబడుతున్న రాగం - మూర్ఛన |
|---|---|---|---|
| 9. | 'నా కింత ప్రోత్సాహానందం బుట్ట గల్గుటకే కర్తఘన మైన హేతువై యుండు నాకుగల యున్నత కర్తమ్మా నాథుడును నేను మరియు' - 348 | కల్యాణి | బిలహరి రాగం. మధ్యమ శ్రుతిలో నడుస్తుంది. |
| 10. | 'యేసుక్రీస్తు మతస్థుడనగా నెవరికి మనుజే జగము లోపల వాసిగా శ్రీ (ప్రభు) యేసుదాసుడై పరమునందు నివాసులగుదురు' - 360 | శంకరాభరణం | ఖరహర ప్రియ రాగంలో పాడబడుతోంది. |
| 11. | 'కల్వరిగిరి చేరు మనసా సిల్వసరస' - 202 | సురటి | మిశ్రరాగం - సిలువపైన కూడు వాడేమి రాగ సాకో సురటి లాగే ఉన్నా, 'తరచి చూడుమీ' స మ గ మ ఆ గ రి స' అన్నపుడు కాపిరాగ ఛాయలు వినిపించడం ఇందులో విశేషం. సాధారణ, అంతర గాంధారాలు రెండూ పడుతున్నాయి. స రి మ ప నీ స / స ని ద ప మ గ ప మ రి స |
| 12. | 'వేడెద నాదగు వినతిని గైకొనవే జగదీశ ప్రభో నేడు ప్రతీక్షణామెడబాయక నా తోడ నుండవే ప్రభో' - 45 | నాథనామక్రియ | కాని ఏ రాగచ్ఛాయలు పట్టడం లేదు. |

| వరుస సంఖ్య | క్రైస్తవ కీర్తన, ఆం.క్రై.కీ. నెంబరు | నిర్దేశించిన రాగం | పాడబడుతున్న రాగం - మూర్ఛన |
|---|---|---|---|
| 13. | "దిక్కులేనివాడనౌ ప్రభో నీ యండ జేరి మ్రొక్క సేవ జేతునో ప్రభో మ్రొక్కి విన్నవించువారి యక్కరలను దీర్చు సత్యుడవు" - 316 | కేదారగౌళ | మిశ్ర రాగంలా పాడబడుతోంది. |
| 14. | "దేవ నీకు స్తోత్రము ఈ రాత్రి లేని వెలుగు జీవనమై కావుము నన్నిప్పుడు రాజుల రాజా (కావు రెక్కల నీడలో' - ౮౦ | మధ్యమావతి | మంజరి రాగం<br>స రి మ ప ద ని ద స<br>స ని ద ప మ గ రి స |
| 15. | "దేవా దివ్యానంత ప్రభావా మంపాహి ఘన యెహోవా స్థావర జంగమ సహిత నిఖిల" - 4 | కేదారగౌళ | కేదార రాగం<br>స మ గ మ ప ని స<br>స ని ప మ గ మ ద మ గ రి స |
| 16. | "రక్షకుండుదయించినాడట మన కొరకు పరమ రక్షకుండుదయించినాడట" - 112 | మధ్యమావతి | ఈ రాగచ్ఛాయ లేశమాత్రం పట్టడం లేదు. |
| 17. | "విజయగీతముల్ పాడరే క్రీస్తుకు జయవిజయ గీతముల్ పాడరే సృజన మంతటి మీద విజయ మిచ్చెడు దేవ నిజ కుమారుని నామమును హృద యములతో భజన జేయుచు నిత్యమును" - 77 | శహాన | యదుకుల కాంభోజి లా పాడబడుతోంది.<br>స రి మ ప ద స<br>స ని ద ప మ గ రి స |

x. నిర్దేశించిన రాగంతో భ్రమింపించు సమాన పోలికలున్న క్రైస్తవ కీర్తనలు

| వరుస సంఖ్య | క్రైస్తవ కీర్తన పల్లవి-ఉల్లేఖనం. | నిర్దేశించిన రాగం | పాడబడుతున్నరాగం | వివరణ |
| --- | --- | --- | --- | --- |
| 1. | "కూడి కొని యున్నాము సంఘ ప్రభో<br>కూడి కొని యున్నాము- తోడనుండెద<br>ననుచు నమ్మిన జోడుదగు నీ<br>పాద సన్నిధి" - 18 | సురటి | | సురటి స్వరాలు పలుకుతున్నాయి.<br>కాని సంగతులు మాత్రం<br>సురటివి కావు. |
| 2. | "దైవప్రేమ మనల నెపుడు<br>నిత్యముగ బంధించుగా- దివిని<br>భువిని జేన జనులను స్థిరముగ<br>కాపాడుగా" - 608 | తిలక్కామోద్ | బిలహరి | తిలక్కామోద్ మనోహర రాగం.<br>దీని మూర్ఛన -<br>స గ మ ప ని స<br>స ని ద ప మ గ రి స |

## XI ఆంధ్రక్రైస్తవకీర్తనలగ్రంథంలో ఉపయోగించబడిన రాగాలు - మూర్ఛనలు

| వరుస సంఖ్య | రాగం | మేళకర్త | మూర్ఛన - స్వరాలు | ఆం.క్రై.కీర్తన - నెంబరు |
|---|---|---|---|---|
| 1. | తోడి | 8 నెం. హనుమత్తోడి జన్యం | స రి గ మ ద ని స<br>స ని ద మ గ రి స | 'మంగళమే యేసునకు' - 73 |
| 2. | ధన్యాసి | " " | స గ మ ప ని స<br>స ని ద ప మ గ రి స | 'హాయన్నరాగదే ఓ యేసు' - 179 |
| 3. | ఆహిరి | " " | స రి స గ మ ప ద ని స<br>స ని దా ప మ గ రి స | 'యేసువంటి ప్రియబంధుడు' - 174 |
| 4. | అసావేరి | " " | స రి మ ప ద స<br>స ని స ప ద మ ప రి గ రి స | 'ఓ యంధకారంపు రేయిలో' - 178 |
| 5. | సింధుభైరవి | 10 నెం. నాటకప్రియరాగజన్యం | స రి గ మ ప ని<br>ద మ ప గ రి స ని | 'దేవుని గ్రంథము దినదినము' - 253 |

| [illegible] | రాగం | మేళకర్త | మూర్ఛన - స్వరాలు | ఆం.క్రై.కీర్తన - నెంబరు |
|---|---|---|---|---|
| 6. | మారువ | 15 నెం. మాయామాళవగౌళ రాగ జన్యం. | స గ మ ప స<br>స ని ద మ ప మ గ రి స | 'విజయంబు విజయంబు' - 216 |
| 7. | సావేరి | " " | స రి మ ప ద స<br>స ని ద ప మ గ రి స | 'నాకేమి కొదువ నాథుడుండ' - 14 |
| 8. | సౌరాష్ట్ర | " " | స రి గ మ ప ద ని స<br>స ని దా ప మ గ రి స | 'విశ్వాసముతో వేడెడివారికి' - 214 |
| 9. | నాధనామక్రియ | " " | స రి గ మ ప ద ని<br>ని ద ప మ గ రి స ని ప | 'ఏ ముఖంబు తోడ వత్తు యేసు' - 324 |
| 10. | భైరవి | 20 నెం. నఠభైరవి రాగ జన్యం | స రి గ మ ప ద ని స<br>స ని ద ప మ గ రి స | 'హృదయమనెడు తలుపునొద్ద' - 310 |
| 11. | ఆనంద భైరవి | " " | స గ రి గ మ ప ద ప ని స | 'ఓ మంతురాడి బోదు నాయనలు' [illegible] |

| వరుస సంఖ్య | రాగం | మేళకర్త | మూర్ఛన - స్వరాలు | ఆం.క్రై. కీర్తన, నెంబరు |
|---|---|---|---|---|
| 12. | కానడ | 22 వ. ఖరహరప్రియ రాగ జన్యం. | గ రి స రి గ మ ప మ ద ని స<br>స ని ప ద ప మ గా మ రి స | 'నమో యేసునాథా, నాథునమో' - 88 |
| 13. | కాపి | " " | స రి గా మ రి ప మ ప ద ని స<br>స ని ద ప మ గ రి స | 'శ్రీవినోదదాయకంబుదేవుని' - ౨౬౭ |
| 14. | శ్రీరాగం | " " | స రి మ ప ని స<br>స ని ప ద ని ప మ రి గా రి స | 'వరనామమే శరణము శరణము' - 141 |
| 15. | ముఖారి | " " | స రి మ ప ద ని ద స<br>స ని ద ప మ గ రి స | 'నీవు నాదేవుండవై యున్నావు' - 71 |
| 16. | హుసేని | " " | స రి గ మ ప ని ద మ ప ని ద ని స<br>స ని ద ప మ గ రి స | 'నన్ను గన్నయ్య రావే నాయేసు' - 377 |
| 17. | మధ్యమావతి | " " | స రి మ ప ని స<br>స ని ప మ రి గ స | 'ఇకనేమి గతియున్నది మనవు' - ౨౮౯ |
| | [illegible] | | స రి గ మ ప ద ని స | |

| వరుస సంఖ్య | రాగం | మేళకర్త | మూర్ఛన - స్వరాలు | క్రైస్తవ కీర్తన, నెంబరు |
|---|---|---|---|---|
| 27. | శంకరాభరణం | 29 వెం. ధీరశంకరాభరణ రాగ జన్యం | స రి గ మ ప ద ని స<br>స ని ద ప మ గ రి స | 'యెహోవా నామము ఆర్భటించెను' - 16 |
| 28. | కేదార | " " | స మ గ మ ప ని స<br>స ని ప మ గ మ ద మ గ రి స | 'చెంత భుజియింపు రా విందు' - 280 |
| 29. | బ్యాగు | " " | స గ మ ప ని ద ని స<br>స ని ద ప మ గ రి స | 'ఇశ్రాయేలీయుల దేవుండే' - 123 |
| 30. | దేవగాంధారి | " " | స రి గ రి మ ప ద ని స<br>స ని ద ప మ గ రి స | 'మనస యేసు మరణ బాధ' - 180 |
| 31. | బిలహరి | " " | స రి గ ప ద స<br>స ని ద ప మ గ రి స | 'మంగళము బాడరే క్రైస్తవులు' - 72 |
| 32. | అఠాణా | " " | స రి మ ప ని స<br>స ని ద ప మ గ రి స | 'యేసుడు రాగనే చేసిన' - 338 |
| 33. | ఆరభి | " " | స రి మ ప ద స<br>స ని ద ప మ గ రి స | |
| 34. | నవరోజు | " " | ప ద ని స రి గ మ ప<br>మ గ రి స ని ధ ప | 'శాంతిగల యెహోవా స్తుతి' - 5 |

క్రైస్తవ అనువాద సంకీర్తనలు

పాశ్చాత్య సంగీత ప్రభావం

మనస్సుకు ఏకాగ్రతను ప్రసాదించి, ఆహ్లాదాన్ని కలిగించేది సంగీతం. అది విశ్వజనీనమైనది. దానికి దేశ, భాషాది అవధులు లేవు. మహారంజకత్వ గుణం చేత "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసః ఫణిః" అని పొగడబడింది. ఈ హేతువు చేత ప్రతి జాతి సంగీతాన్ని మతప్రచార సాధనంగ ఆదినుంచి ఉపయోగించుకుంటున్నారు. మొదటినుంచి మతానికి, ప్రజానీకానికి, మనిషికీ, మనసుకి, భక్తుడికి, భగవంతునికి మధ్య ఒక వారధిని నిర్మించింది సంకీర్తనం.

"ప్రపంచమతాలన్నింటికీ ఆధారభూతం సంగీతం. ఆచారవ్యవహారాల ఆధ్యాత్మిక చింతనకు ఆలవాలం సంగీతం. సంగీతానికి నాదం ప్రధానం. సాహిత్యానికి అర్థం ప్రధానం. ఈ సంగీతసాహిత్యాల సంగమమే సంకీర్తనం. పాటలో అంతర్లీనమైన ఈ రెండుగుణాలే మనస్సును రంజింప జేస్తాయి. సంగీతం సత్యస్వరూపసాక్షాత్కారానికి సాధనం. నాదోపాసనతో చిదానందరూపాన్ని దర్శించడం దీని ప్రత్యేక గుణం. ప్రపంచంలోని మతాలన్నిటికీ ఈ మౌలికసత్యం వర్తిస్తుంది"[1] వివిధదేశాల విభిన్నభాషల క్రైస్తవసంకీర్తనలో సత్యాన్ని వెల్లడిస్తాయి.

హీబ్రూసంకీర్తనలు - పరిచయం :

అనాదినుంచి అద్యతన కాలం వరకు మతానికి, సంకీర్తనకు, విడదీయరాని అవినాభావ సంబంధం కనిపిస్తుంది. క్రీ.పూ. 1445-1405 కాలంలో రచింపబడిన బైబిలుగ్రంథంలోని "నిర్గమకాండము" అన్న

---

1. ఎండ్లూరి సుధాకర్ - క్రైస్తవభక్తిగీతాలు తీరుతెన్నులు - నిబంధన - సెప్టెం. 99 - పు.17

ప్రస్థానంలో మొట్టమొదటి సంకీర్తనం గ్రంథస్థమైనది. ఫరోరాజు, అతని చతురంగ బలాలు డేగల్లా ఇశ్రాయేలు ప్రజల్ని తరుముకొని వస్తున్నపుడు ప్రాణసంకటమైన ఎర్రసముద్రం ఎదుటనున్నపుడు అడకత్తెరలోని పోక చెక్కల గతి, ముక్కచెక్కలమవుతామని ఇశ్రాయేలీయులు తల్లడిల్లగా, భగవంతుని దయవలన ఎర్రసముద్రం రెండుగా చీలి, సురక్షితంగ ఆవలి గట్టు చేరి, తరుముకు వస్తున్న ఫరో సైన్యం నీటగలిసినపుడు, మోషే (Moses) అతనితోనున్నవారంతా ఉత్సాహంతో దేవుని స్తుతించారు.

“అప్పుడు మోషేయు ఇశ్రాయేలీయులును యెహోవాను గూర్చి యీకీర్తన పాడిరి-

యెహోవాను గూర్చి గానము చేసెదను
ఆయన మిగుల అతిశయించి జయించెను
గుఱ్ఱమును దాని రౌతును
ఆయన సముద్రములో పడద్రోసెను
యెహోవాయే నా బలము నా గానము
ఆయన నాకు రక్షణయు ఆయెను
ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను
ఆయన నా పితరుల దేవుడు
ఆయన మహిమ నుతించెదను
యెహోవా యుద్ధశూరుడు
యెహోవా అని ఆయనకు పేరు
ఆయన ఫరో రథములను అతని సేనను
సముద్రములో పడద్రోసెను
అతని అధిపతులలో శ్రేష్ఠులు

ఎర్ర సముద్రములో మునిగిపోయిరి
అగాధ జలములు వారిని కప్పెను
వారు రాతివలె అడుగంటిపోయిరి" [2]

- ఇలా ఆ ఇశ్రాయేలు జనాంగం తమ జీవితంలో ఎదురైన అనేక సంఘటనల్ని పురస్కరించుకొని భగవంతుని సంకీర్తనం చేయడం పరిపాటి యైనది. దైవారాధనలో కీర్తనలకు ప్రాధాన్యత నిచ్చిన మతం యూదమతం. దేవాలయంలో దైవారాధనలో వాద్యసమేతంగ కీర్తనల్ని పాడడం వారి ఆచారం. అందుకే క్రీ.పూ. 1020-970 కాలానికి చెందిన దావీదు మహారాజు _

..."మనకు బలమై యున్న దేవునికి ఆనంద గానం చేయుడి
యాకోబు దేవుని బట్టి ఉత్సాహధ్వని చేయుడి
కీర్తన యెత్తుడి గిలక తప్పెట పట్టుకొనుడి
స్వరమండలమును మనోహరమైన సితారాను వాయించుడి
అమావాస్య నాడు కొమ్ము ఊదుడి
మనము పండుగ ఆచరించు దినమగు పున్నమనాడు కొమ్మూదుడి

"...నాట్యముతో వారు ఆయన నామమును స్తుతించుదురుగాక
తంబుర తోను సితారాతోను ఆయనను గూర్చి గానముచేయుదురు" [3]

ఈ విధంగా కీర్తనల గ్రంథమంతటా గానంతో, వాద్యాలతో దేవుని స్తుతించుటను గూర్చి దావీదు రాజు వ్రాసి యున్నాడు.

---

2. ప. బై. - నిర్గమకాండము 15:1-6
3. " - దావీదుకీర్తనలు 81:1-3 ; 149:3

క్రైస్తవారాధన :

క్రైస్తవారాధనలో ఉండవలసిన ముఖ్యాంశాల గుర్చి రెవ. ఎరిక్. జె. లాట్ (Rev. Erric. J. Lott) ఇలా వివరించారు -

"I దేవుని స్తుతించుట:

దైవారాధన అనగానే దేవుని కొనియాడుట, స్తోత్రించుట కీర్తించుట, మహిమ పరచుట.

(a) ఇట్టి దైవస్తుతికి గల వేదాంతాధారములు: దేవుడు లోకాతీతుడు, సర్వసృష్టికి మూలాధారుడు, సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞుడు, పరిశుద్ధుడు, గనుక ఇట్టి మహిమోపేత గుణములను బట్టి దేవుడు మానవుని స్తుతి నొందుట అర్హుడు, తాను చేసిన క్రియల వలననే తన గుణాతిశయములను తెలుసుకొనగలము కాబట్టి యిట్టి క్రియలకు జవాబుగ దైవారాధనలో కృతజ్ఞతాస్తుతులను చెల్లించుట ప్రాముఖ్యమని బైబిలు బోధించుచున్నది.

(b) స్తుతికి బైబిలుదాహరణములు (i) యెషయా 6:3 లో గల దూతల మహిమగీతము దేవుని మహిమపరచుటకు శ్రేష్ఠమగునుదాహరణము. "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, ఇహ పరలోకములు నీ మహిమతో నిండి యున్నవి. సర్వోన్నతుడైన ప్రభువా, నీకు మహిమ కలుగును గాక' ఇట్లు ప్రాచీన క్రైస్తవ సంఘము మొదలుకొని యిప్పటివరకు సాంక్టస్ (Sanktus) గీతమును పాడుచుండిరి.

(ii) పాత నిబంధన కీర్తనలలోని అనేకములు దేవుని స్తుతికి చక్కటి దృష్టాంతములు. ముఖ్యముగ 95-107, 135-6. ఇందులో గల కొన్ని కీర్తనలు ఆంధ్ర క్రైస్తవ కీర్తన పుస్తకములో తగిన రాగములను వ్రాసిరి (రండి యుత్సహించి పాడుదము" "దేవ సంస్తుతి చేయవే మనసా!.. మొ||)

(iii) క్రొత్త నిబంధనలో గుడను నూతన గీతములను సిద్ధపరచి పాడినట్లు చూడగలము. ఉదాహరణముగ లూకా సువార్త మొదటి అధ్యాయములో గల జెకర్యా గీతమును, మరియు మరియగీతమును గమనీయములు. ప్రకటన గ్రంథము 5:12-13 వచనములలో దేవుని గొఱ్ఱెపిల్ల గీతమున్నది. ఈ గ్రంథములో నింకా అనేక వచనములు ఇట్లు కీర్తన రూపముగ నున్నవి. మరియు ఎఫెసీపత్రిక 5:19-20 ను బట్టి క్రైస్తవులు "ఆత్మ పూర్ణులై.... కీర్తనలతోను సంగీతములతోను.... ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు, దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు"నుండవలయును.

(iv) సంఘము దేవుని స్తుతించుటకు మొట్టమొదట తగిన కార్యము చదువవలయుననగా కావలసిన వన్నియు దొరకును (ఈ పుస్తకము నందలి చివరి భాగమును చూడవచ్చును)

(C) సంఘారాధనలో గల ఉదాహరణములు:

(i) కృతజ్ఞతాస్తుతి యను మాటకు "యూకరిస్టియ" అని గ్రీకు భాషలో గల మూలపదము. ప్రాచీన సంఘము రొట్టెను విరిచినపుడు లేదా ప్రభుభోజనము నాచరించినపుడు క్రీస్తు మరణ పునరుత్థానముల నిమిత్తమై కృతజ్ఞతాస్తుతులను చెల్లించుట అతి ప్రాముఖ్యమని తలంచిరి. గనుక ఆ భోజనమునకు "యూకరిస్టియ" అను పేరు పెట్టిరి. మన కాలములో అనేకులు గ్రీకుపదముతోనే ప్రభుభోజనమును పిలుతురు.

(ii) ఇదివరకు మనము చూచిన సాంక్టస్ గీతము ప్రారంభమునుండి పాడినట్లు సాధారణముగ ప్రభుభోజనారాధనలో గల మహా యూకరిస్టు ప్రార్థనకు ముందు పాడుదురు. దానితో పాటు "ప్రభు నామమున వచ్చువాడు రాబోవువాడు స్తుతింపబడును గాక, సర్వోన్నత స్థలములలో హోసన్నా" అని

పాడుట ఒక సంప్రదాయము గలదు.

(iii) లూకా సువార్త రెండవ అధ్యాయములో గల దూతల పాటను ఆధారము చేసి రెండవ శతాబ్దము నుండి పాడిన 'సర్వోన్నతుని మహిమ గీతము" (Gloria in Excelsis) ప్రభు భోజనారాధనలో మరియొక ముఖ్యస్తుతి గీతము (ఆంధ్ర క్రైస్తవ కీర్తన పుస్తకములో 27, 28)

(iv) 4వ శతాబ్దము నుండి అనుదిన ప్రార్థనలలో పాడుచున్న "టెడీయం లేదా" ఓ ప్రభుండా నిన్నుతించుచున్నాము (ఆంధ్ర క్రైస్తవ కీర్తన పుస్తకము 29-31) మరియొక ప్రధానస్తోత్ర గీతము.

(v) బైబిలు కీర్తనలను, ప్రాచీన గీతములను పాడినప్పుడు సాధారణంగా త్రియేకుని మహిమతో ముగింతురు "[4]

భగవంతుని మానవులు సంకీర్తనం చేయడం మాత్రమే కాదు గాని దేవదూతలు కూడ గానప్రతిగానాలతో ప్రస్తుతిస్తుంటారు. "....వారు సైన్యములకధిపతి యగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి".[5] యేసు ప్రభువు జన్మించినప్పుడు కూడ సర్వలోకానికి ఈ సువార్తను తెలిపిన దూతలు మింట గానం చేశారు. ఆ సంఘటనని పురస్కరించుకొని "దూతపాట పాడుడి" అన్న శ్రావ్యమైన కీర్తన రచింపబడింది. భూలోకంలోనే కాక పరలోకంలోని పరిశుద్ధులు కూడ నిత్యం గానంతో

4. రెవ. ఎలక్. కై. లంటే - క్రైస్తవారాధన ప్రాచీనము-నవీనము - పు. 11-13

5. ప. బై. - యెషయా 6:3

ప్రభువును స్తుతిస్తున్నారు -"..... గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు"[6]..."నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేసెదరని చెప్పుచు, దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్లకీర్తనయు పాడుచున్నారు"[7]

### పాశ్చాత్య క్రైస్తవ సంకీర్తనలు - ఆవిర్భావ వికాసాలు:

ఇంగ్లీషులోని 'HYMN' అన్న పదానికి తెలుగులోని 'కీర్తన', 'సంకీర్తన' అనే పదాలు పర్యాయపదాలుగ వ్యవహృతాలు. సెంట్. అగస్టీన్ (St. Augustine) భక్తుడు "A Hymn is 'a song with praise of God', and commented, 'If you praise God and sing not, you utter no hymn. If you sing and praise not God, you utter no hymn. A hymn then contains these three things: song, and praise, and that of God"[8] అని నిర్వచించాడు. పై నిర్వచనం కొంత సంకుచితమైనది. 'Hymns' అన్నవి స్తుతిమంత్రమే కాక అనేక విషయసంభరితాలు. కాని దైవస్తుతి ప్రధానాలు!

పాశ్చాత్య క్రైస్తవ కీర్తనల చరిత్రను సంగ్రహంగ సూచించవచ్చు. ముందే పేర్కొన్నట్లు ఈ కీర్తనలకు బైబిలు గ్రంథంలోని

---

6. ప.బై. - ప్రకటన ౫:10
7. " - " ౧౫:4
8. Frank Colquhoun - A Hymn Companion - P.13

హెబ్రూ కీర్తనలు మూలాధారాలు. వీటిని "HEBREW PSALTER" (క్రీపూ. 1000 అని పేర్కొంటారు. ఇప్పటికి యూదుల ఆరాధనల్లో (ప్రవాస యూదుల ప్రార్థన మందిరాలలో (సునగోగులు) వీటి పాడుక ఉంది. హెబ్రూ భాషలో మన తెలుగు ద్విపదలను పోలిన ఛందస్సులో కీర్తనలను గానం చేసేవారు.

ఉదా: "నిన్ను కాపాడువాడు కునుకడు
ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు, నిద్రపోడు" [9]

"నీ ప్రక్కను వేయిమంది పడినను
నీ కుడిప్రక్కను పదివేలమంది కూలినను" [10]

నీవు సింహములను నాగుపాములను త్రొక్కెదవు
కొదమ సింహములను భుజంగములను అణగద్రొక్కెదవు" [10]

- వీటిని హెబ్రూ ద్విపద కావ్యములు "HEBREW PSALMEDY" అంటారు.

## గ్రీకు సంకీర్తనలు

క్రీస్తు మరణానంతరం క్రైస్తవ్యం వ్యాప్తిచెందుతున్న కాలంలో క్రీ.శ. 1-4 శతాబ్దాల్లో గ్రీకు భాష అంతర్జాతీయ భాషగా ఉండేది. బైబిలు గ్రంథంలోని క్రొత్తనిబంధన (Koine-Greek Word) ప్రజాభాష అయిన గ్రీకులో రచితము. రోమీయులు యెరూషలేమును ఆక్రమించుకొని, యూద జనాంగాన్ని చెల్లాచెదరు చేయగా, వారి నిమిత్తం హెబ్రూ భాషలోని పాతనిబంధన గ్రీకు భాషలోకి అనువదింప బడింది. నిష్ఠాపరులైన యూదులు గ్రీకు భాషను మాట్లాడే యూదుల్ని "హెల్లెనీయు"లని వ్యవహరించేవారు.

---

9. ప. బై. - కీర్తనలు - 121: 3-4
10. " - " - 91: 7, 13

ప్రథమ క్రైస్తవ గీతం గ్రీకు భాషలోనే వెలువడింది. కాలగమనంలో గ్రీకు భాషా వ్యవహారం సన్నగిల్లి, లాటిన్ భాష ఆ స్థానాన్ని ఆక్రమించింది. అప్పుడు క్రైస్తవ కీర్తనలు లాటిన్ భాషలో వెలువడడం ప్రారంభించాయి. నేడు గ్రీకు భాషలోని కీర్తనలు కొంతవరకు లభ్యాలు. అతి ప్రాచీనం కావడం వలన వాటిలో అనేకం అంతరించాయి.

గ్రీకు భాషలో సాంప్రదాయిక భక్తికీర్తనలు సంతరింపబడి సార్వత్రిక సమ్మతిని పొందాయి. గ్రీకు సంకీర్తనలో "Magnificent" (కన్య మరియు స్తుతిగీతం), "Benedict" (ఆశీర్వాదన గీతం), "Nunc Dimittis" (సెలవు గీతం), "Gloria in eccels" (దూతల స్తుతిగానం), "Te-dium" (స్తోత్ర గీతం) అన్నవి ఆరాధనల్లో అతి ప్రసిద్ధిని పొందాయి. క్రీస్తు జనన సమయాన్ని స్మరణ చేసికొంటూ పాడబడే కీర్తనలు "వాచక గీతాలు". వీటిని ఇంగ్లీషులో "Canlacles" అంటారు - "A short hymn taken from the holy scriptures and arranged for chanting in public worship" - అని వీని నిర్వచనం. ఈ కీర్తనలు పామరజనులకు అగమ్యాలు. పండితులైన వారే వాటిని పాడగలిగేవారు. క్రైస్తవ్య ఆరంభ కాలంలోని మఠాలల్లో మతప్రవిష్టులైన వారు మాత్రమే వీటిని గానం చేసేవారు. ఇవి బృందగానానికి అంతగ ఉపకరించవు. ఇవి పాడడానికి సంగీత పరిజ్ఞాన మవసరం. సామాన్య ప్రజానీకం వీటిని పాడలేరు. కనుక ఇవి వ్యక్తిగతంగ పాడుకోదగినవి.

---

11. Thomas Albert Stafford - Christian Symbolism in the Evangelical Churc

## *Music in Greece and Rome*

Although the Greeks left us beautiful buildings, fine statues, great poems and plays, their music does not seem to have had the same lasting value.

However, they attached great importance to music and even held contests in singing and playing at the Olympic games. They invented the method of calling notes by letters, and even wrote these letters above the words of songs so that we have a rough idea what the tunes were. The manner of performance would not be as good as that of a trained singer of today, and might sound rather tuneless to our ears.

The main Greek instruments were the 'kithara' and the 'aulos'. The 'kithara' (often called a lyre) was used for accompanying hymns to the gods; the 'aulos' (a double reedpipe) for dancing. Music played an important role in Greek plays, which often used a 'chorus' (the word is Greek) to sing parts of a play.

Greek plays were originally a form of worship to the gods, and music was included for its magical and religious connections. The Romans used music more in their entertainments than in religious ceremonies. It was probably in Rome that the idea of 'strolling players' originated. Poor people who could dance, tumble, juggle, act, play and sing would entertain at the arena and in great houses, and travel all over the Roman Empire, entertaining the ordinary people. These were the first wandering minstrels.



*Greek musicians playing a double reedpipe, a hand drum, a lyre and a sambuke.*

## లాటిన్ సంకీర్తనలు:

రోమాచక్రవర్తులు లాటిన్ భాషను పోషించి, ప్రపంచ వ్యాప్తం చేశారు. రోమాచక్రవర్తి అయిన 'నీరో' క్రైస్తవ్యాన్ని ద్వేషించాడు, క్రైస్తవుల్ని చిత్రహింసల పాల్జేశాడు. క్రైస్తవ్యాన్ని రూపుమాపు కంకణం కట్టుకున్నాడు. కాని అతని ప్రయత్నాలన్నీ వమ్మయి క్రైస్తవ్యం అన్ని ప్రాంతాల్లో వేళ్ళూని నిలబడింది. ఈ క్రైస్తవ్యాన్ని పరిపోషించిన రోమాచక్రవర్తి 'కాన్‌స్టాంటిన్', అతని తల్లి 'హెలీనా' క్రైస్తవమతగురువుల్ని ఆదరించి, దేవాలయాల్ని నిర్మించింది. మధ్యయుగాలైన 11, 12 శతాబ్దుల్లో గ్రీకు భాషా ప్రభావం సన్నగిల్లింది. దాని స్థానాన్ని లాటిన్ ఆక్రమించింది. అప్పటికి విదేశాల్లో క్రైస్తవుల సన్యాసుల మఠాలు అసంఖ్యాకంగా స్థాపితమయ్యాయి. అప్పటికి క్రైస్తవమతం అంతర్జాతీయతను సంతరించుకున్నది. మేధావులు, విద్యాధికులు ఈ మతాన్ని స్వీకరించారు. ఆ కారణంగా క్రైస్తవారాధనల ప్రాధాన్యత హెచ్చింది. ఆరాధనల్లో సంకీర్తన స్థానం పెరిగింది. ఈ కాలంలోనే లాటిన్ భాషలో దాదాపు 3,500 కీర్తనలు రచించబడ్డాయి. కనుకనే ఈ కాలాన్ని సంకీర్తనలస్వర్ణయుగంగా పరిగణించారు (The Golden age of Latin Hymnology).

## సంకీర్తన రంగంలో విప్లవం - మార్టిన్ లూథర్:

ఆరాధనలు విస్తరించినప్పటికీ, సంకీర్తనలు మాత్రం శ్రీమంతుల, ధీమంతుల సొత్తుగనే మిగిలిపోయినవి. సామాన్య ప్రజానీకపు అందుబాటులోనికి రాలేదు. అవి సన్యాసుల మఠాలలో మతగురువుల నాల్కలపై మాత్రమే నాట్యమాడుతుండేవి. ఈ సంకీర్తనలు ప్రజావ్యాప్తం కాకపోవడానికి కారణాలు, అక్షరాస్యుల సంఖ్య పరిమితం కావడం, శాస్త్రీయ సంగీతపరిజ్ఞానం శూన్యం కావడం, ముద్రణా సౌకర్యాలు లోపించడం, సంక్లిష్టమైన సంగీత నిర్మాణం, ఛాందసమైన మతసిద్ధాంతాలు - ఈ

హేతువులచేత క్రైస్తవసన్యాసుల మఠాలు వీటికి పుట్టినిల్లయి, ఆయా సంఘ గురువుల ఎత్తుబడ్డతో గాయకబృందం పోషణలో పెరిగింది. అయినప్పటికీ గ్రీకుసంకీర్తనలకన్న లాటిన్ గీతాలు కొంత స్వతంత్రమైనవి ఇవి కూడ బైబిలు సిద్ధాంత పరమైనవే. కవి ఆత్మీయతాముద్రలంత అధికం కానరావు. స్వేచ్ఛావర్ణనలు లేవు. ప్రాథమిక మూల మఠాల వాతావరణంలో పుట్టినవి. ఈ లాటిన్ గీతాలు 12-13 శతాబ్దాలవరకు ప్రచారంలో నిలిచినవి

ఈ సమయంలోనే విప్లవశంఖాన్ని పూరిస్తూ మార్టిన్ లూథర్ (1483-1546) రంగప్రవేశం చేశాడు. నేడు క్రైస్తవాలయాల్లో అర్చకేతరులు (Laymen) కీర్తనలు పాడుతూ, ఆరాధన క్రమంలో (Liturgy) పాల్గొంటున్నారంటే అది కేవలం మార్టిన్ లూథర్ పెట్టిన భిక్ష. భారత దేశంలో సంస్కృతమెలా గీర్వాణ భాషగ గుర్తింపబడేదో, అలాగే పాశ్చాత్యదేశాల్లో లాటిన్ దేవ భాషగ పరిగణింపబడేది. ఆ కారణంగ బైబిలు గానీ, ఇతర ప్రార్థనలు, ఆరాధన క్రమం అంతా లాటిన్ లోనే ఉండేది. భారతానువాదాన్ని భారతీయపండితులు ఆదిలో హర్షించని విధంగానే, దైవారాధనల్ని ఆయా దేశ భాషల్లో అనువదితం కావడానికి మతాధికారులు సమ్మతించలేదు. కాని జిజ్ఞాసువులకు అర్థం కాని భాషలో దేవుని ప్రార్థించడం వ్యర్థంగ తోచింది. అర్థమయ్యే మాతృభాషలో పూజాపురస్కారాలుండాలన్న భావం బలపడి వేగం పుంజుకున్నది. ప్రప్రథమంగ క్రీ.శ. 1523 వ సం. జర్మన్ దేశంలో ఈ అభ్యుదయ బాలభానుడుదయించాడు. ఆ ఏడాది జర్మను దేశానికి చెందిన మార్టిన్ లూథర్, బైబిలును జర్మను భాషలోనికి అనువదించాడు. అంతవరకు చండశాసనంగ ఉండిన పోపు అధికారాన్ని, రోమన్ క్యాథలిక్ మతసిద్ధాంతాల్ని ధిక్కరించి సాత్విక సిద్ధాంతపరంగాను గొప్ప పరివర్తనకు కారకుడయ్యాడు - లూథర్! అందువలన మాతృసంఘం నుండి వెలివేయబడినా, ప్రొటెస్టాంటిజమ్ (Protestantism) అనే ఒక నూతన మతశాఖ

సంస్థాపకుడయ్యాడు. క్రీస్తును ప్రజలకు సన్నిహితంగ తీసుకరావాలన్న ప్రయత్నంతోనే ప్రాచీన గ్రీకు, లాటిన్ గీతాల్ని జర్మను భాషలోనికి అనువదించాడు. పాతనిబంధన గ్రంథంలోని సంకీర్తనల్ని పాటలుగ రూపొందించాడు. ఇతరులు వ్రాసిన గేయాల్ని పరిష్కరించి, కొన్నింటిని స్వయంగ స్వరకల్పన రూపొందించాడు. ఆరాధనను నడిపే ప్రధాన గురువు చేసే ఆలాపన (Chant) బృందగానం (Choir) సంఘస్థులు (Congregation) పాడే దైవస్తుతి కీర్తనలు (Hymns) అన్న మూడుస్థాయిల్లో దైవారాధనలో పాడే సంగీతాన్ని లూథర్ సంస్కరించాడు. గురువులు, మాదిరితే (Father) ప్రాతినిధ్యం వహించడం కాక క్రీస్తును అంగీకరించే సంఘస్థులందరూ దైవారాధనలో పాల్గొని సమ పాత్రను వహించాలని లూథర్ సామూహిక సంగీతాన్ని (Corporal worship or Congregational worship) ప్రవేశపెట్టాడు. తానే స్వయంగ 37 కీర్తనల్ని రచించి, ఇతరుల్ని కూడ సంకీర్తన రచనకు ప్రోత్సహించాడు. 16వ శతాబ్దినుండి పాశ్చాత్య సంకీర్తనల ప్రమాణంగ ఈ జర్మన్ సంస్కర్త ముఖ్యపాత్రను వహించాడు. ఈయన రచించిన "EIN FESTE BURA" - 'A mighty fortress is our God' "మా కర్త గట్టి దుర్గము" అన్న కీర్తన బహుళప్రచారాన్ని పొందిన సుప్రసిద్ధ కీర్తన. ఇంగ్లీషులోని ఈ కీర్తన యిది —

1. "A mighty fortress is our God
A Trusty shield an Weapon,
He helps us free from every need
That hath us now o'er taken
The old bitter foe
Means us deadly woe
Deep guile and great might
Are his dread arms in fight

2. With might of ours can nought be done,
Soon were our loss effected
But for us fights the Valiant One
Whom God Himself elected
Ask ye, who is this?
Jesus Christ it is,
Of Sabaoth Lord,
And there's none other God
He holds the field for ever

3. Though devils all the world should fill
All watching to devour us,
We tremble not, we fear no ill,
They cannot overpower us,
This world's prince may still
Scowl fierce as he will;
He can harm us none;
He's judged, the dead is done
One little word o'erthrows him

4. The Word they still shall let remain,
Nor any thanks have for it;
He's by our side upon the plain
With His good gifts and spirit,
Take they then our life,
Goods, fame, child and wife
When their worst is done
They yet have nothing won
The Kingdom ours remaineth (Book of Worship - P. 57)

తెలుగు అనువాద కీర్తన:

1. మా కర్త గట్టి దుర్గము
నే నమ్ము ఆయుధంబు
సంప్రాప్తమైన కష్టము
లనన్నిటి నణంచు
ఆ పాత శత్రు
వెంతో క్రూరుడు
తదాయుధము
లుపాయ శక్తులు
అతం డసమానుండు

2. మేమెం నశించిపోదుము
మా శక్తి నిష్ఫలంబు
మాకై ప్రభుని శూరుడు
యుద్ధంబు చేసిపెట్టు
అతండెవ్వడు?
యేసు క్రీస్తును
మా రక్షకుండు
మరొక్కడెవ్వడు?
అతండె గెల్పుపొందు

3. ప్రపంచ మంతటన్ గ్రమ్ము
పిశాచు లేమి చేయు?
మమ్మెల్ల మ్రింగ నున్నను
మాకేల భీతి వేయు?
ఈ లోకాధిపు
డుగ్రుడైనను
దానేమి చేయు?
తీర్పొందె నతడు
నశించు మాటతోనే.

4. వాక్యంబు నిత్యమే గదా
విరోధి వంచలేడు
దైవాత్మ తోడగుం గదా
తానిన్న నేడు రేపు
మా కుటుంబము
మా కీర్తి, యాస్తి,
ప్రాణంబు పోయినన్
నష్టంబు వానిదె
రాజ్యంబు మంది యగును.

(ఆం.క్రై.కీ.నెం. 37)

- "Reformation Anthem" అనదగిన ఈ గీతిక 1529వ సంవత్సరం వేసవిలో వ్రాయబడింది. ఇది బైబిలులోని 46వ దావీదుకీర్తనకు స్వేచ్ఛా నుకరణం. దేశ, దైవ భక్తుల సమ్మిళితమైన ఈ కీర్తనను నాటి జర్మనులు జాతీయగీతంగా పరిగణించేవారు. ప్రొటెస్టాంటులను హతమార్చడానికి యూరపుఖండంలో జరిగిన ముప్పైయేండ్ల మతోన్మాద మహాసంగ్రామ (The terrible thirty three years war-1618-1648) సందర్భంల

కాలంలో ఈ కీర్తన పాడవాడల మారుమ్రోగింది. సంస్కరణా పోరాటంలో అలసి సొలసి వేసారిన లూథర్, సమస్యలెదురైనప్పుడు ఈ కీర్తనని రచించాడు. అతని ప్రత్యర్థులు అతని కీర్తనల ధాటిని తట్టుకోలేకపోయారు. సత్కీర్తనల తన శత్రువుల్ని జయించిన విజేత లూథర్ మహాశయుడు!

ఇంగ్లీషు సంకీర్తనలు - ఐజాక్ వాట్స్ (ISAAC WATTS):

క్రీ.శ. 1500 పూర్వం ఇంగ్లండు దేశంలోని క్రైస్తవాలయాల్లో పాడే సంకీర్తనల్లో ఇంగ్లీషు సంగీతసాహిత్య లక్షణాలు చాల తక్కువ. యూరపు ఖండంలో క్రైస్తవ్యం ఉన్న ప్రాంతాలన్నింటిలో ఒకే విధమైన సంగీతం ఆలపించబడేది. 1500.ల ప్రాంతంలో ఏ సంగీతానికి కూడ దాని జాతీయతను ఆపాదించడం సాధ్యపడేది కాదు. విభిన్న ప్రాంతీయసంప్రదాయాలను ప్రతిఫలించకుండ సర్వజన సమైక్యతకు ఆలవాలంగ (ఆలంబనంగ) ఉండాలన్న క్రైస్తవాదర్శాన్ని క్రైస్తవసంగీతం అక్షరాల అనుసరించింది. సిద్ధాంతంలో, భాషలో, ప్రార్థనాక్రమంలో సంగీతంలో సమత, ఏకత మాతృసంఘంనుండి ప్రజలు విడిపోకుండ ఉండడానికి అత్యవసరమని భావించారు. అయితే 1600, నాటికి ఒక "లూథరన్ కోరెల్" (Lutheran Carol), ఒక 'పాలస్త్రీనా పుంజ విధానం", ఒక "గిబ్బన్ గీతిక" అని స్పష్టంగ గుర్తింపగల ముద్రలు ఏర్పడినాయి. దీనికి కారణం 16 శతాబ్దిలో ఆరంభమైన మతసాంఘిక పునరుజ్జీవనం! లూథర్, వాట్స్ వంటి సంస్కర్తల కృషి!

17,18 శతాబ్దుల్లో గొప్ప ఆత్మీయ ఉజ్జీవం (Spiritual Revival) (బ్రిటీషు, ఐర్లాండు, అమెరికా దేశాల్లో సంభవించింది. ఈ ఉజ్జీవానికనుగుణంగా ఉజ్జీవ కీర్తనలు కుప్పతెప్పలుగ ఉద్భవిల్లాయి. బ్రిటీషు కీర్తనకారుల కీర్తనలనేకం మెథడిస్టు (Methodist) సాల్వేషన్ ఆర్మీ (Salvation Army) మొ॥ కీర్తనపుస్తకాల్లో ఉన్నాయి. ఇంగ్లీషుకీర్తనల్లో

కీర్తనల్లో పేర్కొనదగ్గ మార్పుల్ని తెచ్చినవాడు ఐజాక్ వాట్స్ (Isaac Watts 1674-1748). బ్రిటన్ లోని సౌథాంప్టన్ (Southampton) ఈతని జన్మస్థలం. వృత్తి చేత పాదిరి. అనారోగ్యం కారణంగ ఈయన సమాజసంస్కరణల్లో చురుకుగ పాల్గొనలేకపోయాడు. అయితే ఈయన తన రచనలవలన ప్రజల్లో సంచలనాన్ని కలిగించాడు. ఈయన ఇంచుమించు 600 కీర్తనల్ని రచించాడు. వాటిలో అనేకం ఇప్పటికీ ప్రచారంలో ఉన్నాయి. ఈతని సహనం, విశాల దృక్పథం, ప్రజారంజకమైన పాటలు ప్రజాభిమానాన్ని చూరగొన్నాయి. క్రైస్తవారాధనలో ఛందోబద్ధమైన దావీదు కీర్తనల్ని మాత్రమే పాడే పాడుకకు స్వస్తిచెప్పి శ్రావ్యమైన కీర్తనల్ని ప్రవేశపెట్టిన మార్గదర్శి వాట్స్. అందుకే ఈయన ఇంగ్లీషు కీర్తనల పిత (Father of English Hymnology) గా ప్రసిద్ధిగన్నాడు![12]

పాశ్చాత్య సంకీర్తనలు:

యూరప్ అమెరికా ఖండాలలోని ప్రేషితోద్యమం (missionary Enterprise or movement) అనేక కీర్తనల రచనకు ప్రేరకమైనది. ఈ సందర్భంగ రచితమైన అనేక కీర్తనలు ఇంగ్లీషు సంఘారాధన కీర్తన పుస్తకంలో కనిపిస్తాయి.

ప్రపంచవ్యాప్తంగ కలిగిన ఆధ్యాత్మిక మేలుకొలుపు (Evangelical Awakening) కూడ కీర్తనల రచనకు పాదువేసింది.

ఫ్రెంచి భాషలో క్రీస్తు జననానికి సంబంధించిన క్రిస్మస్ కెరోల్స్ (Christmas Carols) అధికంగ వెలువడినాయి. బాలయేసును

---

12. చూ. అను. II

ప్రస్తుతించే సాంప్రదాయిక భక్తిగీతాలనే 'Carols' అంటారు.

ఆయా కాలాల్లో, ఆయా దేశాల్లో సంఘటిల్లిన మతసంస్కరణోద్యమాలు, సంగీతాభిలాష, సాహిత్యవికాసాలు పాశ్చాత్యక్రైస్తవసంకీర్తనల ఆవిర్భావ వికాసాలకు దోహదం చేసాయి.

క్రీస్తుపూర్వం హీబ్రూసామెడీ (Hebrew Psalmedy) గ యూదుల వ్యవహారంలో మాత్రమే ఉండిన దైవసంకీర్తనలు క్రీస్తుశకారంభంలో గ్రీకుగీతాలుగ (Greek Hymnology), ఆ తదనంతరం లాటిన్ సంకీర్తనల సువర్ణయుగంగ (The Golden Age of Latin Hymnology), మధ్యయుగాలలో దిద్దుబాటు ఉద్యమకాలంగ జర్మన్, స్వీడిష్, డేనిష్, ఫ్రెంచి, ఇంగ్లాండు మొదలైన భాషల్లోని కీర్తనల గ్రంథాలుగ అవతరించాయి.

పాశ్చాత్య సంకీర్తనల వర్గీకరణ:

ఈ కీర్తనలు క్రీస్తువర్ణనాత్మకాలు (Subjective Hymns), రక్షణకార్యస్తుత్యాత్మకాలు (Objective Hymns) అని స్థూలంగా ద్వివిధాలు. ప్రథమవిభాగానికి చెందిన కీర్తనలు, పాడేవాడు తన ఆధ్యాత్మికస్థితి (అధోగతి) ని గూర్చి చింతనతో, పశ్చాత్తాపంతో పాడబడేవి. వీటిలో క్రీస్తు సుగుణాల వర్ణన ఉంటుంది. ఉదా॥కి

" ఎంత పాపినైనను
యేసు చేర్చుకొనును
అందు నీ సువార్తను.
అంతట చాటించుడి
" హల్లెలూయ హల్లెలూయ
యెంత పాపినైనను
యేసు చేర్చుకొనును

3. తన దివ్య సిల్వచే,
ఇడిసి పాపశాపమున్
నన్ పవిత్ర పర్చెను
నాకు హాయి నిచ్చెను ॥

2. మెండుగా క్షమంపగాన్
పూర్ణ సమాధానము
నెంత పాపికైన, దా
నిచ్చి చేర్చుకొనును

ఘోర పాపినైనను
నన్నుఁ జేర్చుకొనును
పూర్ణ శుద్ధి నిచ్చును
స్వర్గమందుఁ జేర్చును ॥
(కీ.30.339)

ఇది "Sinners Jesus will receive" అన్న ఇంగ్లీషు కీర్తనకు అనువాదం. ఈ Subjective Hymns కేవలం భగవద్వర్ణనాత్మకాలే కాక వీటిలో ఆత్మ ప్రబోధం కూడ ఉంటుంది. ఉదా॥ "నా యాత్మ, శాంత మొందుము, నీ యేసే నీ యాధారము, భయంబు లేక రక్షణాన్, పాలిభాగంబు పొందుము" (ఆం.క్రై.కీ.సం. 345:1). ఈ కీర్తనలు ఉజ్జీవ, భక్తి, పశ్చాత్తాప భావనాత్మకాలు. పాశ్చాత్యదేశాల్లో ఆయా కాలాల్లో భౌతికదృష్టి వృద్ధి పొంది ఆధ్యాత్మిక దృక్పథం సన్నగిల్లినపుడు "Revival Hymnology" రూపొందింది. వీటినే తెలుగులో "ఉజ్జీవ కీర్తనలు" అంటారు. సంప్రదాయ సంఘాలను కాదని భక్తిపరులైన కొందరు ఒక బృందంగా చేరి సంకీర్తనం చేయడాన్ని "పయటిజమ్" (Pietism) అన్నారు. ఈ భక్తులు ఆయా సందర్భాల్లో తమ అవసరానుగుణమైన కీర్తనల్ని రచించారు. వీటిని "పయటిస్టిక్ హిమ్స్" (Pietistic Hymns) అన్నారు. ఈ కీర్తనలకు ఒక క్రమం లేదు. ఆవేశం, ఆవేగం ప్రధానం. వీటిలో సమాజసంక్షేమం, సామూహిక ప్రమేయం అధికం. ఆయా నాయకులు జరిపిన ఉద్యమాల కనుగుణమైన కీర్తనలివి.

2. **రక్షణ కార్య స్తుత్యాత్మకాలు** (Objective Hymns) :- దైవగుణ లక్షణాలు రక్షణ కార్యాన్ని వర్ణించేవి లేక సృష్టికర్త శీలాన్ని సామర్థ్యాన్ని తెలియజేసే కీర్తనలివి. క్రీస్తు పాపిని రక్షింపబడిన పాట్లు, కొనసాగించిన రక్షణ కార్యాన్ని వివరించడం కూడ ఈ కీర్తనలలోని ప్రత్యేకత। ఉదా॥

క్రీస్తు సిలువ శిక్షకు గురి అయ్యి, మరణించి, మూడవ దినాన లేచాడు. ఇది రక్షణ కార్యం. ఇదే విషయం ఈ క్రింది కీర్తనల్లో చూడగలం—

1. యేసు సమాధిలో
పరుండి యుండి
వాసిగ మూడవ
నాడు లేచెన్

"లేచెన్ సమాధినుండి
మృత్యువుపై విజయమొంది
శత్రువు నోడించి జయశాలియై
నిత్యముం జీవించ
మధ్యవర్తియై;
లేచెను! లేచెను
హల్లెలూయ! లేచెను."

2. వ్యర్థమే కావలి
సమాధి యొద్ద
వ్యర్థంబు ముద్రయు
యేసూ ప్రభూ!

3. మృత్యుబంధంబులన్
నిత్యుండు త్రెంచెన్
సత్యుండు జయించెన్
జయం! జయం!

(కీ.సం. ౨౨౧)

"క్రైస్తవసంఘ క్యాలెండరు" పంచాంగం వంటిది. సంఘ ఆరాధనలో ప్రధానమైన సంఘటనలు కాలాలు అందులో సూచితాలు. ఈ సంఘసంవత్సరం రెండుగ విభక్తం. ఇది 'త్రిత్వం' (Trinity) తో ఆరంభించి, ప్రభుని జన్మం (Advent) ఇత్యాదులను కలిగి యుండెడి ప్రథమ విభాగం. దీన్ని "The half year of the Lord" అని అంటారు. రెండవ భాగం "The half year of the Church" అని పిలువబడుతోంది. కనుక ఆరాధన క్రమాన్ని (Liturgy) ఏర్పరచిన క్రైస్తవ పండితులు క్రైస్తవ కీర్తనల్ని ఈ కాలానుగుణంగానే రూపొందించారు. క్రైస్తవ కీర్తనలు కూడ ఈ విషయప్రధానాలుగనే రచించబడినాయి.

విషయప్రధానంగ ఈ కీర్తనల్ని 1. వర్ణనాత్మకాలు (Descriptive Hymns) 2. ప్రబోధాత్మకాలు (Didactic Hymns)

3. సంకీర్ణాత్మకాలు (Combined Hymns) 4. సంఘటనాత్మకాలు (Sequence Hymns) 5. సిద్ధాంతాత్మకాలు (Doctronal Hymns) అని విభజించవచ్చు

1. వర్ణనాత్మక కీర్తనలు (Descriptive Hymns) :- భగవంతుని గాని, బైబిలు ఉదంతాలను గాని వర్ణించేవి వర్ణనాత్మకాలు.

ఉదా:-

Nearer, my God, to Thee
Nearer to Thee;
E'ven though it be a Cross
That raiseth me,
still, all my song shall be,
Nearer, my God, to Thee,
Nearer to Thee!

2. Though, like a wanderer,
The sun gone down
Darkness be over me,
My rest a stone.
yet in my dreams I'd be
Nearer, my God, to Thee
Nearer to Thee!

3. Then let my way appear
steps unto heaven,
All that thou sendest me
In mercy given;
Angels to beckon me
Nearer, my God, to thee
Nearer to Thee!

4. Then with my waking
thoughts,
Bright with thy praise
Out of my stony griefs
Bethel I'll raise;
So by my woes to be
Nearer, my God to thee,
Nearer to Thee!

5. Or, if on joyful wing
cleaving the sky,
sun, moon, and stars
forgot;
upward I fly,
still, all my song shall be,
Nearer, my God, to thee,
Nearer to Thee!

(- Book of worship - P. 113)

దానికి అనువాద కీర్తన ఇది-

1. నా దేవ ప్రభువా
నీ చెంతను
సదా వసింపను
నా కిష్టము
ఏదైన శ్రమలు
తటస్థమైనను
నీ చెంతనుండును
నా ప్రభువా.

2. ప్రయాణికుండను
నడవిలో
నా త్రోవ, చీకటి
కమ్మినను
నిద్రించుచుండగా
స్వప్నంబునందున
నీ చెంతనుండును
నా ప్రభువా.

3. యాకోబు రీతిగా
ఆ మెట్లను
స్వర్గంబు చేరను
జూడనిమ్ము
నీ దివ్య రూపము
ప్రార్థన పర్వగా
నీ చెంతనుండును
నా ప్రభువా.

4. నే నిద్ర లేవగా
నా తండ్రి, నే
నీకుం గృతజ్ఞత
చెల్లింతును
నే చావునందగా
ఇదే నా కోర్క
నీ చెంతనుండును
నా ప్రభువా.

(కీ.సం. 370)

తెలుగు కీర్తనల్లో అధికభాగం వర్ణనాత్మకాలు.

2. ప్రబోధాత్మకాలు (Didactic Hymns) :- ఉపదేశాత్మకాలైనవి ఈ ప్రబోధాత్మక సంకీర్తనలు. ఇవి పయటిజమ్ (Pietism) ఉద్యమంలో ఆవిర్భవించాయి. ఉదా॥కు

1. Yield not to temptation
for yielding is sin
Each vict'ry will
help you some other to win

Fight manfully onward
dark passions subdue,
Look ever to Jesus, He
will carry you through

"Ask the Saviour to help you
Comfort, strengthen, and
keep you, He is willing
to aid you, He will
carry you through"

2. Shun evil companions
bad language disdain
God's name hold in
reverance, nor take it
in vain; Be thoughtful
and earnest, kind hearted
and true, Look ever to
Jesus, He will carry you through

3. To him that o'er comet
God giveth a crown
Thro' faith we shall
conquer, though often
cast down; He who is
our Saviour our
strength will renew
Look ever to Jesus, He
will carry you through

(- Christian Youth Hymnal - P. 216)

దీని? తెలుగు అనువాదంలో ఈ కీర్తన -

1. శోధనకు మీరు
చోటీయకుండి
ధైర్యము వహించి
పోరాటమును
సాధించెడు వారు
జయించెదరు
సాతానుకు లొంగ,
శాపం బగును

2. దుర్బుద్ధి కుభాష
మానుండు సదా
పాపాత్ముల పొందు
తప్పించుము కాని
(శ్రీ దేవుని పేరున్
దూషించకయు
శ్లాఘించుము మీరు
వర్ధిల్లు, దిలన్

"యేసు శక్తిని గోరి
యెల్లకాలము వేడుఁ
దేసుఁ, దాగతో నమ్మి
దాసి నడుపును"

3. ఖయింపెడు వారు
సౌందర్య ప్రభన్
చారుమకుటంబు
ధరించెదరు
ప్రభుండగు యేసు
నిక్కంబు నమ్ముఁ
డాయనే నిత్యంబు
సాయము నిచ్చున్

(ఆం.క్రై.కీ.సం. 369)

3. సంకీర్ణాత్మక కీర్తనలు (Combined Hymns): అనేక విషయ సంకీర్ణకమైనవి సంకీర్ణాత్మకాలు. ఉదా॥ "O Sacred Head once Wounded" అన్న మూలకీర్తనకు అనువాదం -

1. గాయంబులతో నిండారు
ఓ శుద్ధ శిరస్సా!
హా! ముండ్ల కిరీటంబు
ధరించు శిరస్సా!
నీ కిప్పు డపకీర్తి
హాస్యంబు గల్గెఁగా
కర్తా! ఘనంబు కీర్తి
ఎన్నఁడు గల్గెఁగా

2. లోకంబు భీతినొందు
ప్రకాశ పూర్ణుడా!
ఈ యూదులైన వారు
నీ మోము మీఁదను
నా దుమ్మి వేసినారా?
నీ ముఖ కాంతికి
సమాన కాంతి లేదు
కురూపి వైతివా.

వైరాగ్య బాధ కేను
పాత్రుండ నైతిని
దృష్టించి నన్నుఁ జూచి
కటాక్ష ముంచుమీ.

4. నేఁ బాపి నైతిగాని
నన్ నీవు వేర్పుమీ!
నీ నిత్య యూటనుండి
మేళ్లన్ని పారును!
నీ నోరు మాధుర్యంపు
సుబోధఁ జెప్పెను
నీ పావనాత్మ వెల్గు
సుఖంబు నిచ్చును.

5. నా కోస మింత బాధ
సహించి నందుకు!
యథార్థమైన స్తుతి
నిరంతరంబు నిడుదున్

3. నీ వొచ్చినట్టి బాధ
నా క్రూర పాపమే!
నా కోస మింత బాధ
వహించి నావుగా!

నీ నామమందు నేను
విశ్వాసముంతును
నా యంత్యకాలమందు
నా యొద్ద నుండుము.

(కీ.సం. ౨౧౦)

4. సంఘటనాత్మకాలు (Sequence Hymns): బైబిలులోని సంఘటనల్ని వర్ణించేవి సంఘటనాత్మక కీర్తనలు. వీటిలో క్రీస్తు పుట్టుకకు, సిలువక్రమకు, పునరుత్థానానికి సంబంధించినవి అధికం. క్రీస్తు పుట్టుకను గూర్చిన కీర్తనల్ని "క్రిస్మస్ కేరల్స్" (Christmas Carols) అని, పునరుత్థానానికి సంబంధించిన వాటిని "ఈస్టరు ఏంథమ్స్" (Easter Anthems) అని వ్యవహరిస్తారు. తెలుగులోకి అనువదింపబడినవాటిలో ఈ సంఘటనాత్మకాలు అరుదు. ఉదా॥

1. There is a fountain filled with blood
Drawn from Immanuel's veins
And sinners, plunged beneath that flood
Lose all their guilty stains

2. The dying thief rejoiced to see
That fountain in his day
And there may I, though vile as he
Wash all my sins away

(B.O.W. - P. 38)

అనువాద కీర్తన :

1. ఇమ్మాను యేలు రక్తము
ఇంపైన యూటగు
ఓ పాపి! యందు మున్గుము
పాపంబు పోవును
" యేసుండు నాకు మారుగా
ఆ సిల్వ జావఁగా
శ్రీ యేసు రక్తమెప్పుడు
స్రవించు, నాకుఁగా "

2. ఆ యూట మున్గి దొంగయు
హా! శుద్ధుఁడాయెను
నేనట్టి పాపి నిప్పుడు
నేనందు మున్గుదు

(క్రై.సం. 343)

క్రీస్తును సిలువ వేసినపుడు, ఇద్దరు దొంగలను కూడ సిలువ వేసిరి. అందులో ఒకడు పశ్చాత్తాపంతో క్రీస్తును ప్రార్థించి రక్షణ పొందుతాడు.[13] ఆ సంఘటనను పై కీర్తనలో చూడగలం.

౫. సిద్ధాంతాత్మక కీర్తనలు (Doctronal Hymns): క్రైస్తవ వేదాంత సిద్ధాంతాల్ని వివరించే కీర్తనలు సిద్ధాంతాత్మకాలు. త్రియేక దేవుడు, పునరుత్థానం, పరిశుద్ధ సమభోక్తం (communion), బాప్తిస్మం (Baptism), పాపి రక్షణ ఇత్యాదులు క్రైస్తవ సిద్ధాంతాలు. ఉదా:

1. Come Thou Almighty King
Help us Thy Name to sing
Help us to praise
Father all glorious
O'er all victorious
Come and reign over us - Ancient of Days

3. Come Thou incarnate Word
Gird on Thy mighty sword
Our prayer attend
Come and Thy people bless
And give Thy word success
Spirit of holiness, On us descen

---

13. ప. బై. లూకాసువార్త ౨౩ : 39

2. Jesus, our Lord descend
From all our foes defend
Nor let us fall
Let Thine almighty aid
Our sure defence be made
Our souls on Thee be stayed
Lord, hear our Call !

4. To thee, great <u>One in Thre</u>
Eternal praises be
Hence, evermore!
Thy sovereign Majesty
May we in glory see
And to eternity
Love and adore

(B.O.W. - P. 33)

దీని అనువాద కీర్తన :

1. సర్వేశా రమ్మునీ
సన్నిధి కాంతినీ
సంగు మాకు
సత్య సనాతన
సర్వాధి కారుడా
సదా మమ్మేలుము
సర్వోన్నతా!

2. నిత్యంపు వాక్యమా!
నీ దస శిష్యము
నిమ్ము మాకు
నీ నిజ భక్తులన్
నీ వాక్య ప్రియులన్
నింపు నీ యాత్మతో
నింపు మీర

3. రమ్ము మహాత్మ! మా
కిమ్ము నీ యాత్మను
రమ్ము వేగ
శక్తితో నిప్పుడు
రమ్ము మా మధ్యను
రక్షింపు మమ్మును
రంజిల్లగన్

4. స్తోత్రం పవిత్రుడా!
స్తోత్రంబు త్రైకుండా!
స్తోత్రం సదా
ధాత్రి నీ మహిమ
నేత్రంబులు గను
మా 'ప్రాహిమం' యని
వేడు వారిన్

(కీ నెం. 34)

ఇది త్రిత్వ (Trinity) దేవునికి సంబంధించిన కీర్తన.

## *Protestant Music*

The Protestants, who broke away from the Roman Catholic Church in the sixteenth century, were very anxious that everyone should be able to join in the singing in church. 'Religious songs were therefore written in the language of the country, not in Latin, and with tunes that were easy enough for all to sing and harmonised in a simple fashion so that the tune could be clearly heard.

We still use many of these sixteenth century tunes. The names of the Englishmen, Tallis and Gibbons, and of French and German composers, can be found many times in any Church of England hymn book.

The organ was important in leading the congregational singing. It had long been available, though usually with very few notes and pipes. Now it had many more notes and was used for solo pieces before and after services.

In the seventeenth and eighteenth centuries, bands of instrumentalists were used much more in both Protestant and Catholic churches. On special days, quite long, complicated pieces for soloists, a large chorus and orchestra were performed. They were called 'cantatas' or (if very long) 'oratorios'. Among the finest of these are 'Vespers and Magnificat' by Monteverdi and 'The Passion according to St. Matthew' by Bach.





*Protestant Church music in the eighteenth century.*

అనువాద సంకీర్తనలు: తెలుగు కీర్తనల పుట్టుక:

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు అనువాదాలతోనే ఆరంభమయినాయి. అనువాదకీర్తనలే ఆంధ్రక్రైస్తవకీర్తనలకు పుట్టినిల్లు అనవచ్చు. అనువాదసాహిత్యంలో అంత 'పస' ఉండదని కొందరి అభిప్రాయం. అనువాదం వ్యక్తి యొక్క ప్రతిభావ్యుత్పత్తులకు తార్కాణం కాదన్నది దానికొక కారణం. అంతే కాకుండ మూలంలోని మాధుర్యం అనువాదంలో ఉండదని, మూలంలోని భావసంపదని యథాతథంగ ప్రదర్శించలేరన్నది కూడ ఇందుకు హేతువుగ చెప్తారు. మూలభాషలోని భాషాసౌందర్యాన్ని అనువాద భాషలో అద్దం పట్టలేరు. అయినా అనువాదాలు అవసరమే. 'ఆదానప్రదానాలు' ఉన్నప్పుడే ఏ భాషాసాహిత్యమైనా, వాఙ్మయమైనా పరిపుష్టమవుతుంది. క్రైస్తవ వేదాంత వాఙ్మయం చాలవరకు ఆంగ్లభాషనుండి అనూదితమైనదే!

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలో నూటముప్పైనాలుగు కీర్తనలు ఆంగ్లానువాద కీర్తనలు. ఆ కీర్తనల పేర్లు ఆంగ్లంలో అక్షరానుక్రమంగాను, తత్కర్తల పేర్లు, తెలుగు అనువాద కీర్తన మొదలు, తత్కర్తల పేర్లు పట్టిక రూపంలో ప్రదర్శితం –

ఇంగ్లీషునుండి అనువదింపబడిన కీర్తనలలో కొన్నింటికి మూలం లాటిన్, జర్మన్, వెల్ష్ భాషలు! తెలుగు కీర్తనకారులు ఇంగ్లీషు మూలంనే గ్రహించి అనువదించారు. లాటిన్ ఇత్యాది భాషలలో ఆయా కీర్తనలు రచింపబడిన కాలం గాక ఇంగ్లీషు రచనకాలంనుసరించి కొన్ని ప్రసిద్ధ కీర్తనల సంగ్రహ చరిత్రలు సమకూర్చబడినాయి.[14] వీటికి రెవ. బి.డి.పి. రావుగారి ముద్రితాముద్రిత వ్యాసాలు, "The Hymn Companion" అన్న పుస్తకం ఆధారాలు.

---

14. చూ. అను. II

## XII ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలోని అనువాద కీర్తనలు - మూలభాష

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.కీ.సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 1. | "A Mighty Fortress" -Martin Luther - 1529 | "మా కర్త గట్టి దుర్గము" - ఈ. పాల్ - 37 | జర్మన్ | |
| 2. | "Abide with me" - H. Francis Lyte - 1847 | "రాత్రి యయ్యె నన్నెడ బాయకు" - ఆల్ఫ్రెడ్ త్యాగరాజ్ పామర్ - 36 | — | |
| 3. | "Abide with us" — | "విరోధి మయు మంకు" — - 634 | — | |
| 4. | "All Glory laud" -Theodulf of Orleans - d.821 | "పాటల్ హోసన్నా పాటల్" - ఆల్ఫ్రెడ్ త్యాగరాజ్ పామర్ - 100 | లాటిన్ | |
| 5. | "All Glory be to God" Nikolaus Decius, 1526 -(Allein Gott) | "పై నున్న దైవ కృపకు" — - 630 | లాటిన్ | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - ఉత్కర్త - కాలం | అనువాద కీర్తన - ఉత్కర్త - ఆం.క్రై.కీ.పు. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 6. | "All hail the power" | "శ్రీ రక్షకుని నామము" | — | * |
| | - Edward Perronet - 1780 | - జాన్ ఎడ్వర్డ్ షార్ప్ - ౯౭ | | |
| 7. | "All to Jesus" | "యేసు స్వామి నీకు నేను" | — | * |
| | - Judson W. Van De Venter (1855-1938) | - ఎమ్. జె. రామంజులు - 4౬౪ | | |
| 8. | "Angels from the realms" | "రండి పాడుదుంరండి" | — | * |
| | - James MontGomery - 1816 | - బంగారు దావీదు - 132 | | |
| 9. | "Art thou weary" | "అలసట పడ్డ నీవు" | లాటిన్ | |
| | - John Mason Neale - 1861 | - — - 410 | | |
| 10. | "Awake my soul" | "నా యాత్మ మేలా మేల్కొని" | — | * |
| | - Samuel Medley - 1778 | | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆంధ్ర క్రై. గీ. సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు సంకీర్తన |
|---|---|---|---|---|
| 11. | "Be not swift to" | "వేగ త్వరపడకు కోర్కెతో" | — | * |
| | — | - బర్నార్డ్ లూకాస్ - 331 | | |
| 12. | "Beautiful Saviour" | "సుందర రక్షకా" | జర్మన్ | |
| | - Münster Gesangbuch - 1677 | - పి. ఘూల్ ట్సె | | |
| 13 | "Before Jehovah" | "యెహోవా గద్దె ముందట" | — | * |
| | - Isaac Watts - 1674-1748 | - ఇ. స్క్వైవెల్ - 33 | | |
| 14 | Blessed assurance | "యేసు నా వాడని నమ్మెదు" | — | * |
| | - F. J. Alstene | - - 346 | | |
| 15 | Blessed are the | "దేవపుత్రులందరు" | — | * |
| | — | - జాన్ స్మిత్ వార్డ్ లం - 348 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.కీ.సం. | మూల ఛందు | సరాసరి ఇంగ్లీషు సంకేతాలు |
|---|---|---|---|---|
| 16. | "Blest be tai that" - John Fawcett - 1772 | "స్నేహంపు బంధము" - ఏ.బి. మాసిలామణి - 606 | — | * |
| 17. | "Brightest and best" - Reginald Heber - 1811 | "వేకువ చుక్కల శ్రేష్ఠమైనదాన" - 134 | — | * |
| 18. | "Christ the Lord" - Wesley, Charles - 1739 | "క్రీస్తు నేడు లేచెను" - జాన్ ఇ.జెల్లి - 222 | లాటిన్ | |
| 19. | "Christ is risen" - John S.B. Monsell - 1863 | "క్రీస్తు లేచె హల్లెలూయ!" - 629 | — | * |
| 20. | "Christians awake" - John Byrome - 1692 - 1763 | "క్రైస్తవులారా లెండి ఈనాడు" - బర్నార్డ్ లూకాస్ - 130 | — | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు మట్టులు |
|---|---|---|---|---|
| 21. | "Come holy spirit" | "దైవాత్మ పరిశుద్ధుడా" | — | * |
| | - Isaac Watts - 1674 - 1748 | - జాన్ స్మిత్ వార్డ్లా - 242 | | |
| 22. | "Come holy spirit God" | "దేవుండవైన యాత్మరా" | జర్మన్ | |
| | - Martin Luther - 1524 | - 624 | | |
| 23. | Come thou Almighty | "సర్వేశా రమ్మసి" | ఇటలీ | |
| | - Charles Wesley - 1707 - 1788 | - బంగాలు దావీదు - 34 | | |
| 24. | "Come to the saviour" | "యేసుని దరి వేగము రా" | — | * |
| | - G. F. Roott - 1820 - 1895 | - జాన్ ఆవెర్లీ - 355 | | |
| 25. | "Come ye people hear" | "జనులందరూ వినండి" | — | * |
| | — | - జాకబ్ చెంబర్లీన్ - 311 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆంధ్ర క్రై. గీ. సం. | మూలభాష | సంగీత ఇంగ్లీషు నుండి తెలు |
|---|---|---|---|---|
| 26. | "Day is dying in the" | " పొద్దు క్రుంకుచున్నది" | — | * |
| | - Mary. A. Lathbury - 1877 | - బంగారు దానియేలు - ౮౮ | | |
| 27. | "Deck thyself with Joy" | " సీయోను శృంగారించుకొమ్ము" | జర్మన్ | |
| | — | - జె. ఫ్రాంక్ - 62౫ | | |
| 28. | "Down in the Valley" | "నా రక్షకుని వెంబడింతు" | — | * |
| | - W. A. Cushing, 1823-1902 | - ఆల్ఫ్రెడ్ ఆగస్టస్ పామర్ - 426 | | |
| 29. | "For all the Saint" | "సద్భక్తి తోడ సాక్షులై" | — | * |
| | - William Walsham How - 1864 | - హెచ్. హెచ్. డేవిస్ - ౫00 | | |
| 30. | "From Greenlands" | "గ్రీన్లాండ్ దేశస్థులను | — | * |
| | - Reginald Heber - 1819 | - రెవ. బెంజిమిన్ - 286 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల భాష | పరాస 8 ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 31. | "Glorious things of three" - Newton, John - 1776 | "దేవుని సీయోను పురమా" - పి. పి. బెన్లీ - 268 | ఆస్ట్రియన్ | |
| 32. | "Go preach my gospel" — | "చాటించుడి మనుష్యజాతికి" - 470 | — | * |
| 33. | "God be with you" - Jeremiah. E. Rankin - 1882 | "ముందు కందరును జెరను" - 607 | — | * |
| 34. | "Got Ist die liebe" - A. Rischi | "దేవుండు ప్రేమ రక్షణకై" - 626 | జర్మన్ | |
| 35. | "Gracious spirit Holy" - Christopher Wordsworth - 1862 | "దివ్య పావనాత్మ" - బర్నార్డ్ లూకాస్ - 241 | — | *. |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల భాష | నేరుగా ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 36. | "Guide me, O thou" | "నడుపుము మహా యెహోవా" | వెల్ష్ | |
| | - William Williams - 1745 | - హెర్రి. హెచ్. డేవిస్. 429 | | |
| 37. | "Hail to the lords" | "నమస్కరింప రండి" | – | * |
| | - James Montgomery - 1821 | - బర్నార్డ్ లూకాస్ - 103 | | |
| 38. | "Hark! The Herald" | "దూత పాట పాడుడి" | – | * |
| | - Charles Wesley - 1739 | - జె. ఇ. పాడ్‌ఫీల్డ్ - 127 | | |
| 39. | "Have Thine Own" | "నీ చిత్తంబేను నా చిత్తంబే" | – | * |
| | - A. A. Pollard - 1862-1934 | - ఎమ్. ఇ. రామంజులు - 449 | | |
| 40. | "He leadeth me" | "ఆహా నాకెంతానందము" | – | * |
| | - J. H. Gilmore - 1859 | - 431 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్తృత్వం - కాలం | అనువాద కీర్తన - కర్తృత్వం - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | నేరుగా ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 41. | "Here O my Lord" | "యేసూ. నిన్ జూతు" | — | * |
| | - Horatius Bonar - 1855 | — - 284 | | |
| 42. | "Holy Holy Holy Lord" | "శుద్ధి శుద్ధి శుద్ధి సర్వశక్తప్రభు" | — | * |
| | - Reginald Heber - 1826 | - జేకబ్ చాంబర్లేన్ - 40 | | |
| 43. | "How Great thou" | "సర్వయుడా! విస్మయమొంద" | రష్యా - స్వీడిష్ | |
| | - Carl Boberg - 1859-1940 | - వి. నెస్మిత్ - 67 | | |
| 44 | "How sweet the" | "నా యేసు నామ మధురము" | — | * |
| | - John Newton - 1776 | — - 147 | | |
| 45. | "I am Coming to the" | "సిలువ యొద్ద చేరుదున్" | — | * |
| | - W. Meckdonald - 1820-1901 | - జాన్ ప్రకాశెల్లి - 211 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 46. | "I am thine O Lord" - Fanny J. Crosby - 1875 | "నేనీ వాడనై యుండగోరెదన్" - జేకబ్ చెంబర్లేన్ - 454 | — | * |
| 47. | "I gave my life" - Frances. R. Havergal - 1872 | "సంపూర్ణ జీవము సంపత్తి" — - 453 | — | * |
| 48. | "I hear thy welcome" - Luis Heartsow - 1828-1919 | "ఓ యేసు రక్షకా" - జేకబ్ చెంబర్లేన్ - 335 | — | * |
| 49. | "I need thee every" - Annie. S. Hawks - 1872 | "యేసు నా ప్రభువా" - బర్నార్డ్ లూకాస్ - 427 | వెల్ష్ | |
| 50. | "I want to be like" — | "శ్రీ యేసు లీతిగాను నే" - బర్నార్డ్ లూకాస్ - 529 | — | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - క్రై. కీ. సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగులో |
|---|---|---|---|---|
| ౫౧. | "In the Cross of Christ" | "క్రీస్తు సిల్వ నాదు గొప్ప" | — | * |
| | - John Bowring - 1825 | — - 623 | | |
| ౫౨. | "In the secret of His" | "నీదు సన్నిధానమందు" | — | * |
| | - Hellen Lakshmi Gorey | - జేకబ్ చెంబర్లైన్ - 436 | | |
| ౫౩. | "It came upon the" | "ఆ రక్షకుండు పుట్టగా" | — | * |
| | - Edmund Hamilton Sears - 1850 | - బర్నార్డ్ లూకాస్ - 129 | | |
| ౫౪. | "Jesus bids us" | "ప్రాణించుడీ యను సాక్ష్యము" | — | * |
| | - Emili. H. Miller | - బర్నార్డ్ లూకాస్ - ౫౫7 | | |
| ౫౫. | "Jesus gentle" | "చిన్నవారి ప్రియయేసు" | — | * |
| | — | — - ౫౫4 | | |

| వరుస సంఖ్య | ఆంగ్లేయ కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.కీ.నెం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| ౫6. | "Jesus keep me near" | "సిల్వసెంత యేసువా" | — | * |
| | - Fanny J. Crosby - 1869 | - ఆల్ఫ్రెడ్ బ్యాగాన్ పామర్ - 340 | | |
| ౫7. | "Jesus Lover of my Soul" | "యేసు ఆత్మ ప్రియుడా" | — | * |
| | - Charles Wesley - 1740 | - ఇ. న్యూవెల్ - 408 | | |
| ౫8. | "Jesus loves me this" | "యేసు నన్ను ప్రేమించి" | — | * |
| | - Anna B. Warnar 1820-1915 | - శైశవ పెంబర్టన్ - ౫౫8 | | |
| ౫9. | "Jesus shall reign" | "శ్రీ యేసు రాజ్యముండును" | — | * |
| | - Isaac Watts - 1719 | - జాన్ స్మిత్ వార్డ్లా - ౨87 | | |
| 60. | "Jesus still lead on" | "జీవమార్గమున నాకు" | జర్మన్ | |
| | - Nicholas Gingendorf, 1700-60 | - వి. గిడియోనింగ్ | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.కీ. సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
| --- | --- | --- | --- | --- |
| 61. | "Jesus the very thought" - Bernard of Clairvaux (-1091-1153) | "యేసూ నీ దివ్య ధ్యానము" - టి.వి.లారెన్సు - 635 | లాటిన్ | |
| 62. | "Jesus thy blood and" - Nicolaus L. Zingendorf - 1700-60 | "యేసూ! నీ రక్త నీతులు" — - 631 | జర్మన్ | * |
| 63. | "Joy to the world" - Isaac Watts - 1719 | "హాయి లోకమా (ప్రభు వచ్చెన్" - శేకస్ వెంబర్లిన్ - 131 | — | * |
| 64. | "Just as I am without" - Charlotte Elliott - 1836 | "ఉన్నట్టు నేను వచ్చెదన్" హెచ్. హర్లీ - 334 | — | * |
| 65. | "Lead kindly light" - John Henry Newman - 1833 | "ఓ దివ్య కాంతి" - శేకస్ వెంబర్లిన్ - 428 | — | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - రచయిత - కాలం | అనువాద కీర్తన - రచయిత - ఆం.క్రై.గీ.సం. | మూల భాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 66. | "Let us with a"<br>- John Milton - 1623 | "కృపగల దేవుని"<br>- బర్నార్డ్ లూకాస్ - 38 | — | * |
| 67. | "Lord dismiss"<br>- John Fassette - 1773 | "కర్తా మమ్మును దీవించి"<br>— - 616 | సిసిలియన్ | |
| 68. | "Lord I hear of"<br>- Elizabeth Codner 1824-1919 | "యేసూ నీ సదాత్మ"<br>- జైకబ్ ఛేంబర్లేన్ - 385 | — | * |
| 69. | "Love divine all"<br>- Charles Wesley - 1747 | "దైవ ప్రేమ పుష్కలాని<br>- హెన్రి హెచ్. డేవిస్ - 66 | — | * |
| 70. | "Low in the Grace"<br>- Robert Lowry - 1872 | "యేసు సమాధిలో"<br>- పంగోయుదావీదు - 221 | — | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - రచయిత - కాలం | అనువాద కీర్తన - రచయిత - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | సంగీతం ఇవ్వబడిన తెలుగు |
|---|---|---|---|---|
| 71. | "Master speak thy" | "నాధా సమూయేలు రీతి" | — | * |
| | - Frances. R. Havergal. 1836-'79 | - హెన్రీ. హెచ్. డేవిస్ - 425 | | |
| 72. | "Must I go and" | "ఇట్టి వెరి నీ యెదుట" | — | * |
| | - Charles. C. Luther - 1847-1924 | — - 471 | | |
| 73. | "My faith looks" | "ఓ దేవా రక్షకా" | — | * |
| | - Ray Palmer - 1830 | - సి. ఎచ్. కంటర్ - 39౨ | | |
| 74. | "Nearer My God to thee" | "నా దేవ ప్రభూ" | — | * |
| | - Sarah Flower Adams 1805-1848 | - బర్నార్డ్ లూకాస్ - 370 | | |
| 75. | "Now thank we all our" | "సర్వాద్భుతంబులకై" | — | * |
| | - Martin Rinkart - 1648 | - హెచ్. పార్కర్ - 36 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల గ్రంథం | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
| --- | --- | --- | --- | --- |
| 76. | "O Come all ye faithful" - Frederick Oakeley - 1841 | "ఓ సద్భక్తులారా" - బర్నార్డ్ లూకాస్ - 126 | లాటిన్ | |
| 77. | "O Christians leagued" - Lillian Weaver Cassday - 1893 | "ఓ క్రీస్తు భక్తులారా" — - 530 | — | * |
| 78. | "O day of rest and" - Christopher Wordsworth - 1862 | "సుక్షేమ శుభ కాల" - జేకబ్ బెంజిమెన్ - 69 | జర్మన్ | |
| 79 | "O due froehliche" - Sicilian Mariner | "సౌఖ్యానందము దివ్వు" - 641 | సిసిలియన్ | |
| 80 | "O for a thousand" - Charles Wesley 1707-1788 | "కృపా విమోచకా" — - 39 | — | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల భాష | సరాసరి ఇంగ్లీషునుండి తెలుగు |
|---|---|---|---|---|
| 81. | "O God our help" | "ఇన్నాళ్ళు మాకు సాయమై" | — | * |
| | - Isaac Watts" 1674-1748 | - గ్రిఫిత్ జ్యాగరాజ్ పామర్ - 35 | | |
| 82. | "O How shall I receive" | "నిన్నెట్లు చేర్చుకొందు" | లాటిన్ | |
| | - St. Theodulph | — - 627 | | |
| 83. | "Oh Happy day" | "హా యానంద సుదినము" | — | * |
| | - Philip Dodridge (1702-1751) | - బర్నార్డ్ లూకాస్ - 345 | | |
| 84. | "O Little town of" | "ఓ బెత్లెహేము గ్రామమా" | — | * |
| | - Philip Brooks - 1868 | — - 133 | | |
| 85. | "O perfect Love" | "మానవ జ్ఞానంబును" | — | * |
| | - Dorothy Frances Gurney 1858-1932 | - గ్రిఫిత్ జ్యాగరాజ్ పామర్ - 365 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల భాష | సరాసరి ఇంగ్లీషునుండి తెలుగు |
|---|---|---|---|---|
| 86. | "O sacred Head once" | "గాయంబులతో నిండారు" | లాటిన్ | |
| | - Paul Gerhardt - 1656 | - విలియం గిడెబెనింగ్ - 210 | | |
| 87. | "One there is above" | "శ్రేష్ఠుడెల్ల వారలను" | — | * |
| | - John Newton - 1779 | - జాన్ హే - 176 | | |
| 88. | "Onward Christian" | "క్రీస్తు యోధులారా" | — | * |
| | - S. Baring Gould - 1865 | - జేకబ్ బెంజమిన్ - 362 | | |
| 89. | "Our blest Redeemer" | "శ్రీ యేసు స్వామి" | — | * |
| | H. Aber - 1829 | - జేకబ్ బెంజమిన్ - 240 | | |
| 90. | "Pass me not O" | "రక్షకా నన్ను మర్వకు" | — | * |
| | - Frances J. Alestene<br>Fanny Crosby - 1820-1915 | - జాన్ ఓ పెల్లి - 387 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆంధ్ర క్రై.గీ.సం. | మూలగ్రంథం | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
| --- | --- | --- | --- | --- |
| 91. | "Praise God from" | "మేళ్లన్ని యొసగు దేవుని" | జెనీవన్ | |
| | - Thomas Kenn - 1637-1711 | - సి. కేమ్సు - 617 | | |
| 92. | "Praise him Praise" | "స్తుతి స్తుతి సదయుడైన" | – | * |
| | - Fanny Crosby 1820-1915 | - కేశవ పెంబర్లిన్ - 99 | | |
| 93. | "Praise to the Lord" | "ప్రియమైనట్టి నా యాత్మ" | జర్మన్ | |
| | - Joachim Neander - 1680 | - - 622 | | |
| 94 | "Rejoice the Lord" | "మనుజ స్మరించిన" | – | * |
| | - Charles Wesley - 1744 | - - 102 | | |
| 95. | Rescue the perishing | "పాపము వలన చెడిన" | – | * |
| | - Frances J. Alestene 1820-1915 | - కేశవ పెంబర్లిన్ - 468 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల ఛందస్సు | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 96. | "Rest of the weary" | "మా శ్రమలన్ని తీర్చితివి" | — | * |
| | - John Mansell - 1863 | - బర్నార్డ్ లూకాస్ -409 | | |
| 97. | "Rock of ages" | "నాకై చీల్చబడ్డ రాయి" | — | * |
| | - Augustus M. Tolpady - 1776 | - ఎం.ఎ. పార్కర్ - 342 | | |
| 98. | "Safe in the arms of" | "యేసుని చేతులందు" | — | * |
| | - Frances J. Alestene - 1820-1915 | - పి. యూల్‌జెన్ -498 | | |
| 99. | "Saviour again to thy" | "ఇంకొక్కసారి నీ దివ్యనామము" | — | * |
| | - John Ellerton - 1866 | - బర్నార్డ్ లూకాస్ - 57 | | |
| 100. | "Saviour like a shepherd" | "యేసు మమ్ము నడిపించు" | — | * |
| | - Dorothy A. Thrupp - 1779-1847 | - జేమ్స్ వెంబర్లీన్ -432 | | |

| వరుస సంఖ్య | ఆంగ్లమూల కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | సంపుటి ఆంగ్లమూలమరితెలుగు |
|---|---|---|---|---|
| 101. | "Saviour Sprinkle" | " యేసు నీదు శాంతి వల్ల" | — | * |
| | - Arthor. C. Cones 1857 | ఆగ్నెస్ ఐ. షాండే - 336 | | |
| 102. | "Silent night Holy night" | "శుద్ధ రాత్రి సద్దణంగ" | జర్మన్ | |
| | - Joseph Mohr - 1818 | — - 128 | | |
| 103. | "Sing them Over again" | " దాప్పు సెలుసు ఒండును" | — | * |
| | - Philip Bliss | - అల్ఫ్రెడ్ ల్యాగరాజ్ పామర్ - 384 | | |
| 104. | " Sinners Jesus will" | " ఎంత పాపినైనను" | — | * |
| | - Erdman Newmestar 1671-1756 | - అల్లం పెదవీరాస్వామి - 339 | | |
| 105. | "Sowing in the morning" | " రేపు మంపు గూడ రమ్మనైన" | జర్మన్ | |
| | - K. Shah | - అల్ఫ్రెడ్ ల్యాగరాజ్ పామర్ - 467 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - కర్త - కాలం | అనువాద కీర్తన - కర్త - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 106. | "Stand up stand up" - George Duffield - 1858 | "ఓ యేసు భక్తులారా" జాన్ షా - 363 | — | * |
| 107. | "Stars all bright" - David | "చుక్కలెల్ల మింట" - 628 | — | * |
| 108 | "Sun of my soul" - John Keble - 1820 | "నా యేసు ప్రభు సూర్యుడా" - జేకబ్ చేంబర్లేన్ - 64 | — | * |
| 109. | "Sweet hour of" - William Walford 1772-1850 | "ఓ ప్రార్థనా సుప్రార్థనా" — - 384 | — | * |
| 110. | 'Take my life and' - Frances R. Havergal - 1874 | 'నాదు ప్రాణమా ప్రభో' - జాన్ ఇ.సెల్లి - 450 | — | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.కీ.సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలుగు |
| --- | --- | --- | --- | --- |
| 111. | "Take the name of" - L. Baxter, 1809-1874 | "యేసు నామము స్మరించు" - జాన్ ఓ బెల్లీ - 148 | – | * |
| 112. | "The Church's one" - Samuel Johnstone - 1866 | "ఈ సంఘంపు పునాది" - ఆల్ఫ్రెడ్ త్యాగరాజ్ పామర్ - 264 | – | * |
| 113. | "The great Physician" - William Hauber 1811-1877 | "మహా వైద్యుండు వచ్చెను" - ఆల్ఫ్రెడ్ త్యాగరాజ్ పామర్ - 312 | – | * |
| 114. | "The happy Christmas" Nicolai F.S. Grundlvig-1872 -(Emmanuel) | "క్రిస్మసు మరల వచ్చెన్" - 640 | జర్మన్ | |
| 115. | "The Love of God." | "దేవుని గొప్ప ప్రేమను" - ఏ.బి. మాసిలామణి - 65 | – | * |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూలభాష | సరాసరి ఇంగ్లీషు నుండి తెలు |
|---|---|---|---|---|
| 116. | "The strife is over" | "హల్లెలూయ హల్లెలూయ" | లాటిన్ | |
| | - William. W. Monk - 1695 | — -632 | | |
| 117. | "The voice that breathed" | "ఏదేన్ వనంబునందు" | — | * |
| | - John Kebel 1792-1866 | - ఆల్ఫ్రెడ్ త్యాగరాజ్ పామర్ - 566 | | |
| 118. | "There is a fountain" | "ఇమ్మానుయేలు రక్తము" | అమెరికన్ | * |
| | - William Cowper 1731-1800 | - హెన్. హార్సి - 343 | | |
| 119. | There is a land that is | "రవికాంతికి మించినదౌ" | — | * |
| | — | - ఇంన్ ఏంజెల్లో -499 | | |
| 120. | "There shall be showers" | "ప్రకరవంబుల్లావిండ" | — | * |
| | Daniel. W. Whittle 1840-1901 | — -386 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల భాష | సంఖ్య 8 ఇంగ్లీషు నుండి తెలు |
|---|---|---|---|---|
| 121. | "Thy life was giver" | "సమృద్ధి జీవము" | — | * |
| | Frances R. Havergal - 1858 | — -4౫౨ | | |
| 122. | "To the work to the" | "జాగ్రత్త జాగ్రత్త" | — | * |
| | Fanny Crosby - 1820-1915 | - జేకబ్ చెంబర్లేన్ - 469 | | |
| 123. | "We are but little" | "నే బీద చిన్నపిల్లను" | | * |
| | - Cecil Frances Alexander - 1848 | - బర్నార్డ్ లూకాస్ - ౫56 | | |
| 124. | "We give thee but" | "మేమిచ్చు కానుకల్" | — | * |
| | - William Walsham How - 1858 | - ౫76 | | |
| 125. | "We have heard" | "శుభవార్త వింటిమి" | — | * |
| | - Priscilla Jane Owens 1829-1907 | - జేకబ్ చెంబర్లేన్ - ౨88 | | |

| వరుస సంఖ్య | ఇంగ్లీషు కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.సం. | మూల గ్రంథం | సరాసరి ఇంగ్లీషునుండి తెలు |
|---|---|---|---|---|
| 126. | "What a friend we" | "ప్రేమగల మన యేసు" | — | * |
| | - Joseph M. Scriven - 1855 | — - 407 | | |
| 127. | "What can wash" | "దాగు నేది మంపును" | — | * |
| | - Robert Lowry - 1826-1899 | - జేకబ్ వెంకట్లిన్ - 341 | | |
| 128. | "When all my labours" | "శృంగార దినము చేరగానే" | — | * |
| | - Charles Hoomer Gabriel 1856-1932 | — - ౮13 | | |
| 129. | "When I survey" | "మహాత్ముడైన నా ప్రభు" | — | * |
| | - Isaac Watts - 1707 | హెన్రి హెచ్. డేవిస్ - ౨12 | | |
| 130. | "When the trumphet". | "అంత్య దినమందు దూత" | — | * |
| | - James M. Black - 1856-1938 | — - 497 | | |

| వరుస సంఖ్య | ఆంగ్లేయ కీర్తన - తత్కర్త - కాలం | అనువాద కీర్తన - తత్కర్త - ఆం.క్రై.గీ.పు. | మూలభాష | సరాసరి ఆంగ్లేయ నుండి తెలుగు |
|---|---|---|---|---|
| 131. | "When upon life's" | " జీవితంబు ఘోరకష్టనష్టంబుల్" | — | * |
| | - Johnson Otman - 1856 - 1922 | — - 371 | | |
| 132. | "Where shall the soul" | " నా యాత్మకు నెవ్వరిది " | — | * |
| | — | - 633 | | |
| 133. | "Whither pilgrims" | " పరదేశి పుణ్యక్షేత్ర " | — | * |
| | — | - బర్నార్డ్ లూకాస్ - 487 | | |
| 134. | "Yield not to" | " సోధనకు విందు చేటిరియుడు " | — | * |
| | - Horatio. R. Palmer - 1868 | - ఇర్విన్ ల్యోగరాష్ పామరు - 369 | | |

Ref. 1. The Methodist Hymnal
2. Common Service Book with Hymnal
3. Great Hymns Of the Faith
4. Christian Youth Hymnal

ఇంగ్లీషు కీర్తనలు తెలుగులోనికి అనువదింపబడినా, ఇంగ్లీషు బాణీలలో పాడబడడం గమనించదగిన విశేషం. ఆంగ్ల మిషనరీలు ఆంధ్రదేశానికి వచ్చిన మొదటిలో, తెలుగుక్రైస్తవులతో కలిసి ఆరాధనలు జరపడానికి ఇవి ఎంతగానో ఉపకరించాయి. వీటిని అనువదించినవారు ఉభయ భాషా ప్రవీణులు (ఆంగ్లాంధ్రాలలో) తక్కువ. కొన్ని కీర్తనలు మిషనరీ పర్యవేక్షణలో అనువదించబడి ఉండవచ్చును. మరి కొన్నింటిని ఆంగ్లేయులే స్వంతగా అనువదించారు. వీటిలో భాష పటిష్టంగా లేకపోయినా, భావం మాత్రం చెడలేదు. మూల కీర్తనలో దీర్ఘాక్షరం ఉన్న చోట దీర్ఘంగాను, హ్రస్వాక్షరమున్న చోట హ్రస్వంగాను అక్షరాలను నిలపడం వలన ఇవి మూల రాగాలలోనే పాడడానికి అనుకూలంగ ఉన్నాయి.

ఈ కీర్తనలలో తెలుగుకు జాతీయమైన యతిప్రాసలు లేవు. మాత్రాఛందస్సు మాత్రముంది. కనుక పాడడానికి అనుకూలంగ ఉన్నా భాషా పరిజ్ఞానం లేనివారు అనువదించడం వలన వీటిలో భాషాదోషాలు లక్షణా విరుద్ధ ప్రయోగాలుండవచ్చును. కాని మరికొన్ని అనువాద కీర్తనలు భాషానిష్ణాతులు వ్రాయడం వలన యతిప్రాసలతో, భావసంపదతో, రసపుష్టితో అలరారుతున్నాయి. ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్, అల్లూరి పెద వీరాస్వామి, బంగారు దావీదు, మద్దెల యోషయా రామాంజులు, డా. ఏ. బి. మాసిలామణి ప్రభృతులు ఛందోబద్ధంగ, భక్తిరస ప్రధానంగా తెలుగు కీర్తనలు అనువదించారు. వీటిలో క్రీస్తు సిలువ మరణాన్ని వర్ణించే, కరుణ రసాత్మక కీర్తనలు ఉత్తమ కోవకు చెందినవి. ఆంధ్రులు కాకపోయినా, తెలుగు మాతృభాష కాకపోయినా, ఈ భాష తీయ్యందనానికి మురిసి, ఛందోబద్ధంగా అనువదించిన దొరలు ఏ. నేస్మిత్, బర్నార్డ్ లూకాస్, జేకబ్ చేంబర్లేన్, హెచ్. పార్కర్, హెచ్. హెన్రీ డేవిస్, ఖాన్ ఆవెర్లీ, పాడ్ఫీల్డ్ మొదలయినవారు

ఇంగ్లీషు కీర్తనలు తెలుగులోనికి అనువదించబడినా, ఇంగ్లీషు బాణీలలో పాడబడడం గమనించదగిన విశేషం. ఆంగ్ల మిషనెరీలు ఆంధ్రదేశానికి వచ్చిన మొదటిలో, తెలుగు క్రైస్తవులతో కలిసి ఆరాధనలు జరపడానికి ఇవి ఎంతగానో ఉపకరించాయి. వీటిని అనువదించినవారిలో ఉభయ భాషా ప్రవీణులు (ఆంగ్లాంధ్రాలలో) తక్కువ. కొన్ని కీర్తనలు మిషనెరీల పర్యవేక్షణలో అనువదించబడి ఉండవచ్చును. మరి కొన్నింటిని ఆంగ్లేయులే స్వంతగా అనువదించారు. వీటిలో భాష పటిష్టంగా లేకపోయినా, భావం మాత్రం చెడలేదు. మూల కీర్తనలో దీర్ఘాక్షరం ఉన్న చోట దీర్ఘంగాను, హ్రస్వాక్షరమున్న చోట హ్రస్వంగాను అక్షరాలను నిలపడం వలన ఇవి మూలరాగాలలోనే పాడడానికి అనుకూలంగ ఉన్నాయి.

ఈ కీర్తనలలో తెలుగుకు జాతీయమైన యతిప్రాసలు లేవు. మాత్రాఛందస్సు మాత్రముంది. కనుక పాడడానికి అనుకూలంగ ఉన్నా భాషాపరిజ్ఞానం లేనివారు అనువదించడం వలన వీటిలో భాషాదోషాలు, లక్షణ విరుద్ధ ప్రయోగాలుండవచ్చును. కాని మరికొన్ని అనువాద కీర్తనలు భాషానిష్ణాతులు వ్రాయడం వలన యతిప్రాసలతో, భావసంపదతో, రసపుష్టితో అలరారుతున్నాయి. ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్, అల్లూరి పెద వీరాస్వామి, బంగారు దావీదు, మద్దెల జోషియా రామాంజులు, డా. ఏ. బి. మాసిలామణి ప్రభృతులు ఛందోబద్ధంగ, భక్తిరస ప్రధానంగా తెలుగులోకి కీర్తనలు అనువదించారు. వీటిలో క్రీస్తు సిలువ మరణాన్ని వర్ణించే, కరుణ రసాత్మక కీర్తనలు ఉత్తమకోవకు చెందినవి. ఆంధ్రులు కాకపోయినా, తెలుగు మాతృభాష కాకపోయినా, ఈ భాష తియ్యందనానికి మురిసి, ఛందోబద్ధంగ అనువదించిన దొరలు ఏ. నేస్మిత్, బర్నార్డ్ లూకాస్, జేకబ్ చేంబర్లేన్, హెచ్. పార్కర్, హెచ్. హెన్రీ డేవిస్, జాన్ ఆవెర్లి, పాడ్‌ఫీల్డ్ మొదలయినవారు!

సంకీర్తనలకు యతిప్రాసలు - అలంకారంగానే కాక, గాన సౌలభ్యాన్ని కూడ కలిగిస్తాయి. గణాల లెక్క లయకు తోడ్పడుతుంది. ఆంగ్ల కవితలో కూడ గణాలు (metre) లయ (Rhythem) యతులు (alliteration) అంత్యప్రాస (Rhyme) మాత్రాఛందస్సులు అవశ్యం ఉంటాయి. ఇవి మాధుర్యాన్ని, శ్రావ్యతని కవితకు ఆపాదిస్తాయి. యతి ప్రాసలు సమకూర్చే మాధుర్యాన్ని ఆశించే మన అనువాదకులు కూడ వాటిని పరిష్కరించక, ఆంగ్ల సంగీత బాణీలో పాడుతున్న కీర్తనలకు కూడ వాటిని సమకూర్చారు. ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్, బర్నార్డ్ లూకాస్, మద్దెల జోషియా రామంజులు, హెచ్. పార్క్, శేకవ చేంబర్లేన్ ఇటువంటి సంప్రదాయ బద్ధమయిన అనువాదాలను చేసారు. ఉదా॥కు

1. "When I survey the wondrous Cross
On which the Prince of Glory died"...
(-Isaac Watts)

" మహాత్ముడైన నా ప్రభు
విచిత్ర సిల్వఁజూడ నా
యాస్తిన్ నష్టంబుగా నెంచి
గర్వం బణంగఁ ద్రొక్కుదున్..." - హెచ్. హెన్రీ డేవిస్.

2. " O God our help in ages past
Our hope for years to come"... -(Isaac Watts)

"ఇన్నాళ్ళు మాకు సాయమై
యీ ముందుకును మా
యున్నత గృహ మండపై
యెప్పుడు దైవమా" - ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్.

3. Christians, awake, salute, the happy morn
Whereon the Saviour of the world was born...
(- John Byrom)

"క్రైస్తవులారా! లెండి యీనాడు
క్రీస్తేసు పుట్టెనంచు పాడుఁడి;
ప్రసన్నుఁడైన తండ్రి ప్రేమను
ఆసక్తి పరులై కీర్తించుఁడి
క్రీస్తేసు మానవాళి తోడను
నశింప వచ్చెనంచు పాడుఁడి" - బర్నార్డ్ లూకాస్

4. "Praise him Praise him..." -(Fanny Crosby)

....."ఆకాశంపు గవను లార మీరు
ఆనంద పాటలను పాడుడీ
ప్రాకటంబౌ ప్రవక్త గురువు రాజు
లోకాంతంబుల్ వెలుఁగ నేలును
జీవ తోడ వేగ వచ్చును యేసు
నాకంబెల్ల నదురు నట్లుగాన్..." - జేకబ్ ఛేంబర్లేన్

5. "All to Jesus I surrender..." -

"యేసుస్వామి నీకు నేను - నా సమస్తమిత్తును
నీ సన్నిధిలో వసించి - ఆసతో సేవింతును
నా సమస్తము - నా సమస్తము
నా సురక్షకా నీకిత్తు - నా సమస్తము"
- మద్దెల జోషియా రామాంజులు

Sweet hour of Prayer... - William Walford

అనువాద కీర్తనకారుడు ఎవరో తెలియదు. ఈ కీర్తనలోని నాలుగు చరణాలు ఎంత నిబిడపదబంధాలతో, ప్రాసతో కూర్చబడినాయో, అనువాదకుని నేర్పరితనం ప్రతి అక్షరంలో సుస్పష్టంగా గోచరిస్తుంది.

1. ఓ ప్రార్థనా సుప్రార్థనా
నీ ప్రాభవంబున్ మరతునా!
నా ప్రభువున్ ముఖాముఖిన్
నేఁ బ్రణుతింతు నీ ప్రభన్
నా ప్రాణమా సుప్రార్థనా
నీ ప్రేరణంబుచేఁ సదా
నీ ప్రేమధారఁ గ్రోలుదు
నో ప్రార్థనా సుప్రార్థనా.

2. పిశాచి నన్ను యుక్తితో
వశంబు చేయఁ జూచుచో
నీ శాంతమైన దీప్తియే
నా శంకలెల్ల మాన్పున్
నీ శక్తి నేను మరతునా
నా శైలమైన ప్రార్థనా
నా శోకమెల్లఁ దీర్చెడు
విశేషమైన ప్రార్థనా

3. నీ దివ్యమైన రెక్కలే
నా దుఃఖ భారమెల్లను
నా దేవుఁ డేసు నెంతయు
మోదంబుఁ గొంచుఁ జూచును
సదా శుభంబు లొందను
విధంబుఁ జూప నీవెగా
నా ధైర్యమిచ్చు ప్రార్థనా
సుధా సుధార ప్రార్థనా

4. అరణ్యమైన భూమిలో
నా రమ్యమైన పిస్గానగం
బు రంగుగాను నెక్కినా
చిరగృహంబుఁ జూతును
శరీరమున్ విదల్చినేఁ
బరంబు జొచ్చు వేళలో
కరంబు నిన్ను మెచ్చెదన్
పరేశు ధ్యాన ప్రార్థనా.

(ఆం.క్రై.కీ.సం.384)

7. "Go, preach my Gospel"...

“చాటించుఁడి మనుష్యజాతి యేసు నామము
చాటించుఁడి యవశ్యమేసు ప్రేమ సారము
జనాదులు విశేష రక్షణా సునాదము.
విను పర్యంతము –
చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
శ్రీ యేసు - నామము” -(కీ.సం.470)

ఈ కీర్తన నడక లయబద్ధంగా ఉండి, వినేవారిని ఉత్సాహపూరితుల్ని చేస్తుంది.

8. "Abide with me - fast falls the eventide"..
(-Henry Francis Lyte)

“రాత్రి యయ్యె నన్నెడ బాయకు
ధాత్రి పైఁ జీకటులు గ్రమ్మెను”... (కీ.సం. ౮౬)
- ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్

9. "Rock of ages, cleft for me
Let me hide myself in Thee"..
-(Augustus M. Toplady 1776)

“నాకై చీల్చబడ్డ యో - నా యనంత నగమా
నిన్ను డాగి యుందునఁ - చెన్ను మీరఁ బారెడు
రక్తజలధారలు - శక్తి గ్రోలఁగా నిమ్ము” (కీ.సం.342)
- మెం. పార్కు

10. "Onward christian soldiers
Marching as to war"... - Sabin Baring Gould

"క్రీస్తు యోధులార
యుద్ధ మందుండి
క్రీస్తు సిల్వ మీరు
పట్టి గెల్వుడీ
మన రాజు క్రీస్తు
దండు నడ్పును
చూడు మాకు ముందు
క్రీస్తు ధ్వజము"... - జేకబ్ ఛేంబర్లేన్ (నెం.362)

కొన్ని ఇంగ్లీషు కీర్తనలని ఇంగ్లీషు రాగాలతో కాకుండా తెలుగు సంప్రదాయ సంగీతంతో స్వేచ్ఛానువాదం చేసారు. దీనికి ఆంగ్లాంధ్ర భాషలలో పాండిత్యమే కాకుండా, సంగీతంలో కూడ మంచి నైపుణ్యం ఉండి తీరాలి. పురుషోత్తమ చౌధరి వ్రాసిన "ఉన్నపాటున వచ్చుచున్నాను నీ పాదసన్నిధికో రక్షకా" అన్న కీర్తన 'Just as I am without one plea" అన్న ఆంగ్ల కీర్తనకి అనుకరణ అనవచ్చును. ఈ కోవకి చెందిన కీర్తనలు ఈ ఆంగ్ల కీర్తనలకి అనుకరణలుగ అనుకొనవచ్చును.

1. "O God our help in agespart" – "ఇన్నాళ్ళు మాకు సాయమై" (కీ.నెం. 36) – "వందనం బొనర్తుమో ప్రభో ప్రభో" అనుకరణ కర్త మత్తయి సమూయేలు – కీ.నెం. 601

2. "Jesus Lover of my soul" - "యేసూ- యాత్మప్రియుడా"
అనుకరణ - "యేసు నా యాత్మ రక్షకుండ నన్ను" - కర్త, మత్తయి సమూయేలు- క్రీ.కీ. 419.

3. "Nearer my God to thee" - "నా దేవ ప్రభువా నీ చెంతను"
అనుకరణ - "ఓ దేవ నేను నీ దాపున నుండెదన్ నీ దాపున"..
కర్త - మత్తయి సమూయేలు - క్రీ.కీ. 411

4. "The great Physician" - "మహా వైద్యుండు వచ్చెను"..
అనుకరణ - "పరమ వైద్యుడ భారతీయుల వ్యాధి బాధలు"..
కర్త - మల్లెల దావీదు - క్రీ.కీ. 599

5. "Have Thine own way Lord" - "నీ చిత్తం నేను నీ చిత్తమే"..
అనుకరణ - "సర్వ చిత్తంబు నీదే నయ్యా స్వరూప మిమ్మృతన్మయమే"..
కర్త - ఎ.చార్లెస్ కిస్సింగర్ - క్రీ.కీ. 451

6. "Holy Holy Holy Lord God" - "శుద్ధి శుద్ధి శుద్ధి సర్వశక్త"..
అనుకరణ - పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా వరదూత"..
కర్త - యెషయా వీర మర్సిస్ - క్రీ.కీ. 20

7. "O sacred Head once wounded" - గాయంబులతో నిండారు"
అనుకరణ - చూడరే సిలువను వ్రేలాడు యేసయ్యను పాడులోకం"..
కర్త - బంగోలు అబ్రహాము - క్రీ.కీ. 193

- ఈ అనుసరణలకు, అనుకరణలకు మూలంలోని భావోద్వేగం, ముఖ్య కారణం. అందులోని భావానికి పరవశించి, తన్మయత్వంతో తెలుసుల

తదనుగుణంగా కీర్తనలని రచించారు. పాశ్చాత్య సంగీత స్వర కల్పనకు అనువుగ తెలుగుపదాలని పాదాంతాలుగ వాడారు. ఉదా.కు "కాలమెల్ల నేర్చినను'; 'వేలక్రయుల్ చేసినను'; వట్టి చేయి-చాచుచును; ముట్టి సిలువఁజేరెదను (కీ.సం. 342)

..." యేసు, వచ్చెదను
నన్నుఁ గైకొనుము
నను నీ రక్తమందున
పవిత్ర పర్చుము" (కీ.సం. 335)

ఒకటి, మూడు పాదాంతాలు, రెండు, నాలుగు పాదాంతాలు అనుప్రాస యుక్తంగ ఇంగ్లీషు సంకీర్తనలలో ఉండడం ఒక విశేషం. అనువాదంలో కూడ ఈ నియమాన్ని పాటించడం గమనార్హం. ఉదా.

" Saviour, sprinkle many nations
Fruitful let thy sorrows be
By thy pains and Consolations
Draw the Gentiles un to thee"...

(Service Book & Hymnal.

" యేసు, నీదు ఖాలివల్ల
లెక్కలేని వారలు
రక్షణొంది సంతసిల్లి
నిమ్ము వారి డెందముల్
నీదు సిల్వ వింత వార్త
వింటఁజేసి రాష్ట్రముల్
చూడ నిమ్ము ప్రాణకర్త
నీ కృపా ప్రకాశముల్ (కీ.సం. 336)

తదనుగుణంగా కీర్తనలని రచించారు. పాశ్చాత్య సంగీత స్వర కల్పనకు అనువుగ తెలుగుపదాలని హలంతాలుగ వాడారు. ఉదా.కు "కాలమెల్ల నేడ్చినన్; వేలక్రతుల్ చేసినన్; వట్టి చేయి-చాచుచున్; ముక్తి సిద్ధిఁగోరెదన్ (కీ.సం. 342).

..."యేసు, వచ్చెదన్
నన్నుఁ జేర్చుము
నన్ నీ రక్తమందున
పవిత్ర పర్చుము" (కీ.సం. 335)

ఒకటి, మూడు పాదాంతాలు, రెండు, నాలుగు పాదాంతాలు అనుప్రాస యుక్తంగ ఇంగ్లీషు సంకీర్తనలలో ఉండడం ఒక విశేషం. అనువాదంలో కూడ ఈ నియమాన్ని పాటించడం గమనార్హం. ఉదా.

" Saviour, sprinkle many nations
Fruitful let thy sorrows be
By thy pains and Consolations
Draw the Gentiles un to thee"....
(Service Book & Hymnal-312)

" యేసు, నీదు జాలివల్ల
లెక్కలేని వారలు
రక్షణొంది సంతసిల్లి
నిన్నువారి డెందముల్
నీదు సిల్వ వింత వార్త
ఇంటఁగైని రాష్ట్రముల్
చూడ నిన్ను ప్రాణకర్త
[illegible] ప్రకాశముల్ (కీ.సం. 336)

## తెలుగు క్రైస్తవ కీర్తనలపై పాశ్చాత్య సంకీర్తనల ప్రభావం :

క్రైస్తవమతం భారతదేశంలో పుట్టి పెరగలేదు. దాన్ని భారతీయులకు విదేశీయులు పరిచయం చేశారు. ఆ విదేశీయులకు భారతీయ భాషలతో భారతీయసంగీతంతో పరిచయం లేనందున క్రైస్తవ సాహిత్యం, క్రైస్తవ కీర్తనలు విదేశీయంగానే ఆరంభమైనాయి. ఆరంభంలో వీటిలో దేశీయతా ముద్ర కానరాదు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనల్లో అధిక భాగం సెల్టిక్ (celtic) సంగీతం, కర్ణాటక సంగీతాల సమ్మేళనం. ఉదా॥కు

"యెహోవా గద్దె ముందట - జనంబులారా మ్రొక్కుడి
యెహోవా దేవుడే సుమీ - సృజించు, చంపు, కర్తయే."

(- ఆం.క్రై.కీ. నెం. 33)

ఈ కీర్తనకు "Before Jehovah's throne" అన్న ఐజక్ వాట్స్ (Isaac Watts) ఇంగ్లీషు కీర్తన మూలం. ఈ కీర్తన పాడబడుతున్న రాగం 'యమన్ కల్యాణ్'. ఇది ౬౫.వ.నెం. మేచకల్యాణి రాగజన్యం. దీని స్వరకల్పన -

"స సరి సాసనిని గాగ గస గమప
యె హో వా . . . గ. ద్దె ముం. ద. ట

పాప మగగరి గా పమమ గారి సా.
జ నం . బు . . లా. ర. . . మ్రొక్కుడి.
పనీ దా ని సస సనిద నిరి సా
యెహోవా దే . వు. డే . . సు. మీ.
నిని దదప పనిదప పమగ మదప .
సృజిం . చు . చం. పు . క . . ర్త . యె."

(ii) కలుగును గాక దేవునికి మహిమ - కలుగు నున్నతమైన ఘనస్థలములందున
ఇలకు సమాధానం నరుల కాయన దయ॥ (ఆం.క్రై.గీ.నెం.27)

"రిరిసారి గగపరిసా గా దపప గగరి
కలుగును గా.. క.. దే. వునికి మహిమ

దదదాదా ద దాదాపా పదాదపగ పదాసదస
కలు గు.ను.న్న త.మై న. ఘన. స్థలము లం.దు.న

దదరిసా దసాదపగప దసాదాపా దపగరి "
ఇలకు.స.మా.ధా.నం. నరుల కా.యన దయ॥

ఇది మోహన రాగ స్వరాలు.

(iii) రండి యుత్సహించి పాడుదము - రక్షణాదుర్గము మనప్రభువే .
(ఆం.క్రై.గీ.నెం.26)

"సాదనిసాసస రిరిరిసా సామపదాదప
రండి యుత్సహించి పాడుదము రక్షణా దుర్గము

మగమపమ. "
మనప్రభువే ॥

ఇది మిశ్రరాగం.

IV చాటించుడి మనుష్యజాతికేసునామము చాటించుడి యవశ్యమేసు
ప్రేమసారము జనాదులు విశేష రక్షణానునాదము విన్పింపను మందము॥
(ఆం.క్రై.గీ.నెం.470)

"ససానిదనిసాససాస దాదదాపమా
చా టించుడి మనుష్య జా తి కే సునా మము
రిరిసరి మ మాగమారి సారిసానిదా
చా టించుడి య వ శ్య మే సు ప్రే మసారము
గమపా పాదప పమగ రిగమ "
వి న్పిం ను మం. . . . దు. ము.
హరికాంభోజి రాగ స్వరాలు ఎక్కువ పడుతున్నాయి.

ఈ కీర్తనలలోని సాహిత్యం 'తెలుగే' అయినా, సంగీత రాగాలు మాత్రం పాశ్చాత్య రాగాలు. తెలుగులో సంఘటనాత్మక (sequence) కీర్తనలు వ్రాయడానికి ప్రేరణ పాశ్చాత్య సంగీతమే!

చరణాన్ని మూడుమారులు పాడి, పల్లవిని పునరుక్తం చేసినపుడే చరణం అర్థవంతమవుతుంది. పాశ్చాత్య సంగీత ప్రభావం వలననే కీర్తనలని యీ విధంగా పాడుతున్నారు.

ఉదా: "చేరి కొల్వండి క్రీస్తుని పాదముల చేరి కొల్వండి - చేరి కొల్వండి
స్థిరమతితో మీ నోరు నిండ మది కోరిక తీర" (కీ.సం. 85)

(ii) వృద్ధమనస బుద్ధి కురుచ పెద్దలకు, పెద్దపరిశుద్ధుడగు క్రీస్తులా
దిద్దు నిను ప్రేమ సరి హద్దులను మీర (బో. (కీ.సం. 473)

తెనుగులో సాంఘిక సేవా పరమైన కీర్తనల రచనకు ప్రోత్సహించింది కూడ పాశ్చాత్య కీర్తనలే!

ఉదా: "పరమ వైద్యుడు భారతీయుల వ్యాధి బాధల బాపుము వరుల
కుష్ఠురం బాపర్చుట పరమ విధియని నొప్పుము" (కీ.సం. 59)

(ii) "శుశ్రూషల్చే విధము తెలియండి ప్రియులార మీరు హెచ్చుపొందు
విధము ఇదె సుమీ పుచ్చుకొనుటకన్న చెప్పు డిచ్చుటయే కడు
ధన్యత యని హెచ్చరించి చెప్పలేదా యేసుప్రభు వపొస్తులులకు"
(కీ.సం. 574

"క్రీస్తు యోధులారా యుద్ధమాడుడీ - క్రీస్తు సిల్వ మీరు పట్టి గెల్వు" వంటి పాశ్చాత్య కీర్తనల వలన ప్రేరణను పొంది తెలుగులో ప్రేషితోద్యమ కీర్తనలు (Missionary Hymns) వెలువడినాయి.

పాశ్చాత్య సాహిత్యంలోని కాల్పనిక సాహిత్య (Romantic Literature) ప్రభావం ఇంగ్లీషు క్రైస్తవ కీర్తనలపై ప్రసరించింది. వాటిని అనుకరిస్తూ తెలుగులోనూ, బైబిలులోని 'పరమగీతాల' గ్రంథాన్ని ఆధారం చేసుకుని శృంగారాత్మక కీర్తనలు ప్రచారంలోనికి వచ్చాయి.

ఉదా. " సంఘవధువా ప్రియుడేసునికై సంసిద్ధమైనావా

3. పావురమా నీ పెదవులు తేనియ లొలుకుచున్నవా పాలుతేనెలు
జిహ్వక్రింద ఉబుకుచున్నవా తేనియ లుబుకుచున్నవా"

6. తాళవృక్షము వలె చక్కని దానవైనావా ద్రాక్షగెలలందము నీ
తనువు దాల్చియున్నదా తనువు దాల్చియున్నదా.

(ఉజ్జీవ కీర్తనలు. నెం. 199)

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలకు జవాన్ని, జీవాన్ని ప్రసాదించినవి పాశ్చాత్య క్రైస్తవ కీర్తనలు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలకు నడకను నేర్పింది పాశ్చాత్య క్రైస్తవ కీర్తనలే! భావంలో, మార్పులో పాశ్చాత్య కీర్తనల ఒరవడిలో వెలువడినాయి ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు!

# భక్తి సాహిత్యంలో

# క్రైస్తవ సంకీర్తనల స్థానం

సంగీతం ఆపాతమధురం. కనుక దానిచేత అందరూ ఆకర్షితులవుతారు. ఆదినుంచి మతానికీ, సంగీతానికి విడదీయరాని సంబంధమున్నది. భగవంతుడికీ, భక్తుడికి మధ్య సంగీతమొక సాన్నిహిత్యాన్ని ఏర్పరుస్తుంది ప్రపంచమతాలన్నింటిలో సంగీతానికి ప్రాధాన్యమున్నది. ఆధ్యాత్మిక చింతనకు ఆలవాలం సంగీతం. "సంగీతానికి నాదం ప్రధానం. సాహిత్యానికి అర్థం ప్రధానం. ఈ సంగీతసాహిత్యాల సంగమమే సంకీర్తనం. పాటలో అంతర్లీనం అయిన ఈ రెండుగుణాలే మనస్సును రంజింపజేస్తాయి. సంగీతం సత్యస్వరూపసాక్షాత్కారాని సాధనం. నాదోపాసనలో చిదానందరూపాన్ని దర్శించడం దీని ప్రత్యేకగుణం. ప్రపంచంలోని మతాలన్నిటికి ఈ మౌలికసత్యం వర్తిస్తుంది" - అంటారు ఎండ్లూరి సుధాకర్.[1]

మతోపదేశానికి, మతప్రచారానికి కీర్తనల్ని, సంకీర్తనల్ని ఉపయోగించడం అనాదిగ ఉన్న ఆచారమే. మనదేశంలో భక్తిమార్గంలో ఆయా మతాలు అతిశీఘ్రంగ వ్యాప్తిచెందడానికి కారణం భక్తుల కీర్తనలే. ఆధ్యాత్మిక జీవితాన్ని బలపరచి, స్థిరపరచడంలో కీర్తనల పాత్ర ఎంతైనా ఉన్నది. అన్ని మతాలలోని వారు కూడ కీర్తనలచేత ప్రభావితులవుతారు. కీర్తనలు విశ్వాసాన్ని పెంపొందించి, అజ్ఞానాన్ని తొలగించి, ఆత్మీయ ఉద్దీపనను కలిగిస్తాయి. ప్రసంగాలు ఉపన్యాసాలు, ఉద్బోధనలంత సమర్థవంతంగ కీర్తనలు భక్తుల్ని, ఆరాధకుల్ని భక్తిమార్గంలో నడిపిస్తాయి. చదువులేనివారు, భక్తిభావం లోపించినవారు కూడ కీర్తనల్ని ఏ భాషలో ఉన్నా అందరూ విని ఆనందిస్తారు.

హైందవ సంకీర్తనల సంప్రదాయాన్నే క్రైస్తవులూ అనుసరించారు. కీర్తనల్ని అర్థం చేసికొని, వాటి ప్రయోజనాన్ని గుర్తించి క్రైస్తవకీర్తనకారులు ఉల్లమలరించే గీతాల్ని, రసవాహిని జాలువారించే కీర్తనల్ని సంతరించారు

---

① ఎండ్లూరి సుధాకర్ - నిబంధన - '89 నవంబరు - 'క్రైస్తవ భక్తిగీతాల తీరుతెన్నులు'

క్రైస్తవ తత్త్వానుగుణమైన క్రొంగొత్త విశేషణాలు, ఆధ్యాత్మిక పదబంధాలు తెలుగు భాషలో ప్రవేశించి క్రీస్తుగాన సుధను రసప్లావితమొనర్చినాయి. ఈ నూతన చైతన్యమే ఆంధ్ర క్రైస్తవ సంకీర్తనా పితామహుడైన పురుషోత్తమ చౌధరిని రూపొందించింది.

ఈ ప్రథమాంధ్ర క్రైస్తవ సంకీర్తనకారుడు అసమాన మనీషీ ధురంధరుడు. ఆంధ్ర కీర్తనల ఆధ్యాత్మికోజ్జ్వల వైతాళికుడు. ఈయన అపారమైన ఆత్మజ్ఞానాన్ని అక్షర బద్ధం చేసిన కళాకారుడు. ఈయన అనంతరం వచ్చిన భక్తకవులందరు ఈయన వేసిన బాటనే పయనించి ఆయన రచించిన రీతినే సహజసుందరమైన సంకీర్తనల్ని సంతరించారు.

ప్రతిభావంతుడైన విలియం డాసన్ (William Dawson), సంకీర్తనా సమ్రాట్ పులిపాక జగన్నాథం వంటి వారి, సర్వాంగసుందరం సంప్రదాయశోభితం అయిన కీర్తనలు అనతికాలంలోనే ఆంధ్రదేశమంతటా వ్యాపించినాయి. కీర్తనా రచన ఆంధ్రక్రైస్తవుల కొక సంప్రదాయమైనది. ఆరాధకుల ఉల్లాన్ని కొల్లగొనే కీర్తనలు కోకొల్లలుగ ఉప్పతిల్లినాయి. క్రైస్తవ సందేశంతో, ఇంపైన మధురమైన సంగీతంతో, సులభరాగాలతో ఇవి విలసిల్లాయి.

వివిధ క్రైస్తవ సంఘాలు తమ ఆరాధనలకు అనుకూలంగ కీర్తన గ్రంథ సంకలనాన్ని రూపొందించుకున్నాయి. ఈ వివిధ సంకలనాలు నిర్మాణంలో, వస్తుసంవిధానంలో, క్రమంలో, ప్రయోజనంలో, ఆచరణలో, తరతమ భేదాలతో ఒకే మాదిరిగ ఉంటాయి. ఈ కీర్తనలు ఎవరి కొరకు ఉద్దేశింపబడినవో దానిని బట్టి, ఈ కీర్తనకారుల జీవన నేపథ్యాన్ని బట్టి ఈ తరతమ భేదాలుంటాయి.

భక్తిసాహిత్యంలో క్రైస్తవ కీర్తనల స్థానాన్ని పరిగణించ దలచినపుడు ఒక ముఖ్యవిషయాన్ని గమనించాలి. ఆంధ్రక్రైస్తవ కీర్తనల రచయితలలో అనేకులు హిందూమతం నుండి క్రైస్తవమతాన్ని స్వీకరించినవారు. వారు పుట్టుక్రైస్తవులు కాదు. క్రీస్తుని రక్షకునిగ కోరి వరించినవారు. తమ మూలమతసంప్రదాయంల్లో ఆత్మస్థైర్యాన్ని, మనశ్శాంతిని కనుగొనలేని వారి మానసిక సంఘర్షణం వారిని క్రైస్తవ్యం వైపు ఆకర్షించింది. ఇంగ్లీషు కీర్తనకారులు గాని, తెలుగు వాగ్గేయకారులు గాని ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనలేదు. వారి పరిస్థితి భిన్నమైనది. ఇంగ్లీషు కీర్తనకర్తలు క్రైస్తవ్యంలోనే పుట్టిపెరిగినవారు. వైష్ణవ ఆళ్వారులు, శైవ నయనారులు పరంపరగ వచ్చే పితరుల విశ్వాసంతో దీక్షా పొందినవారు. ఒకటిన్నర శతాబ్దం వరకు ఆంధ్రులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిన తాళ్ళపాక అన్నమాచార్యులు, అతని పుత్రుడు పెదతిరుమలాచార్యుడు, అతని మనుమడు చినతిరుమలయ్య తాము పుట్టిపెరిగిన వైష్ణవమతంలో నిష్ణాతులు. రామదాసు, త్యాగరాజు, క్షేత్రయ్య ప్రభృతులందరూ మతప్రవిష్టులే. అయితే ఆంధ్రక్రైస్తవ కీర్తనకారుల్లో అనేకులు శైవ వైష్ణవ సంప్రదాయాల్లో పెరిగి, బాల్యం నుండి హిందూదేవాలయాల్లో ఆరాధించినవారు. క్రైస్తవ దేవాలయాల్లో ఆరాధించలేదు. ప్రగాఢనమ్మకంతో మనఃపూర్వకంగ వారు బాప్తిస్మాన్ని తీసికొని క్రైస్తవ్యాన్ని స్వీకరించినవారు. అందుచేత వారు తమ మతాచారాల ప్రవాహానికి ఎదురీదవలసివచ్చింది. యేసుక్రీస్తును వారు తమ రక్షకునిగ, ఇష్టదైవంగ ఎంచుకున్నారు.

ఆయా క్రైస్తవ సంఘచరిత్రలను వ్రాసిన చరిత్రకారులు మిషనరీల సేవకే ప్రాముఖ్యత నిచ్చి, ఈ ఆదిక్రైస్తవుల పాత్రను గమనించక పోవడం దురదృష్టకరం. ఈ క్రైస్తవుల త్యాగాలు అలక్ష్యం చేయతగ్గవి కావు.

కుటుంబసభ్యులే వారి విశ్వాసాన్ని సవాలు చేశారు. క్రైస్తవులవడంలోని వారి ఉద్దేశాన్ని సందేహించారు. అంతేకాక వారిని వెలివేశారు. తండ్రి ఆస్తులు వారి వారసత్వాన్ని తొలగించారు. ఈ శ్రమలన్నీ వారు సంతోషంగ భరించారు. ఇవి వారి విశ్వాసాన్ని బలహీనపరచలేదు కాని మరింత బలపరిచింది. క్రీస్తును వెంబడించడానికి వారు వెనుకాడలేదు, చింతించలేదు. ఆనంద గీతాలతో యేసుక్రీస్తును స్తుతిస్తూ, సువార్తను బోధిస్తూ తమ స్వీయానుభవాన్ని సాక్ష్యమిస్తూ, నిజక్రైస్తవులుగ జీవించారు. ఈ ఆదర్శ ఆధ్యాత్మిక జీవితం వారి ఆత్మీయుల్ని స్నేహితుల్ని, బంధువుల్ని యేసుక్రీస్తు వైపు ఆకర్షించింది.

ఈ క్రైస్తవులు తాము హింసింప బడినప్పుడు, శ్రమల పాలైనప్పుడు కీర్తనలు పాడుకోవడం ద్వార ఊరటను, ఆదరణను, నూతన ఆత్మశక్తిని పొందారు. వీరు బహిరంగంగ వీధుల్లో, ఇండ్లలో తామే కీర్తనల్ని ఆశువుగ పాడిన ఆధారాలున్నాయి. ఒకప్పుడు మండుటెండలో కూర్చుండబెట్టిన గ్రామపెద్దల నుద్దేశించి, గొల్లపల్లి నతానియేలు కవి ఈ కీర్తనని ఆశువుగా గానం చేశాడు.2

"దేవుని ప్రేమ యిదిగో జనులార భావంబునం దెలియరో
కేవలము నమ్ముకొనిన పరలోక జీవంబు మనకబ్బును ॥దేవుని॥
1. సర్వలోకంబు మనలను తన వాక్యసత్యంబుతో చేసెను
సర్వోపకారుండే మనమీద జాలిపరుడై యుండెను ॥దేవుని॥
2. మానవుల రక్షింపను దేవుండు తనకుమారుని, బంపెను
మన శరీరము దాల్చెను ఆ ప్రభువు మన పాపముకై మూరిడె ॥దేవుని॥"

(ఆం.క్రై.కీ. - 149)

---

2. తె.క్రై.సా. - పు. 108

ఈ కీర్తనకర్తలు తమ నూతన క్రైస్తవ జీవితంలోని ప్రతిసంఘటనకు స్పందించి కీర్తనలు రచించారు. ఆనందాతిశయంతో ఉప్పొంగినప్పుడు, దుఃఖాతిరేకంతో క్రుంగినప్పుడు, ఆవేశం ఆవరించినప్పుడు, నిరాశానిస్పృహలు చుట్టుముట్టినప్పుడు వారు తమ హృదయభావాల్ని పాటల రూపంలో వెలువరించడమన్నది ఆంధ్రక్రైస్తవకీర్తనల విశిష్టత. వీరు తమ భక్తిభావాల్ని జాతిరత్నాలవంటి కీర్తనల్లో జాలువార్చారు. ఈ కీర్తనలు వారి అంతరంగాలకు దర్పణాలవంటివి.

ఈ కీర్తనకారులు చాలవరకు ఉన్నతవిద్యనభ్యసించిన వారు కారు. తాళ్ళపాక వారి లాగ, త్యాగరాజస్వామి లాగ ఉభయభాషా ప్రవీణులు కారు. పురుషోత్తమ చౌధరి, పులిపాక జగన్నాథం, బేతాళ జాన్ వంటి ఇద్దరుముగ్గురు తప్ప తక్కిన వారందరు ప్రాథమిక, లేక మాధ్యమిక విద్యనభ్యసించిన వారే. క్రమంగ పాఠశాలకు వెళ్ళి చదువుకున్నవారి సంఖ్య కూడ తక్కువే. వీరు పరిమిత విద్యావంతులైనా వారి ఆధ్యాత్మికస్థానం అపారం. ఛందస్సులోని బిగువు, అలంకారాల్లోని అర్థసౌందర్యం, భాషలోని మార్మికత ఈ కీర్తనలకు నిత్యనూతనత్వాన్ని ఆపాదిస్తూ ఆంధ్రక్రైస్తవ జగత్తులో అజరామరంగా విరాజిల్లేలా చేస్తున్నాయి.

క్రైస్తవ కీర్తనల గ్రంథాన్ని సామాన్యుని వేదాంత గ్రంథమని పేర్కొంటారు. త్రిత్వము, పునరుత్థానము, బాప్తిస్మము, రెండవ రాకడ, వంటి బరువైన బైబిలు సత్యాల్ని ఈ కీర్తనలు అరటిపండు వొలిచి పెట్టినంత సులువుగ వివరిస్తాయి.

ఉదా:- "త్రిత్వమై నిత్యత్వమున నేకత్వమగు దేవా నీ సత్యసామర్థ్యత్వముల
నిజతత్వము గణించి నిను నిత్యము స్తుతించెదను.
4. ఓ పితా సుతా శుద్ధాత్మ ఒక్క దేవుడవు ఎల్ల పాపులను రక్షింప
మిగుల నోపికతో నాపదలు బాపి కృపఁ జూపినావు."
(ఆం.క్రై.గీ. నెం.౨౧)

ii పునరుత్థాన కీర్తన :-

"విజయంబు విజయంబు విజయంబు మా యేసు నిజమె మృత్యువు గెల్చి నేడు వేంచేసె. యజమానుడెల్ల ప్రయాసము లేకుండ స్వజనుల రక్షింప సమసె సిలువ మీద ॥ వి॥

1. విజయంబు విజయంబు విజయంబు మానవుల వృజిన నివృత్తిని విభు డొనరింపగ. కుజనులచే నతడు క్రూరమరణము పొంది విజితమృత్యువు నుండి విజయుండై వేంచేసె ॥ వి॥ (ఆం.క్రై.కీ.సం.216)

iii బాప్తిస్మ కీర్తన :-

"యేసాసంగె గొప్ప యాజ్ఞను తన శిష్యులకును యేసాసంగె గొప్ప యాజ్ఞను దాసులనుగ చేయబోయి ధరణి మీద రాష్ట్రములను ఏసను బాప్తిస్మమిచ్చి నా సుబోధ నేర్పుడనుచు ॥

1. జనక కుమారాత్మల పేర బాప్తిస్మమియ్య చనుడు మీరు సకలదిశల తనయులైన తల్లులైన తండ్రులైన బాంధవులు దగిన రీతి దాని నిపుడు తండ్రియైన దైవకృపను ॥

3. పొందవలయు బాప్తిస్మము శుద్ధాత్మచేత నిందుగలుగు మనుజులం మంద బుద్ధి విడిచిపెట్టి మహిమ గల్గు దేవుగొల్వ నందముగను లేచి రండి హర్షపూర్ణులగుచు మీరు ॥ (ఆం.క్రై.కీ.సం.273)

iv రెండవ రాకడ కీర్తన :-

ప్రభువు పునరాగమన రీతి వినుమో ప్రశాంత రీతి చయ్యన రానయె క్షితి సమయంబు లేదు ధరిత్రి ॥

1. పవలు పదియు రెండు ఘంటలు పాడుట మొదలై భువనంబుల వెల్వడేల్చి ప్రబోధ సుప్రభులై కువలయ త్రాణముకై కడపటి సుధర ముపై ప్రాణ మన దవిలిన శోకమున ధ్యానాతి విరతి గుండె విరాళి ॥ (ఆం.క్రై.కీ.సం.235)

V 'జీవాహారము' ను గూర్చిన కీర్తన:-

జీవాహారము రమ్ము చిర జీవామృతము నిమ్ము జీవితక్షుధ తీర్చుము
జీవనపథములో చీకటి పడువేళ వెల్గించుకొనిపోవు జీవితాశలు పెంచ ॥

2. రుధిరధారలలోన ఋజువౌ నీ ప్రేమలు రూపుమాయును పాపము
ఋత ద్రాక్షవల్లి నీ రుధిరపానము చేత ఋణభారములు తీరి రుచియించు
నా బ్రతుకు ॥

(ఆం.క్రై.కీ.నెం.278)

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథంలో ప్రథమ భాగం దైవస్తుతి. ద్వితీయ భాగం యేసుక్రీస్తు జీవితం, ఉపదేశాలు, శ్రమలు, మరణం, పునరుత్థానం, ఆరోహణం, పునరాగమనాన్ని గూర్చినది. తృతీయ భాగం పరిశుద్ధాత్మ దేవునికి సంబంధించిన కీర్తనలు. చతుర్థ భాగంలో క్రైస్తవ సంఘంలో ఆచరించవలసిన బాప్తిస్మం, ప్రభురాత్రి భోజనం, ఇత్యాదులను గూర్చిన కీర్తనలు. అయిదవ భాగంలో సువార్త ప్రకటన. ఆరులో క్రైస్తవ జీవితానికి సంబంధించిన రక్షణానందం, క్రైస్తవసాక్ష్యం, శోధనలు-పోరాటాలు ఇత్యాది అనేక విషయ సంబంధి కీర్తనలు. ఏడులో క్రైస్తవ కుటుంబం, ఎనిమిదిలో క్రైస్తవ యువత కొరకైన ప్రబోధం, తొమ్మిదిలో క్రైస్తవ బాలలు, పదిలో వివాహాది విశేష సమయాల్లో పాడుకొనదగిన కీర్తనలు, పదకొండులో ఆశీర్వచన కీర్తనలున్నాయి.

"మద్యపాన ప్రియులు గాకుండి ప్రియులార మీరు మత్తులోనే మునిగి
పోకుండి మద్యపానము చేయువారికి తథ్యముగ ప్రాప్తించు
కీడులు కొద్దిదైనను రుచిని జూడగ గోరదగదని తలచుకొనుడి ॥

1. రక్తమంతయు చెడును సుమ్మండి ప్రియులార మీరు శక్తిహీనులగుదు
రిలసుమండి శక్తిహీనులె గాక మతి మీ భక్తి తొలగి పోవునండి
ముక్తిమార్గము తెలియదండి ముందు గతికి హీనమండి ॥

౨. బుద్ధిబలములు తొల్గిపోనండి ప్రియులార మీరు మొద్దులగుదురని నమ్ముండి హద్దు మీరుచు, త్రాగువారికి, గాఢ కాలమె జీవమండి శ్రద్ధ గల్గి మద్యపానము రద్దు చేయుట తగినదండి॥

3. మన్నునకును త్రాగబోకుండి ప్రియులార మీరో దుష్టమైన పనులు చేకుండి పెన్నుగా, దిని త్రాగువారికి వచ్చు రోగము కుదురదండి చచ్చుటకు నిది హేతువని మది, గుర్తుముగను తెలిసికొనుడి॥

(ఉం.సై.గీ. నెం. ౫౯౮)

"పరమ వైద్యుడ భారతీయుల వ్యాధి బాధల, బాపుమా - పరులకుపకారం బానర్చుట పరమవిధియని నంపుమా॥

౨. భరతఖండమునందు వైద్యపు బడులను నెలకొల్పుమా పరగ నీవే వైద్యశాలల, బాలనంబు సల్పుమా॥

3. కుంటి గ్రుడ్డి మూగ సాలల, గూర్చితో దర్శించుమా యుంటు రోగుల యాశ్రమముల నంటి పరామర్శించుమా॥

౬. యంత్రశాలల గనుల యందు నలయు వారల, బ్రోవుమా మంత్ర తంత్రములందు చిక్కిన యమాయకులను గాయుమా॥

7. దురభిమాన మూఢ భక్తిని ద్వరగ దూరపరచుమా మరియు శుచిచే రోగములు మటుమాయమగునని కరపుమా॥

8. దేహశుద్ధిని చిత్తశుద్ధిని దేశజనులకు, గూర్చుమా దేహముల, బరిశుద్ధమగు నీ దేవళములుగ మార్చుమా॥

(ఉం.సై.గీ.నెం.౫౯౯)

-ఇటువంటి ప్రబోధ గీతాలు రచించి, సామాజిక జీవనాన్ని కాపాడాలన్న దీక్ష, నైతిక విలువల్ని పెంపొందించాలన్న తపన ఈ కీర్తన కారుల్లో కనిపిస్తుంది.

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల గ్రంథం యొక్క విశిష్టత : తే ఆంధ్ర క్రైస్తవులు బైబిలు కన్న కీర్తనల గ్రంథాన్నే అధికంగ ఉపయోచడం. తెలుగు క్రైస్తవుల్లో అధికసంఖ్యాకులు అవిద్యాధికులు. నిరక్షరాస్య వీరి నమ్మిన బంటు. దారిద్ర్యం వీరి ప్రియబంధువు. మతం పుచ్చుకోవ వలన వీరి సుక్రదశ సంక్రమించలేదు. అయితే శతాబ్దాల తరబడి అంటరానివారుగ, అస్పృశ్యులుగ సమాజం చేత అణచబడినవారు, ఇప్పుడు తమదంటూ ఒక మతాన్ని కలిగి, ఒక ఆలయంలో ఆరాధించే అవకాశ పొందారు. కనుక వారు బైబిలు వాక్యాన్ని ధారణ చేయడానికి కష్టపడే వారు. పాటల్ని సులభంగ నేర్చుకొని, మనసార పాడుకొని ఆనందించే వారు. ఈ విషయంలో పురుషుల కన్న స్త్రీలు ముందంజ వేసారు.

క్రైస్తవులు ఎక్కడ సమకూడినా, మొదట వారు ఒక కీర్తన పాడతారు. తరువాతే బైబిలు పఠనం, ప్రార్థన, ప్రసంగం ఇత్యాదులు ప్రతి క్రైస్తవ సంఘంలో ఇదే పద్ధతి అనుసరించబడుతుంది. తక్కిన వాటి కన్న కీర్తనలను నేర్పించడానికే వారు ప్రాధాన్యతనిస్తారు. ఆది జరిపే సబ్బాతు బడుల్లో ( Sunday schools) చిన్నపిల్లలకు పాటలు, ఆటలనే నేర్పుతారు. క్రైస్తవులు ఎక్కడున్నా, ఏ పని చేస్తున్నా పాటల్ని పాడుతూ, వాక్యాల్ని కంఠస్థం చేయడమే వారి ప్రధానకర్తవ్యంగ భావిస్తా కనుక సాముహిక గానం ( బృందగానం) ఆంధ్రదేశంలోని క్రైస్తవ దేవాలయాల్లో చాలా ముఖ్యమైనది.

ప్రతి ఆదివారం నిర్ణీతసమయంలో దేవాలయానికి వెళ్ళి, ఆరాధనలో పాల్గొంటారు. కనుక ఇంచుమించు అందరు తెలుగు క్రైస్తవులకు కీర్తన గ్రంథం లోని అనేకపాటలు కంఠోపాఠం. ఆరాధనల్లో క్రమంగ పాల్గొనడమన్నది ధారణకుపకరిస్తుంది. ఈ కీర్తనలు మనస్సును

రంజింప జేసి, రసైక పారవశ్యం లోకి తీసుకువెళ్ళి పారమార్థిక అనుభూతిని కలిగిస్తాయి, కనుక అందరి మనస్సులను ఆకట్టుకుంటాయి. ఆంధ్రరాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో దేవాలయానికి వెళ్ళడమంటే కేవలం పాటలు పాడడానికి అనే భావం కూడ ఉంది.

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల్లో మరొక విశేషం, ఈ కీర్తనలు దేశీయమైన కర్ణాటక సంగీతంతో సమకూర్చబడినవి. తెలుగు ఆరాధనలు దేశీయ సంగీతంతో ఆరంభమైనాయి. కుటుంబారాధనల్లో గాని, ప్రత్యేక కూటాల్లో గాని, ఆదివార ఆరాధనల్లో గాని కర్ణాటక సంగీతమే ఉపయోగింపబడేది. ఈ కీర్తనల్లో దేశీయ సంగీతమే కాకుండ దేశీయ మతసిద్ధాంతం ముఖ్యంగా భగవంతునికి, భక్తునికి మధ్యగల అనుభవ భక్తి, మధుర భక్తి, ఆర్త భక్తి, సఖ్య భక్తి, దాస్య భక్తి అను పంచవిధ భక్తులను ప్రస్తుతించాయి.

i "అనుభవ భక్తి"కి ఉదాహరణ కీర్తన:

"యెహోవ నా మొఱ లాలించెను దన మహాదయను నను గణించెను
అహర్నిశల దీనహీనుడగు నా దుఃహయిడు ధ్వని గ్రహించి మనిపెను॥

2. మహాపళవము జలు నా మదిన్ దన ప్రదీప్తవాక్యాంకుశాహతిన్ యధేచ్ఛ
లన్నిటి నడించి పాపపు మొదల్ తుదల్ నరికి దంచి, త్రోసెను॥

(ఆం.క్రై.కీ.నెం.16)

ii "మధుర భక్తి" కీర్తన:

"కానియెండ దరమె నిన్ను కోమల హృదయ కానియెండ దరమె నిన్ను తనరారుచు
కరుణను తారలను మించు ఘన తేజమున నొప్పు కాంతిమంతుడ నీవు

6. ఓ యేసు పొన్నగ నాయాత్మ గైకొని స్నేహముగ పవళించు
(శ్రీ కర వరసుత॥

(ఆం.క్రై.కీ.నెం. 108)

iii 'ఆర్త భక్తి' కీర్తన:

" భాసిల్లెను సిలువలో పాపక్షమ యేసు ప్రభు నీ దివ్యక్షమ

1. కలువరిలో నా పాపము పొంచి సిలువకు నిన్ను
యంపితి నేనే కలుషహరా కరుణించితివి "

2. దోసము చేసినది నేనే గదా మోసముతో
బ్రతికిన నేనే గదా - మోసితివా నా శాపభారం "

4. నీ మరణపు వేదన వ్యర్థ గాదు నా మది నీ వేదనలో
మునిగె క్షేమము గలిగెను హృదయములో "

5. ఎందులకో నా పై యీ ప్రేమ అందదయా స్వామి
నా మదికి అందులకే భయమొందితిని "

(కర్త: మోసిలామణి - సుమధుర్శన పు. 40)

iv 'సఖ్య భక్తి' కీర్తన:

" యేసువంటి ప్రియ బంధుడు నాకిక ఇహపరములలో లేడన్నా
భాసురముగ నిజ భక్తుల కది యను భవ గోచరమెప్పుడగునన్నా"

(ఆం.క్రై.కీ.సం. 174)

v 'దాస్య భక్తి' కీర్తన:

" యేసు పదాంబుజ శరణం నరదోష మహాంబుధి తారణం
యేసే మార్గం యేసే సత్యం యేసే జీవం యేసే శరణం

2. నీతి పూర్ణమౌ శరణం జగజ్జ్యోతి రత్నమౌ శరణం
శాంతి ఖేద రాహిత్యుడు హితుడు నీతి ప్రబోధక నీవే శరణం"

(ఆం.క్రై.కీ.సం. 92)

మతప్రచారానికి శివకవులే మొదట పదాల్ని, గద్యాల్ని, దరువుల్ని ప్రవేశపెట్టినట్లు పాల్కురికి సోమనాథుని రచనల వలన తెలుస్తోంది. కాని ఆంధ్రక్రైస్తవ కీర్తన కర్తల్ని ప్రభావితం చేసింది వైష్ణవ సంకీర్తన కారులే!

ఆంధ్రదేశంలో రామదాసు భజనలు, త్యాగరాయ కృతులు, క్షేత్రయ్య పదాలు బహుళ ప్రజాదరణని ప్రచారాన్ని పొందినాయి. వాటి అనంతరం వెలసిన క్రైస్తవ కీర్తనలు స్వచ్ఛంగా, సరళంగా, సౌమ్యంగా ఉన్నా వాటి అందాన్ని ఆంధ్రలోకం గుర్తించలేదు. వాటిని విజ్ఞలోకానికి సరిగా పరిచయం చేయ ప్రయత్నించినవారు కూడ ఇటీవల కాలం వరకు లేరు. ఆంధ్రక్రైస్తవ భక్తి కీర్తనలు సాహిత్యంలో గాని, సంగీతంలో గాని, తాత్విక చింతనలో గాని తదితర కీర్తనలకు ఎందులోనూ తీసిపోవు. ఈ కీర్తనల ప్రశస్తిని ప్రఖ్యాతిని తగినరీతిగ ప్రకటించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల్లోని అలంకారాలు, జాతీయు, సమాసాలను గూర్చి స్థూలంగ ప్రస్తావించడం అవసరం.

వీరు ప్రయోగించిన అలంకారాలలోని అర్థసౌందర్యాన్ని అవగాహన చేసికొనడానికి బైబిలు జ్ఞానమవసరం. వీరు ప్రయోగించిన అలంకారాలు కొన్ని సంప్రదాయ కవిసమయాలు. మరికొన్ని బైబిలు విషయకాలు. ఉదాహరణకు - బైబిలులోని "మీరు గొర్రెల వలె దారితప్పి పోతిరి గాని యిప్పుడు మీ ఆత్మల కాపరియు....." (I పేతురు 2:25) ఈ వాక్యాన్ని ఆధారంగా చేసికొని "ఘనుడైన యెహోవా గద్దెముందట మీరు వినతులిప్పుడు చేయుడి యెంజనులారా వినయంబుగా నిర్మలానంద

కనలహరి మనమనం బాష్పుచుండ నా జనులార" అన్న కీర్తనలోని మొదటి చరణములో "... మిక్కుటపు పరిపాలనపు బలముచే, చేసి మృత్యువే మూవులూగ దిక్కు గానక తిరుగు గొర్రెల వలె మనము చెదర, తిరుగ, దన వాడ్డి బెట్టెనో జనులారా" (ఆం.క్రై.కీ. నెం. 61) అని విలియం డాసన్ కవి తన కీర్తనలో కూర్చెను. యేసుక్రీస్తు సిలువ మరణానంతరం సమాధిలోనుండి మూడ దినాన పునరుత్థానుడాయెను. ఈ సందర్భాన్ని బైబిలులో క్రొత్తనిబంధనలోని నాలుగు సువార్తలలోని చివరి అధ్యాయాలలో పొందుపరచారు. ఈ భావాన్నే ముంగమూరి దేవదాసు "కండు విశ్వాసులారా కండు విజయము సూచించు చుండెడు సంతోషంబును గల్గ మెండుగ నెత్తుడి రాగముల్ నిండౌ హర్షము మనకు నియమించె దేవుడు విజయం విజయం విజయం" అన్న కీర్తనలో మొదటి చరణంలో "నేటి సమయమన్ని యాత్మలకును పోటుగు వసంత ఋతువగును పాటముగ, చెరసాలను గెలచె వరుసగ మూన్నాళ్ళ నిద్రించి సూటిగ లేచెన్ యేసు సూర్యుని వలెన్" (ఆం.క్రై.కీ. 314) అని సమాధి నుండి లేచె యేసును ఉదయించే సూర్యునితో పోల్చడం రమణీయ భావం!

పాపాన్ని పంకిలంతో పోల్చడం అందరికీ తెలిసిన విషయమే. ఈ పోలికనే శైకన్ బెంబర్లీన కవి "మమ్ము ప్రేమం జూచి దేవుడు మాకు బాధపరపగ ఇమ్ముగాన్ను లేఖనముల నిచ్చె మరి భూమిపై, పాపమనెడు బురదగోతిని బడిన మమ్ము నెత్తంగా పాపరహితుండైన యేసు ప్రాణమిచ్చెను ప్రేమచే" (ఆం.క్రై.కీ. నెం. 286) అన్న కీర్తనలో పొందుపరిచా బైబిలులోని "సహోదరులు ఐక్యత గలిగి నివసించుట ఎంత మేలు ఎం మనోహరము" (దా.కీ. 133) అన్న కీర్తన ఆధారంగా మల్లెలదావీదు

"ఎల్లసోదరులైక్యత వసియించుట యెంత మేలు మనోహరము"

1. ధరణిలో నహరోను తలనుండి దిగజారు పరిమళ తైలంబువలె నద్దిదనరారు"
2. వెలయు సీయోను కొండలపైకి దిగివచ్చునల హెర్మోను మంచువలె నద్ది వెల్గారు"

- అని అన్నదమ్ముల స్నేహం పరిమళ తైలంతోను, హెర్మోను మంచుతోను పోల్చారు.

యేసుప్రభువు తన బోధలలో "ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను, ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతనితోను, అతడు నాతోను భోజనము చేయుదుము" ( అన్నారు. ఇదే భావాన్ని పులిపాక జగన్నాథం హృదయాన్ని ఇంటిగాను, ఆ గుమ్మం దగ్గర యేసుప్రభువు నిలిచి తలుపు తట్టుచున్నట్లు పాటలో మలిచాడు.

"హృదయమనెడు తలుపునొద్ద యేసు నాధుండు నిలిచి సదయుడగుచు
దట్టుచుండు సకల విధములను"

1. పరుని బోలి నిలుచున్నాడు పరికించి చూడ నతడు పరుడు గాడు
రక్షకుండు ప్రాణస్నేహితుండు"

3. ఎంతసేపు నిలువబెట్టి యేడ్పింతురతని నాతడెంతో దయతో
నిలుచుచున్నాడిప్పుడు మిమ్మెలము" (ఆం.క్రై.కీ.నెం.310)

క్రీస్తు సువార్తను నావతో పోల్చి, బాప్తిస్మమనే పత్రికను పొంది నిర్ధారణ చేసి కొన్నాని కీర్తనద్వార హెచ్చరిస్తున్నాడు రావూరి దావీదు —

"దారుణమగు మరణ వారిధి దాటనెవ్వారి శక్యము సోదర ఘోరమగు
కెరటములవలె విస్తారముగ నేరములు పైగాలి పారుచుండునప్పు
డుద్ధరింప నేరు లెట్టు దారిగనరో"

౨. మంగళ ధ్వనులతో శృంగారపురము వెలుంగుచున్నది ముందటు పొంగి పారును
మరణ నది తరంగముల, తొలంగుచున్నది భంగపడకుడి మనకు క్రీస్తు
సువార్త యను పెనునావ యిదిగో॥

౪. మానవులందరు మరణాంబుధిని దాఁటు మహనీయమగు నావ యిదె
దీనిలో నెక్కుటకు ముందే మంచిగ వాక్యమును విని సుజ్ఞానమొందిన
వారు క్రైస్తవస్నానమను పత్రికను బొందరె॥

(ఆం.క్రై.కీ.సం. 309)

మానవులు చేసే విస్తార నేరాలు నిర్విరామంగా ఎగసిపడే కెరటాలతో కూడిన సంద్రమైతే, ఆ వాటిపై పయనించి దాటాలంటే క్రీస్తు సువార్త అనే నావ ఎక్కడమే ఏకైక మార్గమంటు.

బైబిలులోని దావీదు కీర్తనలలో "బుద్ధిజ్ఞానములు లేని గుఱ్ఱము వలెనైనను, కంచరగాడిద వలెనైనను మీరు ఉండకుడి" (దా.కీ. 32:9) అన్నవాక్యంలోని ఉపమ ఆధారంగా మల్లెల దావీదు—

" తన యతిక్రమములకు క్షమాపణ నొందినవాడు తన పాపములకు,
ప్రాయశ్చిత్తంబును బొందినవాఁడును ధన్యుండౌ"

౮. జ్ఞానము లేనట్టి గుఱ్ఱమట్లైనను ఖరమువలెనైనను మీరుండకు,
ఉని కళ్లెముతో నెంతో బిగియింపఁబడ వలె" (ఆం.క్రై.కీ.సం.337)

కీర్తన రూపంలో హెచ్చరిస్తున్నాడు.

మానవుడి ఆయుష్షు రోజులు గడిచే కొద్దీ తరిగిపోయేది
ఈ భావాన్ని 'మిక్కిలి దేవసహాయం' కవి పెట్టెలోయ వలె తరిగిపోయేది
రమణీయమైన ఉపమతో కీర్తన రచించాడు.
మానవుని ఆయువు దినాలని

"దేవా సహాయము నిమ్ము నిత్య జీవంపు ఊటలు త్రావుటకిమ్ము."

1. గడియ గడియకు నెగసె నమ్మెంతో వడిగా నాపై వచ్చె నరక బాణములు ఎడతెగని శోధనములు నీవు పడగొట్టి వేగమె దృఢభక్తి నిమ్ము."

4. మా యాయువు దినములు చెట్టు ఛాయవలె ; దరుగును మంటిపాలౌను చాలు నీ లోకంబు మేలు మేము పరలోక రాజ్యము చేరుట మేలు..

(ఆం.క్రై.కీ.సం. 376)

ఒకదాని వెనుక మరొకటిగా వచ్చే శోధనలు అమ్ములవలె వచ్చే బాణాలుగా కవి ఉపమిస్తున్నాడు. అలాగే ఆయువు దినాలు చెట్టునీడలా తరిగి పోయి మంటిపాలౌతాయనడం అశాశ్వతత్వాన్ని తెలియజేయడం. సృష్టికర్తయైన భగవంతుని కుమ్మరివానిగాను, మనిషి అతని చేతిలో రూపాన్ని పొందబోయే మట్టిముద్దగాను మనోహరమైన పోలికతో భక్తుడు జార్జ్ కిస్సింగర్ ఈ కీర్తన వ్రాశాడు-

"సర్వ చిత్తంబు నీదేనయ్యా స్వరూపమిమ్ము కుమ్మరివే సారెపై నున్న మంటి నయ్యా సరియైన పాత్రన్ చేయుమయ్యా సర్వేశ్వరా చెంతుండను సర్వదా నిన్నే సేవింతును."

(ఆం.క్రై.కీ.సం. 451)

ఎడారిలో పయనించే బాటసారి ఎండమావులని చూసి ఆశించి ప్రయోజనాన్ని పొందలేడు. దీపపు వెలుగుకి ఆకర్షితమైన కీటకం మరణాన్ని కొని తెచ్చుకుంటుంది. ఈ భావాల్ని కవి లోకభోగాలు ఎండమావులని వీరు, తెరుసు నిచ్చే దీపంతో పోలుస్తున్నాడు. మానవుడు భ్రమపడి అందుకోబోతే నాశనం తప్పదు. ఈ ఉపమానే కౌతాళ్ జాన్ కవి ఈ కీర్తనలో పొందుపరిచాడు-

"చాలును లోక భోగములు చాలును. చాలును విలసమును బట్టి గాలమై యున్న భోగములు."

౧. ఎండమావులే నీరనుచు మెండుగ, బరుగిడు జింక రూపముండునే
బలహీనుడైతి॥

౩. దీపపు జ్యోతి నాశించి యూపిరి విడు పురుగురీతి, బాపపు భ్రమచే
నష్టయితి॥

౪. మంచు పోల్కెనను జేయుటకై ముంచుమి నీ రక్తాంబుధిలో ముంచుము
నీ వాక్సారముచే॥ (ఆం.క్రై.కీ.సం.౪౮౧)

నిష్కల్మషం, నైర్మల్యం గురించి చెప్పడానికి మంచును కవులు స్వీకరిస్తారు. ఇదే పోలికను క్రైస్తవ కవి ఉపయోగించారు. బైబిలులోని 128వ దావీదు కీర్తనలోని 'నీ లోగిట నీ భార్య ఫలించు ద్రాక్షావల్లివలె నుండును నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుండురు' అన్న వాక్యంలోని ఉపమ ఆధారంగా రెండు రమణీయ కీర్తనలు రూపించబడ్డాయి.

'వేశపోగు గుల్బనమ్మ' — "యెహోవ యందు భక్తి బహుగ గలిగి యుండి
మహిమాధ్యుని మార్గంబుల యందు స్థిరముల నడుపు నరులే ధన్యులు॥

౨. ఉల్లమలర భార్య ద్రాక్షావల్లివలె ఫలించు పిల్లలొలీవ మొక్కల చందము
పెంపొందుదు రెంతయు సొంపుగను॥ (ఆం.క్రై.కీ.సం.౫౧౭)

కొత్తాళ ఖాన్ కవి "ప్రభు మార్గముల యందె భయ భక్తినిండు సుభరీతి
నడిచే పురుషుండే ధన్యుండు॥

౨. నెలవు ప్రక్కలనున్న సఫలమౌ ద్రాక్షతీగెల పోలి నీ భార్య ఫలమిచ్చునుగాక॥

౩. పిల్లలిప్ప మొక్క పెంపువలె నీదు బల్ల చుట్టుకొని నీ పిల్లలుదురు గాక॥
(ఆం.క్రై.కీ.సం.౫౬౦)

ఈ విధంగా కొన్ని ఉపమలకు ఉదాహరణ కీర్తనలు చూపించబడినవి.

తమలోని భక్తిభావాలను సంప్రదాయాలంకారరూప చక్కని భాషలో క్రియాకీర్తనలలో పొదగడం ద్వారా క్రైస్తవ కీర్తనకారులు ఒక విశిష్టతను సాధించారు. వాటన్నింటిని పరిశీలించడం సమంజసం. "దురిత భవమను సంధకారము" (కీ.నెం. 136:2) పాపాన్ని చీకటిగా పోల్చడం. "ఉల్లాలములవలె నల్లనీరుబుడంగ చల్లారె గద కోపము" (కీ.నెం. 186:6) క్రీస్తును సిలువ మీద ఎన్నో శ్రమలు పెట్టి చివరికి బల్లెంతో ప్రక్కలో పొడిచినప్పుడు రక్తము, నీళ్ళు కారినవి (ప.బై. యోహాను 19:34) ఆ సన్నివేశాన్ని కవి పెల్లుబికిన స్థితిని సహజంగా వ్రాస్తున్నాడు. చీకటిని దీపపు వెలుగు పోగొడుతుంది. దీనినే అలంకారరూపంగా "కాంతులీనెడు దీపకళికపై పుట్టి మా స్వాంతంబుల గప్పిన యంతులేని యవిద్యాధ్వాంతంబు, జోపి సుస్వాంతులేగెడు సత్యసరణి జూపింపుమా" (ఆం.క్రై.కీ.నెం. 246:2) అని వ్రాసాడు. వనానికి వసంతం శోభనిస్తుంది. భక్తులనే వనానికి దైవమే వసంతమట! ఈ అలంకారాన్ని కవి "భక్తవనవసంత దైవమా" (ఆం.క్రై.కీ.నెం. 249:2) అని వ్రాస్తున్నాడు. లతలు సుకుమారమైనవి. ఏమాత్రం అశ్రద్ధ చేసినా వాడిపోతాయి. భగవంతుని మీద నమ్మక లతవంటిదైతే, మానవ జీవితంలోని కొన్ని నిరాశాపరిస్థితులకి ఆ లత వడలి పోతుంది. అలా వడలిపోనీయవద్దని కవి ప్రార్థిస్తున్నాడు - "వడలి వాడిపోవుచున్న మా విశ్వాసలతను బలసమృద్ధి నొందించి మా యెడద శోధనముల తతను, బాడవు సంశయాంకురంబు లడచి ప్రేమస్ఫూర్తి మంచి కడుస్థిరముగ వెలుంగ జేయు" (ఆం.క్రై.కీ. 249:6). దేవుని వాక్యము అగ్నివంటిదని బైబిలు చెపుతోంది. దీనినే అలంకారరూపంగా కవి - "...నిఖిల కల్మషవనమునకు దవశిఖి శిఖలవలె గాల్చు వీడుసు ముఖవికాసిత వాక్యములు బహుసంఖ్యము లొసగు తపోగ్రతాళికి" (ఆం.క్రై.కీ.నెం. 255)

నిఖిల కల్మషాలు మనవైతే వాటిని దహించేది భగవంతుని వాక్యాలేనట! భగవంతునికి భక్తునికి ఎంతో సన్నిహిత బంధం ఉండాలి. అది ఎలా ఉండాలో భక్తుడు అలంకార రూపంలో ఇలా సూచిస్తున్నాడు - "తరణి చుట్టు తారాగ్రహములు పరివృత్తంబై తిరుగురీతిని తలమె క్రీస్తయు తనువె భక్తులై తగిన సఖ్యత నైక్యత నుందురు" (ఆం.క్రై.కీ.సం. ౨63:౨). ఆత్మను అంతఃపురంగాను, అంతర్యాన్ని గదిగాను కవి "ఆత్మాంతఃపురములో అంతర్యగదిలోన ఆరాధింతు నీ నామము అలనాటి నీ..." (ఆం.క్రై.కీ.సం. ౨78:4) భగవంతుని ఆరాధిస్తానంటున్నాడు. పాపమనే చీకటిని పారద్రోలె సూర్యుడు భగవంతుడొక్కడే! ఇదే భావాన్ని కవి "దురితాంధకార భాస్కరుడు సద్గురుడేసు" (ఆం.క్రై.కీ.సం. ౨8౨:6) అలంకార రూపంగా చెప్తున్నాడు. నీటి బుడగ వంటిది మానవ జీవితం. అందుకే "జలబుద్బుదము కంటె చులుకని బ్రతుకు" (ఆం.క్రై.కీ.సం. 303:౨) అని కీర్తనల గానం చేశాడు. మనసు అద్దం లాంటిది. అద్దం మీద మచ్చలు, మరకలు ఉంటే ప్రతిబింబాన్ని స్పష్టంగా చూపలేవు. పైగా ఎంతో వికారంగా కనిపిస్తుంది. కవి తాను చేసిన దోషాలే మచ్చలై తన మనస్సును కప్పివేసినవని ఆర్తిచెందుతున్నాడు- "మసిబొగ్గువలె నా మనసు మెల్ల గప్పె దోషసమూహములు మచ్చలై" (ఆం.క్రై.కీ.సం. 315:౨), అయినా నీవు సిలువలో కార్చిన రక్తమే ఈ మచ్చలను తుడిచి శుభ్రం చేయగల మందు అని తరువాత సూచిస్తాడు. మసిబొగ్గుతో పోల్చడం ఇందులో అలంకారం. సూర్యోదయ, సూర్యాస్తమయాలు నిరంతరం జరిగే ప్రక్రియలు. కాని కవి సూర్యుని బాటసారితో పోల్చి అలంకారరూపంలో కీర్తన గానం చేస్తున్నాడు -" బాటసారి లాగ నేడు భానుడు గ్రుంకె మేటి చీకటి గ్రమ్మెనకే" (ఆం.క్రై.కీ.సం. 411:1) నీ దాపున నేనున్నాను కాబట్టి నాకు చింతలేదని కవి నిశ్చింతని ప్రకటిస్తున్నాడు. ఇదే కీర్తనలోని మూడవ

చరణంలో "భీకరములైన శోకంబులను రాళ్ళన్ నీకు నాలయంబు నేఁ గట్టెదను కర్తా" అంటాడు. పశ్చాత్తాపమనే శోకమే రాళ్ళుగా దేవునికి ఆలయం నిర్మించడం అలంకారం. ఈ లోకాన్ని అనేక రకాలుగా పోల్చడం నిత్యవ్యవహారంలో వింటూ ఉంటాం. ఇక్కడ కవి లోకాన్ని సంతగా ఉపమిస్తున్నాడు - "చిత్ర వస్తువులు చెల్లెడి యొక విచిత్రమైన సంత లోకము" (ఆం.క్రై.కీ.సం.483:1) సకలేంద్రియాలను వలగాను, ఆత్మను బెదరిన లేడిపిల్లగాను కవి పోల్చి ఇలా అంటున్నాడు.- "సకలేంద్రియము లనెడి బాల మింపని జాలె నిఁక నన్ను విడిచి పోవుటకు వీలయ్యెన్ చకిత మృగశాబకము పోలిక నటు మిటె దిక్కు తీని..." (ఆం.క్రై.కీ.సం.488). దోషం తీగలాంటిది. దానిని ఆదిలోనే త్రుంచివేయాలి. ఇదే అలంకారరూపంలో "దోషములను తీగలన్ని కోసివేతము మిగుల మెరుపుచ్చు నాపలెల్ల కోసివేతము"... (ఆం.క్రై.కీ.సం.434:1) వ్రాసాడు.

జాతీయాలు :

జాతీయాలు ఈ కీర్తనలకు కరదీపికలుగ శోభాయమానంగా వెలుగొందుతున్నాయి. క్రైస్తవ కీర్తనకారులు సందర్భం వచ్చినపుడు జాతీయాలను చెప్పి కీర్తనకు మరింత శోభను చేకూర్చారు. కొన్నింటిని వివరించడం సముచితం. కంటికి రెప్ప రక్షణ నిచ్చేది. ఇది సృష్టిలోని క్రమం. భగవంతుడు మనలను కంటికి రెప్పలా కాపాడేవాడు. కనుకనే చౌతాళ్ జాన్ కవి "కంటిపాప వలెను నిను గాయువాని దయను..." (ఆం.క్రై.కీ.సం.43:3) అంటాడు. దిక్కులేని జీవితాన్ని చెప్పడానికి మిక్కిలి సమూయేలు "వృక్షము బాసిన పక్షినైనయ్యో" (కీ.70:1) అంటాడు. మందలోనుండి తప్పిపోయిన గొర్రె బెదరినట్లు అనే భావాన్ని "గొర్రెల మంద బాసిన గొర్రె బెదరి వలించినట్లు", "మదపున్నాగము భంగి మత్తిల్లి".(కీ.సం.168:3,4) అని తన నిస్సహాయత్వాన్ని దేవుని యెదుట ఒప్పుకుంటున్నాడు.

బేతాళ ఖాన్ "నేర-బీకటింటు సరకులు వెదకుతీతి పల్మారు వెదకినను"..
"వర్షము లేని పైరు నందంబే యది".. (శ్రీ.శ్రీ. 241:1,2) చిమ్మచీకటిలో ఎంతవెదికినా
ఫలితం శూన్యం. అలాగే పైరుకు వర్షపునీరు సోకకపోతే ఎండిపోయింది.
ఈ జాతీయాలను కవి చక్కగా పొందుపరిచాడు. జొన్నకూటి దాని మేలు
"పండువంటి కాపురము మనది దండి ప్రభుడు దయచేసెను మనకది
బండు లాడులో ఓడలు బండ్లై".. (కీ.సం.466:3) కాపురం పండువంటిదని,
బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అన్న ఈ రెండూ సుప్రసిద్ధ జాతీయాలు.
పుట్టినపుడు వట్టి చేతులతో వస్తామని, మరణించినపుడు ఏదీ వెంటరాదనేది
లోక విదితం. ఇదే విషయాన్ని చౌధరి పురుషోత్తం- "ధరణి మీదికి దిగంబరు
డుగను నేతెంచు మరణమప్పుడు దిగంబరుడగును; కావున నరుడు పుట్టిన
నాడు సరకేద్దియును లేదు మరణమగు నాఁడొక్క సరకు గానిపోఁడు"
(కీ.సం.478:2) ఇదే కీర్తనలో "ఏటివంకలు దీర్చనెవ్వానికలవి - చుక్కొటి
మూఁకుడు సేయ నేర్చరె యెవరును - మొద్దైన మనసు వంపులు దీర్చ గలవెవడు?
అని ప్రశ్నిస్తాడు. పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతో గాని పోవు అనే జాతీ
యం లాని భావం ఇందులో వ్యక్తం అవుతోంది. నది వంకరలు దిద్దడం,
నదిలోని నీటిని చక్కనాంగా త్రాగడం, ఎంత అసంభవాలో మనిషి వక్రబుద్ధిని
మార్చడం అంతేనని భావం. బేతాళ ఖాన్ కవి లోకంలోని భోగాలు ఎంత
అశాశ్వతమైనవో వివరించడానికి చక్కని జాతీయాలను ప్రయోగించాడు.
"మినుమును బట్టు గాలమైయున్న భోగములు", "ఎండమావులే నీరనుచు
మెండుగ పరుగిడు జింక", "బూరుగ పండారగింప గోరి గాచి కొనియున్నట్టి
కీరము", "పూలతోట యందు పెరుగు బూరుగ వృక్షంబునై", "దీపపు

దీప్తి సాగించి యూపిరి విడు పురుగు లేదే".. (కీ.కె. 481) అంటాడు. శొంఠి పురుషోత్తం మరో కీర్తనలో "ఎంత జూపి బలు దీనమున బట్టెడువాని". "ఎండమంచుల తేటలు నీవిచ్చెడు దండైన యిహ సుఖములు". (కీ.కె. 484:3,4) అని పై భావాన్ని శాంతియ రూపంలో పొందుపరిచాడు.

శబ్దాలంకారాలు:

శబ్దాలంకారాలతో కీర్తనకారులు భావగాంభీర్యాన్ని సాధించారు. శబ్దాలంకారాలు చరణాలకు భూషణాలుగ అలరారుతుంటాయి.

"యేసు భజనయే మనల నే సుగతికి జేయు
దాసజనుల కేయు పలు దోసములు మోయు"

-ప్రాస, అంత్యప్రాస, ప్రాసయతి ఒక్క పల్లవిలోనే పొందుపరిచాడు. ఇక చరణం -

"అక్షయ కరుణేక్షు భువన రక్షణాఖిల దక్షా
ధ్వస్త బుధ పక్షకృత మోక్ష యను దీక్షన్"

ద్విత్వాక్షర "క్ష" కారంతో వృత్త్యనుప్రాసతో, ఆరభటి వృత్తిలో ఈ గీతం సాగింది. ఇటువంటి ప్రయోగాలు క్రైస్తవ కీర్తనలలో కోకొల్లలు.

ఈ విధంగా భక్తి సాహిత్యంలో క్రైస్తవ కీర్తనలు అన్ని అంశాలలో తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ, తమకంటూ ఒక విశిష్టతను సాధించి, అందరి ప్రశంసలను పొందుతున్నాయి.

# ముగింపు

ఆంధ్ర సంకీర్తనా వటవృక్షంలో క్రైస్తవసంకీర్తనలొక శాఖ. ఈ శాఖ చిగిర్చి, పూచి, ఫలవంతమై ఈ వృక్షాన్ని పరిపుష్టం చేసింది. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలకు దాదాపు రెండువందల సంవత్సరాల మహోన్నత చరిత్ర ఉన్నది. 1833.వ. సంవత్సరం ఆంధ్ర క్రైస్తవ కీర్తనలకు ఆద్యుడైన పురుషోత్తముకవి తన తొలిగీతాన్ని గానం చేశాడు. అప్పటినుండి ఆయన మార్గంలోనే పయనించిన అనేక భక్తకవులు భక్తిభావ స్ఫోరకాలైన అనేక సంకీర్తనల్ని సంతరించారు. 1830 నుండి 1960 వరకు వచ్చిన కీర్తనల్లో ఉత్తమ సంగీతం, ఉదాత్త సాహిత్యం నిండి ఉన్నది. అందుకే అవి ప్రజాదరణ పాత్రాలైనవి.

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు వస్తువు, సిద్ధాంతంలో వేరైనా సంకీర్తనలక్షణాంలో మాత్రం దేశీయమైనవే. అన్నమాచార్యుడు నిర్దేశించిన లక్షణాలే ఈ కీర్తనలకు కూడ ఉన్నవి. శైవ, వైష్ణవ సంకీర్తనల్లో, వైష్ణవ సంకీర్తనల ప్రభావమే వీటిపై అధికంగ ఉన్నది. రామదాసు, త్యాగయ్య కీర్తనలచేతనే ఈ కీర్తనకారులు ప్రభావితులయ్యారు. కనుక దేశీయమైన సంగీతసరళినే ఈ క్రైస్తవసంకీర్తనలు సమాదరించినవి.

క్రైస్తవ్యంలో అనేకశాఖలు ఆయాసంఘాల్లో (Denominations) ఉండడం చేత, ఆంధ్ర క్రైస్తవ కీర్తనల సంకలనాలు అనేకం వెలువడినవి. ఆయా శాఖల సిద్ధాంతాల కనుగుణంగ కొన్ని పాటలున్నా, అన్ని సంకలనాలలో ప్రధానము, ప్రముఖము ఐన పాటలు సమానంగ ఉండడం విశేషం. ఆంధ్ర క్రైస్తవ వాఙ్మయ సంఘం (C.L.S.) వారు 1893.వ. సంవత్సరంలో అందరి ఉపయోగార్థం ఒక సంకలనాన్ని ప్రకటించారు. దానికే మరికొన్ని పాటలను చేర్చి 1966.వ. సంవత్సరంలో పునర్ముద్రించారు.

వారిప్పటికి ఈ సంకలనాన్ని పెంచుతూ పదిముద్రణల్ని ప్రచురించారు. 10.వ. ముద్రణలో (1984) 626 కీర్తనలున్నాయి. ఇటీవలే సెయింట్ పీటర్స్ చర్చ్ (St. Peter's Church), రాజమండ్రి వారు ఒక ముద్రణను 1985వ. సంవత్సరంలో వెలువరించారు. రెవ. డా. ఫ్రెడరిక్ లూథర్ కోల్మన్ (Rev. Dr.-Frederick Luther Coleman - 1887-1985), రెవ. డా. మార్టిన్ లూథర్ డోల్బీర్ (Rev. Dr. Martin Luther Dolbeer 1897- 1981) లకు అంకితమీయబడిన ఈ పుస్తకంలో 650 సంకీర్తనలున్నాయి. తరువాత 19 .వ. సంవత్సరంలో ఎడ్వర్డ్ ప్రెస్ (Edward Press), రాజమండ్రి వారు మరొక ముద్రణను ముద్రించారు. ఇందులో కీర్తనలున్నాయి.

ప్రతిముద్రణలో కీర్తనల సంఖ్య పెరగడమన్నది ఒక విషయాన్ని సూచిస్తున్నది. నానాటికి క్రొత్త క్రైస్తవ కీర్తనలు వెలువడుతున్న వన్న సత్యాన్ని ఇది నిరూపిస్తున్నది.

క్రైస్తవకీర్తనల కర్తలు ఆదిలో హైందవులే. వారు పుట్టి పెరిగినది హైందవసమాజంలో. కనుక ఈ కీర్తనల్లో వారి ఇష్టదైవం యేసు క్రీస్తే అయినా - భాషలో, భావనలో, పద బంధాల్లో, సమాస కూర్పులలో, అలంకార ప్రయోగంలో, స్వరకల్పనలో, రాగనిర్దేశంలో హైందవసంకీర్తనలతోటి వీటికి సామ్యమున్నది. క్రైస్తవసిద్ధాంత ప్రతిపాదనలో వీటి ప్రత్యేకత కనిపిస్తుంది. తెలుగు నుడికారపు పరిమళంతో సంకీర్తనా ఉద్యానవనంలో మొగ్గ తొడిగిన దేశీయకుసుమాలివి.

పూర్వార్థంలో అనగా మొదటి నూరేండ్లలో పుట్టిన పాటలన్నీ ఆర్తిలోంచి పుట్టినవి. "ఏ ముఖంబు తోడ వత్తు యేసునాథ నీదు త్రోవ" (ఆం.క్రై.కీ. 324) అన్న జాన్నకూటి దేవదానం పాట క్రుంగిపోయిన

భక్తుడి గుండె సవ్వడిని ప్రతిఫలిస్తుంది.

పాశ్చాత్య సంగీత బాణీల్ని తెలుగుకు అన్వయించడం క్రైస్తవ కీర్తనల విశిష్టత. మాతృకలోని భావం చెడకుండ పాశ్చాత్య రాగానికి అనుగుణమైన పదాల్ని పొందుపరుస్తూ, లయాన్వితంగ, అంత్యప్రాస చెడకుండ అనువదించడం ప్రశంసనీయం.

ఆంధ్ర క్రైస్తవుల ఆధ్యాత్మిక జీవనానికి ఈ క్రైస్తవ సంకీర్తన కర్తలు చేసిన సేవ అపారం. ఆయా భక్తకవుల మీద, వారి కీర్తనల మీద సమగ్ర సమీక్ష అవసరం. క్రైస్తవ కీర్తనలను గురించి పరిశోధించవలసినది ఇంకా ఎంతో ఉన్నది. ఆయా సంకీర్తనా కర్తల జీవిత విశేషాలెన్నో అపరిచితాలు గనే ఉన్నాయి. ఈ కీర్తనల్లోని తెలుగు నుడికారం, జాతీయాలు, కవితా విశేషాలు, కవితా శిల్పం సమగ్రంగ పరిశీలింపదగినవి. క్రైస్తవ భక్తిగీతాల తీరుతెన్నుల్ని కొంతవరకు పరిశీలించిన శ్రీ ఎండ్లూరి సుధాకర్ "ఈ కాలంలో పుట్టిన ప్రతిపాట ఒక గుల్మొహర్ తోట. కీర్తన ఒక ముత్యాలమూట. ప్రతి భక్త కవి ప్రతిభారవి"[1] అని వారికి నివాళులర్పించడం సముచితమే!

ఆంధ్ర క్రైస్తవ కీర్తనల స్వరూపస్వభావాల్ని పరిచయం చేయడమే ఈ సిద్ధాంత ప్రబంధ ముఖ్యోద్దేశం. ముందు ముందు ఈ క్రైస్తవ సంకీర్తనల ఇంపుసొంపుల్ని విశదీకరించే పరిశోధనలు మరెన్నో జరగగలవని ఆశిస్తున్నాను.

① ఎండ్లూరి సుధాకర్ - "క్రైస్తవ భక్తిగీతాల తీరుతెన్నులు" - నిబంధన - నవం. 1989 - పు. 19

# అనుబంధం - I

## క్రైస్తవ కీర్తనలలోని ఛందస్సు

తెలుగు సంకీర్తనా పితామహుడు పురుషోత్తమ చౌధరి కీర్తనలని సర్వంకషంగ పరిశోధించిన శ్రీ బి. థియోడరుగారు గొప్పకవి యగు 'అప్పకవి' పేర్కొన్న యతి భేదాలలో ముప్పయి యతులని పురుషోత్తమకవి తన కీర్తనలలో ప్రయోగించినట్లు నిరూపించారు.[1] కొన్ని యతులు -

(i) ఇకార యతి :- ఇ, ఈ, ఋ, ౠ, ఎ, ఏ లకు పరస్పరము యతి.

"ఎంతెరిగి యెంతెరిగి చెడిపోతివి మనసా - ఇక నీ దిక్కెవ్వరు చెప్పుమా"
(కీ.సం. 319)

- ఎ - ఇ లకు యతి.

(ii) ఋత్వసామ్యయతి :- ల - ల (హల్లు సమానము కానక్కరలేదు)

... "మృదువుగఁ బలికిన - కృత రక్షణుఁడట" .... (దాసులప్రార్థన)
(కీ.సం. 373)

(iii) వర్గజ యతి :- (అనునాసికములకు తప్ప వర్గలోనున్న అక్షరములకు, ఆ వర్గలోని మిగత అక్షరములతో యతి)

1. టవర్గ యతి :- ట, ఠ, డ, ఢ, లకు పరస్పరము యతి.

"డెందము తానన్ని - టిని యొప్పుకానేరా..." (మందమేసుకొన్నాని)

డ - ట లకు యతి.

---

1. థియోడరు. బి. - 'ఛందస్సు - చౌధరి పురుషోత్తమకవి' - రాయబారి - అక్టోబరు '70 - పు.11

2. బిందు యతి :- (ఒక వర్గంలోని అక్షరములు బిందుపూర్వకము లైనచో ఆ వర్గము యొక్క అనునాసికతో యతి చెల్లును)

బిందుపూర్వక తవర్గయతి :- (ంత, ంథ, ంద, ంధ – న)

“నాంకెమైనది విడను దుర్గం-ధముల పాల్పడ (బోదువికనా...
నా - ంధ లకు యతి. (కీ.సం. 485)

(iv) విశేష యతి :- జ్ఞ – క, ఖ, గ, ఘ.

“కరుణాసంపన్నునకు – జ్ఞానదీప్తునకు (మంగళమే) కీ.సం. 73
క - జ్ఞా లకు యతి.

(v) మకార యతి :- విభక్తి కాని సాధారణ ‘ము’, మూ, మొ, మో – పు, ఫు, బు, భు.

“మోక్షరాజ్యము (జేరఁ గోరెదు – బుద్ధిఁ గలిగిన వారలెల్లను
(దేవుడిచ్చిన – కీ.సం. 252)
మో - బు లకు యతి.

(vi) భిన్నయతి :- (క్రియలకు ‘ఇంచు’ ఆగమమున ‘ఇ’ కు స్వరయతి.

“ఇహపరంబులు నెవనిచే సృజియింపబడియెను గుండరే”
(యేసునాథ.. కీ.సం. 299)
ఇ - యి లకు యతి.

(vii) పెఱయతి :- ‘ఇంచు’ ఆగమమున హల్లుకు యతి వేయుట.

“విభుడు ప్రేమించి దీ – వించి స్వప్నము నైసె (ఇదుగో గొల్లల.. కీ.సం. 163)
వి - వి లకు యతి.

(viii) ఏకతర యతి:- ర, ఱలకు అప్పకవి మతమునను, పురుషోత్తమ కవి మతమునను యతి చెల్లదు.

ఱ-ర ; ఱ-ఱ

"రాజితుని సాధుజన - రక్షకుని పక్షముగ (మంగళము కీ.సం.72)

రా-ర లకు యతి.

(ix) అభేద వర్గయతి:- ప, ఫ, బ, భ - వ

"పొలుపుగ తమదే - పునకును త్రిస్తుని (వింతో శృంగార.. కీ.సం.502)

పొ - పు లకు యతి.

"భావశుద్ధిని చేయు ఘనశుభ - వర్తమానము దేని పేరు"..
(దేవుడిచ్చిన.. కీ.సం.482)

భా - వ లకు యతి.

(x) ఊష్మయతి:- శ, ష, స - పరస్పరము యతి.

"శుభమైన నది యుండి - సుఖమిమ్మునటు (పరిశుద్ధి.. కీ.సం.604)

శు - సు లకు యతి.

(xi) సంయుక్త యతి:- సంయుక్తాక్షరములలో ఏదేని ఒక అక్షరము నకు యతి.

మతిలేని లేతుమ - ర్మము చేగాన బడెరా".. (మంచేసు.. కీ.సం.490)

మ - ర్మ లకు యతి.

'అత్ప్రాంతంబున గల - పరమపురమునకు.. (వింతో స్వం.. సం.502)

ప్రా - ప లకు యతి.

సం, స్తవమై వైభవమై యు - త్సవమై వెల్లువనుండు (పరిశుద్ధి. 604)

స్త - త్స లకు యతి.

తెలుగు క్రైస్తవ కీర్తనలలో ఛందో వైవిధ్యాన్ని ప్రదర్శించిన కీర్తనకారులలో 'చెట్టి భానుమూర్తి' దిట్ట. గణాల గుణగణాలు తెలుసుకుని వాటిని ప్రయోగిస్తాడు. "ఏ కీర్తనకైనా లయాత్మకమైన ఛందస్సే అంతర్లీనంగా ఉంటుంది. ఛందస్సు చట్రంలో బిగించిన పాట జవనాశ్వంలా దౌడు తీస్తుంది. ఇదిగో ఈ చెట్టిగారి పాట చూడండి-

"సమాను లెవరు ప్రభో-నీ- సమాను లెవరు ప్రభో
సమస్త మానవ శ్రమను భరమున్- సహించి
వహించి ప్రేమించగల నీ ॥సమాను॥

1. సమాన తత్వము - సహోదరత్వము - సమంజసముగాను
మాకు దెలుప నీ ॥
2. పరార్థమై భవ - శరీర మొసగిన - పరోపకారా
నరావతారా ॥

- ఈ కీర్తనలోని ప్రతిపాద ప్రారంభంలో 'జగణ' గణ శబ్దం ప్రయోగింపబడి, కీర్తనకు ఒక రూపును, ఒక ఊపును తెచ్చిపెట్టింది. ఈ పాటలోని మాటలు అభంగ తరంగముల్లా లయాత్మకంగా పడి పడతాయి. ఈ లక్షణమే అటు పండిత జనరంజకంగానూ ఈ గీతాన్ని గంభీరంగా పాడుకునేలా చేసింది. ఆంధ్ర క్రైస్తవ పాటల తోటలో పూచిన ఛందో చాంపేయ మాల ఈ గీతిక"[2] అంటారు ఎండ్లూరి సుధాకర్.

---

2. సుధాకర్, ఎండ్లూరి - 'క్రైస్తవ భక్తిగీతాలు తీరుతెన్నులు' - నిబంధన - నవం.-1989

కీర్తనకు పల్లవి, అనుపల్లవి, చరణమన్న మూడంగా లుండాలన్నది లాక్షణిక నియమం. అన్నమయ్య, మున్నగు వారి రచనలలో ఈ నియమం నియతంగ పాటించబడింది. తెలుగు క్రైస్తవ సంకీర్తనలలో పల్లవి, చరణాలు మాత్రముండడం ఒక ప్రత్యేకత. అయితే ఆధునిక గీతాలలో కొన్నింటు అనుపల్లవిని ఐచ్ఛికంగ ఉపయోగించడం కనిపిస్తుంది.

పల్లవి, చరణాలతో ఉన్న కీర్తన -

రాగం - ఆనంద భైరవి, అటతాళం.

పల్లవి - "యేసునామమే పావనము - మాకు - యేసుగద నిత్యజీవనము
దాసజన హృద్వికాసమై - యెల్ల - దోసములకు వినాశకరమైన"

చరణం - సాధుమనసోల్లాసములు - యేసు - సాధుసుగా విద్వేలసములు
బాధ(గాను వారి బాధ వెడలించి మాధుర్యముగ ముక్తిసాధనమొసఁగు

౨. భక్తజనలోక పూజ్యములు రక్తసిక్త పాదపయోజములు
ముక్తరాజ్యాభిషిక్తుడౌ సర్వ శక్తియుతుడైన సామియగు క్రీస్తు"

(కీ.సం.138)

పల్లవి, అనుపల్లవి, చరణాలతో ఉన్న కీర్తన -

పల్లవి - "క్రైస్తవ కర్షకా కదిలి రావయ్యా - కన్నులు తెరచి కానవేమయ్యా"

అనుపల్లవి - శీతకాలము గతించిపోయె - గ్రీష్మకాలము కూడ జరిగిపోయె"

చరణం - మనుష్యకుమారుడైన క్రీస్తుయేసు - మంచి విత్తనమును విత్తెమున్ను
భూలోకంబనెడు పొలంబునందున - వాక్యంబనే విత్తనంబు విత్తెను"

(ఉజ్జీవకీర్తనలు - నం.188)

# అనుబంధం - II

## ప్రముఖ పాశ్చాత్య క్రైస్తవ కీర్తన కారులు

## అనువాద కీర్తన కారుల జీవిత రేఖాచిత్రాలు

## I ఐజాక్ వాట్స్ (Isaac Watts 1674-1748):

క్రీ.శ 1600-1650 ప్రాంతాల్లో ఛాందసులైన క్రైస్తవులు కేవలం బైబిలు భాగాలను యథాతథంగా ఆలాపన (chanting) చేసేవారే కాని, భక్తిపరమైన, స్తుత్యాత్మకమైన మరే కీర్తనలు పాడేవారు కారు. ఆనాటి ప్రజలు ఆ ఆచారానికే ప్రాధాన్యత నిచ్చేవారు. అలాంటి వాతావరణంలో ఐజాక్ వాట్స్ పుట్టాడు. పువ్వుపుట్టగానే పరిమళిస్తుందన్నట్లు వాట్స్ అతిచిన్న వయస్సు నుండే గేయాలు వ్రాయాలని ఉబలాటపడేవాడు. ఎప్పుడూ ఏదో వ్రాస్తుండేవాడు. కవిత్వంలో పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నాడని గమనించి అతని తండ్రి, ఒక రోజు వాట్స్‌ను చితక బాదాడు. ఆ పిల్లవాడు ఒకప్రక్క ఏడుస్తూనే తండ్రితో ఇలా అన్నాడట- "తండ్రీ చూపుము కరుణను
నేనిక చేయను కవితను"[1]

(O father, do some pity take and I will no more verses make)

ఈ మాటలు వాట్స్ నరనరాల్లో జీర్ణించుకుపోయిన కవిత్వాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. అయితే ఆ తరువాత వాట్స్ శ్రద్ధగా చదువు పూర్తిచేసి లండన్ లోని మార్క్‌లేన్ ఇండిపెండెంట్ చాపెల్ (Independent Chapal) కు పాదిరిగా ఉండేవాడు. సనాతన ఆంగ్లికన్ (Ancient Anglican) విధానాలను (Dissenter) తీవ్రంగా గర్హించేవాడు. నాటి కట్టుబాట్లు అతనికి ఎంతమాత్రం నచ్చేవి కావు. కవితలో దిట్ట అయిన వాట్స్ తన కవితకి బైబిల్ లోని కీర్తనగ్రంథాన్ని ఆధారం చేసుకొని వ్రాసాడు. 'Jesus shall reign where'er the Sun' అన్న ఈ కీర్తనలో తాను ఆశించే మిషనరీ పరిచర్య విధానాన్ని వివరించాడు-

---

1. రెవ. రావ్. బి.డి.పి. – 'కల్వరి' - మార్చినుండిజూన్ - 1989 - పు.13

Jesus shall reign where'er the sun
Does his successive journeys run;
His kingdom strelch from shore to shore
Till moons shall wax and wane no more.

2. People and realms of every tongue
Dwell on His love with sweetest song;
And infant voices shall proclaim
Their early blessings on His Name.

3. Blessings abound where'er He reigns;
The prisoner leaps to loose his Chains;
The weary find elernal rest,
And all the sons of want are blest

4. Let every creature rise and bring
Peculiar honors to our King;
Angels descend with songs again,
And earth repeat the loud, Amen.

(Book of worship- P.64)

"యేసుప్రభుని సార్వభౌమత్వము సూర్యకాంతివలె సకలద్వీపములకు వ్యాపించును. భూనివాసులెల్లరకు ఆయన కాంతి, స్వాతంత్ర్యము ప్రసాదించును. అందును బట్టి ఆకాశదూతలు, పుడమిపై సకలప్రాణులు సుభప్రదమగు 'యేసునామము ప్రణుతింపగా భూమండలము తథాస్తు (Amen) అని ప్రతిధ్వనించును"[2]

2. రెవ. రావ్. బి.డి.పి. - 'కల్హార' - మార్చినుండి జూన్ - 1989 - పు.14

ప్రాచీనమైన ఈ ఆంగ్లకీర్తనని జాన్ స్మిత్ వార్డ్లా (John Smith Wardlaw) తెలుగులోనికి అనువదించి అందించాడు.

1. "శ్రీ యేసు రాజ్యముండును
సూర్యుండు వెళ్ళు చోటెల్ల
కల్పాంత కాల మందాక
ఆ రాజ్యము వ్యాపించును

2. నిరంతరంబు ప్రార్థనల్
నిత్యస్తుతుల్ శ్రీ యేసుకు
తప్పామము ప్రత్యహము
సుగంధమట్లు లేచును

3. సమస్త దేశ వాసులు
గణింతు రేసు ప్రేమను
శ్రీ యేసు పేరు బాలుర్
బాల్యంబున నుతింతురు

4. యేసుని యీవులెల్లను
ఖైదీకి సంకెళ్ళూడును
డాయంగ శాంతి కల్గును
సుభాగ్య మబ్బు పేదకున్

5. శ్రీ యేసు శక్తి చేతను
స్వస్థంబు గల్గు నెల్లెడన్
దుష్శక్తి యున్న వారలన్
వశించు మృత్యు శాపముల్

6. ఈ రాజు కెల్ల సృష్టియున్
విశేష స్తుతుల్ సల్పుతన్
దూతాళి మళ్ళీ పాడగా
ఘోషించు భూమియు ఆమేన్"

(ఆం.క్రై.కీ.నెం. 287)

- అనువాదంలో 'కల్పాంతకాలం' అన్నమాట భారతీయ సాంప్రదాయాన్ని పట్టి చూపుతోంది.

ఇతను (ఐజక్ వాట్స్) వ్రాసిన పాటలిలా ఎంల కీర్తనలు క్రైస్తవులకు చిరపరిచితాలు, బహుళ ప్రచారాలు.

"Joy to the world! the Lord is Come
Let earth receive her king;
Let every heart prepare him room
And heaven and nature sing.

2. Joy to the earth! the Saviour reigns;
Let men their songs employ;
while fields, and floods, rocks, hills and plains
Repeat the sounding joy.

3. No more let sin and sorrows grow,
Nor throns infest the ground;
He comes to make His blessings flow
For as the course is found.

4. He rules the world with truth and grace,
And makes the nations prove
The glories of His righteousness,
And wonder of His love.

(Book of worship - P. 29)

దీనికి అనువాదం -

"1. హాయి లోకమా ప్రభువచ్చెన్
అంగీకరించుమీ
పాపాత్ములెల్ల లేచుచున్
కీర్తించి పాడుడీ

2. హాయి రక్షకుండు ఏలును
సాతాను రాజ్యమున్
నశింపఁజేసి మందేసే
జయంబు నొందును

3. పాప దుఃఖంబులెల్లను
నివృత్తిఁ జేయును
రక్షణ్య సుఖక్షేమముల్
సదా వ్యాపించును

4. సునీతి సత్యకృపలన్
రాజ్యంబు నేలును
భూజనులందు మెండుగా
స్తోత్రార్హుండాయనే."

(ఆం. క్రై. కీ. నెం. 131)

వాట్స్ మరొక సుప్రసిద్ధ కీర్తన -

III "When I survey the wondrous Cross
On which the Prince of Glory died
My richest gain I count but loss
And pour contempt on all my pride

2. Forbid it, Lord, I count but loss
Save in the death of Christ, my God;
All the vain things that charm me most,
I sacrifice them to His blood.

3. See, from His head His hands, His feet,
Sorrow and love flow mingled down!
Did e'er such love and sorrow meet,
Or thorns compose so rich a crown?

4. Where the whole realm of nature mine,
That were a tribute far too small;
Love so amazing, so divine,
Demands my soul, my life, my all

(Book of worship - P. 41)

ఈ కీర్తనని హెచ్. హెన్రీ డేవిస్ (H. Henry Davis) తెలుగులోనికి అనువదించాడు. క్రీస్తు మరణశ్రమల్ని ధ్యానించే రోజులలో (Lentendays) ఈ కీర్తనని క్రైస్తవులు ఆర్ద్రహృదయపూరితులై పాడుకుంటారు -

"1. మహాత్ముండైన నా ప్రభు
విచిత్ర సిల్వఁ జూడ నా
యాస్తిన్ నష్టంబుగా నెంచి
గర్వం బణంగఁ ద్రొక్కుదున్

2. నీ సిల్వగాక యో దేవా
దేనిన్ బ్రేమింప నీయకు
నన్నాహరించు సర్వమున్
నీ సిల్వకై త్యజింతును

3. శిరంబు పాద హస్తముల్
సూచించు దుఃఖప్రేమలు
మరెన్నడైన గూడెనా
విషాద ప్రేమ లీ గతిన్?

4. ముండ్లన్ దుర్మార్గులల్లిన
కిరీటు యేసు కుండినన్
ఈ భూకిరీటములన్ని
హానం దూగంగఁ జాలునే?

5. లోకంబు నే నర్పించిన
న యోగ్యమైన యీవి యౌ
వింతైన యేసు ప్రేమకై
నా యావజ్జీవ మిత్తును

6. రక్షింపఁ బడ్డ లోకమా
రక్షింపఁ జావుఁ బొందిన
రక్షకు యేసునిన్ సదా
స్తవంబు తోడఁ గొల్వుమా"

(ఆం.క్రై.కీ. నెం. ౩౧౨)

II చార్లెస్ వెస్లీ (Charles Wesley 1707-1788):

మెథడిస్ట్ సంఘపితామహుడని పిలువబడే చార్లెస్ వెస్లీ ఎనభై ఒక్క సంవత్సరాలు జీవించి, సుమారు 6,౫00 గీతాలు, గేయాలు పద్యాలు వ్రాసాడు. ఇతని తండ్రి పాదిరి (Father). పదిహేడు మంది సంతానంలో చిట్టచివరివాడు చార్లెస్ వెస్లీ. 'ఇంగ్లండు దేశపు అపొస్తలుడని పేరుపొందిన 'జాన్ వెస్లీ' (John Wesley) ఇతని అన్న, మంచి ప్రసంగి. అన్న అంటె వెస్లీకి వల్లమాలిన ప్రేమాభిమానాలు. వీరిద్దరు సుమారు తొమ్మిది సార్లు భూగోళం చుట్టివచ్చినట్లు, డెబ్భైయేళ్ళ వయస్సులో గుర్రపు సవారీ చేస్తూ, రెండు లక్షల ఇరవై ఒక వేల మైళ్ళు ప్రయాణం చేసి బ్రిటన్, అమెరికాలలో గొప్ప ఆధ్యాత్మిక ఉజ్జీవానికి కారకులయినట్లు చరిత్ర!

అన్నదమ్ములిద్దరు ఒక తావునుండి వేరొక తావు చేరేటపుడు అన్నగారు చేయనున్న ప్రసంగకీర్తనకు అనువైన కీర్తనని చార్లెస్ వెస్లీ వ్రాసేవాడు. ఈ కీర్తన తన నలభయ్యో ఏట వ్రాసాడు. సుప్రసిద్ధ కీర్తన ఇది-

"Love divine, all love excelling,
Joy of heaven, to earth come down
Fix in us Thy humble dwelling
All thy faithful mercies crown,
Jesus, thou art all compassion,
Pure, unbounded love thou art
Visit us with thy salvation
Enter every trembling heart.

2. Breathe, O breathe Thy spirit,
Into every troubled breast;
Let us all in thee inherit
Let us find thy promised rest
Take away the love of sinning;
Alpha and Omega be
End of faith, as its beginning,
set our hearts at liberty.

3. Come, Almighty to delivery,
Let us all Thy Life receive;
Graciously return, and never,
Never more Thy temples leave,

Thee we would be always blessing,
Serve Thee as Thy hosts above,
Pray, and praise Thee without ceasing
Glory in Thy precious love.

4. Finish then Thy new Creation,
Pure and spotless let us be;
Let us see Thy great salvation
Perfectly restored in Thee!
Changed from glory, into glory,
Till in heaven we take our place,
Till we cast our crowns before Thee,
Lost in wonder, love, and praise.

(Book of Worship - P. 76)

ప్రభు ప్రేమను అద్దం పట్టి చూపినట్లు వ్రాసిన ఈ కీర్తన అనువాదం కూడ అంత గంభీరంగా సాగింది.

"1. దైవప్రేమ పృథ్వీలోని
యున్నతిని మించును
యేసు మాలో నివసించు
యిది మా విముక్తియే
నీ కమూల్య ప్రేమయుండు
నీవు ప్రేమ మూర్తివే
నీ దాసులమైన మమ్ము
కృపతో రక్షించుము

2. మమ్ము సంరక్షించు శక్తి
నీకుండు, మా ప్రభువా
ఎన్నడెన్నడేని నీదు
సన్నిధిని బాయుము
నిన్ స్తుతించుచుండి మేము
సర్వదా సేవింతుము
నిన్ ప్రార్థించి పూర్ణ ప్రేమ
మే మతిశయింతుము

3. క్రొత్తగా మమ్ము సృజించి
పాప మెల్లఁ బాపుము
మాకు స్వస్థత నొసంగి
గొప్ప రక్షఁ జూపుము
భక్తి యభివృద్ధి పొంది
స్వర్గమందుఁ జేరఁగా
వింత నొంది ప్రేమ స్తుతి
నీ కర్పింతు మెప్పుడు (ఆం.క్రై.కీ.నెం.66)

చివరి చరణంలో 'ప్రభువా పరాన్ని చేరిన మేము మహిమున్నతమైన నీ సారూప్యాన్ని పొంది, సదానిన్ను స్తుతిస్తూ, నీ ప్రేమలో లీనమౌతాము' అన్న భావం ఉంది. ఈ చరణం ఎందరో పాదిరీలను ప్రభావితుల్ని చేసింది. దైవాత్మపూరితులైనవారు సమూహాన్ని మేలుకొలిపే కర్తవ్యాన్ని ప్రబోధించే, సంచలనాత్మక సందేశాల్ని ప్రసంగాల్ని చేశారు. "ఈ కీర్తన నేను వ్రాసి యుంటే లోగడ నాకు లభించిన సకల గౌరవపురస్కారాలకంటె మిక్కిలి ధన్యతగా భావిస్తాను. కారణం యీ భూమండలముపై సింహాసనాలు అధిష్టించిన చక్రవర్తుల కీర్తి కంటె యీ కీర్తన వ్రాసిన మహామనీషి చార్లెస్ వెస్లీ మూర్తిమత్వం, దానిరాగానికి స్వరకల్పన చేసిన జాన్ జుండెల్ (John Zundel - 1815-1882) సృజనాత్మక శక్తి ఆచంద్ర తారార్కము, సంస్మరణీయము"[3] అని ఈ కీర్తన బహుళప్రచారాన్ని రచనా సరళిని అభినందించారు.

3. రెవ. రాచ్. బి.డి.పి. - 'కల్వరి' - మార్చినుండి జూన్ - 1989

వెస్లీదే మరో ప్రసిద్ధ కీర్తనయిది, దీని రచనా కాలం 1740.వ.సంవత్సరం

1. Jesus, Lover of my soul,
Let me to Thy bosom fly,
While the nearer waters roll,
While the tempest still is high!
Hide me, O my Saviour, hide
Till the storm of life is past;
Safe into the heaven guide,
O receive my soul at last

2. Other refuge have I none;
Hangs my helpless soul on Thee;
Leave, ah, leave me not alone,
still support and confort me.
All my trust on thee is stayed
All my help from thee I bring
Cover my defenceless head
With the shadow of Thy wing.

3. Thou, O Christ, art all I want;
more than all in Thee I find
Raise the fallen; cheer the faint,
Heal the sick, and lead the blind
Just and holy is Thy Name,
I am all unrighteousness
False and full of sin I am,
Thou art full of truth and grace.

4. Plenteous grace with Thee is found,
Grace to cover all my sin;
Let the healing streams abound;
Make and keep me pure within
Thou of life the Fountain art
Freely let me take of Thee;
Springs Thou up within my heart,
Rise to all eternity

(Book of worship - P.102)

తనకు అతిప్రియమైన గురుకీర్తనలలో ఇది ఒకటి. అయినా తాను వ్రాసిన బెట్టైన కీర్తనలలో ఇది సమం కాదని అతని అభిప్రాయం. కాని ఈ కీర్తన పొందిన ప్రాముఖ్యం వలన ప్రజాభిప్రాయం భిన్నమైనది అని నిరూపితమైంది. వెస్లీ చనిపోయిన తరువాత తొమ్మిదేండ్లు ఈ కీర్తన అముద్రితంగా గుప్తంగానే ఉండిపోయినా, అనతికాలంలోనే ఆబాలగోపాలం మనసార పాడుకునే మధురగీతంగా ప్రసిద్ధి చెందింది. ఇ. న్యూవెల్ (E. Newell 1853-1916) ఈ పాటని మూలకర్త ఆత్మీయతా ముద్ర చెడకుండా చక్కగా అనువదించాడు-

1. యేసూ, యాత్మ ప్రియుండా
నిన్ను నాశ్రయించితి
లేవంగా తరంగముల్
గాలివాన కొట్టంగా
లోక బాధ లన్నింటన్
నన్ను దాచు రక్షకా
రేవునకు నడ్పుము
నాదు యాత్మన్ బ్రోవుము

3. క్రీస్తు నిన్నే గోరుదున్
పొర్లు నన్ని నీ కడన్
పడ్డ వాని నెత్తుమీ
స్వస్థపర్చు రోగులన్
న్యాయశుద్ధ నామము
నీదె, నేను పాపిని
నేను పాప పూర్ణుడన్
నీవు ప్రేమ రూపివి.

2. దిక్కు లేని యాత్రికు
వేరె ప్రాపు లేదిక
ఒంటిగాను విడ్వక
నన్ను నాదరించుమీ
నిన్నె నమ్మియుంటిని
నీవె నా సహాయము
కాపు లేని నా తలన్
కాయుమా నీ నీడను

4. పాపమెల్ల మాన్పంగా
నీదు ప్రేమ చాలును
మున్ను నీళ్ళ నా మెదన్
శుద్ధి చేయంగా నిమ్ము
నీవు బ్రతుక బూటవు
త్రాగనిమ్ము నీ దరిన్
పుట్టి నాదు నాత్మలో
నెల్ల ప్రొద్దు పారుమీ "

(ఆం.క్రై.కీ.సం. 408)

- వెస్లీ ఈ కీర్తనని ఏ సందర్భంలో వ్రాసాడో నన్న విషయం గురించి పలు అభిప్రాయ భేదాలున్నాయి. కొన్ని ఇక్కడ ప్రస్తావించబడినాయి.

"అట్లాంటిక్ మహాసముద్రం మీద ఓడలో ప్రయాణిస్తూ ఉండగా, పెనుతుఫాను తాకిడికి గురయినట్లు, దేవుడు మరణాపాయం నుండి తప్పించినందుకు కృతజ్ఞతతో కవి ఈ కీర్తన వ్రాసినట్లు ఇందులో మొదటి చరణం ఆధారంగా చెప్తారు. జీవితసాగరంలో గాలివానలు, తరంగాలవంటి ఈతిబాధలు ఎదురైనదానికి దుర్బలుడైన మానవుని, కడకు రేవునకు చేర్చగలవాడు శ్రీమంతుడైన యేసు అని మనసార కీర్తనరూపంలో వర్ణించినట్లు చెప్తారు.

మరొకటి, వేసవిలో ఒకనాడు వెస్లీ కిటికీదగ్గర చల్లగాలికి నిలబడినప్పుడు, డేగ వలన తరుమబడిన పక్షిని చిన్నిపిచ్చుక అకస్మాత్తుగా వచ్చి వెస్లీ కోటు జేబులో జారబడినట్లు, దాని హృదయస్పందన సహితం వెస్లీ వినగలిగినంత సన్నిహితంగా రొమ్మున దాసుకొనినట్లు, ఆ సందర్భంలో ఈ కీర్తన వ్రాసినట్లు రెండవచరణం వలన తెలుస్తోంది అని ఇతిహాసం.

వేరొకటి – చార్లెస్ వెస్లీ ఒకసారి ఇంగ్లండుదేశపు కాంటి డాన్ 'ఇలాక్టా' (Ilakta) కిల్లీలీగ్ పెరిష్ (Cilly league parish) పరిసరప్రాంతాలలో పరిచర్య (పాదిరి పని) చేస్తున్నాడు. వెస్లీసోదరులు చేపట్టిన ఆధ్యాత్మిక ఉద్యమం గిట్టనివాళ్ళు అతని హింసించాలని తరుముతూంటే దగ్గరలోని (శ్రీమతి జేనిలారిమూర్ (Jenilori Moor) పొలంలోని ధాన్యాగారంలో దాక్కున్నాడట. గడుసైన ఆ స్త్రీరత్నం వడువివేకంతో అల్లరిమూకను తీసుకొం దారితప్పి మళ్ళపెడుతుండగా వెస్లీ కిటికీగుండా తప్పించుకొని, దగ్గరలోని పచ్చని పొదలమాటున దాగి దుర్మార్గుల బారినుండి తప్పించుకొని, కరుణామయుడయిన క్రీస్తుని ప్రార్థించినట్లు, సమీపంలోని పంటకాలువ మీద నుండి వీచే చల్లగాలి అతని వేదనకు ఉపశమనాన్ని కలిగించినట్లు నాల్గవ చరణం వలన తెలుస్తోంది అని జనశ్రుతి.[4] ఒకసారి వెస్లీ తీవ్ర అనారోగ్యానికి గురి అయినప్పుడు మొరేవియా (Moravia) దేశస్థుడయిన అతని స్నేహితుడు పీటర్ బోలెర్ (Peter Bohler) అతని పరామర్శించవచ్చి, 'ఈ వ్యాధినుండి కోలుకోగలనన్న నమ్మిక నీకు ఉన్నదా?' అని అడిగినప్పుడు, వెస్లీ 'అవును' అని జవాబిచ్చాడట. 'ఏ కారణం చేత అంత దృఢంగా చెప్పగలవు?' అని అతను రెట్టించగా, 'నేను దేవుని సేవకు సంపూర్ణంగా కృషి చేసాను కాబట్టి' అని జవాబు చెప్పాడట. దానికి అతని స్నేహితుడు బదులు చెప్పలేక తలవంచి ఊరుకున్నాడట. ఆ సందర్భంలోనే – "Other refuge have I none

Hangs my helpless soul on thee'

'దిక్కు లేని యాత్మకు - వేరె ప్రాపు లేదిక, ఒంటిగాను విడువక - నన్నునాదరించుమిం' - అని పాడుకున్నాడట.[5] క్రైస్తవ కీర్తన పుస్తకాలలో విరివిగ చేర్చబడి సుమారు రెండు స్వరశతాబ్దాలు ఆదరణ పొందిన ఈ కీర్తన అందులో ప్రతిపాత్రమైనది.

---

4. రెవ. రావ్, బి.డి.పి. – 'యేసూ యాత్మప్రియుడా' – వైటవింగ్ మెసెంజర్ – జూలై 88
5. Ibid – A Hymn Companion – P. 163

III చార్లెట్ ఇలియట్ (Charlotte Elliott 1789-1871):

"అనువాద కీర్తనతో క్రైస్తవకీర్తనలకు పుట్టినిల్లు".[6] తెలుగులో క్రైస్తవ సంకీర్తనా పితామహుడని కొనియాడబడే పురుషోత్తమ చౌధరి కీర్తనలలో "ఉన్నపాటున వచ్చుచున్నాను" అన్న కీర్తన అతిముఖ్యమనదగినది. దాని పుట్టుకకు కారణభూతమైన కీర్తన ఇంగ్లీషులో 'Just as I am, without one plea" చార్లెట్ ఇలియట్ అనునామె వ్రాయగా, దానిని హెచ్. హార్మ్స (H. Harms) "ఉన్నట్టు నేను వచ్చెదన్ పాపిష్టున్నైన పిల్వగన్" అని మనోహరంగా అనువదించాడు.

ఇక మూలకర్త చార్లెట్ ఇలియట్ ఈ పాటు ఏ సందర్భంలో వ్రాసిందో గమనార్హం! ఈమె నిర్విరామ సంగీతసాధన వలన తన ముప్పైయవ ఏట తీవ్ర అస్వస్థతకి గురియైంది. ఆ స్థితిలో చికాకు, ఒక విధమైన అలజడి ఆమె హృదయాన్ని ఆవరించాయి. స్థలమార్పు కొంత ఉపశమనాన్ని కలిగించవచ్చునని, లండన్ లోని తన స్నేహితుల దగ్గరికి ఈమె వెళ్ళింది. ఒకనాటి సాయంత్రం సంగీతప్రియుడు, యోగ్యుడునయిన రెవ. డా. సీజర్‌మలన్ పరిచయం ఈమెకు కలిగింది. అతను ఇలియట్‌ను నిశితంగా చూస్తూ 'మీరు క్రిష్టియన్ కదూ' అని ప్రశ్నించాడు. దానికి ఆమె నొచ్చుకొని ముక్తసరిగా ఏదో జవాబిచ్చి ఊరుకుంది. కాని ఆ పాదిరిగారు 'క్షమించండి, మిమ్మల్ని నొప్పించాను. పరమగురువు గూర్చి పొల్లయినా పలకడం అలవాటయిపోయింది. అయినా మిమ్మల్ని చూస్తుంటే, ఒకనాటికి మీరు క్రీస్తుభక్తిలో చరితార్థులవుతారని నాకెందుకో అనిపిస్తుంది' - అని వెళ్ళిపోయాడు. అయితే అప్పటికి ఆమె బదులేమీ చెప్పకపోయినా, మూడువారాల అనంతరం మరల వారిద్దరు తటస్థపడడం జరిగింది. అపుడు ఇలియట్, రక్షకుని సాన్నిధ్యాన్ని

6. రెవ. రావ్. బి.డి.పి. - ఆంధ్రలూథరన్ - ఫిబ్రవరి - 88

అన్వేషిస్తున్నానని, ఆయన సన్నిధి చేరే విధానం తెలియచేయుమని అడిగిన ప్రశ్నకు రెవ. సీజర్ మలన్ 'Come to him just as you are'[7] అని చక్కని జవాబిచ్చాడట. ఆమె దానిని అనుసరించి తన హృదయంలో శాంతిని పొందింది. ఇది జరిగిన పన్నెండేళ్ళకు ఈ కీర్తనను వ్రాసింది, గాయని షార్లట్. ఈ కీర్తనని వ్యాఖ్యానిస్తూ ఆమె సోదరుడు రెవ. హెన్రీ (Rev. Henry) "నేను నా జీవితకాలమంతా చేసిన బోధలవలన కలిగిన మేలు కంటే, లోకులు దేవుని కరుణాపీఠం సమీపించ పురికొల్పిన ఈ ఒక్క కీర్తన మరింత మేలు చేసిం ద"న్నాడు.[8] ఇంగ్లీషులో ఈ కీర్తన -

"Just as I am, without one plea.
But that Thy Blood was shed for me,
And that Thou bidst me come to Thee,
O Lamb of God, I come, I come!

2. Just as I am, and waiting not
To rid my soul of one dark blot;
To thee, whose Blood can cleanse each spot
O Lamb of God, I come, I come!

3. Just as I am, though tossed about,
With many a conflict, many a doubt,
Fightings and fears within, without.
O Lamb of God, I come, I come!

---

7. The Hymn Companion - P. 164

8. రెవ. రావ్, బి.డి.పి. - ఆంధ్రలూథరన్ - ఫిబ్రవరి. '88

4. Just as I am, poor, wretched, blind;
Sight, riches, healing of the mind,
Yea, all need, in Thee to find.
O Lamb of God, I come, I come!

5. Just as I am, Thou wilt receive,
Wilt welcome, pardon, cleanse, relieve,
Because Thy promise I believe,
O Lamb of God, I come, I come!

6. Just as I am, Thy love unknown
Has broken every barrier down,
Now to be Thine, yea, Thine alone,
O Lamb of God, I come, I come!"

(Book of worship - P. 91)

అనువాద కీర్తన -

1. ఉన్నట్లే నేను వచ్చెదన్
పాపిష్ఠి నన్ను పిల్వగన్
నీ నెత్రు చేతఁ గడ్గుమా
యో గొఱ్ఱెపిల్ల దేవుడా!

2. ఉన్నట్లే నేను వచ్చెదన్
నేనొప్పుకొందుఁ దప్పులన్
నీ మంటతో హరించుమా
యో గొఱ్ఱెపిల్ల దేవుడా!

3. ఉన్నట్లే నేను వచ్చెదన్
దుఃఖంబు బాధ పర్వగన్
పాపంబుఁ జేయనీకుమా
యో గొఱ్ఱెపిల్ల దేవుడా!

4. ఉన్నట్లే నేను వచ్చెదన్
దేహము, కుమతి నుండగన్
ఐశ్వర్యదృష్టి నీయుమా
యో గొఱ్ఱెపిల్ల దేవుడా!

5. ఉన్నట్లే నేను వచ్చెదన్
నీ మాట నమ్మినట్టి నన్
మన్నించి చేర్చుకొమ్మయా
యో గొఱ్ఱెపిల్ల దేవుడా!

6. ఉన్నట్లే నేను వచ్చెదన్
నీ ప్రేమ నన్నుఁ బిల్వగన్
నీ వాడ నౌదు సర్వదా
యో గొఱ్ఱెపిల్ల దేవుడా! (ఆం.కీ. 334)

## IV హెన్రీ ఫ్రాన్సిస్ లైట్ (Henry Francis Lyte 1793-1847):

ఉభయసంధ్యలలో పాడుకోడానికి వీలుగ అనేక క్రైస్తవ కీర్తనలు వ్రాయబడినాయి. అందులో సాయంకాల కీర్తనలలో సుప్రసిద్ధమైనది - "రాత్రి యయ్యెనన్నెడ బాయకు". అతి ప్రాముఖ్యంలో ఉన్న ఈ కీర్తన క్రైస్తవులందరికీ ఎంతో ప్రీతిపాత్రమయినది. దీనిని ఇంగ్లీషులో వ్రాసినవాడు హెన్రీ ఫ్రాన్సిస్ లైట్.

"Abide with me, fast falls the eventide;
The darkness deepens, Lord, with me abide;
When other helpers fail, and Comforts flee,
Help of the helpless, O abide with me.

2. Swift to its close ebbs out life's little day;
Earth's joys grow dim, its glories pass away;
Change and decay in all around I see;
O Thou who changest not, abide with me.

3. Not a brief glance I beg, a passing word,
But as thou dwell'st with Thy disciples, Lord
Familiar, Condescending, Patient, free
Come, not to sojourn, but abid with me!

4. Come not in terrors as the King Of Kings
But kind and good, with healing on thy wings
Tears for all woes, a heart for every plea:
O friend of sinners, thus abide with me!

5. Thou on my head in early youth didst smile
And, though rebellious and perverse meanwhile,
Thou has not left me, oft as I left thee
On to the clost, O Lord abide with me.

6. I need Thy presence every passing hour;
What but thy grace can foil the tempter's power?
Who like thyself may guide and stay can be?
Through cloud and sunshine, O abide with me!

7. I fear no foe, with thee at hand to bless;
Ills have no weight, and tears no bitterness.
Where is death's sting? where, grave, thy victory?
I triumph still, if thou abide with me!

8. Hold thou thy Cross before my closing eyes,
shine through the gloom, and point me to the skies;
Heaven's morning breaks, and earth's vain shadows flee
In life, in death, O Lord, abide with me.

(Book of worship-P. 127)

– జీవితంలో ప్రొద్దు దగ్గర పడిందని గ్రహించిన కవి తన ఏభైనాలుగవ యేట సెప్టెంబరు నాలుగున ఓపిక చేసికొని ఈ కీర్తన ముగించాడు. డివోన్ షైర్ (Devon shyre) లోని బ్రిక్స్‌హామ్ ఆంగ్లికన సంఘంలో ఇరవైఅయిదేండ్లు మతాచార్యునిగ (Vicar) సేవ చేసిన లైట్ ఆరోగ్యపరిస్థితి మొదటినుండి అంతంత మాత్రమే. శీతకాలం, పొడివాతావరణం గల ఇటలీ దేశంలో గడిపి రమ్మని వైద్యులు సలహా ఇచ్చారు. 1847.వ.సంవత్సరం సెప్టెంబరు నాలుగవ తేదీ ఆదివారం దైవారాధనలో వీడ్కోలు సందేశమిచ్చాడు. అతికష్టంతో ఆరాధన

జరిపాడు. అతను క్షయవ్యాధి పీడితుడు. ఒక రోజు ప్రశాంత వాతావరణం కోరి, సముద్ర తీరానికి వెళ్ళి, నెమ్మదిగా ఇసుకపై నడుస్తూ, సృష్టిలో దేవుని సన్నిధి, ప్రసన్నత తలపోస్తూ, ఏనాడో తన పరిచర్య ప్రారంభంలో అసంపూర్తిగా వ్రాసిన కీర్తనను ముగించనారంభించాడు. కలం ముందుకు సాగడం లేదు, పైగా ఆరోగ్యం కుదుట పడితే ఇంటికి వెళ్ళి మళ్ళీ వ్రాయవచ్చునని అనుకున్నాడు. కానీ అంతరాత్మ ప్రేరేపణతో శక్తినంతా కూడగట్టుకొని ఆ కీర్తన ముగించి, కుటుంబసభ్యుల చేతికిచ్చాడు. ఈ కీర్తన పరిశుద్ధగ్రంథంలోని లూకాసువార్త ఇరవైనాలుగవ అధ్యాయం పదమూడవ వచనం నుండి ముప్పైయైదు వచనాల సారాంశం ఆధారంగా రచింపబడింది. దీనిని ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్ (1876-1942) తెలుగుగా అనువదించాడు -

"1. రాత్రియయ్యె నన్నుఁ బాయకు
ధాత్రిపైఁ జీఁకటులుఁ గ్రమ్మెను
సహాయ మేమి లేనివారికి
సహాయుఁడా, నన్బాసి పోకుమీ

2. ఏ కాలంబైన నీ సహాయము
లేక పిశాచిన్ గెల్వఁజాలను
నీకంటె దిక్కు నాకు లేదుగా
లోక ప్రకాశుఁడా, నన్బాయకు

3. నా చెంత నీవు చేరియుండఁగ
ఏ చింతయైన నన్ను సోకునా
ఏ శత్రువైన నన్ను గెల్చునా?
నా శైలమా, నన్బాసి పోకుమా.

4. సమృద్ధుఁడు సహాయుఁడవౌదువు
ఓ మృత్యువా నీ ముల్లు గెల్చునా?
సమాధీ నీకు జయమున్నదా?
మా మధ్యమున్ సర్వదా పాయకు.

5. దేవ నేఁ జేరఁ జావు వేళను
కావుమయ్య నీ దృష్టిఁ జూపుమున్
చావు జీవంబులందునైనను
నీవు తోడై నన్బాసి పోకుము."

(ఆం.క్రై.కీ. నెం. 86)

– ఈ కీర్తనలో 'ధాత్రి-రాత్రి'; బాధ్య-జీవము; చింత-శైలము; సమాధి-రేవు; మొదలైన జంటమాటల పొందిక కృతికర్త జీవితంలోని ఎదుపోటులను, అతని హృదయాన్ని ప్రతిబింబింపచేస్తుంది. కీర్తన వ్రాయడాన్ని ఆనాడు లైట్ వాయిదా వేసియుంటే, ఈ మనోహరమైన కీర్తన వెలుగుచూసేది కాదు గదా! ఎందుకంటే ఇటలీలో ఉండగనే నవంబరు ఇరవై తేదీన హెన్రీ ఫ్రాన్సిస్ లైట్ భగవంతుని పిలుపు అందుకుని అవతలి రేవు చేరుకున్నాడు.[8]

## V జాన్ హెన్రీ న్యూమన్ (John Henry Newman 1801-90):

"Lead kindly Light, amid the encircling gloom"...

అన్న ప్రసిద్ధ కీర్తనని ఇంగ్లీషులో జాన్ హెన్రీ న్యూమన్ వ్రాయగా, జేకబ్ చేంబర్లేన్ (Jacob chambarlaine 1860-1921) తెలుగులోనికి అనువదించాడు.

'న్యూమన్' ముప్ఫయి రెండు ఏండ్ల ప్రాయంలో ఆంగ్లికన్ సభలో మతాచార్యుడిగ పదవిస్వీకరించాడు. జూన్ నెల 1833వ సంవత్సరంలో ఇటలీ నుండి లండన్‌కు సముద్రయానం చేస్తున్నాడు. మధ్యధరాసముద్రంలో ద్వీపాలు నారింజపండ్లు ఎగుమతిచేసే ఓడ ఉపరిభాగంలో న్యూమన్ పయనిస్తూ, ఈ పాట వ్రాసాడట. అనుకూల పవనాలు లేనందువలన ఓడను ఒకవారం రోజులు నిలుపవలసి వచ్చింది. అదే సమయంలో అతనికి జ్వరం సోకింది. వాతావరణం కూడ వేడిగా ఉండడం అతనికి చికాకును కలిగించింది. అంతే కాక తన సంఘాన్ని సంస్కరించాలన్న ఉద్విగ్నతతో అస్థిమితమయిన మనసుతో ఉండి, తన సంస్కరణాభావాలన్నింటిని పొందుపరుస్తూ ఈ కీర్తనని వ్రాసాడు. ఈ పాటను 'The British Magazine' లో తొలిసారిగా వెలుగుస్తంభం (The

---

8. Ibid – రెవ. రావ్, బి.డి.పి. 'రాత్రియందున్నను నైడబందుకు'. ఆంధ్రాంధకరన్-ఫిబ్ర-88

Pillor of the Cloud) అన్న శీర్షికతో ప్రచురించారు.

ఈ కీర్తన 'న్యూమన్' వ్యక్తిగత జీవితంలోని ఒడిదుడుకులని ఆధ్యాత్మిక సంఘర్షణని ప్రతిఫలిస్తుంది. మధ్యధరా సముద్రం గుండా వెళ్లే ఓడలో వివిధ దేశాలకు బానిసవ్యాపారం ముమ్మరంగా సాగే ఆ రోజుల్లో, కుటుంబాలు చెల్లాచెదరై గమ్యంలేని జీవితాలని జీవిస్తూ కుమిలిపోతున్న బానిసలు ఈ పాట పదేపదే పాడుకుని ఊరట చెందేవారట. "శుద్ధి శుద్ధి శుద్ధి సర్వశక్త ప్రభు" అన్న సుప్రసిద్ధ కీర్తనకు స్వరకల్పన చేసిన డా. జాన్ బెకుస్ డైక్ (John Bekkus Dyke 1823-1876) అనే జగద్విఖ్యాతి గాంచిన సంగీతవిద్వాంసుడే ఈ కీర్తనకు కూడ స్వరకల్పన చేసాడు. కొలంబో నగరంలో సర్వమత మహాసభ (Parliament of Religious) జరిగినప్పుడు అన్ని మతాలవారు సమ్మతించి పాడిన పాట ఇది. మన జాతిపిత గాంధీజీకి నచ్చిన, ఇంకా మెచ్చిన గీతమిది. బహుశ దేవుడు, యేసుక్రీస్తు అన్న పదాలు లేకపోవడం అందుకు కారణం కావచ్చును. ఇంగ్లీషులో కీర్తన -

1. "Lead, kindly Light, amid the encircling gloom,
Lead Thou me on The night is dark, and I am
Far from home; Lead Thou me on keep Thou
My feet; I do not ask to see, The distant
Scence; one step enough for me.

2. I was not ever thus, nor prayed that Thou
Shouldest lead me on I loved to choose
and see my path; but now Lead Thou me on
I loved the garish day, and, spite of fears
Pride ruled my will; remember not past years.

3. So long Thy pow'r hath blest me, sure it still
Will lead me on O'er moor and fen, O'er
Crag and torent, till, The night is gone
And with the moon those angel faces smile,
Which I have loved long since, and lost awhile
- Amen

(Christian Youth Hymnal-P.215)

అనువాద కీర్తన -

1. "ఓ దివ్యకాంతి మబ్బు క్రమ్మగా నన్నడుపుము
నాయింటి త్రోవ తప్పిపోతిని నన్నడుపుము
నా కాళ్ళు జారకుండ కాయుము
ఒక్కొక్క మెట్టు భద్ర పర్చుము.

2. ఇన్నాళ్ళు నేను కోరకుంటిని నీ శరణు
స్వబుద్ధి నమ్మి తప్పిపోతిని నన్నడుపుము
గర్వము ఏలె నా హృదయము
మన్నించు నా గత జీవితము

3. ఇన్నాళ్ళు కాచి యుంటివి ఇంకను నన్నడుపుము
నా నష్టకష్ట దుఃఖ బాధలు పోగొట్టుము
నీ వల్ల నేను జయమొందుదును
నిన్ను స్తుతించి పాడుదున్ సదా" (ఆం.క్రై.కీ.30-428)

VI థియొడల్ఫ్ (Theodulph of Orleans 760-821)

ఫ్రాన్స్ దేశాన్ని పరిపాలించిన చక్రవర్తి ఒకటవ లూయిస్ (Louis Le Debonnaire I, The Pious) కాలంలో ఇటలీలోని ఓర్లియన్స్ (Orlean) నివాసి థియొడల్ఫ్ బిషప్పుగా పనిచేసేవాడు. ఇతని కలం నుండి వెలువడిన కీర్తన 'All glory, laud and honour". ఇది క్రీ.శ. 820.వ. సంవత్సరంలో వ్రాయబడింది. ఈ కీర్తనని క్రైస్తవులు మట్టలాది వారం అన్న పండుగ రోజున విధిగ పాడతారు.

"All glory, laud, and honour
To thee, Redeemer, King,
To whom the lips of Children
made sweet hosannas ring

2. Thou art the King of Israel
Thou David's royal Son,
Who in the Lord's Name Comest
The King and Blessed One!

3. The Company of Angels
Are praising Thee on high
And mortal men and all Things
Created make reply.

4. The people of the Hebrews
with palms before Thee went;
Our praise and prayer and anthems
Before Thee we present.

5. To Thee before Thy Passion
They sang their hymns of Praise;
To Thee, now high exalted
Our melody we raise.

6. Thou didst accept their praises;
Accept the praise we bring
Who in all good delightest
Thou good and gracious King.

(Book of worship - P. 34)

లూయీ చక్రవర్తి తండ్రి, రాజు అయిన చార్లెమెగ్నె (Charle Magne) క్రీ.శ. 800 ప్రాంతంలో థియొడల్ఫ్‌ను ఇటలీ నుండి ఫ్రాన్స్ దేశానికి తీసుకువచ్చి, అతనిని ఆర్లియన్స్ బిషప్పుగా నియమించారు. అయితే పాలనావ్యవస్థలో రాజకుటుంబాల మధ్య పుట్టిన అంత:కలహాల వెనుక బిషప్పు అదృశ్యహస్తం ఉందన్న అపోహతో చక్రవర్తి ఇతనిని నిర్దయగా చెరసాలలో బంధించాడు. క్రీ.శ. 821 వ సంవత్సరం పోప్ (Pope) అపొస్తలులతో పంపిన మట్టలను పట్టుకొని, మట్టలాదివారాన (Palmarum) సంఘగురువులు, మఠకన్యలు, ఆశ్రమవాసులు, పురప్రజలు వారి వెంట ఆర్భాటంతో చక్రవర్తి పురవీధులలో ఊరేగింపుగా వెళుతూ, థియొడల్ఫ్ బంధింపబడిన కారాగార సమీపంలోనికి రాగా, మధురంగా గొంతెత్తి ఎవరో పాడడం చక్రవర్తిని ఆకర్షించింది. కుతూహలంతో లోపలికి వెళ్ళి చూడగా, అక్కడ థియొడల్ఫ్ మట్టలాదివారం కోసం తాను వ్రాసుకొన్న లాటిన్ కీర్తనని (Gloria, laus et honor) ప్రశాంతవదనంతో, గంభీరంగా పాడుకోవడం కనిపించింది. ఆ పాటలోని భావానికి చలించిపోయిన చక్రవర్తి చక్రవర్తి తన తొందరపాటుకు పరితపించి తక్షణమే బిషప్పును విడుదల చేసి, ఉచితరీతిని సత్కరించాడు.

కాని ఆ ఏడే థియొడల్ఫ్ మరణించాడు.

ప్రారంభంలో ఈ రచన డెబ్బయి ఎనిమిది పంక్తులతో ఉండేది. కాని ప్రాచీన క్రైస్తవ జపక్రమశాస్త్రాలలో (Ancient Liturgies; Graduals and Missals) మొదటి పన్నెండు పంక్తులు మాత్రమే ప్రస్తావించబడినాయి. లాటిన్, గ్రీక్, ఇంగ్లీషు భాషల్లో సమాన ప్రావీణ్యం ఉన్న రెవ. డా. జాన్ మేసన్ నీల్ (Rev. Dr. John Mason Neil 1818-1866) ఈ కీర్తనని క్రీ.శ. 1854 సం.లో ఇంగ్లీషులోకి అనువదించి తరువాత నాలుగేండ్లకి పాడుకోడానికి వీలుగా బాణీని కూర్చాడు.

VII జాన్ మేసన్ నీల్ (John Mason Neil 1818-1866):

జాన్ మేసన్ నీల్ గ్రీకు, క్రైస్తవ భక్తి సాహిత్య ప్రేరణతో క్రీ.శ. 1862 సం॥లో ఇంగ్లీషులో 'Art thou weary, art thou languid' అన్న కీర్తనని వ్రాసాడు-

"Art thou weary, art thou languid
Art thou sore distressed?
'Come to Me' saith One, 'and Coming Be at rest'

2. Hath He marks to lead me to Him,
If He be my Guide?
In His feet and hands are woundprints
And His side

3. Hath He diadem, as Monarch
That His brow adorns?
Yea, a Crown in very surety
But of throns"

4. If I find Him, If I follow
What His guerdon here?
'Many a sorrow, many a labour, Many a tear'

5. If I still hold closely to him
What hath He at last?
'Sorrow vanquished, labour ended Jordan passed'

6. If I ask Him to receive me,
Will He say me nay?
Not till earth and not till heaven Pass away!

7. Finding, following, keeping, struggling
Is He sure to bless?
Saints, apostles, prophets, martyrs Answer, 'Yes'.

(Book of worship P. 36)

మనోహరమయిన రాగం గల ఈ కీర్తనని తెలుగులోనికి అనువదించిందెవరో తెలియకపోవడం విచారకరం.

1. అలసటపడ్డ నీవు
దేవోక్తి విను
'రా, నాయొద్ద సువిశ్రాంతి
పొందుము.'

2. నేను ననుసర్తునేని
వాని కుండునా?
'ప్రక్కగాయి చేతులందు
గాయములే

4. నన్ను చేర్చుకొమ్మనంగ
చేర్చుకొనునా!
'కాను లోకాంతంబుదాక
చేర్చును'.

5. వాని వెంబడింతునేని
ఏమి లాభము!
'పాడు దుఃఖ కష్టములు
వచ్చును'.

3. రాజు, బోలి కిరీటంబు
వాని కుండునా?
'యుండు గాని ముండ్ల చేత
నల్లిరి'.

6. బాధ మట్టు కోర్తునేని
ఏమి యున్నను?
'సంతోషంబు సౌఖ్యమింక
మెండుగను'.

(ఆం.క్రై.కీ.నెం. 410)

## VIII జోసెఫ్ మెండ్లీ కాట్‌స్క్రివెన్ (Joseph Wendley Cott Scriven 1819-1886)

పాశ్చాత్య క్రైస్తవ సంకీర్తనలు దాదాపు నాలుగులక్షలపైగా వెలువడినాయని విజ్ఞుల అంచనా. వాటిలో మొదటి పదికీర్తనలలో ఒకటిగా చెప్పగల కీర్తన "what a friend friend we have in Jesus". తన జీవితాన్నే పాటగా మలిచాడు కర్త! ఇది అతని 'బ్రతుకుపాట' అన వచ్చును. కోటానుకోట్ల హృదయాలకు ఆదరణా, ఆధ్యాత్మిక ప్రేరణా, మానసిక విమోచన ప్రసాదించిన కీర్తన. జోసెఫ్ పుట్టింది ఐర్లాండు (Ireland) లోని డబ్లిన్ (Dublin). అయితే పాతికేళ్ళ ప్రాయంలో కెనడా (Canada)కు వలసపోయాడు. తన ముప్ఫయి ఆరవ ఏట ఒకానొక దుఃఖసమయంలో ఈ పాట వ్రాసాడు. అతని దుఃఖానికి కారణం, తన వివాహానికి ముందురోజు వధువు ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగి మరణించడం. ఆ హృదయ వేదనలో ఆవిర్భవించిన ఆదరణగీతమిది. ఆ సమయంలోనే జోసెఫ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూండడంతో అతని స్నేహితుడు పరామర్శించడానికి వెళ్ళాడు. యాదృచ్ఛికంగ అతని దృష్టి జోసెఫ్ వ్రాసిన ఈ కీర్తనపై పడింది. దానిని ఆసాంతం చదివి 'ఇంత భావగర్భితంగా శ్రావ్యంగా ఉన్న గీతాన్ని ప్రచురించకుండా ఎలా ఉన్నావ'ని ప్రశ్నించాడు. దానికి కవి "ఈ కీర్తనని, నా తల్లిని ఓదార్చడానికి నేను, నా ప్రభువు కలిసి వ్రాసామ"ని జవాబిచ్చాడట. దీని వలన ఇతరులకి దీని ఉనికి తెలియాలనే ఉద్దేశ్యం అతనికి

లేదేమో! క్రీ.శ. 1875వ సంవత్సరం పి.పి. బ్లిస్ (P.P. Bliss), ఐ.డి. శాంకీ (I.D. Sankey) కలిసి 'సువార్త కీర్తనలు' అనే పేరుతో వ్రాతప్రతిని సిద్ధం చేసి ముద్రణాలయానికి పంపారు. ఆ తర్వాత శాంకీ కంటపడిన ఈ కీర్తనని ఎలాగైనా ఆ గ్రంథంలో పొందుపరచాలని ఆశించాడు. ఆ విధంగా చిట్టచివర చేర్పించబడిన ఈ పాట అన్నింటికంటె అధిక ప్రాముఖ్యాన్ని పొందడానికి కారణం రచనానిర్మాణం, భావస్ఫూర్తి అనడం అతిశయోక్తి కాదు.

ట్రినిటి కాలేజీలో పట్టభద్రుడయినప్పటికీ [illegible] సాధారణ వస్త్రధారణపై పోర్ట్ హోప్ (Port Hope) వీధుల్లో గొడ్డలి, రంపం మోసుకుంటూ వెళ్తూ, డబ్బు పెట్టి వంటచెరకు కొనలేని నిరుపేదలకు, విధవరాళ్ళకు కట్టెలు కొట్టిపెట్టేవాడట. ఇంగ్లీషు కీర్తన-

1. "What a friend we have in Jesus
All our sins and griefs to bear
What a privilege to carry
Everything to God in prayer
O what peace we often forfeit
O what needless pain we bear,
All because we do not carry
Everything to God in prayer!

2. Have we trials and temptations?
Is there trouble anywhere?
We should never be discouraged;
Take it to the Lord in prayer.
Can we find a friend so faithful
Who will all our sorrows share?

Jesus knows our every weakness;
Take it to the Lord in prayer.

3. Are we weak and heavy-laden,
Cumbered with a load of care?
Precious Saviour, still our refuge;
Take it to the Lord in prayer.
Do thy friends despise, forsake thee?
Take it to the Lord in prayer;
In his arms he'll take and shield thee,
Thou wilt find a solace there [9]

- ఈ కీర్తనని ఇంగ్లీషువాళ్ళు ఎంతో ఆదరించారో, అంత ఎక్కువగానూ తెలుగుక్రైస్తవులు నోరారా పాడుకుంటారు. తెలుగులో -

1. "ప్రీతిగల మన యేసు
యెంతో గొప్ప మిత్రుడు
మితిలేని దయచేత
హత్తును, ప్రేమించును
క్రీస్తునొద్ద మన భార
మంత నప్పగించినన్
శక్తిగల యేసుచేత
మెంత తెల్లబోదును

3. దయగల మన యేసు
ప్రియమైన మిత్రుడు
మాయలోకమందు నిన్ను
ప్రియుడై కాపాడును
భయ దుఃఖ శ్రమలందు
వెంటరాని బంధులన్
ఖయవెలప్పు వెళ్లు యేసు
స్థాయి వృద్ధి చేయును.

9. The Service And Hymnal - H. No. 459 - 1972 Edition

3. నీతిగల మన యేసు
ధృతిగల మిత్రుఁడు
మృతిఁ బొంది కృపతో వి
శ్రాంతి కలిగించెను
భీతి నొందుఁ బాపులైనఁ
జింతా క్రాంతులైనను
క్రీస్తు యొక్క దీప్తిచేత
క్రొత్త గతిఁ బొందురు.

4. ధారుణిలో యేసుగాక
వేరుగొప్ప మిత్రుఁడా?
పరలోకమందు యేసే
వీరుడౌ రక్షకుఁడు
నారకులఁ గావ వేగఁ
క్రూర హింసఁ బొందెను
కరుణించి నిచ్చ ప్రతి
ప్రార్థన నాలించును

(ఆం.క్రై.గీ.సం. 407)

- కవి ఆత్మీయతా ముద్ర వేయకుండా చక్కని పదజాలంతో అనువదించబడిన ఈ తెలుగుకీర్తన కర్త ఎవరో తెలియదు.

## IX ఫ్యానీ. జె. క్రాస్బీ (Fanny J. Crosby 1820-1915) :

మృత్యుంజయుడయిన యేసు తనయందు విశ్వాసముంచువారికి కూడ మృత్యువుపై విజయాన్ని ప్రసాదిస్తాడన్నది క్రైస్తవనిరీక్షణ. మరణం ఈ అశాశ్వత జీవితం నుండి నిత్యజీవనం లోనికి ప్రవేశించే ద్వారం. ∴ యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల.. ప్రభువు దిగి వచ్చినప్పుడు క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము" (ప.గ్రం. I థెస్సలొనీకై 4:14,16,17). కనుక నిజక్రైస్తవులు 'బ్రతుకుట క్రీస్తు, చావైతే లాభము' అని భావిస్తారు. కనుకనే మరణసమయంలో సహితం క్రైస్తవులు కీర్తనలు పాడి, ఓదార్పుని పొందుతారు. అటువంటి సందర్భంలో పాడే కీర్తనలలో

ప్రసిద్ధమయినది 'యేసుని చేతులందు యేసుని రొమ్మునన్' - 'Safe in the arms of Jesus" అన్నది. ఈ కీర్తన రచనకు ప్రేరకమైన పరిస్థితి ఇది-

విలియం హెచ్. డోనే (William H. Doane) గారు సంగీతప్రియుడు. క్రీ.శ. 1868 వ.సం.లో సినిసిన్నాటి (Jinicinnauty) పట్టణంలో జరగబోయే సండేస్కూలు మహాసభలకు వెళుతూ, మార్గ మధ్యంలో న్యూయార్క్ నగరంలో నివసిస్తున్న ప్రఖ్యాత కవయిత్రి ఫేన్నీ జె. క్రాస్బె ను దర్శించ ఆమె గృహానికి వచ్చారు. ఆ సమయంలో ఆమె సబ్బాతు బడి పాటల పితామహుడుగా (The father of Sunday school Music) పేరుగాంచిన బ్రేడ్బరీ (Bredburrie) తో మాటలాడుతోంది. ఫేన్నీ అంధురాలు. విలియం డోనే కు ఎక్కువ సమయం లేదు. అతను మరో ముప్పయి అయిదు నిముషాలలో రైలులో తన ప్రయాణాన్ని ముందుకు కొనసాగించాలి. కాబట్టి ఆ తొందరలోనే ఫేన్నీతో 'నేనొక సంగీత బాణీ వినిపిస్తాను. దయచేసి దానికి నీవు సాహిత్యం సమకూర్చాలి' అని అభ్యర్థించి, దగ్గరలోని చిన్న ఆర్గన్ (Organ) మీద హడావుడిగా ఒక రాగాన్ని వినిపించాడు. ఫేన్నీ ఏకసంథాగ్రాహి! ఆ రాగానికి అర్థగంటలో పదాలని చేర్చి పాటను పూర్తి చేసింది. ఇతర భాషలలోనికి అనువదించబడిన తొలి అమెరికన్ కీర్తనలలో ఇది ఒకటి. చనిపోయిన పసిపిల్లల తల్లులకు ఈ కీర్తన ఎంతో ఓదార్పుని ఊరటని కలిగిస్తుంది. ఫేన్నీ సాహిత్యం, డోనే సంగీతంతో వెలువడిన ఈ కీర్తన, అనువాద కీర్తన క్రైస్తవులందరికీ ప్రీతిపాత్రమయినవి-

1. యేసుని చేతులందు
యేసుని రొమ్మునన్
నాకు నభయమందు
అందె పరుండెదన్
దూతలు పాడుచుండు
కీర్తన వింటివా!
నా మనమందునుండి
పొందు సుఖం బహు!

॥ యేసుని చేతులందు
యేసుని రొమ్మునన్
నాకు నభయమందు
యుండె పరుండెదన్ ॥

2. యేసుని చేతులందు
మిక్కిలి క్షేమము
ఏ దుఃఖ బాధలైన
నన్నెట్లు చేరవు
పాపపు భీతి బాధ
లంటవు నన్నటన్
కన్నీరు సందియంబుల్
కొన్ని దినాలటన్ ॥

3. యేసే నా యాశ్రయంబు
నాకై చావొందెగా
గొల్గత యందునుండు
నా గురి సర్వదా
చీకటి దాటు దాక
ఓర్పుతో నుండెదన్
తెరెద వింక నాక
మంచును సమ్మోదన్

(ఆం.క్రై.కీ.నెం.498)

నిజానికి ఫేన్నీ చక్కని కళ్ళతో చూడముచ్చటగా పుట్టింది. కాని దురదృష్టవశాత్తు నెలల ప్రాయంలోనే ఒక నాటువైద్యుని తెలివితక్కువ వైద్యం వలన ఆమె శాశ్వతంగా అంధురాలయింది. అయితే ఆమె ఏమాత్రం నిరాశ చెందకుండా తన పదిహేనవ యేట, న్యూయార్క్ అంధుల సంస్థలో చేరి క్రీ.శ. 1842వ సం.లో పట్టభద్రురాలయింది. అదే సంస్థలో పదకొండేళ్ళు ఉపాధ్యాయురాలుగ పనిచేసి, అంధుడైన అలెక్సాండర్ ఫాన్ ఆల్స్టెన్ (Alexandar Fan Alestene) ను వివాహం

చేసికొంది. తొంభయి ఏండ్లు జీవించి ఐదువేలకుపైగా సైవాత్మిక గీతాలు వ్రాసిన ఫేన్నీ జీవితం అంధకార బంధురం కాదు. సూర్యుడయిన దేవుడు ఆమె నివాస స్థలం.

ఫేన్నీ సాహిత్యం, డొనే సంగీతంతో వెలువడిన, ఇంత ప్రాచుర్యాన్ని పొందిన మరో రెండు కీర్తనలు - "I am thine O Lord"… అనువాదం "నేను నీ వాడనై యుండగోరెదన్" (ఆం.క్రై.కీ.నెం.454), "Jesus keep me near the Cross" - "సిల్వచెంత యేసువా చేర్చుమన్ను"… (ఆం.క్రై.కీ.నెం.340). ఫేన్నీ, డొనే ఇద్దరూ కొద్దితేడాతో ఒకే సంవత్సరం (1915) లో మరణించడం యాదృచ్ఛికం!

ఫేన్నీ వ్రాసిన కీర్తనలు ఎందరో కోకిల(బతుకు)లలో వెన్నెలలు నింపి, మోడువారిన హృదయాలను చిగురింపచేసాయి.

X సెయింట్ బెర్నార్డ్ క్లెయిర్‌వాక్స్ (St. Bernard of Clairvaux 1091-1153):

క్రీస్తు సిలువ శ్రమల్ని స్మరిస్తూ పాడే పాటలలో "O Sacred Head once wounded" ("గాయంబులతో నిండారు ఓ శుద్ధ శిరస్సా"…) అన్నది సుప్రసిద్ధ కీర్తన. సెయింట్ బెర్నార్డ్ లాటిన్ భాషలో దీనిని వ్రాసాడు.

ఈ పాట పూర్వోత్తరాలు, - ఫ్రాన్స్ దేశంలోని 'బర్గెండి' (Bergendi) పట్టణంలో ఒక గౌరవ కుటుంబంలో బెర్నార్డ్ పుట్టాడు. అతని తల్లి లేడీ అలెటా (Lady Aletta) తన పిల్లలందరినీ భయభక్తులతో పెంచి పెద్దచేసింది. చిన్నవయస్సులోనే ఆమె మరణించడం, బెర్నార్డ్‌లో వైరాగ్యాన్ని పలికించి, అతడు తన ఇరవై రెండవ ఏటనే సన్యాసం స్వీకరించేలా చేసింది. అయితే రెండేళ్ళ తరువాత మఠంలో వసతి చాలకపోవడంతో వాయ్‌వుడ్ (Valley of the voywood) అనే ప్రశాంతమైన

నిర్జనమయిన ఒక లోయలో ఆశ్రమాన్ని స్థాపించాడు. బెర్నార్డ్ బృందం వారు ప్రయాసల కోర్చి ఆ లోయను సారవంతంగా, పుష్పాల భరిత ఉద్యానవనంగా తీర్చిదిద్దింది. బెర్నార్డ్ దుర్బలుడైనా దూరదృష్టిగల కష్టజీవి. తోటపని, గ్రంథపఠనం, వాక్యప్రబోధం అతని నిత్యకృత్యాలు. అంతే కాక సాంఘిక సేవలో చురుగ్గా పాల్గొంటూ, ఫ్రాన్స్, జర్మన్ దేశాల్లో విస్తృతంగా పర్యటించి తన అనర్గళ వాగ్ధాటితో అనేకులను ఉత్తేజపరిచాడు. అయితే కొంతకాలానికి అతని ప్రయత్నాలు విఫలం కావడంతో పాటు, నిందల పాలవ్వడంతో, దుఃఖంతో, వేదనతో నిరుత్సాహపడిన ఆ భక్తుడు ప్రార్థనల, గ్రంథరచనల వైపు తన దృష్టిని కేంద్రీకరించాడు. ఆ సమయంలోనే ఒక సారి అతని ఏకాంతప్రార్థనలో ఎదురుగా గోడమీద వ్రేలాడు యేసునాథుని (Crucifix), తదేకంగా ఆ సిలువ దృశ్యాన్ని చూస్తూ, ఒక విధమయిన పారవశ్యానికి లోనయి, కరుణామయుడే దిగివచ్చి తనను ఆలింగనం చేసికొనివట్లు ఒక దివ్యానుభూతిని పొంది, లాటిన్ భాషలో ఈ కీర్తనను "Salve Caput Cruentatum" అని వ్రాసాడు. ఇంగ్లీషులో –

1. "O Sacred Head, now wounded
with grief and shame weighed down,
Now scornfully surrounded
with thorns thine only Crown
O Sacred Head what glory
what bliss till now was thine
Yet, though despised and glory
I joy to call thee mine.

2. How art thou pale with anguish
With sore abuse and scorn
How does that visage languish
Which once was bright as morn!
Thy grief and bitter passion
Were all for sinner's gain;
Mine, mine was the transgression
But thine the deadly pain

3. What language shall I borrow
To thank thee, dearest friend
For this thy dying sorrow,
Thy pity without end?
O make me thine for ever
And should I fainting be
Lord, Let me never, never
Outlive my love to thee

4. Be near when I am dying
O show Thy Cross to me!
And, for my succor flying
Come, Lord, to set me free
These eyes, new faith receiving
From thee shall never move;
For he who dies believing
Dies safely in thy love - Amen (Service Book & Hymnal H.NP. 88)

బెర్నార్డ్ యేసుక్రీస్తు ముఖం, ముండ్లకిరీటం, చేతులు, ప్రక్క, పాదాలను వర్ణిస్తూ మూడువందల ఏభయి పాదాల సుదీర్ఘగీతంగా వ్రాసిన గేయాన్ని ఇలా సంగ్రహించారు. ఈ కీర్తనని రెవ. పాల్ గెర్హార్డ్ట్ (Rev. Paul Gerhaudett) అన్న లూథరన్ సంకీర్తనాచార్యుడు క్రీ.శ. 1656-59 సం.లలో జర్మన్ భాషలోకి "O, Houpt Voll Blut und Wunder" అని స్వేచ్ఛానువాదాన్ని చేసాడు. రెవ. డా. జేమ్స్ వాడెల్ అలెగ్జాండర్ (Rev. Dr. James Waddell Alexander, 1804-59) క్రీ.శ. 1830వ సం.లో ఈ కీర్తనని ఇంగ్లీషులోనికి 'O sacred head now wounded' అని యథాతథంగా అనువదించాడు. ఈ కీర్తనలోని సమగ్ర భావాన్ని వ్యాఖ్యానిస్తూ ఫిలిప్ షాఫ్ (Prof. Philip Chaph, 1849) "లాటిన్, జర్మన్, ఇంగ్లీషు భాషలలో సమభావనతో ప్రేరణతో భాసిల్లిన ఈ గీతము రోమన్, లూథరన్, కాంగ్రిగేషనల్ సంఘస్థుల విశ్వాస ప్రమాణం లోని ఏకతను బుజువు చేస్తున్నది. క్రీస్తు తన ప్రాణమును మనకొరకు విమోచన క్రయధనముగా అర్పించిన అపారప్రేమకు మనమెంత ఋణపడి ఉన్నామో ఈ కీర్తన స్ఫురింపజేస్తుంది"ని ప్రశంసించాడు. ట్రాంక్విబార్ ప్రొటెస్టెంట్ మిషనరీగా సేవచేసిన క్రిస్టియన్ ఫ్రెడరిక్ స్వార్ట్జ్ (Christian Frederick Swartz) క్రీ.శ. 1726-98 కాలానికి చెందినవాడు. ఇతను ఆ ప్రాంతాల్లో శ్రమ పొందుతున్న ఆదిమక్రైస్తవులని ఓదార్చడానికి తమిళంలో ఈ గీతాన్ని తరచుగా పాడేవాడట! విలియం గ్రియోనింగ్ (William Geonning, 1813-1865) ఈ కీర్తనని తెలుగులోనికి అనువదించాడు-

1. "గాయంబులతో నిండారు
ఓ శుద్ధ శిరస్సా!
హా! ముండ్ల కిరీటంబు
ధరించు శిరస్సా!
నీ కిప్పుడపకీర్తి
హాస్యంబు గల్గెఁగా
కర్తా! ఘనంబు కీర్తి
ఎన్నఁడు గల్గెఁగా!

2. లోకంబు భీతినొందు
ప్రకాశపూర్ణుఁడా!
ఏ యూదులైనవారు
నీ మోము మీఁదను
నాఁడుమ్మి వేసినారా?
నీ ముఖకాంతికి
సమాన కాంతి లేదు
కురూపివైతివా.

3. నీవోర్చినట్టి బాధ
నాఁ క్రూర పాపమే!
నా కోస మింత బాధ
వహించినావుగా!
దైవోగ్ర బాధ నేను
పాత్రుండనైతిని
దృష్టించి నన్నుఁ జూచి
కటాక్షముంచుమీ.

4. నేఁ బాపినైతి గాని
నన్ నీవు చేర్చుము!
నీ నిత్య యూటనుండి
మేళ్ళన్ని పారును!
నీ నోరు మాధుర్యంపు
సుబోధఁ జెప్పెను
నీ పావనాత్మ మోక్ష
సుఖంబు తెచ్చును

5. నా కోసమింత బాధ
వహించినందుకు!
యథార్థమైన స్తుతి
నిత్యంబు నీదగున్
నీ నామమందు నేను
విశ్వాస ముంతును
నా యంత్యకాలమందు
నా యొద్ద నుండుము."

(ఆం. క్రై. కీ. నెం. 210)

IX జేమ్స్. ఎం. బ్లేక్ (James. M. Black, 1840-1910):

క్రైస్తవులందరికీ చిరపరిచితమయిన 'అంత్యదినమందు దూత బూరనందుచుండగా' అన్న కీర్తనని రచించిన మూలకర్త పేరుగాని, అనువాదకుని పేరుగాని ఆంధ్రక్రైస్తవకీర్తనల పుస్తకంలో లేవు. కాని ఈ పాటని గూర్చిన కొన్ని వివరాలు సేకరించి ఇక్కడ పొందుపర్చబడినాయి. "When the trumphet of the Lord shall sound" అన్న ఇంగ్లీషు కీర్తన పూర్వాపరాలిలా ఉన్నాయి. ఈ కీర్తనకి సంగీతం, సాహిత్యం సమకూర్చిన 'బ్లేక్' సండేస్కూలు, యువజన కార్యకలాపాలలో (Sunday school, youth league) బహు ఆసక్తితో పాల్గొనేవాడు. ఒక రోజు ఇతను తంతి-తపాలా కార్యాలయానికి, దగ్గర దారిలో ఒక మురికివాడగుండా వెళ్ళవలసి వచ్చింది. అప్పుడు పదమూడేళ్ళ అమ్మాయి చిరిగిపోయిన బట్టలతో, మూర్తీభవించిన దైన్యంతో వసారా ఊడుస్తూ కనబడింది. ఆ అమ్మాయి పేరు బెస్సీ (Bessie). బెస్సీ తండ్రి త్రాగుడు వ్యసనంలో ఇంటి బాధ్యత పట్టించుకొనేవాడు కాదు. 'బ్లేక్' ఆ అమ్మాయిని సండేస్కూలుకు రమ్మని ఆహ్వానించాడు. అందుకు 'బెస్సీ' తనకు దేవాలయానికి వెళ్ళడం ఇష్టమే కాని, సరియయిన బట్టలు లేనందున రాలేకపోతున్నానని విచారంగా చెప్పింది. 'బ్లేక్', అతని భార్య ఆ అమ్మాయికి బట్టలు సంపాదించి యిచ్చారు. అప్పటినుండి క్రమంగా దేవాలయానికి ఆ అమ్మాయి వెళుతుండేది. ఒకా ప్రత్యేక దినాన సండేస్కూలులో నాయకుడు ఒక్కొక్కరి పేర్లు పిలుస్తుంటే, సభ్యులు హాజరయినట్లు బైబిలువచనాలు చెప్పే వాడుక ఆ దేవాలయంలో ఉంది. అలాగే బ్లేక్ ఒక్కొక్కరి పేర్లు పిలుస్తుంటే 'బెస్సీ' వంతు వచ్చినప్పు ఆమె ఎంతకీ జవాబు చెప్పలేదు. ఈ సంఘటన వలన 'బ్లేక్' మనసులో

